సాహితీ
గత వారం... పుస్తకాలపై నడకే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 335, పేజీలు : 16 వెల : 6.50

మహిళా రిజర్వేషన్‌కు మోకాలొడ్డిన కాంగ్రెస్

అసోంలో ఘోర ప్రమాదం: 14 మంది దుర్మరణం

5లో

మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
ప్రతీ ఏటా PM కిసాన్ క్రింద రైతులకు రూ.6,000 హామీగా ఆదాయం
11.8 కోట్ల రైతులకు రూ.2 లక్షల 80 వేల కోట్లు ఆర్థిక మద్దతు
మరింత సమాచారానికి స్కాన్ చేయండి
వికసిత భారత్ సాధించడం మన దృఢసంకల్పం


బుధవారం విజయవాడలో డివైఎఫ్ఐ కార్యకర్తలు బొత్స ఇంటి ముట్టడికి వెళ్తున్న దృశ్యం

# డిఎస్సీ ఇంకా ఎప్పుడు?

## నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని నిరుద్యోగుల ఆందోళన

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ సిపిఎం అనుబంధ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో ఆందోళన చెపట్టారు. డీవైఎఫ్ఐకి చెందిన పలువురు కార్యకర్తలు ప్రదర్శనగా విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయం వద్దకు వెళ్లి ముట్టడికి ప్రయత్నించారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు.

సిఎం జగన్,విద్యాశాఖ మంత్రి బొత్సాకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం ≫2

# అవ్వ, తాతల పెన్షన్ ఇక రూ. 3 వేలు

● రాష్ట్ర వ్యాప్తంగా 8 రోజుల పాటు పెన్షన్ల పెంపు ఉత్సవాలు ● 66.34 లక్షల మందికి లబ్ధి ● దాదాపు రూ. 2 వేల కోట్ల వ్యయం ● రాష్ట్రం మార్పు దిశగా పయనిస్తోంది: సిఎం జగన్


బుధవారం కాకినాడలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 3, (ప్రభాతవార్త):** ప్రతీ అవ్వా.. తాత.. ముఖంలో చిరునవ్వు చూసే రోజు వైఎస్ఆర్ పింఛన్ కానుక తీసుకుంటున్న రోజు నాకు ఎంతో సంతోషంగా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి అన్నారు. కాకినాడలో జరిగిన వైఎస్ఆర్ పింఛన్ కానుక పెంపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగన్ మాట్లాడుతూ మీ అందరి చక్కటి చిరునవ్వుల మధ్య మీరు చూపిస్తున్న ప్రేమానురాగాలు, ఆత్మీయతల మధ్య దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం జరుగుతుంది. ఈ రోజు పెన్షన్ల పెంపు.. రూ.3వేల వరకు తీసుకుని పోతామని ఇచ్చిన మాట ప్రకారం దాన్ని నెరవేర్చి, మీ అందరి సంతోషాల మధ్య .. మీ సమక్షంలో ఈ కార్యక్రమం జరుపుకోవడం దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను.

ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతీ అక్కకూ, చెల్లెమ్మకూ, ప్రతీ అవ్వాతాతలకు, ప్రతీ స్నేహితుడికి, సోదరుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు. కొత్త సంవత్సరం అంటే కేవలం క్యాలెండర్‌లో ఒక మార్పు మాత్రమే కాదు. కొత్త సంవత్సరం అంటే అది ప్రతి ఒక్కరి జీవితంలో వారి ఆదాయం పెరగాలి. ఆనందంలో కూడా మెరుగైన పరిస్థితుల్లోకి వెళ్లాలి. అలాంటి గొప్ప కార్యక్రమంలో ఇవాళ పాలు పంచుకుంటున్నాను. ఇవాళ పెన్షన్ తీసుకుంటున్న వీళ్లందరి పరిస్థితిని ఒక్కసారి గమనిస్తే.. పెద్ద వయస్సు వల్ల కానీ, విధి రాత వల్ల అయితే నేమి తమను తాము పోషించుకోలేని పరిస్థితుల్లో తల్లడిల్లుతున్న, ఇబ్బందులు పడుతున్న 66.34 లక్షల మంది అవ్వా తాతలకు, అభాగ్యులకు, వితంతువులకు మంచి చేస్తూ.. మన ప్రభుత్వం సామాజిక పెన్షన్‌ను రూ.3వేలు చేసింది. ఈ రోజు మనం కేవలం ఈ66.34 లక్షల మందికి సంబంధించిన పెన్షన్‌లపై ప్రతి నెల ≫2

# రాజకీయాలను అపవిత్రం చేసిన జగన్

## టిడిపి అధినేత చంద్రబాబు

పార్టీలో చేరిన వైఎస్సార్సీ సీనియర్ నేతలు సి.రామచంద్రయ్య, ద్వారకానాథ్ రెడ్డి, దాడి వీరభద్రరావు

అనంతపురం, బాపట్ల చీరాల, పార్వతీపురం నియోజకవర్గాల నుంచి పలువురు పార్టీలో చేరిక


బుధవారం దాడి వీరభద్రరావు తదితరులకు పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

**అమరావతి, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికే జగనే పెద్ద అరిష్టమని, వైఎస్సార్సీ నేతలు రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని దోచుకున్నారని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు.. జగన్ రాజకీయాల్లో లేకుండా ఉంటే రాష్ట్రంలో ఇంతటి విధ్వంసం జరిగేది కాదని, పోలవరం, రాజధాని అమరావతిని నాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి అన్నమాటే లేదని, ఆవేదన వ్యక్తం చేశారు.. రాజకీయాలను జగన్ అపవిత్రం చేశారని, గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల కోసం 5 ఏళ్లు కష్టపడతారని అన్నారు.. కానీ వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు మాత్రం ఎంజాయ్ చేసి, రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. వైఎస్సార్సీ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్‌రెడ్డి సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు, ఆయన తనయులు దాడి రత్నాకర్, దాడి జైవీర్, బాపట్ల జిల్లా కర్లపాలెం జడ్పీటిసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, అనంతపురానికి చెందిన డాక్టర్ కె.రాజీవ్ రెడ్డితోపాటు పలువురు ముస్లిం నేతలు బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు.. వీరికి చంద్రబాబు పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు..

అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, మరో వంద రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు అయిపోతాయని, 45 ఏళ్లుగా తాను రాజకీయాల్లో ఉన్నా 1978లో మొదటిసారి ఎమ్మెల్యే అయ్యానని చెప్పారు.. ఎంతోమంది సిఎంలను చూశానుగానీ, జగన్ లాంటి దారుణమైన సిఎంను నా జీవితంలో ఎపుడూ చూడలేదన్నారు.

**రాష్ట్రంలో ఎక్కడ చూసినా దందాలు, దోపిడీలే:**

జగన్ సిఎం అయ్యాక రూ.12 లక్షల కోట్లు అప్పులు చేశారని, 75ఏళ్లుగా అభివృద్ధి చేసిన వ్యవస్థలను జగన్ విధ్వంసం చేశారన్నారు.. రాష్ట్రంలో రోడ్లు, వ్యవసాయం, విద్య, వైద్యం అన్నీ దెబ్బతిన్నాయన్నారు.. వైఎస్సార్సీ నేతల అవినీతి అక్రమాలపై ఎవరు మాట్లాడినా, దాడులు చేసికేసులు పెట్టారన్నారు. ఎక్కడ చూసినా దందాలు, దోపిడీలే అన్నారు. ప్రజలు అసహ్యించుకుంటుంటే జగన్ కొత్తగా ఆలోచించి ఎమ్మెల్యేలను మార్చుతున్నారన్నారు. ఐదేళ్లుగా మీ ఎమ్మెల్యేలు ≫2



# షర్మిలతో పాటు కాంగ్రెస్‌లో చేరుతా

## - మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలో తాను చేరేందుకు సిద్ధంగా ఉన్నానని మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.మంగళగిరిలోని తన అనుచరులతో సమావేశమైన ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్ కుటుంబంతో తన అనుబంధం కొనసాగుతుందన్నారు. షర్మిళ కాంగ్రెస్‌లో చేరిన వెంటనే తాను కాంగ్రెస్‌లో చేరతానన్నారు. తాను చంద్రబాబుపై వేసిన కేసులకు కట్టుబడి ఉంటానన్నారు.ఎట్టి పరిస్దితుల్లో ఈ విషయంలో రాజీలేదన్నారు.రాజధాని విషయంలో తన నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే అందరికి చెబుతానన్నారు. తాను ఎన్నడు అమరావతికి వ్యతిరేకంగా న్యాయస్థానాల్లో ఎప్పుడు కేసులు వేయలేదన్నారు. సిఎం జగన్‌తో వ్యక్తిగత విబేధాలు లేవన్నారు.ఆయన తనను అనేక విషయాల్లో పక్కన పెట్టారన్నారు. మంగళగిరి అభివృద్ధి ప్రతిపాదిత నిధులు ఇవ్వలేద ≫2

# 'చిట్టి' ఇంటిదారి!

## మూడో ప్రయత్నాన్ని సఫలం చేసుకున్న వేణుగోపాల్

పంతం నెగ్గించుకున్న బోస్, జిల్లా మారిన వేణు

అమలాపురం పార్లమెంటులో ఒకరికి మొండిచేయి.. మరొకరికి జిల్లా మార్పు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 3, ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఉన్న వైఎస్సార్సీ అభ్యర్థులలో ఒకరికి మొండి చేయి చూపగా,మరొకరికి జిల్లా మార్పు జరిగింది.ప్రస్తుతం పి.గన్నవరం ఎమ్మెల్యేగా ఉన్న కొండేటి చిట్టిబాబుకు వైఎస్సార్సీ అధిష్ఠానం 2024లో జరగబోయే ఎన్నికలకు టికెట్ నిరాకరించడంతో ఆయన హతాశుడయ్యారు. చిట్టీ.. చిట్టీ అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆప్యాయంగా పిలుస్తారని పలుమార్లు చెప్పుకున్న కొండేటి చిట్టిబాబు వైఎస్సార్సీ అధిష్ఠాన నిర్ణయంతో చిన్నబోయి ఇంటిదారి పట్టాల్సి వచ్చింది. పి.గన్నవరం వైసీపీ అసెంబ్లీ టికెట్ మారుస్తారని ఎప్పటినుండో ప్రచారంలో ఉన్నా గత పక్షం రోజుల క్రితం అధిష్ఠానం నుండి వచ్చినట్లు లీకులు ప్రచారం కావడంతో ఎమ్మెల్యే చిట్టిబాబు అనుకూల వర్గం ఆగ్రహం వ్యక్తం చేసింది.చిట్టిబాబుకి మరోసారి టికెట్ ఇవ్వకపోతే పార్టీ అధిష్ఠానంపై తిరుగుబాటు చేస్తామని,పార్టీ పదవులు,స్థానిక సంస్థలు, నామినేటెడ్, దేవస్థానం పాలక మండళ్లు, కార్పోరేషన్ డైరెక్టర్ పదవులకు రాజీనామా చేస్తామని బీరాలు పలికారు.ఇన్‌చార్జిని నియమిస్తున్నారని సోషల్ మీడియా ద్వారా తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని,పార్టీ అధిష్ఠాన నిర్ణయంలో ఎమ్మెల్యే చిట్టిబాబుకు అన్యాయం జరిగితే మా తడాఖా చూపెడతామని నియోజకవర్గంలోని నాలుగు మండలాల వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు రచ్చరచ్చ చేసారు. ఒకరు పెట్టారని ఇంకొకరు, ఇంకొకరు పెట్టారని మరొకరు ఇలా నాలుగు మండలాల వైఎస్సార్సీ శ్రేణులు ఎవరికి వారే ప్రెస్ మీట్లు పెట్టి ఎమ్మెల్యే చిట్టిబాబు దృష్టిలో పడాలని హడావిడిచేసారు.పార్టీ అధిష్ఠానం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని చెప్పినవారు పి.గన్నవరం ఇన్‌ఛార్జిగా విప్పర్తి వేణు గోపాలరావు పేరును అధికారికంగా మంగళవారం రాత్రి ప్రకటించినాప్రగల్భాలు,బీరాలు పలికిన పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్సీ నాయకులు (కొంతమంది) పత్తాలేకుండా పోయారు.

పార్టీ శ్రేణులు వెన్నంటి ఉంటారని భావిం ≫2

# అవార్డుల పంట

## వన్ డిస్ట్రిక్ట్, వన్ ప్రొడక్ట్‌లో ఎపి సత్తా

### కాకినాడ జమధాని చీరెలు, అరకు కాఫీకి బంగారు పతకం

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ గుర్తింపులో ఆంధ్రప్రదేశ్ తన ప్రత్యేకతను రుజువు చేసుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ (చేనేత, జౌళి) ముఖ్య కార్యదర్శి సునీత తెలిపారు. వినూత్న రంగాలలో అగ్రగామిగా ఉంటూ, ఆంధ్రప్రదేశ్ నుండి టెక్స్‌టైల్స్, హస్తకళలు, చేనేత, మత్స్య పారిశ్రామిక రంగాల నుండి 26 దరఖాస్తులను సమర్పించగా, 14 ఉత్పత్తులు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయన్నారు. వాటిలో 6 అవార్డులు మన రాష్ట్రానికే దక్కగా, రెండు జిల్లాలకు బంగారు పతకాలు లభించాయని సునీత తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 538 జిల్లాల నుండి దరఖాస్తులు రాగా, వాటిలో 64 ఉత్పత్తులను షార్ట్ లిస్ట్ చేసారు. చివరకు దేశంలోని అన్ని జిల్లాలకు కలిపి 10 అవార్డులు రాగా వాటిలో ఆరు ఆంధ్రప్రదేశ్ నుండే ఉండటం గర్వకారణమన్నారు.దేశంలోని అన్ని జిల్లాల సామాజిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో, ప్రతి జిల్లా నుండి ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి, బ్రాండింగ్, విస్తృత ప్రచారం కల్పించటం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యంగా ఉండి.

బుధవారం ఢిల్లీ వేదికగా జరిగిన ప్రత్యేక కర్యాక్రమంలో అయా జిల్లాల కలెక్టర్లు ఈ గుర్తింపును అందుకున్నారు. కాకినాడ జిల్లా ఉప్పాడ జమధాని చీరలు, అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు కాఫీకి బంగారు పతకాలు దక్కగా, శ్రీకాకుళం జిల్లా పొందూరు కాటన్ చీరలు, కర్నూలు జిల్లా కోడుమూరు గద్వాల చీరకు కాంస్యం లభించాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టు, గుంటూరు జిల్లా మంగళగిరి చేనేత చీరలకు ప్రత్యేక ప్రస్తావన లభించింది. అవార్డు గ్రహీతల జాబితాను కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి బుధవారం ఆవిష్కరించారు. ఆర్థిక వృద్ధి, సుస్థిరతను పెంపొందించడంలో ఈజిల్లాలు, ఉత్పత్తులు ప్రదర్శించిన అంకితభావం, ఆవిష్కరణలను ఈ కార్యక్రమం ≫2

# మత్స్యకారులను ఆదుకుంటాం

## వారికి మెరుగైన జీవనోపాధి కల్పిస్తాం: కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా

### ఫిషింగ్ హార్బర్ పురోగతిని పరిశీలించిన కేంద్ర మంత్రి


బుధవారం గిలకలదిండి ప్రాంతంలో మత్స్యకారులతో ముఖాముఖిలో పాల్గొన్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా

**విజయవాడ జనవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరిస్తామని, జీవనోపాధి మెరుగుపర్చడానికి కృషి చెస్తామని కేంద్ర మత్స్యకార, పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా హామీ ఇచ్చారు. సాగర్ పరిక్రమ - ప్రోగ్రాం ఫేజ్ - 10లో భాగంగా కృష్ణా జిల్లా మచిలీపట్నం గిలకలదిండి ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న హార్బర్ నిర్మాణ ప్రాంతానికి మంగళవారం సాయంత్రం ఆయన చేరుకొన్నారు. దశలవారీగా అభివృద్ధి చెందుతున్న ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పురోగతిని ఆయన పరిశీలించారు. స్థానిక మత్స్యకారులు ఘన స్వాగతం పలికారు. హార్బర్ ప్రాంగణ ఆవరణలో మత్స్యకారులతో కేంద్ర మంత్రి ముఖాముఖి నిర్వహించారు.తొలుత ఆయన పిఎమ్ఎమ్ఎస్‌వై పథకం కింద ఇద్దరు ఎస్సీ లబ్దిదారులకు, ఒక ఎస్టీలబ్ధిదారునికి పంపిణీ చేయబడిన 4 చక్రాల మూడు నంబర్లు (2 లైవ్ ఫిష్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్, ఒక ఇన్సులేటేడ్ వెహికల్) పిఎమ్ఎమ్ఎస్‌వై పథకంకింద 3-వీలర్ (అనుకూలీకరించినఆటో) ఒకటి లబ్ధిదారునికి పంపిణీ చేశారు. అలాగే పిఎమ్ఎమ్ఎస్‌వై కింద ఫిష్ ఆంధ్రా మినీ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లను గ్రౌండింగ్ చేయడానికి మంజూరు ప్రక్రియలు నలుగురు లబ్ధిదారులకు కేంద్ర మంత్రి పంపిణీ చేశారు.

అనంతరం కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా మాట్లాడుతూ. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికిగల అవకాశాలను అంచనా వేసేందుకు తమిళనాడు, గోవా, మహారాష్ట్రలో పర్యటించి 2024 జనవరి 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఎంఎంఎస్‌వై స్కీమ్‌లపై ప్రచారంతోపాటు రైతుల మాదిరిగానే మత్స్యకారులకు కూడా కిసాన్ క్రెడిట్ ≫2

# 9, 10 తేదీల్లో రానున్న ఇసి బృందం

## ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల మరోమారు ఆఫీసరులతో సమావేశం కానున్నారు. ఇందులో భాగంగా నెల ఈనెల 9, 10 తేదీల్లో సిఇసి బృందం రాష్ట్రానికి రానుంది. సిఇసి రాజీవ్ కుమార్ నేతృత్వంలో ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్రపాండే, అరుణ్ గోయెల్ కూడా రాష్ట్రానికి వస్తున్నారు. సీఎస్, డిజీపీ సహా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఈ బృందం సమావేశం కానుంది.

2024 ఓటర్ల జాబితీ రూపకల్పన, ఓటర్ల జాబితీలో మార్పులు, అవకతవకల అంశం, ఇవిఎంల ఫస్ట్‌లెవల్ చెక్‌పై మరోమారు సమీక్షించనున్నారు. రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేకంగా సమీక్షించనున్నట్టు సమాచారం.

అక్రమ మద్యం, నగదు అక్రమ రవాణా, చెక్ పోస్టుల ఏర్పాటు, శాంతిభద్రతల అంశంపై చర్చించ నున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణతో సంబంధం ఉన్న అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల సంఘం ≫2



బుధవారం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ

# డిప్యూటీ సీఎం భట్టితో సంఘీ భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి3: వార్త దినపత్రిక సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ప్రజాభవన్‌లోని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్ర పరిస్థితులపై చర్చించారు.

# మత్స్యకారులను ఆదుకుంటాం

>> కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల ఢిల్లీలో కాకుండా మీ ముందు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని మత్స్యకారులను ఉద్దేశించి అన్నారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మత్స్యకారులకు రాయితీ రుణాల చెక్కులు అందజేశారు అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా 50 శాతం సబ్సిడీతో కూడిన రెండు ఐదర్ వాహనాలను, ఫిషాంధ్ర ఒక మొబైల్, రెండు మోపెడ్లను లబ్దిదారులకు అందించడం జరిగింది. 30 లక్షల రూపాయల విలువచేసే కిసాన్ క్రెడిట్ కార్డులను మత్స్యకారులకు అందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారా మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించిందని 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ఉందని, రానున్న కాలంలో దీనిని రెండు రెట్లు పెంచేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ సూచన ప్రాయంగా అంగీకరించారని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి అవసరమైన పథకాలను, సహాయ సహకారాలు ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం దేశవ్యాప్తంగాఉన్న ఎనిమిది కోట్ల మత్స్యకారులకు అందించడానికి సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆక్వా రంగంలో సమస్యలపై కేంద్ర మంత్రికి గాదె నారాయణ, విష్ణు, అవనిగడ్డ రవీంద్రబాబు తదితరులు తమ ఇబ్బందులు తెలిపారు. ఆక్వా పరిశ్రమలో మేతల ధరలు తగ్గించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. మత్స్యకారులలో విద్యా వంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సముద్రంలో బోట్లు మునిగితే బీమా చెల్లించాలని, బోట్లు, వలలు, ఇంజన్లు వేర్వేరుగా సబ్సిడీ ఇవ్వాలని, జేసీబీ రుణాన్ని రూ.1.60 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని మత్స్యకారులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా దంపతులు, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు, ఏపీ మత్స్యశాఖ కమిషనర్ కె కన్నబాబు, జాయింట్ సెక్రటరీ నీతూప్రసాద్, డిప్యూటీ కమిషనర్ సంజయ్ పాండే, జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, కృష్ణాజిల్లా కలెక్టర్, పి రాజాబాబు, డాక్టర్ ఎల్ ఎన్ మూర్తి, ఎఫ్ డి సి ఆంటోని జేవియర్, వి శ్రీనివాసరావు, డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిషరీస్, డిప్యూటీ కన్సల్టెంట్, ఫిషరీస్ విభాగం డాక్టర్ సంజయ్ పాండే, కృష్ణాజిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఎన్ శ్రీనివాస రావు, ఆర్టీవో ఎం వాణి, తదితరులతో పాటు తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవ్వ, తాతల పెన్షన్ ఇక రూ. 3 వేలు

>> చేస్తున్న ఖర్చు .. దాదాపు రూ.2వేల కోట్లు. మొదటి రోజు నుంచి రూ.2250కి పెంచి, ఆ తర్వాత పెంచుకుంటూ పోయి ఈ రోజు రూ.3వేలు వరకు తీసుకుని పోయామన్నారు. అదే రాష్ట్రం, అదే బడ్జెట్, అప్పులు కూడా అప్పటికన్నా మీ బిడ్డ ప్రభుత్వంలో అప్పుల గ్రోత్ రేటు తక్కువ. కేవలం మారిందల్లా ఒక్క ముఖ్యమంత్రి స్థానంలో కూర్చున్న వ్యక్తి మాత్రమే. అప్పట్లో ఎందుకు ఈ బటన్లు నొక్కే కార్యక్రమం జరిగేదీ? ఎందుకు రూ.2.46 లక్షల కోట్లు ఇవ్వలేకపోయారు? అప్పట్లో పాలన కేవలం దోచుకోవడం, దోచుకున్నది పంచుకున్నది తప్ప వేరే పాలన జరగలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమ్మఒడి అనే స్కీమే లేదు. ఈ ఒక్క స్కీమ్ ద్వారా ఈ 5ఏళ్లలో మీ బిడ్డ 44.49 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు మేలు చేస్తూ రూ.26వేల కోట్లు ఖాతాల్లోకి పంపించడం జరిగింది. మారిందల్లా ముఖ్యమంత్రి మాత్రమే. చంద్రబాబు సీఎంగా ఉండగా రైతు భరోసా స్కీమే లేదు. ఇవాళ ప్రతి సంవత్సరం 53.52 లక్షల మంది రైతన్నలకు మీ బిడ్డ బటన్‌నొక్కడం, నేరుగా రైతన్నలఖాతాల్లోకి ప్రతిసంవత్సరం రూ.13,500 పడుతోంది.

**'రాష్ట్రంలో ఏ గ్రామం తీసుకున్నా- మార్పు దిశగా'**

రాష్ట్రంలో ఇవాళ ఏ గ్రామాన్నయినా తీసుకోండి.. ఇచ్ఛాపురం నుంచి కుప్పం దాకా మీ ఇష్టం. ఏ గ్రామాన్నయినా తీసుకోండి. ఈ రోజు ప్రతి గ్రామంలో మార్పు కనిపిస్తుంది. అదుగు పెడుతూనే ప్రతి గ్రామం లోనూ గతంలో లేని విధంగా మార్పు కనిపిస్తూ గ్రామ సచివాలయం కనిపిస్తుంది. ప్రతి గ్రామంలోనూ వాలంటీర్ వ్యవస్థ కనిపిస్తుంది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కనిపిస్తుంది. గ్రామంలో మారిన స్కూళ్లు, మారిన ఆసుపత్రులు, నాడునేడుతో మనకళ్ల ఎదుటే మార్పు కనిపిస్తున్న పరిస్థితులు కనిపిస్తాయి. మన పిల్లల చేతుల్లో ట్యాబులు, స్కూళ్లలో ఐఎఫ్‌పీ క్లాసు రూములు కనిపిస్తాయి. ఆలోచన చేయమని అడుగుతున్నాను. ప్రతి గ్రామంలో ఈ మార్పులు కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంతకుముందు కొన్ని కార్యక్రమా లకు సంబంధించి ప్రారంభోత్స వాలు చేసాం. రూ.9.50 కోట్లతో డాక్టర్ వైఎస్సార్ స్కేటింగ్ రింక్ ప్రారంభోత్సవంతో పాటు, రూ.20 కోట్లతో నిర్మించిన శ్రీరామిరెడ్డి వెంకట జయరామకుమార్ కళాక్షేత్రాన్ని ప్రారంభించాం. అదేవిధంగా పెద్దలు, నేను గౌరవించే వ్యక్తుల్లో ఒకరైన ముత్తా గోపాలకృష్ణ పేరుమీద రూ.65 కోట్లతో నిర్మించిన ఆర్వోబీని కూడా ప్రారంభించుకున్నాం. రూ.15 కోట్ల ఖర్చుతో ట్రామాకేర్ సెంటర్, క్యాథ్‌లాబ్, ఐసీయూల ప్రారంభిస్తున్నాం. వీటితోపాటు ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి కాకినాడ మున్సిపాలిటీ పరిధిలో మంచినీటికోసం రూ. 47 కోట్లు మంజూరు చేయాలని విన్నవించా ఇచ్చారు. అది కూడా మంజూరు చేస్తున్నాను. మీ అందరి ముఖంలో చిరునవ్వు ఇలానే ఉండాలని, దేవుడి చల్లని దీవెనలు, ఆశీస్సులు మీ పట్ల, ప్రభుత్వం పట్ల వల్లగా ఎప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నానని సిఎం తన ప్రసంగం ముగించారు.

# నేడు హైదరాబాద్‌కు సిఎం జగన్

## బిఆర్ఎస్ జాతీయనేత కెసిఆర్‌కు పరామర్శ

విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల4వ తేది హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. హైదరాబాద్‌లో ఆయన బిఆర్ఎస్ జాతీయనేత, తెలంగాణా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు (కెసిఆర్)ను పరామర్శించనున్నారు. తెలంగాణా ఎన్నికల ఫలితాల అనంతరం కెసిఆర్ ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్‌లో బాత్‌రూమ్‌లో కాలుజారి పడ్డారు.ఈ ఘటనలో ఆయన తుంటి ఎముక విరిగింది,దాంతో ఆయనను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో శస్త్ర చికిత్సను నిర్వహించారు. కోలుకొన్న అనంతరం విశ్రాంతి కోసం బంజారాహిల్స్ నందినగర్‌లోని తన పాత నివాసానికి చేరుకున్నారు.ఆయన తెలంగాణా ముఖ్యమంత్రి వై.రేవంత్‌రెడ్డి, ఏపి మాజీ సిఎం చంద్రబాబునాయుడు పరామర్శించారు.ఈ క్రమంలో హైదరాబాద్ వస్తున్న ఏపి సిఎం జగన్ కేసీఆర్‌ను పరామర్శిస్తారు.

# డిఎస్సీ ఇంకా ఎప్పుడు?

>> నిలబెట్టుకోలేదని వారు ఆరోపించారు.వారు మంత్రి కార్యాలయం వైపుకు ఒక్కసారిగా దూసుకునేందుకు వెళ్ళారు.ఇది గమనించిన పోలీసులు డివైఎఫ్ఐ కార్యకర్తలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు.వారు ప్రతిఘటించడంతో తోపులాట జరిగింది.పలువురు యువకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.ఈ క్రమంలో వారందరిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నట్లు ప్రకటించారు.తరువాత ప్రత్యేక వాహనాల్లో సమీప పోలీసు స్టేషన్‌కు తరలించారు.అక్కడ కొంత సేపు ఉంచి వదిలిపెట్టారు.ఐదేళ్ల ప్రభుత్వం డీఎస్సీని నిర్వహిస్తామన్న మాటను నిలుపు కోలేదని డివైఎఫ్ఐ నాయకులు వెల్లడించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగిన ఉపాధ్యాయు లు లేరన్నారు.టీచరు పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయని,వాటిని వెంటనే భర్తీ చేయాలన్నారు.



బుధవారం కాకినాడలో జరిగిన సిఎం జగన్ సభకు హాజరైన అశేష జనసందోహం

# కుమారుని పెళ్లికోసం అన్న సిఎం జగన్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి: సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నివాసానికి ఆయన చెల్లెలు షర్మిల వెళ్లారు.భర్త బ్రదర్ అనిల్‌కుమార్, కుమారుడు రాజారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి కడప నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ విమానాశ్రయం (గన్నవరం) చేరుకున్నారు.ఆమె మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి ఆమె తాడేపల్లి లోని అన్న సిఎం జగన్ ఇంటికి చేరుకున్నారు. సిఎం జగన్,ఆయన సతీమణి భారతి షర్మిలను ఆత్మీయంగా ఆహ్వానించినట్లు సమాచారం. సుమారు 40 నిమిషాల పాటు షర్మిల, జగన్ ఇంట్లో గడిపారు.అన్న,వదినలకు కుమారుని వివాహ ఆహ్వానపత్రికను అందించారు.షర్మిల, సిఎం జగన్‌ల నడుమ ఎటువంటి రాజకీయాం శాలపై సంభాషణ చోటు చేసుకోలేదంటున్నారు. అయితే షర్మిల సుదీర్ఘకాలం తరువాత తమ ఇంటికి వచ్చిన అంశంపై ప్రస్తావనకు వచ్చినప్పుడు అన్నచెల్లెలు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారన్నది సమాచారం. సిఎం జగన్ నేరుగా రాజారెడ్డితో సరదా సంభాషణ చేసారంటున్నారు.ఇక షర్మిలతో పాటు కాన్వాయ్‌లో వచ్చిన ఎంపిఎస్ ఆర్కే కారుని సిఎం జగన్ క్యాంపు కార్యాలయం భద్రతా సిబ్బంది లోపలికి తొలుత అంగీకరించలేదు. విషయం తెలిసిన సిఎం జగన్ ఆదేశాల మేరకు ఆర్కే కూడా లోనికి వెళ్లారు. అంతకు ముందు విమానాశ్రయంలో షర్మిల మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడి పెళ్లికి అన్నని ఆహ్వానించడానికి వచ్చానన్నారు. రాజకీయాలు ప్రస్తావన తాను చేయదలచుకోలేదు. రాజకీయాల్లో క్రియాశీలకమవుతారా,ఈ విషయం సిఎం జగన్‌తో ప్రస్తావిస్తారా అని ప్రశ్నించగా సిఎం జగన్ తన అన్న అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. మా అనుబంధాలు ఎక్కడికి పోవు అన్నారు.అలా అనుకోవడం పొరపాటే అవుతుందన్నారు.

# ఇంటిదారి!

>> చిన ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఇంటికే పరిమితం కావాల్సి వచ్చింది.ఇదిలా ఉండగా రామచంద్రాపురం ఎమ్మెల్యేగా ఉన్న (ప్రస్తుత రాష్ట్రమంత్రి) చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను స్థానచలనం జరిగి జిల్లా మారాల్సి వచ్చింది. 2019లో రామచంద్రాపురంలో స్థానికుడైన పిల్లి సుభాష్‌చంద్రబోస్‌ను కాదని స్థానికేతరుడైన వేణుగోపాలకృష్ణకు వైఎస్సార్సీపీ టికెట్ ఇవ్వడమే కాకుండా బోస్ చేత మంత్రి పదవికి రాజీనామా చేయించి వేణుకు కట్టబెట్టడంతో వర్గ విభేధాలు బగ్గుమన్నాయి. టిడిపి నుండి పోటీ చేసిన తోట త్రిమూర్తులు వేణు చేతిలో పరాజయం పాలై తదనంతరం వైఎస్సార్సీలో చేరడంతో ఒకే ఒరలో మూడు కత్తులు ఇమడలేక పార్టీశ్రేణులు గందరగోళానికి గురయ్యారు. దీంతో తోట త్రిమూర్తులును మండపేట నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిగా పంపించినా వేణు,బోస్‌ల వర్గాల మధ్య వైరం పెరుగుతూ వచ్చింది.రాబోయే ఎన్నికల్లో రామచంద్రాపురం అసంబ్లీ సీటు తన కుమారుడు సూర్యప్రకాష్‌కు ఇవ్వాలని బోస్ తీవ్రంగా పట్టుబట్టడంతో వేణును తప్పించి బోస్ కుమారుడు పిల్లి సూర్యప్రకాష్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించి వేణును రాజమహేంద్రవరం రూరల్‌కు పంపించారు.దీంతో కథ సుఖాంతయ్యిందని వైఎస్సార్సీ అధిష్ఠానం భావిస్తున్నా రాబోయే రోజుల్లో వైఎస్సార్సీ పరిస్థితి ఎలా ఉంటుందో కాలమే పరిష్కారం చూపాలి.

# అవార్డుల పంట

>> వెలుగులోకి తీసుకువచ్చింది.ఐదు చేనేత ఉత్పత్తులకు ఓడిఓపి అవార్డులు రావటం చేనేతకు ఆదరణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి నిదర్శనమని సునీత పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని నేతన్న నేస్తం పథకం కింద 81,783 చేనేత కుటుంబాలకు రూ.24 వేల సాయంతో రూ.969.77 కోట్ల లబ్ది చేకూర్చుతున్నా మన్నారు. ఎన్ హెచ్ డిసి ద్వారా నేత కార్మికులకు రాయితీతో కూడిన నూలు సౌకర్యం, ఆప్కో ద్వారా చేనేత వస్త్ర మార్కెటింగ్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా బట్టల ఉత్పత్తి, మార్కెటింగ్ కోసం ప్రాథమిక చేనేత నేత సహకార సంఘాలకు నగదు క్రెడిట్ సౌకర్యాన్ని తీసుకువచ్చామన్నారు.

# కాంగ్రెస్‌లో చేరుతా

>> న్నారు. రాష్ట్ర రాజకీయాలో రాబోయే రోజుల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నా యన్నారు. ప్రజలకు సిఎం జగన్ కచ్చితంగా చేసిన మంచిని గురించి ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు.తాను ప్రజల పక్షాన పోరాడతామన్నారు. ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా ఎటువంటి నిర్ణయం తీసుకున్నా తాను పోరాటానికి సిద్ధమని స్పష్టం చేసారు.తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని ఎప్పుడు చెప్పలేదని స్పష్టం చేసారు.

# రాజకీయాలను అపవిత్రం చేసిన జగన్

>> తప్పుచేసి, ప్రజల మద్దతు కోల్పోతే నీ ఇంటెలిజెన్స్ ఏంచేస్తుందని అన్నారు.. తప్పు చేసిన ఎమ్మెల్యేలను ఎపుడైనా పిలిచి మాట్లాడారా? ఇది తప్పు అని చెప్పారా? అని అన్నారు. వ్యవస్థలు సక్రమంగా ఉంటే దాని ఫలితాలు సామాన్యులకు దక్కుతాయన్నారు.

**టిడిపి ప్రవేశ పెట్టిన వంద సంక్షేమ పథకాలు రద్దు:**

స్కూలు భవనాలకు రంగులు వేయటం అభివృద్ధి కాదని, చదువుకున్న విద్యార్థి మేధావి అయి మంచి ఉద్యోగం సాధిస్తే అది నిజమైన అభివృద్ధి అన్నారు. పైపైన రంగులు రుద్ది అదే అభివృద్ధి అని చెబుతున్నారన్నారు.. సంక్షేమ కార్యక్రమాలు టిడిపి కూడ ఇచ్చిందన్నారు.. మేం ప్రవేశపెట్టిన 100 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురావటానికి ప్రజాప్రతినిధి అనేవాడు ప్రజల్ని లీడ్ చేయాలని, పుచ్చపల్లి సుందరయ్యను ప్రజలు ఇపుడూ గుర్తుంచుకుంటున్నానిచెప్పారు.

**నా ఎస్సీ, నాఎస్టీలు అంటూనే వారినే మార్చేస్తున్నారు:**

మొన్న 11 మందిని, నిన్న 27 మందిని మార్చారని, నా బీసీలు, నా ఎస్సీలు, నాఎస్టీలు,నామైనారిటీలు అంటారని, కానీ వారినే మార్చేశారన్నారు.. సిఎంపదవి కోసం నేను ప్రయత్నం చేయటం లేదని, టిడిపి-జనసేన అధికారం కోసం ప్రయత్నం చేయటంలేదని, రాష్ట్రాన్ని కాపాడుకోవటం కోసం పోరాటం చేస్తున్నామన్నారు. విశాఖలో యువతిపై 11 మంది గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారని, అసలు రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా? శాంతిభద్రతల గురించి సిఎం పట్టించుకుంటున్నారా? అని ప్రశ్నించారు. తాను సిఎంగా ఉన్నపుడు పిడుగురాళ్లలో అత్యాచారం జరిగితే టాస్క్‌ఫోర్స్ కమిటీ వేసి నిందితుడు భూమ్మీద ఎక్కడున్నా పట్టుకురమ్మంటే విషయం తెలుసుకున్న నిందితుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు.

రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఈనెల 5వ తేదీ నుంచి 'రా కదలిరా...' కార్యక్రమానికి శ్రీకారంచుట్టానని అన్నారు.. ప్రజలకు ఏం చేస్తానో చెప్పేందుకు 25 పార్లమెంట్ పరిధిలో పర్యటిస్తానని, రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వ్యక్తి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, గురుకులాల సిబ్బంది రోడ్లపైకి వస్తే వాళ్లను బెదిరిస్తున్నారన్నారు.. న్యాయమైన కోర్కెల కోసం ఆందోళనచేస్తే సమర్థిస్తానని అన్నారు.. వాటిని పరిష్కరించేందుకు ముందుకొస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద్, ప్రభాకర్ చౌదరి, లింగారెడి , యరపతినేని శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసులు, పుట్టా సుధాకర్ యాదవ్, చీరాల ఇన్‌చార్జి మాలకొండయ్య యాదవ్, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి, శ్రీరామ్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# 9, 10 తేదీల్లో రానున్న ఇసి బృందం

>> ఆదేశాలు జారీ చేసింది.

**ఏ అధికారి సొంత జిల్లాల్లో ఉండకూడదు- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు**

రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పాల్గొనే అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తక్షణం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. సంబంధిత శాఖాధిపతులు, కార్యదర్శులు వెంటనే చర్యలు తీసుకుని ఈ నెల చివరి వారంలోగా బదిలీలు, పోస్టింగ్‌ల ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ఈ నెలాఖరుకల్లా బదిలీలు, పోస్టింగ్‌లు పూర్తి కావాల్సి ఉంటుంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల నిర్వహణలోని అధికారులకు వర్తింపు ఇది వర్తిస్తుంది.

సొంత జిల్లాలు, ప్రాంతాల్లో పోస్టింగ్‌లు ఇవ్వరాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేసారు. డిఇఒ, డిప్యూటీ డిఇఒ, ఆర్వో, ఈఆర్వో, డిప్యూటీ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తహసిల్దారులకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి.సంబంధిత శాఖాధిపతులు, కార్యదర్శులు వెంటనే బదిలీల కసరత్తు చేపట్టి పూర్తిచేయాలి ఈ నెలాఖరుకల్లా నివేధికలను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపాలి.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:03/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 637739
2nd Prize Rs.7000/- 23185
3rd Prize Rs.3500/-
04289 04639 10084 11258 12214 30594 52517 71744 73821 89000
4th Prize Rs.200/-
3658 3989 5223 5571 6697 7260 7426 8639 8977 9141
5th Prize Rs.100/-
0467 0570 2687 4690 4734 5692 6265 6281 8182 9407
6th Prize Rs.50/-
0014 1893 3153 4843 5944 7927 9269
0079 1979 3245 4910 6033 7953 9273
0136 2195 3315 5334 6071 8253 9370
0161 2301 3323 5408 6297 8321 9433
0354 2321 3415 5460 6448 8638 9587
0491 2398 3636 5465 6586 8668 9664
0607 2452 3638 5466 6824 8732 9742
0741 2459 3685 5569 7067 8839 9812
0913 2466 3696 5576 7221 8845 9898
0933 2607 3867 5604 7244 8895 9954
0978 2673 4120 5608 7425 8909
1030 2765 4155 5640 7471 8974
1305 2818 4157 5708 7578 9107
1374 2889 4214 5846 7654 9110
1836 2964 4809 5916 7867 9264

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 247265
2nd Prize Rs.7000/- 74184
3rd Prize Rs.3500/-
06789 19725 20962 31794 33276 41401 49242 68543 69646 74049
4th Prize Rs.200/-
0292 1133 1385 2361 5091 5764 6266 6532 7229 9773
5th Prize Rs.100/-
0329 0339 1543 2008 2256 2818 2890 3085 3307 6118
6th Prize Rs.50/-
0031 1772 3128 4859 5853 7430 9113
0243 1942 3407 4875 5854 7531 9146
0299 1994 3520 4949 5933 7634 9149
0307 2042 3554 5120 6041 7689 9150
0338 2098 3640 5209 6042 7735 9183
0433 2260 3647 5251 6104 8119 9376
0460 2342 3827 5284 6253 8359 9483
0615 2404 3890 5302 6386 8384 9565
0701 2545 4048 5308 6645 8580 9844
0942 2632 4145 5339 6718 8581 9922
0983 2636 4262 5356 6969 8720
1018 2960 4306 5414 7020 8739
1306 2964 4327 5562 7033 8755
1442 3008 4571 5608 7064 8883
1655 3045 4734 5797 7253 8922

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:03/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 142171
2nd Prize Rs.7000/- 30637
3rd Prize Rs.3500/-
04911 09854 21889 35037 43485 54945 67853 79618 82210 89946
4th Prize Rs.200/-
1732 2918 4247 4501 5470 6261 6405 6908 7767 9595
5th Prize Rs.100/-
1878 3184 4349 4609 5158 5773 6318 6818 7019 7930
6th Prize Rs.50/-
0099 1139 2573 3993 5190 6726 8375
0184 1453 2625 4253 5257 6762 8460
0236 1570 2881 4324 5386 6777 8548
0248 1639 2898 4387 5438 6813 8658
0341 1655 2961 4413 5594 6855 8804
0396 1684 2970 4446 5754 6872 9025
0448 1688 3038 4545 6046 6961 9315
0515 1777 3069 4702 6091 7226 9560
0612 2109 3284 4724 6287 7261 9808
0617 2327 3466 4760 6297 7320 9908
0630 2349 3544 4930 6412 7322
0849 2402 3607 4965 6451 7746
1029 2460 3740 4973 6522 7961
1066 2488 3929 5003 6653 8178
1091 2532 3967 5137 6673 8183

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 475572
2nd Prize Rs.7000/- 62364
3rd Prize Rs.3500/-
29394 30756 37589 39379 41337 62965 88087 90003 90514 96623
4th Prize Rs.200/-
0973 2919 4758 7195 7854 7880 8649 8761 9845 9886
5th Prize Rs.100/-
3849 4122 5210 5755 6087 6565 6780 6790 6946 9841
6th Prize Rs.50/-
0291 1224 2762 4721 6166 7675 8875
0321 1252 2869 4786 6213 7709 8974
0372 1375 2871 4879 6246 7721 9207
0374 1467 2876 5231 6272 7901 9553
0386 1509 2903 5358 6458 7917 9587
0411 1836 3531 5385 6591 7943 9680
0598 1859 3532 5390 6593 8115 9777
0612 1907 3610 5467 6769 8159 9870
0630 1938 3924 5615 6909 8328 9930
0685 2008 3943 5644 6949 8609 9966
0752 2211 3993 5651 7181 8625
0767 2240 4157 5719 7280 8667
0803 2293 4302 5923 7595 8748
0913 2360 4371 5987 7596 8786
1183 2735 4398 6122 7612 8830

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:03/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 754234
2nd Prize Rs.7000/- 43323
3rd Prize Rs.3500/-
00063 03054 11749 14949 22191 45594 46962 82043 89681 98523
4th Prize Rs.200/-
0525 1065 1190 2374 2534 3938 4382 5144 6133 9353
5th Prize Rs.100/-
0854 0868 1000 1679 3095 3273 3296 5550 5969 6094
6th Prize Rs.50/-
0001 1465 3407 5054 5919 7805 9011
0051 1560 3409 5110 5997 7885 9315
0149 1741 3632 5160 6129 7913 9398
0267 1883 3676 5188 6280 8100 9403
0277 1897 3769 5238 6393 8102 9488
0420 1957 3808 5245 6395 8116 9518
0446 2138 3956 5299 6503 8173 9860
0621 2327 4011 5305 6538 8189 9885
0644 2505 4278 5560 6576 8408 9886
0793 2530 4298 5562 6605 8431 9999
0858 2605 4735 5630 6898 8531
0890 2657 4794 5638 7038 8555
0910 2748 4929 5878 7221 8579
1116 3218 4948 5905 7388 8663
1289 3358 5035 5906 7752 8671

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 984601
2nd Prize Rs.7000/- 88990
3rd Prize Rs.3500/-
10492 27592 42682 52414 55601 68087 74812 88292 96593 97473
4th Prize Rs.200/-
0013 0585 1233 1814 4227 4642 5109 5731 6321 6499
5th Prize Rs.100/-
0758 3267 5425 5677 7243 7342 8372 8477 8479 8840
6th Prize Rs.50/-
0010 1907 4290 5496 6840 8396 9421
0090 1915 4313 5576 6902 8416 9441
0182 2031 4414 5603 7143 8426 9499
0302 2275 4423 5674 7170 8442 9609
0372 2696 4453 5787 7272 8510 9610
0573 2741 4457 5893 7281 8636 9634
0866 2852 4563 5911 7442 8690 9651
0947 2906 4631 5970 7637 8775 9720
1190 3131 4712 6190 7906 8887 9858
1242 3149 4792 6311 7911 8904 9955
1364 3332 4797 6420 7937 8911
1481 3351 5002 6496 8040 9084
1601 3377 5240 6588 8206 9101
1825 3584 5270 6691 8233 9148
1845 4011 5335 6796 8235 9212

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:03/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 551393
2nd Prize Rs.7000/- 90263
3rd Prize Rs.3500/-
01068 03493 03753 14137 56417 75423 86734 86809 87086 95702
4th Prize Rs.200/-
0244 3397 4338 4463 4574 6588 8547 8902 9131 9972
5th Prize Rs.100/-
1757 3225 3476 4278 4568 4783 5574 5742 6389 9430
6th Prize Rs.50/-
0161 1772 3295 5024 6172 7694 9165
0259 1832 3538 5086 6181 7736 9283
0299 1975 3965 5151 6313 7809 9406
0343 2050 3970 5164 6360 7962 9427
0387 2183 4060 5206 6533 7977 9438
0409 2211 4108 5240 6790 8016 9539
0416 2287 4159 5272 6852 8049 9570
0527 2291 4394 5419 6865 8067 9619
1002 2640 4407 5431 6867 8069 9759
1024 2714 4427 5575 6965 8079 9921
1065 2864 4523 5585 7193 8702
1125 2943 4548 5618 7236 8880
1182 3106 4580 5681 7267 8976
1394 3223 4582 5976 7547 9107
1612 3242 5013 5981 7692 9133

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 351416
2nd Prize Rs.7000/- 10979
3rd Prize Rs.3500/-
00148 12614 17604 19172 40815 41138 75581 77346 85183 97478
4th Prize Rs.200/-
0856 2095 2663 3197 4174 4966 6295 6393 7716 8517
5th Prize Rs.100/-
1307 2892 4578 5661 5713 5920 8224 8447 8879 9220
6th Prize Rs.50/-
0091 1220 2863 4024 5822 7235 8658
0265 1362 2945 4374 5946 7273 8704
0401 1447 2968 4421 5953 7430 9144
0623 1465 3116 4433 5996 7448 9409
0634 1514 3139 4442 6098 7750 9430
0729 1529 3157 4476 6228 7752 9432
0743 1626 3182 4626 6276 7760 9480
0827 1698 3193 4662 6642 7850 9558
0850 1904 3547 4682 6689 7893 9862
0876 1927 3811 4928 6756 7930 9977
0902 1937 3820 4993 6792 8035
1037 2194 3905 5244 6821 8266
1072 2320 3920 5423 6915 8271
1083 2423 3932 5732 7070 8462
1124 2752 4014 5779 7144 8475

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:03/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 882617
2nd Prize Rs.7000/- 63314
3rd Prize Rs.3500/-
05683 06358 17523 27231 31520 42132 48771 54152 74335 90492
4th Prize Rs.200/-
0631 0651 0807 1825 2614 3948 5022 8189 9303 9749
5th Prize Rs.100/-
0439 1221 1863 3504 4315 5119 6192 8387 9506 9899
6th Prize Rs.50/-
0010 1592 2731 4098 5607 7281 9205
0253 1640 2736 4115 5962 7336 9234
0255 1674 2766 4426 5974 7399 9260
0301 1707 2959 4489 6033 7439 9331
0401 1751 2993 4599 6085 7583 9408
0601 1808 3018 4652 6188 7759 9435
0646 1839 3033 4705 6262 7788 9460
0722 2166 3134 4756 6300 7837 9575
0723 2174 3304 4963 6422 8468 9854
0940 2213 3315 5029 6507 8511 9995
1024 2299 3334 5100 6718 8590
1137 2388 3443 5305 6827 8591
1165 2552 3643 5370 6837 8883
1324 2569 3794 5376 7229 8903
1516 2634 4018 5602 7263 9053

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 153444
2nd Prize Rs.7000/- 38143
3rd Prize Rs.3500/-
16603 24212 36374 43005 59964 63813 66699 70542 83969 87003
4th Prize Rs.200/-
4601 4619 5240 5409 5949 6261 6304 6519 7106 7740
5th Prize Rs.100/-
0089 0588 1209 3747 4892 4963 7631 8445 8600 9377
6th Prize Rs.50/-
0051 2516 3821 5536 6376 7776 8753
0093 2534 3836 5589 6564 7920 8803
0174 2570 4144 5647 6641 8086 8956
0192 2601 4277 5679 6734 8089 8999
0252 2643 4746 5720 6851 8114 9138
0294 2669 4821 5793 6856 8174 9218
0491 3133 4849 5806 7045 8226 9258
0531 3170 4866 5812 7233 8324 9474
0578 3340 4974 5835 7317 8475 9502
0794 3532 5089 5839 7381 8522 9882
1318 3625 5226 5885 7529 8527
1888 3674 5254 6014 7625 8547
2188 3724 5313 6122 7628 8561
2381 3752 5354 6166 7685 8625
2423 3782 5518 6362 7738 8679

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:03/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 574343
2nd Prize Rs.7000/- 96550
3rd Prize Rs.3500/-
17513 28441 39366 41458 52986 63370 74954 85270 85831 96441
4th Prize Rs.200/-
0395 0517 2644 2728 3488 4153 5076 6372 8753 8790
5th Prize Rs.100/-
1012 2310 4265 4765 4953 5484 5700 5923 7862 9158
6th Prize Rs.50/-
0025 2087 3073 4412 5505 7104 9070
0141 2191 3082 4431 5600 7112 9122
0146 2386 3408 4505 5672 7245 9172
0282 2416 3551 4540 5771 7430 9337
0482 2430 3599 4632 5826 7526 9347
0569 2469 3614 4702 5925 7670 9372
0656 2534 3826 4947 6523 7680 9497
0734 2595 3839 4989 6671 7762 9649
0739 2732 3956 5034 6684 7942 9727
0852 2877 4047 5046 6693 8105 9742
0887 2916 4067 5069 6772 8357
0971 2984 4127 5122 6784 8591
1085 2987 4296 5368 6813 8657
1754 3022 4329 5388 6828 8748
1786 3051 4345 5479 7088 8788

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 638855
2nd Prize Rs.7000/- 73802
3rd Prize Rs.3500/-
16394 16581 27724 38249 49956 51670 62980 73217 84231 84905
4th Prize Rs.200/-
0319 1105 2327 2825 3475 3792 6527 7998 9781 9792
5th Prize Rs.100/-
0171 1118 2745 3587 4127 5238 5361 7340 7741 8293
6th Prize Rs.50/-
0105 1747 3397 4683 6913 7771 9071
0118 1974 3410 4798 6956 7805 9152
0259 2022 3481 4859 7174 7993 9222
0411 2071 3700 5065 7196 8035 9486
0447 2197 3775 5108 7216 8061 9526
0520 2237 3780 5367 7266 8233 9551
0854 2380 3913 5402 7311 8465 9604
0957 2446 4117 5460 7394 8696 9675
1107 2504 4133 5587 7461 8702 9685
1177 2518 4247 5831 7535 8710 9886
1393 2609 4399 5846 7549 8742
1456 2713 4447 5974 7671 8877
1494 2741 4455 6084 7683 8922
1542 2999 4500 6284 7695 8967
1632 3252 4641 6627 7736 9040

## వారం - వర్జ్యం

తేది : 04-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అష్టమి రా.10.05, హస్త సా.5.33
వ.రా.2.18-4.03, దు.ఉ.10.28-11.12
2) మ.2.55-3.39
శుభసమయం లేదు, ఉత్తరాషాఢ కార్తె
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వారాఫలం

**మేషం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభం.

**వృషభం :** సంతానం నూతన ఉద్యోగ విద్యావకాశాలు దక్కుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం :** ముఖ్యమైన వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**కర్కాటకం :** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం :** వృత్తి,వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు, చికాకులు తొలగిపోతాయి. వస్తులాభం.

**కన్య :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరకి పూర్తి చేస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**తుల :** సంతానం చేసే నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం :** విద్యార్థులు సాంకేతిక విద్యావకాశాలు పటందుతారు. ఇంటాబయటా మీదే పైచేయి.

**ధనుస్సు :** వివాహ ప్రయత్నాలు కొంతవరకు కలిసివస్తాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**మకరం :** ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం :** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**మీనం :** కుటుంబంలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డిని కలిసిన ట్రైనీ ఐపిఎస్ అధికారులు

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** శిక్షణలో ఉన్న ఐపిఎస్ అధికారులు బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సిఎస్ ను కలిసిన ట్రైనీ ఐపిఎస్ల్లో ఆంధ్ర ప్రదేశ్కు చెందిన మండ జావలి ఆల్ఫాన్స్ విజయ నగరం జిల్లాకు కేటాయించబడ్డారు. అలాగే గుంటూరు జిల్లాకు కేటాయించినకర్ణాటకకు చెందిన మనోజ్ రామనాథ్ హెగ్డే, కాకినాడకు కేటాయించ బడిన బీహార్కు చెందిన నవజ్యోతి మిశ్రా, తిరుపతికి కేటాయించబడిన మహారాష్ట్రకు చెందిన పాటిల్ దేవరాజ్ మనీష్, కోనసీమ జిల్లాకు కేటాయించబడిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రోహిత్ కుమార్ చౌదరిఉన్నారు. వీరందరికి పలు అంశాలపై సీఎస్ జవహర్రెడ్డి మార్గదర్శన ం చేసారు.శాంతి భద్రతల విషయంలో అనుసరించా ల్సిన విధానాలను గురించి వివరించారు.

## అమరావతి ఎక్స్ప్రెస్ నర్సాపురం వరకు పొడిగింపు

### - ఉదయ్ ఎక్స్ప్రెస్ గుంటూరు - నంద్యాల - కడప, రేణిగుంటల వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జనవరి 3 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ-హుబ్లీ-విజయవాడల మ ధ్య నడుపుతున్న అమరావతి ఎక్స్ప్రెస్ను నర్సాపూర్ వరకు పొడిగించడంతోపాటు, మ రో రెండు ఎక్స్ప్రెస్ రైలు సర్వీసుల గమ్య స్థానాలను కూడా వివిధ ప్రాంతాల వరకు పొడిగించారు. విజయవాడ-హుబ్లీ-విజయవాడల మధ్య తిరుగుతున్న నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్ప్రెస్, కోస్తాంధ్రలోని నర్సాపూర్ వరకు, విశాఖపట్నం-విజయవాడ-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/02 ఉదయ్ సూపర్ ఫాస్ట్ ఎక్స ప్రెస్ను గుంటూరు వరకు, నంద్యాల-కడప-నంద్యాల మధ్య తిరిగే నెంబర్ 07285/84 డెమో ప్రత్యేక రైలు సర్వీసును రేణిగుంట వరకు పొడిగించారు. ఇందుకు సంబంధించిన ప్రారం భోత్స వ ప్రధాన కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్రెడ్డి ఈ నెల 06న, నర్సాపూర్లో జరిగే ప్రధాన కార్యక్రమంలో ప్రారంభిస్తుండగా, గుం టూరు, రేణిగుంట, రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమాల ద్వారా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆన్లైన్ ద్వారా ప్రారంభించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఏర్పాట్లను డివిజన్ల డిఆర్ ఎంలు, సంబంధిత ఉన్నతాధికారులు చేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## రూ.38లక్షలు విరాళమిస్తే దాతపేరున అన్నప్రసాదాలు వడ్డింపు



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలకు అవకాశం కల్పించారు. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళమిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తారు. తిరుమలలోని వేలాది భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.

అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగలి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు, రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు.

# జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ముత్యాల చీర, కిరీటం బహూకరణ



**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి హైదరాబాదు వాస్తవ్యులు సుమారు రూ.పాతిక లక్షలు విలువ కల్గిన ముత్యాల చీర,కిరీటం, వడ్డాణం, వస్త్రం,పాదాలు బహూకరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్వామి అమ్మవార్ల భక్తులుగా ఉంటున్న హైదరాబాదుకు చెందిన రవి, గాయత్రీలు వారి పాప పేరు మీద విరాళం అందించారు.వీటిని వారు శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందజేసారు.గతంలో వలుమార్లు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అమ్మవారి వద్ద మొక్కుకున్నారు.వారు మొక్కును తీర్చుకుని బుధవారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తరువాత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో కలసి తాము విరాళం ఇవ్వటానికి సంబంధించి వివరించారు.విరాళం అందించిన వారు అమెరికాలో ఉంటున్నారు.భక్తితో అమ్మవారికి ముత్యాల చీర అందించాలని నిర్ణయించారు. వారు అందించిన విరాళంను ఆలయ మండలంలో ఎస్పిఎఫ్ సిబ్బంది సహాయంతో భద్రపరాచమని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారి గురుకుల్ రాజేష్ గురుకుల్, ఇఓ నూకార్జున, శివకిషోర్, స్థపతి కుమార్, రాజశేఖర్,సుదర్శనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ వంశపారంపర్య పౌరోహితం 'స్థానం' వారికే!

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వంశపారంపర్య పౌరోహితం స్థానం కుటుంబానికే ఉందని ఎవరో ఉద్యోగ రీత్యావచ్చిన వారికి వంశపారం పర్యత్వం లభించదని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దీక్షా గురుకుల్ ఎస్ఎంకె. స్వామినాథన్ గురుకుల్, సీనియర్ పౌరోహితులు సింగరాజు ప్రకాశం శాస్త్రి స్పష్టం చేసారు.ఇటీవల కొందరు తాము స్థానాచార్యులని చెప్పుకోవటం శోచనీయం అన్నారు. ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇక్కడ పురాతన కాలం నాటి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలున్నాయని వారు వివరించారు. 1983లో అప్పటి ప్రభుత్వం వంశపారంపర్యహక్కును రద్దు చేసినపుడు ఆలయానికి సంబంధించిన సమాచారంతో పాటు ఆస్తులనూ స్థానం కుటుంబం' అప్పగించిందన్నారు.

**స్థానం కుటుంబంలో ఐదుగురు . . .**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి కంటికి రెప్పలా ధూప దీప నైవేద్యాలకు అవకాశం ఆదాయాల్లేని రోజుల నుంచి పర్యవేక్షించే వారని సింగరాజు ప్రకాశం శాస్త్రి వివరించారు. స్థానం ముత్తుకుమారస్వామికి ఐదు గురు కుమారులని వివరించారు.వాకె పరశురాం గురుకుల్, చెంగల్రాయ గురుకుల్, కృష్ణమూర్తి గురుకుల్ వెంకటేశ్వర గురుకుల్, సదాశివగురుకుల్ అని వివరించారు.కృష్ణమూర్తి గురుకుల్ కుమారుడు ప్రస్తుత దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామి నాథన్ గురుకుల్ అని వివరించారు.ప్రస్తుతం డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ డాక్టర్గా రుయాఆసుపత్రిలో ఉద్యోగం చేసి 2014 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో పౌరోహితం చేస్తున్నట్లు వివరించారు. అయ్యావు గురుకుల్ అనే బాబూ గురుకుల్ తనకు 2014లో దీక్ష ఇచ్చారని 2015లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో తనను బాబు గురుకుల్తో కలసి పాల్గొన్నట్లు వివరించారు. తరువాత 2016లో మహాకుంభాభిషేకం నిర్వహణలో తానే ముందుండి నిర్వహించానన్నారు. తరువాత ఇటీవల సుమారు 8ఆలయాలకు కుంభాబిషేకం జరిపించానని తెలిపారు.

**భరద్వాజగోత్రీకులే అభిషేకానికి అర్హులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజా విధానాలు,స్వామి,అమ్మవార్ల మూరవిరాట్టులకు అభిషేకంచేసే అర్హత ఒక్క భరద్వాజ గోత్రీకులకే' ఉందని డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ స్పష్టం చేసారు. ఇందుకు వివాహమై శివదీక్ష తీసుకున్న వారే అర్హులన్నారు. తాను ఇక్కడ వరదా గురుకుల్, రాజేష్,సూరి గురుకుల్, తిరుత్తణికి చెందిన మరో అర్చకునికి దీక్ష ఇచ్చామని వివరించారు,ఎవరో వచ్చి తాము స్థానాచార్యులంటే సంప్రదాయాలున్నాయని స్వామి నాథన్ స్పష్టం చేసారు. వంశపారం పర్యంకు సంబంధించి సుప్రీం కోర్టులో తీర్పు ఇస్తూ సంప్రదాయాలు, ఆచారాలకు సంబంధించి స్థానం వారిని సంప్రదించాలంటూ పేర్కొన్నట్లు వివరించారు.

**వారసుడు పరశురాం గురుకులే!**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన వంశపారంపర్యంకు సంబంధించి 76 సంవత్సరాల సీనియర్ సింగరాజు ప్రకాశం శాస్త్రి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో అయ్యావు(బాబూ గురుకుల్) గురుకుల్ కుమారుడు పరశురాం గురుకుల్యే(అచ్చితా) అని స్పష్టం చేసారు.బాబూ గురుకుల్ మరణాంతరం పూర్తి బాధ్యతలు ఆయన తమ్ముడు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ పర్యవేక్షిస్తున్నారని ఆయన వారసుడు పరశురాం గురుకుల్ అని వివరణ ఇచ్చారు. కొంత కాలం సదాశివగురుకుల్ పర్యవేక్షించారని అయనకు వివాహం కాలేదు కాబట్టి వారసుడు అచ్చితా గురుకుల్యే అన్నారు.

**బీగాలు అయ్యావు గురుకుల్ ఇంటినుంచే . . .**

అయ్యావు గురుకుల్ మరణాంతరం ఆయన తమ్ముడు సదాశివగురుకుల్ ఇంటికి కొంత కాలం ఆలయానికి సంబంధించిన బీగాలు రాత్రి భద్రపరచుటకు దేవస్థానం అందించే వారని అయన మరణాంతరం మళ్లీ అయ్యావు గురుకుల్ ఇంటికే వస్తున్నాయని ఇప్పటికీ ఆ సంప్రదాయమే అమలు జరుగుతుందన్నారు. పరశురాం గురుకుల్కు వివాహమైతే దీక్ష ఇస్తామని స్థానం కుటుంబం వారసుడు ఆతనే అని స్పష్టం చేసారు. అయితే 1956లో ఆలయంలోని పోటు పక్కన ఓ చిన్న గదిని స్టోర్ రూంగా నిర్మించారని ఇక్కడ ఎలాంటి దేవుని విగ్రహాల్లేవని కాబట్టి ఆ గదిని తొలగించటంలో తప్పేమి లేదని స్పష్టం చేసారు.

## రైల్వే భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి

### - రైల్వే భద్రతా సమీక్షా సమావేశంలో జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జనవరి 3 ప్రభాతవార్త** ప్రస్తుత శీతాకాలంలో చలి తీవ్రతకు రైలు కమ్మిలు విరగడం, ఫ్రాక్చర్ కావడం, రైలు వెల్డింగ్లు తొలగిపోవడం రైలు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున భద్రతా కేటగిరి విభాగాలకు చెందిన సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ రైళ్లు నడపాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్కుమార్ జైన్ పేర్కొన్నారు. రైల్ నిలయం నుంచి ఆయన అదనపు జీఎంఆర్ ధనుంజయులతో కలిసి రైల్వే కీలక శాఖల ప్రిన్సిపాల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్లతోపాటు, జోనల్ పరిధిలోని రైళ్ల నిర్వహణ కార్యకలాపాలు, భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జోన్ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన డిఆర్ఎంలు మనీష్ అగర్వాల్, భర్దేశ్కుమార్ జైన్, లోకేష్ వైష్ణవ్, నరేంద్ర ఆనందరావు పాటిల్, రామకృష్ణన్, నీతి సర్కార్లతో వీడియో కన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైళ్లను సురక్షితంగా న డిపేందుకు సత్వర పరిస్థితులను అనుసరించవద్దని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, ట్రాక్ మెన్లు, రైలు రాకపోకల నిర్వహణలో నిమగ్నమైన క్షేత్రస్థాయి సిబ్బందికి సురక్షితమైన పని విధానాలను ఆచరణాత్మక ప్రదర్శనతోపాటు క్రమం తప్పకుండా రెగ్యులర్ కౌన్సెలింగ్ సెషన్లు అందించాలని ఆయన సూచించారు. రైళ్ల సురక్షితంగా వెళ్లేందుకు తనిఖీల ప్రక్రియను ముమ్మరం చేయాలన్నారు. పని ప్రదేశాలలో భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉండేలా తరచుగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భద్రతా కార్యాచరణ ప్రణాళికపై ఆయన మరింత విపులంగా చర్చించారు. సిబ్బంది పని వేళలపై కూడా చర్చించి, సిబ్బందికి తగినంత విశ్రాంతిని అందించేలా పక్కాగా ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని డిఆర్ఎంలకు ఆదేశించారు. జోన్లో ట్రాఫిక్ పనుల పురోగతి స్థితిగతులను సమీక్షించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ముఖ్యమైన పనులకు చేపట్టేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలంటే చంద్రబాబుకు చులకన

### : మంత్రి మేరుగు నాగార్జున



**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:**పేదలను చంద్రబాబు ఎప్పుడైనా పట్టించుకున్నారా ,ఆయన ఎస్సీలంటే చులకభావం ప్రదర్శించ లేదా ?అని మంత్రి మేరుగ నాగార్జున ప్రశ్నించారు. బీసీలు జడ్జిలుగా పనికిరారని లేఖలు రాసింది చంద్రబాబు కాదా చెప్పాలన్నారు. బుధవారం తాడేపల్లిలో మంత్రి మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు ఒక పొలిటికల్ బ్రోకర్ అని మంత్రి పైరయ్యారు. సీఎం జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరుగుతోందన్నారు. అంబేద్కర్ కోరుకున్న పాలన ఏపీలో ఉందని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానినైనా చంద్రబాబు నెరవేర్చారా అని ప్రశ్నించారు.మా పార్టీ అభ్యర్థులను చూస్తే భయం పుడుతోంది. అందుకే ఇష్టానుసారం రాతలు రాయిస్తున్నారు. ఓసీ నియోజకవర్గాలలో కూడా జగన్ ఇతరులకు అవకాశాలు కల్పిస్తున్నారు. అది చూసి భయంతో వణికిపోతున్నారు. చంద్రబాబుకు ఆయన పార్టీ ఇక కనుమరుగు అవుతుందనే భయం పుట్టింది. టీడీపీకి బీటీమ్ పురందేశ్వరి పార్టీ చంద్రబాబు కోసం తెగ తాపత్రయం పడుతోంది. ఆమె ఇంట్లో ఒక్కోకరు ఒక్కోక పార్టీలో ఉన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా పురందేశ్వరి మా పార్టీ గురించి మాట్లాడుతున్నారు. రాద్ధాంతం తప్ప సిద్ధాంతం లేని వ్యకినత చంద్రబాబు మా పార్టీలో ఎస్సీలను మార్చితే ఇంకో ఎస్సీకే అవకాశం వస్తుంది. అందరికీ అవకాశం కల్పించాలన్నదే జగన్ లక్ష్యం అందరం కలిసి జగన్ని గెలిపిస్తాం. ఎంఎస్ బాబు మా ఎమ్మెల్యే ఆయన మా వాడు. మా సీఎం జగన్ అందరివాడు, అందరికీ న్యాయం చేస్తారు. ఇప్పుడు టికెట్ రాకపోయినా సరైన రీతిలో జగన్ న్యాయం చేస్తారు. అని మేరుగ తెలిపారు.

## శ్రీవారి సేవలో సుగుణేంద్రతీర్థస్వామి



**తిరుమల,జనవరి 3 ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక ఉడిపి పుత్తిగమఠం పీఠాధిపతి సుగుణేంద్ర తీర్థస్వామి బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారికి టిటిడి ఆలయ అధికారులు ఇస్తికఫాల్తో స్వాగతం పలికారు. ధ్వజస్తంభం మొక్కిన సుగుణేంద్రతీర్థస్వామి సన్నిధిలో దేవదేవుడ్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేపు డయల్ యువర్ టిటిడి ఇఒ

**తిరుమల,జనవరి 3 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులపై తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు ఈనెల 5వతేదీ శుక్రవారం తిరుమలలో డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది.

దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.



## జనవరి 5నుండి ప్రజాక్షేత్రంలోకి చంద్రబాబు

### - వెంకన్న ఆశీస్సుల కోసం ప్రార్థించాం

### - ఎమ్మెల్సీ శ్రీకాంత్, రాంభూపాల్రెడ్డి



**తిరుమల,జనవరి 3 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తీరుపై ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతుల్నిచేయడానికి జనవరి 5వతేదీ నుండి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారని ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, రాంభూపాల్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలు విజయవంతంకావాలని, తగిన శక్తిని ప్రసాదించాలని దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికలకు తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలు అమలుపై మరింత విస్తృత అవగాహన కల్పించేందుకు టిడిపి నాయకులు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. గత నాలుగున్నరేళ్ల వైసిపి పాలన, ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారన్నారు. తిరుమలలో సామాన్యభక్తులకు దర్శనంలో జరుగుతున్న వివక్షత,వైసిపి నేతలకు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులుకు పెద్దపీట వేస్తున్నారనివిమర్శించారు. ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు, స్వయంగా వచ్చినా టిటిడి అధికారులు ప్రోటోకాల్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇది మంచిదికాదని, దేవుని దగ్గర అందరూ సమానమేనని భావించాలన్నారు. బుధవారం ఉదయం టిడిపి ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్,రాంభూపాల్రెడ్డి కుటుంబసభ్యులతో కలసి తిరుమలేశుని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గ్రానైట్ బ్లాస్టింగ్లను అరికట్టాలి గ్రామస్తులు, నేతల ధర్నా

### - ఇళ్లు బీటలు వారుతున్నా పట్టించుకోవడం లేదని ఆందోళన !!



**కుప్పంరూరల్, జనవరి 3 ప్రభాతవార్త :** మండలంలోని మిట్టపల్లి పంచాయతీ పరిధిలో ఓ క ంకర ఫ్యాక్టరీ వారు చేపడుతున్న గ్రానైట్ బ్లాస్టింగ్లను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న రామలింగం, సోము అనే ఇద్దరు వ్యక్తులు తమ సొంత గృహాలను నిర్మించుకునా న్నరు. అయితే ఇటీవల కాలంలో కంకర పరిశ్రమ వారు చేపట్టే గ్రానైట్ బ్లాస్టింగ్లతో తమ ఇళ్లు బీటలు వారినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాసింగ్ వల్ల పంట పొలాలు సైతం దెబ్బతింటున్నాయని పశువులపై పెద్ద పెద్ద రాళ్లు సైతం వచ్చిపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంగా కంకర పరిశ్రమ నిర్వాహకుల్ని అడిగితే తమకు దిక్కున చోటు చెప్పుకోమని పేర్కొంటున్నారని వాపోయారు. వైస్ ఎంపిపి షౌకత్ అలీ మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలో ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు కంకర పరిశ్రమ వారు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంగా ఇదివరకే జిల్లా కలెక్టర్కు సైతం ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఉన్నతాధికారులు ఎందుకో తగిన చర్యలు తీసుకోలేదని వాపోయారు. తమ పంచాయతీ ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కంకర పరిశ్రమకు వెళ్లే మట్టి రోడ్డును సైతం మధ్యలో తవ్వేశారు. కాగా సమాచారం అందుకున్న రెవెన్యూఅధికారులు, పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని గ్రామస్తులకు నచ్చజెప్పారు. గ్రామస్తులకు న్యాయం చేయాలని సర ్పంచ్ కోడెప్ప డిమాండ్ చేశారు.ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో చూడాలి.

## రిటర్న్గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధం మా సొమ్మును ఇవ్వడానికి జాప్యమెందుకు!

### - 12 గంటల దీక్షలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ

**చిత్తూరు, జనవరి 3 ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుంటే ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ పేర్కొన్నారు. రాష్ట్ర యుటిఎఫ్ పిలుపు మేరకు చిత్తూరు వివేకానంద విగ్రహం ఆవరణలో బుధవారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో దీక్ష జరిగింది. ఈ దీక్షను ఉద్దేవించి రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ తాము బడ్జెట్ నుండి ఎలాంటి సొమ్మును అడుగటం లేదని తాము పొదుపు చేసిన సొమ్మును తిరిగి ఇవ్వమని అడిగితే ప్రభుత్వం రాద్ధంతం చేస్తోందని, తమ సొమ్ముపై ప్రభుత్వ పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో సకాలంలో డిఎ, మెరుగైన పిఆర్సి, ప్రతి ఏడాది డిఎస్సీ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులైజేషన్, ఉద్యోగులపై నిర్భంధాలు వుండవని చెప్పిన ఈ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో సిఎం తమ విధానాలతో ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని చెప్తే అధికారులు ఆర్థిక పరిస్థితి దారుణంగా వుందని పేర్కొంటున్నారని ఇందులో ఏది నమ్మాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సోమశేఖర్నాయుడు, మణిగండన్, నాయకులు పిఆర్ మునిరత్నం, రెహానాబేగం, ప్రసన్నకుమార్, రఘుపతిరెడ్డి, దీనావతి, ఎస్పి బాషా, సిపి ప్రకాష్, జగన్మోహన్రెడ్డి, కృష్ణమూర్తి, రెడ్డప్పనాయుడు, దక్షిణామూర్తి, ఈశ్వర్ మహేంద్ర, డి.ఏకాంబరం, సరిత, పంటపల్లి సురేష్, గణేష్కుమార్, ఎంవి రమణ, మోహన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థిరాస్థి వివాదాలను స్వీకరించాలి - ఆదేశించిన కోర్టు

### - న్యాయవాదులు కోర్టులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేసిన వైనం

**విజయవాడ,జనవరి 3,ప్రభాతవార్త** స్థిరాస్థులకు సంబంధించిన వివాదాలను స్వీకరించమని, పెండింగ్లో ఉన్న కేసులను కొనసాగించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం బుధవారం ఆదేశాలు జారీ చేసిందని రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. గత సంవత్సరం డిసెంబరులో ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం నిబంధనల చెల్లుబాటును సవాల చేస్తూ రిట్ పిటీషన్ను దాఖలు చేయాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ బార్ కౌన్సిల్ సభ్యులు కె.చిదంబరం, ముప్పాళ్ళ సుబ్బారావు, జి.సుదర్శన రావులతో ఒక కమిటీని నియమించిందని తెలిపారు. సదరు కమిటీ ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో ఎపి లాండ్ టైట్లింగ్ చట్ట చెల్లుబాటును సవాల్ చేస్తూ రిట్ పిటీషన్ను దాఖలు చేశారని ఆయన తెలిపారు. బుధవారం ఈ పిటీషన్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో విచారణకు వచ్చిందని, ఈ కేసులో అడ్వకేట్ జనరల ఇప్పటి వరకు ఎపి లాండ్ టైట్లింగ్ చట్ట ంకు సంబంధించి ఎటువంటి నిబంధనలు రూపొందించలేదని, సెక్షన్ 4 క్రింద ఎటువంటి నోటిఫికేషన్ను జారీ చేయలేదని,ఎటువంటి వ్యవస్థను ఏర్పాటు చేయలేదని తన వాదనలు వినిపించారని, వాదనలు విన్న తర్వాత రాష్ట్రం లోని అన్ని సివిల్ కోర్టులు పెండింగ్లో ఉన్న కేసులను కొనసాగించాలని,

స్థిరాస్థికి సంబంధించిన వివాదాలను కూడ స్వీకరించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు.ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం యొక్క వివిధ నిబంధనలు పరిశీలించడానికి,తదుపరి వాదనల కోసం వచ్చే నెలకు పిటీషన్ను వాయిదా వేసిందని,కావున న్యాయవాదులు ప్రస్తుతానికి కోర్టులకు హాజరుకావాలని,బుధవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టిడిపిలో కేశినేని బ్రో వర్గాల రచ్చ

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు తెలుగుదేశం పార్టీలో విజయవాడ ఎంపీ కేశినేని నాని,ఆయనకు స్వయనా తమ్ముడు నాని వర్గా ్గల నడుమ తీవ్ర రచ్చ చోటు చేసుకుంది.రెండు వర్గాలు సవాల్, ప్రతిసవాళ్ళు చేసుకుని చొక్కాలు పట్టుకునే స్థాయికి చేరారు.ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు.విజయవాడ ఎంపీ నానికి ప్రత్యామ్నయంగా ఆయన సోదరుడు చిన్ని ఎంపీ అభ్యర్థిగా పోటీకి నిలపాలని అధిష్టానం ఆలోచన చేసింది.ఈ క్రమంలో విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీలో టీడీపీ ఇన్చార్జ్లు చిన్ని ఒన్ చేసుకుని,నాని పక్కన పెట్టా రు.గత మూడేళ్ళగా ఏ ప్లెక్సీ పైన టీడీపీ నియోజకవర్గాల ఇన్చార్జ్లు నాని ఫోటోను వేసిన పరిస్థితి లేదు.ఈ క్రమంలో నాని ఆయా నియోజకవర్గాల్లో తన కంటూ ప్రత్యేక వర్గాలను తయారు చేసుకున్నారు.ఇక ఈ రోజు తిరువూరు టీడీపీ కార్యాలయంలో టీడీపీ.జనసేన కార్యకర్తల సదస్సు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వేసిన ప్లెక్సీల్లో నాని ఫోటోలు లేకపోవడం,ఉన్న వాటిలో చిన్నవిగా ఉండటాన్ని కొందరు టీడీపీ కార్యకర్తలు గుర్తించారు.ఆ ప్లెక్సీలు చించేసారు.వారంతా నాని వర్గీయులు కావడంతో చిన్ని వర్గీయులు వారిపైకి దాడికి దిగారు.కుర్చీలను వారిపై విసారు.ఇరు వర్గాలు పోటాపోటీగా సవాళ్ళు చేసుకుంటూతీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది.

వార్త


ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

# వెంటాడుతున్న వీధికుక్కలు!

కుక్కల గుంపుదాడుల్లో గాయపడేవారు, మృత్యువాతపడేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రధానంగా చిన్నారులను వెంటపడి దారుణంగా కరచి రక్తం కళ్లచూస్తున్నాయి. మొన్న ఆ మధ్య హైదరాబాద్‌లో శునకాలదాడిలో నాలుగేళ్లబాలుడు ప్రాణాలు కోల్పోవడం అందరిని కలచివేసింది. అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న ఒక గ్రామంలో జరిగిన కుక్కల దాడిలో బాలుడు మరణించిన సంఘటన ఇప్పటికీ మరచిపోలేక పోతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని దంపతులు, కూలీ కోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్ల కుమారుడు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి తెగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. నడిరోడ్డుపై కుక్కలు విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేసిన ఆర్తనాదాలు ఎవరి గుండెను కరిగించలేకపోయాయి. అడ్డుకొని కాపాడలేకపోయారు. తీరా అడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. రక్తస్రావం పెరిగి ప్రాణాలు పోయాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఈ దాడులు పెరిగిపోయాయి. గత యేడాది కుక్కకాట్లతో ఆస్పత్రులను ఆశ్రయించిన వారిసంఖ్య దాదాపు లక్షాడెబ్బైవేలకు చేరింది. ఇది ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం)కు ఒక దశలో రోజుకు నాలుగువందల మంది యాంటి రేబిస్ ఇంజక్షన్ కోసం వచ్చే పరిస్థితికి చేరుకున్నదంటే ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో గత యేడాది దాదాపు లక్షాఎనభైవేల వరకు కుక్కకాటుకు గురైనట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. ప్రైవేట్‌గా చికిత్స పొందిన వారి సంఖ్య ఇంతకు రెట్టింపు ఉండవచ్చునని అంచనా. రాష్ట్రం మొత్తంలో అత్యధిక కుక్కకాటు కేసులు హైదరాబాద్‌లోనే నమోదు అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాలోనే కాదు దేశవ్యాప్తంగా ఈ కుక్కకాట్లు పెరుగుతున్నాయని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. కుక్కలను నియంత్రించేందుకు శస్త్రచికిత్సలు చేస్తున్నా ఆశించిన మేరకు లక్ష్యానికి చేరుకోలేక పోతున్నారు. దేశంలో 2012 నాటికి కోటిడెబ్బైఒక్క లక్షల వీధి కుక్కలు ఉండగా 2019 నాటికి ఈ సంఖ్య కోటియాభైమూడు లక్షలకు చేరుకుందని కేంద్రప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రకటించింది. దేశవ్యాప్తంగా 2021లో పదిహేడులక్షల మంది కుక్కకాట్లకు గురికాగా 2022 నాటికి ఇరవైలక్షలకు పెరిగింది. దేశంలో సగటున రోజూ ఐదువేల మందికిపైగా శునకాల దాడులో గాయపడుతున్నారు. అత్యధికంగా మహారాష్ట్రలో ఆ తర్వాత తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లో కుక్కకాటు కేసులు భారీగానే నమోదు అవుతున్నాయి. శునకాలను పట్టుకొని వాటికి సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్సలు చేయాల్సి ఉన్నా, చేస్తున్నామని అధికారులు రికార్డుల్లో రాసుకుంటున్నా ఆచరణలో అమలులోఅంతగా నోచుకోవడం లేదు. ఒకప్పుడు విషఆహారం పెట్టి కుక్కలను చంపి పూడ్చిపెట్టేవారు. బ్లూక్రాస్ వంటి జీవకారుణ్య సంస్థలు దానిపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో అలా చంపడం ఆపివేశారు. కుక్కకాటు ద్వారా వ్యాపిస్తున్న రేబిస్ వ్యాధి ప్రాణాంతకంగా తయారవుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న రేబిస్ మరణాల్లో ముప్పైఆరు శాతం భారత్‌లోనే చోటు చేసుకుంటున్నాయని రెండేళ్ల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల్లో యాభైఒక్క శాతం మంది పదిహేనేళ్లలోపు పిల్లలేనని రేబిస్ నియంత్రణకు కృషి చేస్తున్న 'గ్లోబల్ అలయెన్స్' సంస్థ ఎన్నడో వెల్లడించింది. దీనికి చికిత్స వ్యయం భారతీయ ఆర్థిక వ్యవస్థపై ప్రతి సంవత్సరం అదనంగా దాదాపు మూడు కోట్ల రూపాయల వరకు భారం పడుతున్నది. రేబిస్ ప్రాణాంతకమే అయినా నివారించదగినదే. 2030 నాటికి దేశంలో రేబిస్ పూర్తిగా ఆరికట్టడానికి ప్రభుత్వం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే వీధికుక్కల నియంత్రణ ఎంతో కీలకం. కుక్కల నియంత్రణకు సంబంధించి రాష్ట్రాల పంచాయతీ రాజ్ శాఖల నుంచి గ్రామపంచాయతీ కార్యాలయాల వరకు అందుతున్న ఆదేశాలను నిబంధనలను మూడుదశాబ్దాలు దాటిపోవస్తున్నా త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నాలు జరగడం లేదు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో అనేక ఆస్పత్రుల్లో కుక్క కరచిన తర్వాత జరగాల్సిన చికిత్సకు అవసరమయ్యే మందులు లేవనే చెప్పొచ్చు. ఇక జనంపై పడి విచక్షణారహితంగా కరిచే పిచ్చికుక్కలను పట్టిదూరంగా వదిలి వచ్చే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీలు కానీ, ఇటు పంచాయతీలు కానీ నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోకపోవడం వల్ల పెరిగిపోతున్నాయి. సీజన్ మారినప్పు డల్లా కొత్తనీరు వచ్చినప్పుడు వాటికి వ్యాధులు ప్రబలి పోతున్నాయి. వీధి కుక్కలకు వచ్చిన జబ్బులకు చికిత్స చేసే విధానం కానీ, సిబ్బంది కానీ చివరకు ప్రక్రియ కూడా లేదనే చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో అనేక మంది బాలలు ఈ కుక్కల బారినపడి ప్రాణాలు వదులుతున్నా పాలకులు అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంది. సంతతి నియంత్రణకు శస్త్రచికిత్సలు పెద్దఎత్తున చేపట్టాలి. కుక్కకాటుకు గురైన వారికి తక్షణం వైద్యసహాయం అందించే ఏర్పాటు చేయా లి. రేబిస్ చికిత్సకు అవసరమయ్యే అన్ని మందులు మండల కేంద్రాల్లో ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాటు తద్వారా వచ్చే రేబిస్ వ్యాధి మరెందరినో కబళించక తప్పదు.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే, ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసినదంతా ధైర్యమే.



మెక్ డొనాల్డ్

## ప్రజావాక్కు



### అవగాహన కల్పించాలి

వస్తుసేవలను వినియోగించేవినియోగదారుల హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీవస్తువుల వల్లప్రజలు నష్టపోయినప్పుడు వారు ఫిర్యాదుచేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ 'జాగృతి పేరుతో' 2005వ సంవత్సరం నుంచి మేలుకో వినియోగదారుడా మేలుకో అని పత్రిక టీవీ వంటి ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటి ప్రసార మాధ్యమాల్లో కనిపించడం లేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలోనాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేసి నష్ట పరిహారాన్ని పొందడానికి వినియోగదారుల కమిషన్ అనేది ఒకటుందని చాలామంది ప్రజలకు తెలీదు కావున వినియోగదారుల కమిషన్అధికారులు గ్రామస్థాయిలో ఉంటున్న ప్రజల దగ్గరి నుంచి మొదలు పట్టణ ప్రాంతాల్లోని వారందరికీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్ద ధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, యుద్ధసామాగ్రి తయారీలో వినిపించే ఘోరమైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాలసైలెన్సర్లరోద, చాలాప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు.

-జి. వేణు, హైదరాబాద్

### ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్ద కాలానికిపైగా భారతదేశంలో మహిళలకు చట్టసభల్లో 33శాతంరిజర్వేషన్‌లను కల్పించాలని చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కానీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం. ఈ బిల్లును వెంటనే అమలు చేయాలి.

-కె.నాగమణి, కొండాపూర్, జనగామ

### ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలు

ఇటీవల కాలంలో కొంత మంది వ్యక్తులు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని విమర్శించడం బాధాకరం. 18 సంవత్సరాలు భారతదేశ ప్రధానిగా పనిచేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహా మనిషి. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయం, సరిహద్దు దేశాలతో యుద్ధం వచ్చినా వెరవకుండా దేశాన్ని రక్షించిన వనిత. స్త్రీ అయి ఉండి ఆమె ఎంతో పాలనా దక్షతతో పాలించిన స్త్రీమూర్తి. ఎంతోమంది మగవారు ప్రధానులు వచ్చినా ఆమె పరిపాలన ముందు దిగదుడుపే. ఎమర్జెన్సీ, స్వర్ణదేవాలయంపై సైనిక చర్య లాంటి కొన్ని పొరపాట్లు చేసినా ఇవాలా మనదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించిందంటే ఇందిరాగాంధీ చలవే.

-సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేట జిల్లా

### పెరుగుతున్న యాచక వృత్తి

రోజురోజుకు యాచక వృత్తిలోకి యధేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. అన్ని అంగాలు సక్రమంగా ఉన్నప్పటికీ చాలా మంది బిచ్చం ఎత్తుతున్నారు. ఇలా బిచ్చగాళ్ల మాదిరి చాలా మంది అవతారం ఎత్తుతున్నారు. ఈ వృత్తిలోకి వస్తున్న వారిని అధికారులు ప్రత్యేక నిఘాలో ఉంచాలి. అన్ని అంగాలు సక్రమంగా ఉన్న వారు ఈ వృత్తిలో ఉండకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి. ఈ వృత్తిని కొద్దిమంది మానేసి స్వయంకృషితో బతికితే చాలా బాగుగా ఉంటుంది. ఏకారణం లేకుండా ఎవరు కూడా యాచక వృత్తిలోకి రాకుండా సంబంధిత అధికారులు చూడాలి.

-అరుణసాగర్, జోగులాంబ గద్వాల

### విద్యావ్యవస్థలో మార్పులు అవసరం

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాందిపలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 22,05,081మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దునే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-సి.చంద్రశేఖర్‌రావు, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉగ్రవాద నిర్మూలనే అన్నిదేశాల లక్ష్యం!

*ఇండియా జి-20 అధ్యక్షుడిగా ప్రధాని మోడీ నాయకత్వం ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ జి20 దేశాలు ఏకగ్రీవంగా ప్రతిపాదనలు చేశాయి. అలా జి-7, జి-10 దేశాలు కూడా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేశాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేసిన ఏ దేశం చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. భారత్ అంతర్గతంగా సమసిపోయిన 'ఖలిస్థాన్' ప్రత్యేక రాజ్యం ఏర్పాటుకు ఉగ్ర వాదం విదేశీ గడ్డపై చెలరేగుతుంది. ముఖ్యంగా కెనడా ఇంగ్లాండ్ దేశాలలో పంజాబ్ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా ఖలిస్థాన్ దేశంగా ప్రకటించమని డిమాండ్ చేస్తుంది. ఈ ఖలిస్థాన్ ఉగ్రవాదానికి కెనడా ప్రభుత్వం పెంచిపోషిస్తుంది. ఏదిఏమైనా ఉగ్రవాదం మానవాళి ప్రపంచంలో ఏమూలనైనా ప్రమాదమే. కనుక దానిని భారత్‌తోపాటు అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. అది ఐఎస్ఐఎస్ ఉగ్రవాదం అయినా, హౌతీ ఉగ్రవాదమైనా వ్యతిరేకించవలసిందే. పాలస్తీనా హమాస్ ఉగ్రవాదులను పూర్తిగా మట్టుపెట్టాలని ఇజ్రాయెల్ ప్రయత్నం చేస్తూనే 90 రోజులుగా యుద్ధం చేస్తుంది.*

డాక్టర్ కె. ఆసయ్య ఐఐఎస్

గతంలో ప్రపంచంలో 'ఉగ్రవాదం' ఒక లక్ష్యం కోసం ఏర్పడి ఆ లక్ష్యం నెరవేరగానే ఆ ఉగ్రవాదం, ఆ సంస్థలు అంతరించిపోయేవి. కాని నేడు ఆ ఉగ్రవాద సంస్థలు దేశాల సార్వభౌమాధికారాన్ని దక్కించుకొని పనిచేస్తున్నాయి. వీటిని నేడు నియంత్రించడం ఎలా? మానవాళి మారణహోమాన్ని తగ్గించేది ఎలా? అనేది పెద్ద ప్రశ్నగా మారిందంటే నమ్మశక్యంకాదు. మొదటి, రెండవ ప్రపంచాల యుద్ధానంతరం ప్రచ్ఛన్న యుద్ధాల వలన ఆయా దేశాల మధ్య తగాదాలు తీరేవి. కాని నేడు చిన్న, పెద్ద దేశాలు ప్రత్యక్ష యుద్ధాలకు తలపడి మానవత్వం లేకుండా దేశాలను, ప్రజలను నరకం లాంటి యుద్ధానికి నెట్టివేసి సంతోషిస్తున్నాయి. ఉగ్రవాదం, ఉగ్రవాదులు నిరుద్యోగం, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతూ తమ జీవితాలను, కుటుంబాలను కొనసాగించడానికి ఉగ్రవాదాన్ని ఒక ఉద్యోగంగా ఎంచుకొని ఉగ్రవాదానికి తలపడుతున్నారు. అందుకు ఆయా రాజ్యాలు ఈ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాయి. ప్రోత్సహిస్తున్నాయి. తద్వారా ఆయా వ్యక్తుల మధ్య, దేశాల మధ్య ఉన్న పొరపచ్చలు, విబేధాలు, సమస్యలు, భూమి, సరిహద్దులు, జలపంపిణీ లాంటి అంశాలు చక్కదిద్దుకుంటున్నాయి. ఈ ఉగ్రవాదాన్ని 1960నుండి ఉన్నా 1990లోను, 2000లోను ఉగ్రవాదం పెచ్చరిల్లిపోయింది. ప్రచ్ఛన్న యుద్ధం స్థానంలో ఉగ్రవాదం చోటు చేసుకొంది. ఉగ్రవాదాన్ని అణచివేయడానికి అంతర్జాతీయ వ్యవస్థలు, ప్రాంతీయ వ్యవస్థలు, స్థానికంగా దేశాలు ఎన్నో ప్రయత్నాలు చేసినా తగ్గకపోగా మరింత పెరిగిపోయింది. 1949లోనే ఇజ్రాయెల్ అరబ్బు దేశాల మధ్య జరిగిన యుద్ధాలలో మొస్సాద్ ఇజ్రాయెల్ సీక్రెట్ సంస్థ చేసిన చర్యలకు ఇజ్రాయెల్‌ను యుఎన్ఒ ఉగ్రవాద దేశంగా మొదట గుర్తించింది. 1949 నుండి మధ్య ఆసియా దేశాలలో ఉగ్రవాదం పుట్టి పురుడుపోసుకొని ఆయా దేశాల రక్షణకు సహకరిస్తుంది. 30-40 సంవత్సరాల కాలంలో ఉగ్రవాదంతో ముడిపడిన సంస్థలను ఆయా దేశాలు పెంచిపోషిస్తున్నాయి. అందులో పాకిస్థాన్ ఉగ్రవాదసంస్థలను పెట్టి పోషిస్తుందని అగ్రరాజ్యాలు గుర్తించాయి. అంతేగాక పాకిస్థాన్ దేశాన్ని ఉగ్రవాదానికి డెన్‌లా పనిచేస్తుందని ప్రకటించాయి. ఆ ఉగ్రవాద సంస్థలు తాలిబన్, జయిషే మహ్మద్, తారిక్ ఇ తారిక్, హిజిబుల్లా, ఐఎస్ఐఎస్, హమాస్, తారిక్ -ఇ-అన్వర్, హౌతీలని చెప్పుకోవచ్చు. ఈ సంస్థలలో పని చేయడానికి నిరుద్యోగులను ఆకర్షిస్తాయి. ఈ సంస్థలలో పనిచేయడానికి ధనం, డబ్బు ఆశచూపి యువకులను చేర్చుకొంటాయి. వారికి ఇచ్చే శిక్షణ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేందుకు ప్రోత్సహించుతాయి. చేరిన యువతకు డబ్బు రూపేణ చెల్లింపులు అధిక మొత్తంలో ఇస్తాయి. ఇటీవల ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థ అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ఆయా దేశాలలో ఉండే తమ వ్యతిరేకుల మీద ప్రయోగిస్తాయి. ఉగ్రవాదులలో పేరెన్నికగన్న వారు ఎంతో మంది ఉన్నారు. వారి ఆచూకి తెలుసుకొని వారిని లేకుండా చేస్తా



యి. సైన్యాలు కూడా రహస్యంగా ఆయా దేశాల ఉగ్రవాద సంస్థలకు ఉపయోగపడుతున్నాయి. అమెరికా సిఐఎ సంస్థ పెంచి పోషించిన అఫ్ఘానిస్థాన్‌లోని ఒసామా బిన్‌లాడెన్, తాలిబన్‌కు చెందిన వాడు అమెరికా తనను వాడుకొని వదిలివేసిందని అక్కసుతోనే అమెరికాలో రెండు ప్రపంచ వ్యాపార సంస్థల మీద హమాస్ బాంబు పేరుతో రెండు విమానాలను కూల్చివేశాడు. అంతేకాకుండా ఇజ్రాయెల్ దేశం తన అత్యాధునిక ఆయుధాలను ఉపయోగించి పాలస్తీనా దేశాన్ని ఆక్రమించి నియంత్రించుతుందనే దానికి విరుద్ధంగా పాలస్తీనాలోని 'హమాస్' ఉగ్రవాద సంస్థ ఇజ్రాయేల్‌ను మధ్య ఆసియా నుండి పూర్తిగా తొలగించాలనే లక్ష్యంతో పనిచేస్తుంది. ఈహమాస్‌కు ఆర్థిక, రక్షణ, రాజకీయ మద్దతును ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించే దేశాలు అందిస్తున్నాయి. పాలస్తీనా, లెబనాన్, సిరియా, ఈజిప్ట్, ఖతార్, ఇరాన్, ఇరాక్‌లు వీరికి మద్దతును తెలిపే వాటిలో రష్యా కూడా ఆయుధాల రూపేణ సహాయం చేస్తుంది. ఇజ్రాయెల్ రహస్య వ్యవస్థకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ తదితర దేశాలు సైనిక, ఆయుధ యుద్ధ సామాగ్రిని అందించి సహాయపడుతున్నాయి. అమెరికా సైన్యం అఫ్ఘానిస్థాన్‌నుండి వైదొలగగానే అఫ్ఘానిస్థాన్‌ను తాలిబన్ ఉగ్రవాదులు ఆక్రమించుకొని ఉగ్రవాద ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. అంతకుముందున్న ప్రజాస్వామ్య పోకడలు, మహిళా స్వేచ్ఛ, చదువు ఉద్యోగం వంటివి చేయకుండా కట్టడి చేస్తూ పాకిస్థాన్, చైనా ప్రభుత్వాల మద్దతుతో పాలన వ్యవహారాలను నడుపుతుంది. 2001 నుండి అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్‌ల ఉగ్రవాదులు పరిపాలన చేస్తున్నారు. అంతేకాక హమాస్ ఉగ్రవాదులు పాలస్తీనీయులుగా గాజా, వెస్ట్‌బాంక్‌లో ప్రభుత్వాలను నడుపుతున్నాయి. హమాస్ సంస్థకు పెట్రో డాలర్ లభ్యం కావడంతో భూగర్భంలో బంకర్‌లను నిర్మించి, అండర్‌గ్రౌండ్ రహస్యస్థావరాలను కోట్లాది డాలర్లు హెచ్చించి ఆయుధాలు, రాడార్లు డ్రోన్లు నిర్మించుకొని శత్రుదేశమైన ఇజ్రాయెల్ మీద దాడులుచేస్తుంది. అంతేకాకుండా ఖతార్‌లోని హౌతీ ఉగ్రవాదసంస్థ ఇజ్రాయెలీ ఐ.డి.యస్ స్థావరాల మీద, ఎయిర్‌పోర్టు మీద బాంబుల వర్షం కురిపించి ఎంతో నష్టాన్ని ఇజ్రాయెల్‌కు కలుగ చేసింది. ఇరాన్ తన ఆయుధ సంపత్తి డ్రోన్లు రాకెట్‌ల ద్వారా ఇజ్రాయెల్ మీద దాడులు చేసింది. అయినా ఇజ్రాయెల్ తన ఆత్మవిశ్వాసాన్ని వీడకుండా అన్ని దేశాలు కార్యకలాపాలను కొనసాగిస్తుంది. ఇరాన్ రష్యా నుండి ఆయుధాలను తెచ్చుకొని యుద్ధాలకు వాడుతుంది. ఉగ్రవాదాన్ని అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. కాని పూర్తిగా ఏదేశం ఉగ్రవాద నిర్మూలను కోరుకోవడం లేదు. ఇటీవల ఇండియా జి-20 అధ్యక్షుడిగా ప్రధాని మోడీ నాయకత్వం ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ జి20 దేశాలు ఏకగ్రీవంగా ప్రతిపాదనలు చేశాయి. అలా జి-7, జి-10 దేశాలు కూడా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేశాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపాదనలు చేసిన ఏ దేశం చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. భారత్ అంతర్గతంగా సమసిపోయిన 'ఖలిస్థాన్' ప్రత్యేక రాజ్యం ఏర్పాటుకు ఉగ్రవాదం విదేశీ గడ్డపై చెలరేగుతుంది. ముఖ్యంగా కెనడా ఇంగ్లాండ్ దేశాలలో పంజాబ్ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా ఖలిస్థాన్ దేశంగా ప్రకటించమని డిమాండ్ చేస్తుంది. ఈ ఖలిస్థాన్ ఉగ్రవాదానికి కెనడా ప్రభుత్వం పెంచిపోషిస్తుంది. ఏదిఏమైనా ఉగ్రవాదం మానవాళి ప్రపంచంలో ఏమూలనైనా ప్రమాదమే. కనుక దానిని భారత్‌తోపాటు అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. అది ఐఎస్ఐఎస్ ఉగ్రవాదం అయినా, హౌతీ ఉగ్రవాదమైనా వ్యతిరేకించవలసిందే. పాలస్తీనా హమాస్ ఉగ్రవాదులను పూర్తిగా మట్టుపెట్టాలని ఇజ్రాయెల్ ప్రయత్నం చేస్తూనే 90 రోజులుగా యుద్ధం చేస్తుంది. ●

# యుద్ధం కోసం ఉబలాటపడుతున్న ఉ.కొరియా

కనుమ ఎల్లారెడ్డి

ఉత్తర కొరియా అధ్యక్షునికి మతి భ్రమించినట్లు ఉంది. లేకపోతే యుద్ధానికి సిద్ధంగా ఉండండి అని తమ దేశ రక్షణ వ్యవస్థను శాసిస్తాడా! నిజంగా ఇది చాలా బాధాకరం. యుద్ధాలు ఎటువంటి విపత్కర పరిస్థితులు తెస్తాయో, ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా దెబ్బతింటుందో తెలిసినట్లు లేదు. ముఖ్యంగా దేశపౌరులు ఏమనుకుంటారో అనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా పోయింది. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్, తెచ్చిన, తెస్తున్న పరిణామాలు, నష్టాలు ఏస్థాయికి చేరుకున్నాయో, మళ్లీ వాటిని గాడిలో పెట్టాలంటే తలకుమించిన భారం అవుతుంది. అసలు దేశ ప్రజలు ఎన్ని ఇక్కట్లకు గురి అవుతారో, ప్రజల సంక్షేమమే పట్టని ప్రభుత్వంపై ఎన్ని విమర్శలు వస్తాయో తెలియనట్లు లేదు. ఒకపక్క గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులు, మరోపక్క, పసిపిల్లలు, గర్భిణీ స్త్రీల ఆర్తనాదాలు, వృద్ధుల పాట్లు ఇవన్నీ యుద్ధం తెచ్చే నష్టాలే. ప్రపంచశాంతితో పయనించాలి. చేతనైతే ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆపే ప్రయత్నం చేయాలి. తదుపరి గాజాలో కాల్పుల విరమణ జరపాలి. ఆ దిశలో తన ప్రయత్నాలు జరిపితేచాలు. తర్వాత ఏ దేశంపై ముందు కాలుదువ్వుతున్నాడో ఆ ప్రయత్నం చేస్తే పర్యవసానాలు ఎలా ఉంటాయో తెలుస్తుంది. యుద్ధం అంటే మాటలు కాదు. అయినా ఉత్తర కొరియాకు అంత అవసరం ఏమొచ్చింది. ఏమి చూసుకుని యుద్ధానికి సన్నద్ధులు కండి అని పిలుపు ఇస్తుంది. తను బలంగా ఉంది. రష్యాతో స్నేహ సహకారం అదే స్థాయిలో చైనాతో కూడా సహకారం ఉండనే ఉంది. ఎటొచ్చి అమెరికాతో పోరు సల్పాలనే ఆశ ఉంది. అందుకనేమో ఇటీవల కొన్ని క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణి పరీక్షించడం చేసింది. అవి విజయవంతం అయ్యాయి అని చంకలు గుద్దుకుంటుంది. అది చూసే యుద్ధానికి సై అని సంకేతాలు ఇస్తోంది. ముందు దక్షిణ కొరియాను భయపెడితే తద్వారా ఏయే దేశాలు దాని పక్షం నిలుస్తాయో తెలుస్తుంది అనే ఆలోచనలో



ఉంది. అమెరికా, దక్షిణ కొరియా పక్షం ఉంటుందని ఉత్తర కొరియాకు తెలుసు. ఆ నిమిత్తమే కిమ్ ఇటువంటి ప్రకటన చేసి ఉండొచ్చు. ఇక్కడ కిమ్ ఒకటి గుర్తుపెట్టుకోవాలి. అబేధ్యమైన అగ్రదేశం గురించి సరైన అవగాహన కిమ్‌కు తెలుసో లేక రెండు అగ్రదేశాలు (చైనా, రష్యా) తనకు మద్దతు ఇస్తాయో అనే ఆలోచనలో ఉన్నారు. ఇది కిమ్‌కు తగదు. అమెరికాతో పెట్టుకుని ఏమి సాధించలేదు. కేవలం బాలిస్టిక్ క్షిపణి విజయం అయింది అనే అపోహలో ఉన్నాడు. అమెరికా దగ్గర వాటిని మించి, వాటిని నిర్వీర్యం చేసే అస్త్రాలు ఉన్నాయి. అనవసర ప్రకటనలు చేసి అంతర్జాతీయ అశాంతికి కారకుడు కాకూడదు. ముందు ఐక్యరాజ్యసమితి ఇటువంటి ప్రకటనలు చేయకుండా నిరోధించాలి. యుద్ధానికి సంబంధించి ఏదుకుడు ప్రకటన రాకుండా నిరోధించాలి. రష్యా, ఉక్రెయిన్, యుద్ధం తాజాగా గాజాపై ఇజ్రాయెల్ దాడులు చూసి ఐక్యరాజ్యసమితి ఎందుకు నిరోధించలేదో కిమ్ గ్రహించినట్లు ఉన్నాడు. సమతి మెతకతనం గ్రహించే దూకుడు ప్రకటనలు, యుద్ధం అన్నీ సమస్యలకు మూలం. రెచ్చగొట్టిన నిబ్బరం ఉండాలి. అది తెలిసే భారత ప్రధాని 'ఇది యుద్ధాల కాలం కాదు' అని చెప్పారు. దేశాలు నిర్మాణాత్మక అభివృద్ధి కోరుకోవాలి. సహనం ఉండాలి. సహకారం ఉండాలి. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలని శాయశక్తుల కృషి చేశారు చేస్తున్నారు. గాజాలో కూడా కాల్పుల విరమణ జరుగుతుంది. ఈ నూతన సంవత్సరంలో అన్ని సర్దుకుంటాయి అనే నమ్మకంతో మోడీ ఉన్నారు. అదే ధోరణి కిమ్ అవలంబించి శాంతి మంత్రం పాటించాలి. కిమ్, మోడీ ఇరువురు కలసి శాంతికి బాటలు వేస్తూ అంతర్జాతీయ వేదికపై 'శాంతి మా లక్ష్యం' అని ప్రకటన చేస్తే విశ్వమంతా సంతోషిస్తుంది. దానికి ఎలాగు అమెరికా సంఘీభావం ప్రకటిస్తుంది. కనుక అంతర్జాతీయ శాంతికొత్తపుంతలు తొక్కుతుంది. చర్చల ద్వారానే అన్ని సమస్యలు పరిష్కరించబడతాయి. విశ్వం శాంతిగా ఉంటుంది. ఆ రోజు కోసం ఎదురుచూద్దాం. ●

# ఏ ఎన్నికల్లోను గెలుపే శాశ్వతం కాదు!

నాదెండ్ల శ్రీనివాస్

నరేంద్రమోడీ 2014లో ప్రధాని అయినప్పటి నుంచి ప్రధానంగా 2019లో రెండోసారి గెలిచినప్పటి నుంచి భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై ఒత్తిడి ఎక్కువైంది. మోడీ ప్రభుత్వం ఎన్నికల పర్యవేక్షణ వ్యవస్థను బలహీనపరిచింది. తనకు అనుకూలంగా తీర్పులు ఇచ్చే విధంగా న్యాయమూర్తులను సుముఖం చేసుకున్నది. చట్టాన్ని అమలు చేసే సంస్థలను ప్రత్యర్థులపైన ప్రయోగించడం నేర్చుకొని నాయకుడు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయించింది. ప్రభుత్వాన్ని విమర్శించే పోస్టింగులను సోషల్ మీడియా నుంచి తొలగించేందుకు నిఘా సంఘాన్ని నియమించింది. వీటన్నింటినీ అధికారంలో ఉండడం వల్ల మోడీ శక్తి పెరిగింది. ఎన్నికలలో విజయాలను ప్రత్యర్థుల నోళ్లు మూయించేందుకు వినియోగించుకోవడంలో భారతీయ జనతాపార్టీ ప్రావీణ్యం సంపాదించి, 2024లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా గెలుపు ప్రతిపక్షాలకు అసాధ్యమయ్యే విధంగా పావులు కదుపుతోంది. అయితే భారత ప్రజాస్వామ్యానికి ప్రాణభిక్ష పెట్టే ఓటు ఏమీ చేస్తుందోనని ప్రజలు నేడు ఎదురు చూస్తున్నారు. హంగరీలో ప్రజాస్వామ్యవ్యవస్థ కుంగిపోయినప్పుడు అంతర్జాతీయంగా చేసిన హడావుడి కంటే జనాభా ప్రకారం ప్రపంచంలో అతిపెద్ద దేశంగా ఉన్న ఇండియాలో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లినప్పుడు హాహాకారాలు వినిపించాలి. కానీ ఇండియా భౌగోళికంగా ఉన్న పరిస్థితుల కారణంగా ఆ దేశంపైన ప్రపంచ ప్రజాస్వామికదేశాలు విమర్శలు అంతగా చేయడంలేదు. ఇండియాలో ప్రజాస్వామ్య వ్యవస్థకు జరుగుతున్న అపకారాన్ని గురించి మాట్లాడటం మోడీకి ఇబ్బందికరంగా పరిణమిస్తుంది. కాబట్టి మాట్లాడకుండా ఉండటమే మేలని అమెరికన్ ఎంటర్‌ప్రైజ్ ఇనిస్టిట్యూట్ సీనియర్ ఫెలోగా పనిచేస్తున్న సదానంద ధూమే వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో 2002లో ముస్లింలపైన జరిగిన దాడులను ప్రోత్సహించారన్న అభిప్రాయంతో నరేంద్రమోడీ అమెరికాలో అడుగు పెట్టడాన్ని 2005లో నిషేధించారు. కానీ ఇప్పుడాయన అమెరికాలో అత్యంత విలువైన అతిథి. భారత ప్రజాస్వామ్యంలో ప్రస్తునెలకొన్న సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే బిజెపి, ఆర్ఎస్ఎస్ గురించి తెలుసుకోవాలి. ఒకప్పుడు గాంధీ నాయకత్వంలో దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా కుదురుకున్న రాజకీయ పార్టీ బిజెపి. దాని వెన్నుదన్నుగా సిద్ధాంత బలం కలిగిన ఆర్ఎస్ఎస్ ఉంది. కాంగ్రెస్ ఉదారవాద లౌకిక వ్యవస్థను కోరుకుంటే ఆర్ఎస్ఎస్ హిందూ మతవాదాన్ని అనుసరించే భారతదేశాన్ని ఆపేక్షిస్తున్నది. మోడీ ఇండియాలో ఏమి చేశారో అర్థం చేసుకోవాలంటే రెండు అజెండాలను కలిపి అమలు జరిపితే ఏమి అవుతుందో ఊహిస్తే చాలు. వాటిలో మొదటి అజెండా ప్రధానమంత్రిగా హిందూత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి హిందువుల సమాజాన్ని ఓటర్లనూ విభజించడం. రెండవది న్యాయవ్యవస్థ, పర్యవేక్షకసంస్థలు, స్వేచ్ఛాయుతమైన మీడియా, ప్రతిపక్షాలను బలహీనపరిచే విధంగా తన చేతుల్లో సర్వశక్తులనూ కేంద్రీకృతం చేసుకోవడం. ఈ రెండింటిలో ఒక అజెండా మరో అజెండాకు శక్తి ప్రసాదిస్తుంది. హిందువులలో ఎంతమంది తన హిందూత్వ వాదాన్ని ఆమోదిస్తారో మోడీప్రాబల్యం అంతగా పెరుగుతుంది. ఈ అజెండాల అమలు ఫలితంగా ప్రభుత్వాలు మధ్యస్థంగా వ్యవహరించాలనే నియమం నీరుగారిపోతుంది. అధికారపార్టీకి అనుకూలమైన వ్యవస్థలో ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. దీనితో అధికార పార్టీ గెలుస్తూ ప్రతిపక్షం నిర్వీర్యం అవుతూ వస్తుంది. మోడీ ఎదుగుదలకు ముందు బిజెపి ఎన్నికల విజయాలు పరిమితమైనవి. సమాజంలో సంపన్నులుగా, కాషాయ పార్టీ ఆర్థిక విధానాలనూ, సామాజిక ధోరణులనూ సమర్థించేవారు మాత్రమే బిజెపికి ఓటుచేసేవారు. విద్యాసంస్థల్లోనూ, ప్రభుత్వ ఉద్యోగాలలోనూ రిజర్వేషన్లు అమలు చేసి చారిత్రకంగా పీడనకు గురైన వర్గాలసంక్షేమం కోసం కొనసాగుతున్న ప్రయత్నాలను సహించని అగ్రవర్ణాల వారిలో కొందరు బిజెపి సమర్థకులలో ఉన్నారు. కులవ్యవస్థను రూపుమాపడానికి జరిగే ప్రయత్నాలనూ, రిజర్వేషన్లనూ బిజెపి వ్యతిరేకిస్తుంది. మోడీహయాంలో బిజెపి పేద, నిమ్న వర్గాల హిందువులలో కొంతవరకూ వేళ్లూనింది. కానీ దాని అసలు పునాది అయిన అగ్రవర్ణాలను వదులుకోలేదు. 2019 నాటికి పేద హిందువులు కూడా సంపన్న హిందువులతో పాటు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. మోడీఅధికారంలోకి వచ్చిన అనంతరం హిందూత్వ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో సాధించిన విజయం కీలకమైనది. ఇంతవరకూ బిజెపి సాధించిన విజయాలు భావజాలానికి సంబంధించినవే. పౌరసత్వ సవరణచట్టం, కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని తొలగించే చట్టం, పాఠ్యాంశాలలో భారత చరిత్రలో ముస్లింల పాత్రను తగ్గించడంలేదా ఎత్తివేయడంలాంటివి అన్నీ బిజెపి సైద్ధాంతిక పోకడలకు నిదర్శనాలు. జమ్మూకాశ్మీర్ ఒక్కటే ముస్లింలు మెజార్టీ ఉన్న రాష్ట్రం. పాకిస్థాన్‌తో వివాదం ఉన్న రాష్ట్రం కూడా అదే. 2019లో మోడీ రద్దు చేసేవరకూ జమ్మూకాశ్మీర్‌కి ప్రత్యేకప్రతిపత్తి ఉండేది. వాస్తవానికి హిందువులలో విభేదాల పరిష్కారం చేయడంకంటే కూడా ప్రధానమైనది ముస్లింలతో హిందువులకు ఉన్న విభేదాలనే విషయాన్ని ప్రచారం చేయడంలో బిజెపి రాజ్యశక్తిని వినియోగించింది. భారత ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడటం ఇది మొదటిసారి కాదు. అంతర్యుద్ధం పోకడలు స్పష్టంగా కనిపిస్తున్న దశలో మోడీలాగానే ప్రజలలో ప్రాబల్యం కలిగిన కాంగ్రెస్ ప్రధాని ఇందిరాగాంధీ అత్యయిక పరిస్థితి ఎమర్జెన్సీని 1975జూన్‌లో ప్రకటించారు. ఆర్ఎస్ఎస్ నాయకులతోసహా ఇందిరాగాంధీ రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేసి జైల్లోకుక్కించారు. మార్చి1977లో అత్యయిక పరిస్థితిని ఆకస్మాత్తుగా ఎత్తివేశారు. ఇందిరాగాంధీ ఎన్నికలు ప్రకటించారు. కాంగ్రెస్ ఓడిపోయింది. ఐచ్ఛికంగానే ఇందిర అధికారం నుంచి తప్పుకున్నారు. తర్వాత జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి కాంగ్రెస్ ఆధిక్యం గల వ్యవస్థ పోయి ఆరోగ్యకరమైన బహుపార్టీల వ్యవస్థ అమలులోకి వచ్చింది. మోడీ కూడా అంతే. భారత ప్రజాస్వామ్యం ఇంకా చచ్చిపోలేదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎందుకంటే 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. బిజెపిని ఓడించవచ్చని ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో, కర్ణాటకలో ప్రజలు నిరూపించారు. ●

04-01Pg5:Layout 1 1/1/02 5:56 AM Page 1



# భారత్‌లో యేటేటా పెరుగుతున్న కేన్సర్ కేసులు

## మూడేళ్లక్రితం 12 లక్షల కొత్తకేసులు, 9.3 లక్షల మరణాలు

## లాన్సెట్ ఆసియా ప్రాంతీయ అధ్యయన నివేదిక వెల్లడి



**న్యూఢిల్లీ,జనవరి 3:** భారత్‌లో కేన్సర్‌కేసులు యేటికేడాది పెరుగుతున్నాయి. అంతర్జాతీయ సర్వేసంస్థల అధ్యయనంలో కేసులు గణనీయంగాపెరిగినట్లు ప్రకటించాయి. లాన్సెట్ ఆగ్నేయాసియా ప్రాంతీయ హెల్త్‌జర్నల్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ చైనా, జపాన్‌తో పాటు భారత్‌లోకూడా భారీగా కేసులు వస్తున్నట్లు వెల్లడించింది. 2019లో అయితే 12 లక్షల కొత్తకేసులు నమోదుకాగా 9.3 లక్షల మంది మరణించినట్లు ధృవీకరించింది. ఆసియాలోని మూడు అగ్రరాజ్యాల్లో కొత్తకేసులు,మరణాలు కూడా పెరుగుతుండటం అందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. కొత్తకేసుల్లో ఒక్క చైనా దేశంలోనే 48 లక్షల వరకూ వచ్చాయి. 27 లక్షలమంది చనిపోయినట్లు లాన్సెట్‌ప్రకటించింది. జపాన్‌లో కూడా తొమ్మిది లక్షల కొత్తకేసులురాగా 4.4 లక్షలమంది చనిపోయారని స్పష్టంచేసింది. అంతర్జాతీయంగా నిపుణులైన పరిశోధకులు ఈ సర్వేను నిర్వహించారు. వీరిలో కురుక్షేత్ర నీట్, ఎయిమ్స్ జోధ్‌పూర్ వైద్యనిపుణులు కూడా ఉన్నారు. మొత్తం 29 రకాల కేన్సర్‌లను పరీక్షిస్తే 49 ఆసియాదేశాల్లో గణనీయంగాపెరుగుతున్నాయి. 1990 నుంచి 2019వరకూ కూడా ఈకేసులుపెరుగుతూ వస్తున్నాయని, వారిఅధ్యయననివేదికలో వెల్లడించాచు. కేన్సర్లలోకూడా ఎక్కువగా టిబిఎల్ అంటే శ్వాసనాళం, గొంతు, ఊపిరితిత్తులు వంటి మూడు రకాల కేన్సర్లు ఎక్కువగా ఉన్నాయని, వీటిలో ఊపిరితిత్తులకేన్సర్ మరింతగా సోకుతున్నట్లు వెల్లడించింది. మొత్తం 13 లక్షలకేసులు ఈకేటగిరీలో ఉంటే 12 లక్షలమంది చనిపోయినట్లు తెలిపారు. పురుషుల్లోనే తరచూ వస్తోందని, మహిళల్లో కొంత తక్కువగానే ఉందన్నారు. ఇక మహిళలకు సంబంధించి సర్వైకల్ కేన్సర్ ఎక్కువ సోకుతోంది. అనేక ఆసియా దేశాల్లో వ్యాప్తిస్తున్న వివిధ రకాల కేన్సర్లలో ప్రత్యేకించి సర్వికల్ కేన్సర్ మహిళల్లో ఎక్కువ ఉందన్నారు.టిబిఎల్, రొమ్ముకేన్సర్,పెద్దపేగు, పురీషనాళం కేన్సర్‌లు ఎక్కువవస్తున్నాయి. ఒక పొత్తిడుపు, నాన్‌మెలనోమా స్కిన్ కేన్సర్‌కూడా ఇటీవలికాలంలో ఎక్కువ సోకుతున్నది. ఇక ధూమపానం, మద్యపానం ఎక్కువ సేవించేవారిలోనే ఇవి ఎక్కువ వస్తున్నాయి. వీటివల్ల వ్యాపిస్తున్న వాతావరణ కాలుష్యం వంటివి మొత్తం 34 కారణాల్లో కీలకంగా ఉన్నట్లు వైద్యనిపుణులు వెల్లడించారు. ఆసియాలో పెరుగుతున్న వాయుకాలుష్యంకూడా ఒకందుకు కారణమన్నారు. టాప్ పది దేశాల పరంగా ఆసియాలో భారత్,నేపాల్, ఖతార్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాల్లోకూడా ఎక్కువ ఉంది. ప్రపంచ వాయు సూచీ ఆధారంగా చూస్తే కేన్సర్‌కారకాలు ఎక్కువ ఈ దేశాల్లోనే ఉన్నట్లు తెలిపింది. పారిశ్రామిక అనుసంధానిత వాతావరణ కాలుష్యం, పారిశ్రామిక ఆధారిత ఆర్థిక వృద్ధి, పట్టణీకరణ, గ్రామాలనుంచి పట్టణాలకు వలసరావడం వంటి వాటితోపాటు మోటారు వాహనాల వినియోగంకూడాపెరిగిందని అంచనా వేసారు. అలాగే పొగాకు ఉత్పత్తులు ఖైనీ, ఘుట్కా, వక్కలు వంటివి పాన్‌మషాల వంటి వాటి వినియోగం ఆందోళనకరమేనని ప్రత్యేకించి భారత్, బంగ్లాదేశ్, నేపాల్‌లలో ఈ అలవాట్లు ఎక్కువ ఉన్నట్లు ప్రస్తావించింది. ప్రపంచ దేశాల్లోని మొత్తంకేసుల్లో 32.9శాతం భారత్‌లోనే కేన్సర్ మరణాలున్నాయని కొత్తకేసుల్లో 28.1 శాతం పెదవి, స్వరపేటిక కేన్సర్‌లు ఎక్కువ ఉన్నట్లు తేలింది. 50శాతం ఈ తరహా కేన్సర్‌కు పొగలేని పొగాకు సేవనం ఎక్కువయిందనిభారత్‌తోపాటు దక్షిణాసియాలో మరింతగాపెరిగిందని అన్నారు. అల్పాదాయ, మధ్యాదాయ దేశాలపరంగాచూస్తే కేన్సర్‌నుంచి విముక్తి అయ్యేందుకు రోగులకు ఆర్థికభారంకూడా పెరుగుతోందన్నారు. చికిత్స ఆలశ్యంకావడం, కేన్సర్ గుర్తింపులో జాప్యంవంటివి ప్రతికూలంగా ఉన్నాయని లాన్సెట్ నివేదిక తెలిపింది.



# జపాన్‌లో 62కు చేరిన మృతుల సంఖ్య

**టోక్యో, జనవరి 3:** జపాన్‌లో భూకంపం ధాటికి మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకు 62 మంది మృతులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. భవన శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ ఈ సంఖ్య మరింత పెరగొచ్చని తెలిపారు. జపాన్‌లో జనవరి 1న రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో వచ్చిన భూకంపానికి ఇషికావా ప్రిఫెక్చర్ అతలాకుతలమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా నోటో ద్వీపకల్పం తీవ్రంగా ప్రభావితమైంది. వేలాది భవనాలు కుప్పకూలాయి. మరి కొన్ని ఇళ్లు మంటల్లో దగ్ధమయ్యాయి. ఈ ఘటనల్లో 62 మంది మృతి చెందడంతో పాటు మరో 300 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 20 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. దాదాపు 32 వేల మంది నిరాశ్రయులుగా మారారని, వారంతా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు.

### పొంచిఉన్న మరో ఉపద్రవం

తీర ప్రాంతంలోని సుజు పట్టణంలో దాదాపు 90 శాతం ఇళ్లు ధ్వంసమైనట్లు మేయర్ మషురో ఇజుమియా తెలిపారు. ఇప్పటికీ చాలా మంది సాయం కోసం వేచి చూస్తున్నారని స్వయంగా జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదా బుధవారం తెలిపారు. వారందరినీ ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహా స్థానిక యంత్రాంగాలన్నీ క్షేత్రస్థాయిలో ముమ్మరంగా సహాయక కార్యక్రమాల్లో నిమ్నగమైనట్లు వెల్లడించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమన్నారు. మరోవైపు జపాన్‌లో బుధవారం భారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేసింది.



# షార్ నుంచి జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సిద్ధం

### ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం కక్ష్యలోకి

**శ్రీహరికోట (తడ), జనవరి 3 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి త్వరలోనే జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. ఈ రాకెట్ ద్వారా భారతీయ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలోకి చేరితే దేశానికి ఎంతో సమాచార సేవలు అందుతాయి. అయితే రాకెట్ ప్రయోగం ఈ నెలలో ఉంటుందా, ఫిబ్రవరిలో జరుగుతుందా అన్నది స్పష్టం కాలేదు. శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై రాకెట్‌ను మాత్రం సిద్ధం చేసినట్లు సమాచారం. ఇదిలావుంటే ఈ నెల 1న పిఎస్‌ఎల్‌వి సి58 రాకెట్ ద్వారా ఎక్స్‌పోశాట్‌తోపాటు మరో తొమ్మిదిపేలోడ్లను శాస్త్రవేత్తలు అంతరిక్షంలోని రెండు కక్ష్యల్లోకి విజయవంతంగా చేర్చారు. మళ్లీ అంతలోనే మరో ప్రయోగానికి సిద్ధం కావడం విశేషం.

# ఇండియా కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్?




**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న తరుణంలో విపక్షపార్టీల కూటమి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలనుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో జేడీయూ నేత నితీశ్ కుమార్‌ను కన్వీనర్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. విపక్షాల ఇండియా కూటమిలో బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కీలకపాత్ర పోషించనున్నట్లు కనిపిస్తోంది. ఆయన కూటమి కన్వీనర్‌గా నియమితులు కానున్నట్లు సమాచారం. కొద్దిరోజుల్లో విపక్షపార్టీలన్నీ వర్చువల్‌గా సమావేశమై ఈ నిర్ణయాన్ని ఆమోదించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ఈ నియామకం కాంగ్రెస్ పార్టీ జేడీయూ నేత నితీష్ కుమార్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌తో చర్చించిందని తెలుస్తోంది.ఈ ప్రతిపాదిత నియామకంపై కూటమిలో మిగతా పార్టీలలో సంప్రదింపులు జరిగాయి. కీలకపార్టీ అయిన అప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా తన మద్దతు ప్రకటించారని ఆ వర్గాలు వెల్లడించాయి.ఈ ఏడాది జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజీపీ గద్దె దించే లక్ష్యంతో కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలు కలిసి 'ఇండియాకూటమిని ఏర్పాటు చేశాయి. గత నెల కూటమి నాలుగో సమావేశం జరిగింది. ఈ భేటీలో విపక్ష కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మమతా బెనర్జీతో పాటు పలువురు సీనియర్ నేతలు ప్రతిపాదించారు.ప్రధాని అభ్యర్థిత్వంపై ఇప్పుడే ప్రకటన చేయొద్దని ఖర్గే వారించినట్లు తెలుస్తోంది.'తొలుత సమిష్టిగా పోరాడదాం..ఆ తర్వాత ప్రధాని అభ్యర్థిని నిర్ణయిద్దాం' అనిచెప్పినట్లు సమాచారం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఎదుర్కొనే వ్యూహాలు ఉమ్మడి ప్రచారం,పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వంటి అంశాలే ప్రధాన అజెండా ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.

# పట్టాభిషేకం ఆశించినా వనవాసం తప్పదు!

## సొంత నియోజకవర్గం ప్రజలతో మాజీ సిఎం చౌహాన్



**భోపాల్, జనవరి 3:** తాను ఎప్పటికీ ప్రజల్లోనే ఉంటానని, ప్రజలతోనే కొనసాగుతానని, చచ్చేంత వరకూ కూడా ఇక్కడిప్రజలను వీడి వెళ్లలేనని మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. కొన్నిసార్లు పట్టాభిషేకం జరగాల్సిన తరుణంలో ప్రవాసం కూడా వెళ్లాల్సివస్తుందని, కార్యకర్తల మనోధైర్యమే తన బలమని అన్నారు. రాజతిలకం దిద్దుతారని భావించిన తరుణంలో కొన్నిసార్లు వనవాసం కూడా తప్పదని ఆయన పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో భారీ ఎత్తున బిజెపి విజయం సాధించినప్పటికీ పార్టీ మాత్రం మోహన్‌యాదవ్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. బుద్ని నియోజకవర్గంలోని షాగంజ్ పట్టణంలో జరిగిన సభలో ఆయన ఉద్వేగంగా మాట్లాడుతూ తాను ఎప్పటికీ ప్రజలమధ్యనే కొనసాగుతానని, ప్రత్యేకించి తనను ఎంతగానో ఆదరించిన సోదరీమణుల మధ్యనే గడుపుతానని అన్నారు. అంతేకాకుండా గత నరపభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు కొనసాగేలా చూడటం తన కర్తవ్యమని అన్నారు. లాడ్లీ బెహనా సీనకంతోపాటు ప్రతి కుటుంబంలో ఒకరికి ఉదోనయగం, రైతుల సంక్షేమం వంటివి ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.

కొత్త ప్రభుత్వం వీటిని ముందుకు తీసుకెళ్లగలదని ఆయన విశ్వాసం వ్యక్తంచేసారు. బుద్ని అసెంబ్లీ స్థానంనుంచేచౌహాన్ 1.04 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్‌ప్రత్యర్థి విక్రమ్ మస్తాల్‌పై ఆయన భారీ మెజార్టీ సాధించారు. భయ్యా మీరెక్కడికీ వెళ్లవద్దు. మామా మాతోనే ఉండాలి అంటూ పెద్దపెట్టున మహిళలు, యువత నినాదాలు చేయడంతో చౌహాన్ ఒక్కసారిగా ఉద్విగ్నభరితం అయ్యారు.

# హేమంత్ సోరెన్ సన్నిహితుడి ఇంట్లో ఇడి సోదాలు!

**న్యూఢిల్లీ, జనవరి 3:** రాజస్థాన్, ఝార్ఖండ్‌లోని 12 ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం తెల్లవారుఝాము నుంచి సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అక్రమ మైనింగ్, మనీ లాండరింగ్‌కు సంబంధించిన కేసుల్లో తనిఖీలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మీడియా సలహాదారు అభిషేక్ ప్రసాద్ ఇంట్లోనూ సోదాలు కొనసాగుతున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఒక వార్తా సంస్థ వెల్లడించింది. హజారీబాగ్ డిఎస్పీ రాజేంద్ర దూబే నివాసంలోనూ తనిఖీలు జరుగుతున్నట్లు సమాచారం. ఝార్ఖండ్, రాజస్థాన్‌లో సాహిబ్‌గంజ్ జిల్లా కలెక్టర్‌కు చెందిన ఇళ్లలోనూ సోదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇడి నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

మనీలాండరింగ్ కేసుతో సంబంధముందని ఆరోపిస్తూ హేమంత్ సోరెన్‌కు గతంలోఇడి పలుసార్లు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. వీటిని తిరస్కరిస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిపై ఝార్ఖండ్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఇడి విచారణకు హాజరయ్యేందుకు సోరెన్‌కు మరో అవకాశమిచ్చింది. ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో



పేర్కొంది. మరోవైపు రాష్ట్రంలో అక్రమ మైనింగ్ వ్యవహారంతో సంబంధం ఉందన్న ఆరోపణలపై సోరెన్‌ను 2022 నవంబరులో ఇడి తొమ్మిది గంటలపాటు విచారించింది.

# అశోక్ గెహ్లాట్ కుమారుని ఆస్తులపై ఇడి సోదాలు



**జైపూర్,డిసెంబరు 3:** ఫారెక్స్ ఉల్లంఘటన కేసులో కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గహ్లోత్ ఆస్తులపై ఇడి నేడు సోదాలు నిర్వహిస్తోంది. రాజస్థాన్‌కు చెందిన హాస్పిటాలిటీ గ్రూప్ ట్రిటాన్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,వర్ధ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం శివశంకర్ శర్మ, రతన్‌కాంత్ శర్మ కార్ రెంటల్ సర్వీస్‌లో వైభవ్ గెహ్లాట్ వ్యాపార భాగస్వామిగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం.వైభవ్ గెహ్లాట్ మారిషస్‌కు చెందిన 'శివ్నార్ హోల్డింగ్స్' అనే షెల్ కంపెనీ నుంచి అక్రమ నిధులను ముంబయికి చెందిన ట్రిటాన్ హోటల్స్‌కు మళ్లించారని రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులకు ఫిర్యాదు చేశారు. 2,500 షేర్లను కొనుగోలు చేసి నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. ఈ కేసుకు సంబంధించి గత ఏడాది అక్టోబర్‌లో ఇడి ముందు వైభవ్ హాజరయ్యారు.

# హామాస్ డిప్యూటి కమాండర్ హాతం!



**జెరూసలెం,జనవరి 3:** సలేహ్ అరౌరీపై దాడితో హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. కాల్పుల విరమణపై చర్చలు నిలిచిపోయాయి.తమ సంస్థ అగ్రనేత సలేహ్ అరౌని ఇజ్రాయెల్ డ్రోన్ మట్టుపెట్టడంపై హమాస్ ఆగ్రహంగా ఉంది. గాజాలో మిగిలిన బందీల విడుదల, కాల్పు విరమణ కోసం జరుగుతున్న చర్చలను నిలిపివేసింది.ఈ విషయాన్ని ఆల్ ఆరేబియా పేర్కొంది.హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా స్పందిస్తూ.. అరౌరీ హత్యను ఉగ్రచర్యలో పోల్చారు. లెబనాన్ సార్వభౌత్వాన్ని ఇజ్రాయెల్ ధిక్కరించినందన్నారు.ఈ దాడికి ముందు.. హమాస్ -ఇజ్రాయెల్ మధ్య డీల్ కుదిరే అవకాశం ఉందన్న వాదనలు వినిపించాయి. ఇప్పటికీ హమాస్ చెరలో 129 మంది ఉన్న విషయం తెలిసిందే.బందీల కుటుంబీకులు మంగళవారం ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహును కలిసి హమాస్‌తో ఒప్పందం కోసం ఒత్తిడి చేశారు. తాము ఇప్పటికీ చర్చలు కొనసాగిస్తున్నామని.. వీటికి తుది గడువు విధించలేదని ఇజ్రాయెల్ ప్రధాని అన్నారు. సలేహ్ అరౌరీ హమాస్ అల్-కస్సం బ్రిగేడ్ వ్యవస్థాపకుల్లో ఒకడు. లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన ఈ డ్రోన్ దాడి.. 2006 తర్వాత అతి పెద్దది. ఇజ్రాయెల్ బయట కూడా హమాస్ నాయకత్వాన్ని వేటాడుతామని నెతన్యాహు ప్రభుత్వం చేసిన ప్రకటనలో భాగంగా ఈ దాడి జరిగింది. దీనిని లెబనాన్ ప్రధాని నజీబ్ మికాటి ఖండించారు. తమ దేశాన్ని సంక్షోభంలోకి లాగేందుకు జరిగిన దాడికి అభివర్ణించారు. సలేహ్ అరౌరీ 2010 నుంచి హమాస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఈ సంస్థ ఉపనేతగా 2017లో ఎన్నికయ్యారు. ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షలిట్ అప్పగింత ఒప్పంద చర్చల్లో కీలకపాత్ర పోషించాడు.ముఖ్యంగా ఇరాన్ హమాస్ మధ్య సంబంధాల బలోపేతంగా అరౌరీ పాత్రే చాలా కీలకం. అతడి మరణం ఒక రకంగా ఇరాన్‌కూ ఇబ్బందికరమే.

2015లో అరౌరీలో అమెరికా గ్లోబల్ టెర్రరిస్ట్‌గా పేర్కొంది. అతడి సమాచారం అందిస్తే 5 మిలియన్ డాలర్ల బహుమతిని ప్రకటించింది. బీరుట్‌లో అరౌరీపై డ్రోన్ దాడి సమాచారాన్ని ఇజ్రాయెల్ గోప్యంగా ఉంచింది. తన మిత్రదేశమైన అమెరికాతో కూడా ఉంది... సంప్రదించుకోలేదు. గాజాలోని అల్-ఫిషా హాస్పిటల్‌ను హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు కమాండ్ సెంటర్‌గా వాడుకొన్నాయని అమెరికా ధ్రువీకరించింది. అమెరికా రహస్య ఇంటెలిజెన్స్ సమాచారం దీనిని వెల్లడించింది.హమాస్, సీజేఐ సంస్థలు ఇక్కడ బందీలను దాచినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ దళాలు ఇక్కడకు రావడానికి ముందే వారిని తరలించినట్లు వెల్లడించింది.

# మహిళా రిజర్వేషన్‌కు మోకాలొడ్డిన లెఫ్ట్, కాంగ్రెస్

## కేరళలో ప్రధానిమోడీ




**త్రిశూర్,జనవరి 4:** మహిళా రిజర్వేషన్ బిల్లును కావాలనే వామపక్షాల పార్టీలు, కాంగ్రెస్ పార్టీ జాప్యంచేసాయని ప్రధానిమోడీ ఆరోపించారు. అదే భారతీయ జనతాపార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసి తమ కర్తవ్యాన్ని నిరూపించుకున్నదని ప్రధాని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన నారిశక్తి వందన్ అభియాన్ ఇపుడు చట్టరూపంలోకి వచ్చిందని చెప్పిన మోడీకేరళలో భారీ ఎత్తున జరిగిన మహిళా సదస్సులో పాల్గొన్నారు. ఈ బిల్లు కారణంగానే రిజర్వేషన్లతో మహిళా సాధికారతను మరింత పెంచవచ్చన్న లక్ష్యంతోనే మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వామపక్ష, కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళా శక్తిని తక్కువ అంచనావేసాయని ప్రధాని ఆరోపించారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు లోక్‌సభలో మహిళా బిల్లును జాప్యంచేసాయని అయినా కూడా ఇపుడు చట్టరూపంలోకి తీసుకురాగలిగామన్నారు. నిరుపేదలు, మహిళ, యువత, రైతుల సంక్షేమం అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని, వీరి అభ్యున్నతే దేశ అభివృద్ధి అని మోడీ అన్నారు. కేంద్రం అమలుచేస్తున్న అభివృద్ధి కార్యకలాపాల వల్లనే దేశంలో ఇపుడు మోడీస్ గ్యారంటీ అన్న నినాదం పెరిగిందన్నారు. ట్రిపుల్‌తలాక్‌నుంచి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ప్రసాదించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఎల్డీఎఫ్, యుడిఎఫ్ కూటమిలు కేరళలో ప్రభుత్వాలు ఏర్పాటుచేసాయని తెలిపారు. మహిళలకోసం ఏకార్యక్రమాలు చేయలేదన్నారు. ట్రిపుల్ తలాక్ పట్ల గతంలోని పార్టీలు పట్టించుకోలేదని, తనను ఆశీర్వదిచేందుకు ఇకనకడికి చాలామంది మహిళలు వచ్చారని అన్నారు. వారణాసినుంచి ఎంపి కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాశీని శివ నగరంగా పిలుస్తారన్నారు. మహిళా సదస్సులో పాల్గొనడంద్వారా ప్రధానిమోడీ కమ్యూనిస్టుల కంచుకోటలో కాలుపెట్టినట్లయింది. వాయనాడు నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. అందువల్లనే కాంగ్రెస్‌పైనా పరోక్ష విమర్శలు గుప్పించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మోడీ కేరళ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

# మరోసారి ఇడి విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు..

**న్యూఢిల్లీ, జనవరి 3:** మద్యం కుంభకోణం కేసులో విచారణకు హాజరుకావడం లేదని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సమాచారం ఇచ్చారు. కేజ్రీవాల్‌కు ఇప్పటివరకు మూడుసార్లు ఇడి నోటీసులు ఇచ్చింది. బుధవారం ఆయన విచారణకు హాజరు కావాల్సిఉంది.కానీ తానురావడంలేదని ఇడికి సిఎం సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఆప్ స్పందించింది. 'దర్యాప్తు సంస్థకు సహకరించడానికి కేజ్రీవాల్ సిద్ధంగాఉన్నారు. ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఈనోటీసులుఎందుకుపంపారు? ఎన్నికల్లో ప్రచారం చేయకుండా అడ్డుకునే ప్రయత్నం ఇది. ఆయన్ను అరెస్టుచేసే ఉద్దేశంకనిపిస్తోంది' అని పార్టీ ఆరోపించింది. మద్యంకుంభకోణం కేసులో ఇప్పటికే సిబిఐ కేజ్రీవాల్‌ను విచారించిన విషయం విదితమే.

# జపాన్ అణుప్లాంట్‌లో పెరిగిన నీటి మట్టం



**టోక్యో, జనవరి 3:** జపాన్‌లో భూకంపానికి గురైన ఇషికావా ప్రిఫెక్చర్‌లో తాజాగా ప్రమాద ఘంటకలు మోగుతున్నాయి. నోటో ప్రాంతంలోని షికా అణువిద్యుత్ ప్లాంట్‌లో నీటిమట్టం పెరిగినట్లు తనిఖీల్లో తేలింది. దీనిని నిర్వహిస్తున్న హోకురికు ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ సిబ్బంది సునామీ హెచ్చరికల అనంతరం తనిఖీలు చేశారు. సముద్రపు జలాలను తీసుకొనే చోట నీటి మట్టం దాదాపు మూడు మీటర్లు పెరిగినట్లు గుర్తించారు. సాధారణంగా ఈ ప్లాంట్‌లోని కూలింగ్ వ్యవస్థ కోసం సముద్ర జలాలను వినియోగిస్తారు. ఈ ప్లాంట్‌లోని 1వ రియాక్టర్ వద్ద నిర్మించిన నాలుగు మీటర్ల రక్షణ గోడ కొన్ని సెంటిమీటర్ల మేరకు ఒరిగిపోయినట్లు సిబ్బంది గుర్తించారు. బయటి నుంచి విద్యుత్తును లోపల రియాక్టర్లకు పంపించే ట్రాన్స్‌ఫార్మర్ పైపులు దెబ్బతిన్నాయి. కొన్ని వ్యవస్థలు పనిచేయడంలేదు. దీంతోపాటు భూకంపం కారణంగా ఏర్పడ్డ పగుళ్ల నుంచి చమురు లీకేజీ అవుతున్నట్లు అనుమానాలున్నాయి. బయటకు వచ్చిన చమురును గుర్తించేందుకు వీలుగా పనులు చేపట్టారు. ఈ ప్లాంట్‌లోని 1,2 నెంబర్ల రియాక్టర్లు చాలా కాలంగా ఉపయోగంలో లేవని చెబుతున్నారు. రియాక్టర్‌లోని సంక్లిష్ట పరికరాలకు ఇతర మార్గాల్లో విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరోవైపు ఇషికావా ప్రిఫెక్చర్‌లోని షికా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో స్వల్ప స్థాయి పేలుడు సంభవించి, ఏదో కాలిపోతున్న వాసన వచ్చిందని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ తెలిపింది. భూకంపం వచ్చి 48 గంటలుదాటినా మధ్యజపాన్‌లో వేల కుటుంబాలకు నీరు, విద్యుత్ అందుబాటులోకి రాలేదు. ఇషికావా, వాజిమా, సుజు నగరాల్లో 40 వేల గృహాలకు బుధవారం ఉదయం వరకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేదు. ఇషికావాలో 95 వేల ఇళ్లకు నీటి సరఫరా నిలిచిపోయింది.

# అసోంలో ఘోర ప్రమాదం

## 14 మంది దుర్మరణం

**దిస్‌పూర్(అసోం), జనవరి 3:** అసోంలోని దిస్‌పూర్‌ప్రాంతంలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. 45 మందితో వెళుతున్న బస్సు ఓ ట్రక్కుని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 14 మంది మరణించారు. 27 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం తెల్లవారు ఝామున ఈప్రమాదంజరిగింది. తీన్‌సుకియాలోని తిలింగ మందిర్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. తీన్‌కతియాలోని తిలింగ్‌మందిర్‌కు వెళ్లడానికి 45 మంది బుధవారం ఉదయం మూడు గంటలకు బయలుదేరారు. మరికొద్దినిమిషాలు అయితే గమ్యస్థానానికి చేరుకుంటారు. ఈ క్రమంలోనే దేర్గావ్‌వదనదకు రాగానే ఎదురుగా వచ్చిన ట్రక్కును ఢీకొట్టింది. మార్గరీటా బొగ్గ క్షేత్రంనుంచి బొగ్గులోడ్‌తోవస్తున్న ట్రక్కును ఈ వాహనం ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో 14మంది అక్కడికక్కడే మరణించారని పోలీసులు తెలిపారు.

మృతదేహాలను పోస్టుమార్టానికి పంపినట్లు వెల్లడించారు. 27 మంది తీవ్రంగా గాయపడానడరని తెలిపారు. క్షతగాత్రులను జోర్హాట్ మెడికల్‌కాలేజికి తరలించినట్లు పేర్కొన్నారు. కొందరిపరిస్థితి విషమంగా ఉందని మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

# దుర్గమ్మ శరణుఘోషతో పరవశించిన బెజవాడ

## - దీక్ష విరమణలకు భారీగా తరలివచ్చిన భవానీలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 3, ప్రభాతవార్త' :** దుర్గమ్మ భక్తులు ఎంతో ప్రీతిపాత్రంగా ధరించే భవానీ మాల విరమణలు మొదటిరోజు బుధవారం నాడు పెద్దఎత్తున భవానీలు తరలివచ్చారు. జై దుర్గ, జైజై దుర్గ అంటూ వారు చేస్తున్న శరణుఘోషతో ఉరకలేస్తున్న కృష్ణమ్మ తీరం బెజవాడ నగరం పరవశించింది. వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భవానీ మాల విరమణలకు, దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, కొబ్బరికాయలు కొట్టేఏర్పాట్లు, ఇరుముడి పాయింట్లు, హోమగుండాలు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కెవిఎస్ రామారావు స్వయంగా పరిశీలించారు. భక్తులకందుతున్న సౌకర్యాలపై ఎప్పటికప్పుడు ఏఇఓలతో, సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. బుధవారం మొదటిరోజు ఉదయం 6 గంటలకు దుర్గమ్మ దర్శనం ప్రారంభమవగా అప్పటికే తరలి వచ్చిన భవానీలు క్యూలైన్ల ద్వారా దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున వేచివున్నారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ 7వ తేదీ వరకు ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటలవరకు దుర్గమ్మ దర్శించుకునేలా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ సుమారుగా 50వేల నుండి లక్ష మంది వరకు భవానీ భక్తులు దుర్గమ్మ దర్శనానికి తరలి రావచ్చుని, చివరి రెండు రోజులు లక్ష నుండి లక్షన్నర మంది వరకు భవానీలు తరలి రావచ్చని అంచనాతో ఏర్పాట్లు చేశామన్నారు. ఉచిత దర్శనానికి 2 క్యూలైన్లు, రు.100 ల టికెట్ దర్శనానికి, రు.300 ల టికెట్ బంగారు వాకిలి దర్శనానికి ఒక క్యూలైన్ చొప్పున మొత్తం 3 క్యూలైన్లు వినాయకుడి గుడి వద్ద నుండి ఏర్పాటు చేశామన్నారు. ఓం టర్నింగ్ పాయింట్ వద్ద అదనపు ఉచిత దర్శన క్యూలైన్, రు.300 దర్శనానికి ఒక క్యూలైన్ లతో కలిపి మొత్తం 5 క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. దర్శన టికెట్లు విఎంసి ఆఫీస్ (ప్రధాన మున్సిపల్ కార్యాలయం), ఆలయ టోల్‌గేట్, ఓం టర్నింగ్‌పాయింట్‌ల వద్ద కరెంట్ బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. కొండకింద శివాలయం మెట్ల దిగువన 4 హోమగుండాలు ప్రారంభించామన్నారు. 110 స్టాండ్‌లను ఇరుముడి సమర్పణలకు ఏర్పాటు చేయగా అక్కడ పెద్దఎత్తున భవానీలు ఇరుముడులు సమర్పించారు. ఈ సందర్భంగా ఇఓ 17లక్షల లడ్డూలు అందుబాటులో వుంచామన్నారు. కనకదుర్గానగర్‌లో 11 ప్రసాదం కౌంటర్లుఏర్పాటు చేశామన్నారు. సీతమ్మవారి పాదాల వద్ద 500, పున్నమి ఘాట్‌వద్ద 200, భవానీ ఘాట్ వద్ద 100 వెరసి మొత్తం 800 షవర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతమున్న 157 మందితోపాటు అదనంగా 150 మంది మొత్తం 300 మంది పారిశుద్ధ్య సిబ్బంది, మరియు 800 మంది విఎంసి వారి సిబ్బంది పారిశుద్ధ్య చర్యలు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతమున్న 150 మందికి అదనంగా 300 మందిని కలిపి 450 మంది సెక్యూరిటీని ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతమున్న 200సిసి కెమేరాలతో పాటు అదనంగా 55 కేమరాలను ఏర్పాటు చేశామన్నారు. కమాండ్ కంట్రోల్‌రూం వద్ద, జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీస్ కమీషనర్ కార్యాలయం వద్ద వీక్షించుటకు వీలుగా సిసి కేమెరా కంట్రోల్‌రూం ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు పబ్లిక్ అడ్రసింగ్‌సిస్టం ద్వారా సూచనలు చేసేలా చర్యలు తీసుకున్నారు. భవానీలు దర్శనానంతరం గోశాల ఎదురుగా మొక్కులు చెల్లించుకున్నారు.



వేదోక్తంగా అగ్నిగుండం ప్రారంభం

# జాతీయ రహదారిపై కారు, ద్విచక్ర వాహనం ఢీకొని తండ్రి,కొడుకు మృతి

**కంభం, జనవరి 3, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా కంభం మండలం జంగంగుంట్ల సమీపంలో బుధవారం కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న రవి అతని కుమారుడు(ఆరు)ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం కంభంలో కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న రవి అతని ఆరేళ్ల వయసు గల కుమారుడికి ఆరోగ్యం బాగాలేక మార్కాపురంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు చికిత్స నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనం చేస్తుండగా.. కంభం నివాసి అయిన ఆచారి అతని భార్య తన సొంత పనుల మీద మార్కాపురం వెళ్తుండగా ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. రవి అతని కుమారుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మధ్యాహ్నం సమయం కావడంతో ఎటువంటి వాహనాలు లేకపోవడంతో అతివేగంగా వెళ్తున్నాడని ఈ ప్రమాదానికి ప్రధమ కారణమని కారు నడుపుతున్న వ్యక్తిదేనని, సమీపంలో పొలం పని చేసుకుంటున్న రైతులు వివరించారు. హఠాత్తుగా పెద్ద శబ్దం రావడంతో రైతులు ఏమి జరిగిందో అన్న భయంతో అటుగా రోడ్డు వైపు చూడగా కారు ఢీకొట్టిందని, అమాంతం ద్విచక్ర వాహనంపై ఉన్న బాలుడు సుమారు 20 అడుగుల మేర పైకి లేచి కింద పడటంతో తల నుజ్జునుజ్జు కావడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. బాలుని తండ్రి రవి అతనికి కూడా తలకు తీవ్ర గాయాలు కాగా రెండు కాళ్లు విరిగిపోవడం, చేతులు విరిగిపోవడంతో అతను కూడా అక్కడికక్కడే మృతి చెందాడని రైతులు చెప్పారు. కార్లో ఉన్న భార్య భర్తలకు స్వల్ప గాయాలయ్యాయని ఇద్దరిని కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విషయం తెలుసుకున్న 108 సిబ్బంది హుటాహుటీన సంఘటన స్థలానికి వచ్చే లోపలే ఇద్దరు మృతిచెందారని పోలీసు వారికి సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అలాగే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని కంభం పోలీసు వారు తెలిపారు.

# అంతర్జాతీయ తెలుగు మహా సభల ప్రతినిధులకు రాపిడో యాభై శాతం రాయితీ

## - పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 3, (ప్రభాతవార్త):** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరం గైట్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభల ప్రతినిధులకోౕ రాపిడో సంస్థోౕ యాభై శాతం రాయితీని బైక్, టాక్సీ ఆటోలపై ప్రకటించినట్లు పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు రాపిడో సంస్థ తన సేవలు అందిస్తు_ందని, జనవరి 4 నుండి 8 వరకు తెలుగు మహా సభల ప్రాంగణంనకు రాజమహేంద్రవరం పట్టణం నుండి సేవలుోౕ ఎపి 2024ు కూపన్ కోడ్‌ను ఉపయోగించి సేవలు పొందవచ్చని రాపిడో రైడ్ సంస్థ స్థాపకుడు గుంటుపల్లి పవన్ తెలిపారన్నారు.

# ఫిష్ ఆంధ్ర రెస్టారెంట్ ప్రారంభించిన కేంద్రమంత్రి

**పాలకొల్లు - ప్రభాతవార్త :** యువతీయువకుల ఉపాధికి కేంద్రం సహాయం ఉంటుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మత్స్య పశుసంవర్ధక శాఖామంత్రి పర్షోత్తం రూపాల అన్నారు. పాలకొల్లులో రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఫిష్‌ఆంధ్ర రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకునివెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదితో ఖచ్చితంగా సాయం అందిస్తామన్నారు. పరిశ్రమల ఏర్పాటు జీవనోపాధి విషయంలో కృషిచేస్తామన్నారు. తమిళనాడు, గోవా, మహారాష్ట్రలో పర్యటించి అవసరమైన ఎంఎస్‌ఎంఈ స్కీమ్‌లపై ప్రచారంతో పాటు రైతులకిచ్చినట్లుగానే మత్స్యకారులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు, ఆర్డీవో అచ్యుత అంబరీష్, యడ్ల తాతాజి తదితరులు పాల్గొన్నారు.



కొప్పేడు దళితవాడలో జిమ్‌కి భూమిపూజ చేస్తున్న మంత్రివర్యులు ఆర్‌కె రోజా

# గ్రామీణ ప్రాంతాలలో ఆటలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం: పర్యాటక మంత్రి రోజా

**నింద్ర,జనవరి3 ప్రభాతవార్త** :గ్రామీణ ప్రాంతాలలో ఆటలు అబివృద్ధి చేయడమే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తున్నదని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా తెలిపారు.బుధవారం మండలంలోని కొప్పేడు దళితవాడలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ,విజయవాడ ద్వారా 33.80లక్షల జిమ్ భవనమునకు రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా భూమిపూజ చేసారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదలుకొని గ్రామీణ ప్రాంతాలలో కూడా క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి యువతను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ పాదయాత్రలో పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దనాన్ని అన్నింటిని పూర్తి చేసిన ముఖ్యమంత్రిగా దేశంలోనే పేరు సంపాదించిన ఏకైక నాయకుడని తెలిపారు. రాష్ట్రంలో ప్రజల కోసం పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని,అదే సైన్యంలో పనిచేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈకార్యక్రమంలో యంపిపి దీపాజలందర్‌రాజు,యంపిడిఓ అరుణ,తహాశీల్దారు భగవతి,డిటి నాగరాజు,మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,సచివాలయ వైకాపా కన్వీనర్ బాబురెడ్డి,కో ఆప్షన్ మెంబరు అనిల్,సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి,విద్యాశాఖాధికారి శ్రీధర్ రాజు, ఎపియం చంద్రకళ,యంపిటిసి విజేష్ నాయకులు దామోధరం, సింగారం, చంద్ర బాబురెడ్డి, సుబ్రమణ్యంయాదవ్,శివలింగ ఆచ్చారి, దినకర్, నామదేవరెడ్డి, సుదాకర్, పాల్గోన్నారు.

# సిఎం నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాల్సిందే

## బిసిల కోసమే సీట్ల సర్దుబాటు - వెఎస్సార్సీ నేత వైవి సుబ్బారెడ్డి



**ఒంగోలు, ప్రభాతవార్త** : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా పార్టీలో అందరూ కట్టుబడి ఉండాల్సిందేనని టీడీపీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఒంగోలు పట్టణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరు ఎక్కడా ఏ పార్టీలో చేరినా తమకు వచ్చిన నష్టం ఏమి లేదన్నారు. సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, పాలన వైఎస్సార్‌సీపీ బలమని పేర్కొన్నారు. ఏపీలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న పేదలందరూ వైసీపీని మరోసారి గెలిపించి జగన్‌ను సీఎంని చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు సీట్లు ఇవ్వడం కోసమే కొన్ని సీట్లు సర్దుబాటు చేయాల్సి వస్తుందని తెలిపారు. కొందరు వారి వ్యక్తిగత కారణాలతో బయటకువెళ్తున్నారని వెళ్లే వాళ్ల భవిష్యత్తుకు భరోసా ఇచ్చినా కూడా వెళ్తున్నారని, వారి వల్ల పార్టీకి వచ్చిన నష్టమేమి లేదని అన్నారు. ఇప్పటికి 35 నియోజకవర్గాల్లో మార్పులు, చేర్పులు చేశామన్నారు. అందరికి సమన్యాయం చేసేందుకే సీఎం జగన్ కృషి చేస్తున్నారని ఆయన ఎలా ఆదేశిస్తే అలా పనిచేస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎన్ని యాత్రలు చేసినా, డ్రామాలు వేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేరన్నారు. 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ ఒకరిపై ఒకరు ఎన్ని ఆరోపణలు చేసుకున్నారో అందరూ చూశారని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశామని వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే 175 నియోజకవర్గాల్లో గెలుస్తామని భరోసాగా ఉన్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన అన్నారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉన్నానని, పార్టీ అప్పగించిన బాధ్యతలు చేస్తూనే ఉన్నానని స్పష్టం చేశారు.

# సర్పంచ్‌ల ప్రొటోకాల్ బాధ్యత తీసుకుంటాం: టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు

**అమరావతి, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో రాష్ట్రస్థాయి నుంచి జడ్పీటిసి, మేయర్లు, కార్పొరేటర్లు, వార్డు మెంబర్లు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, కార్పొరేటర్లు సుమారు లక్ష 77వేల మంది ఉన్నారని, వీరంతా ప్రభుత్వానికో, జగన్‌మోహన్‌రెడ్డికో బానిసలు కాదని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. ఎమ్మెల్యేలు, ప్రధాని ఇలా ఎవరికైనా ఎవరెవరికీ అధికారాలు ఏమివ్వాలనేది అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిఉందని దాని ప్రకారమే ప్రజాప్రతినిధులునడుచుకుంటారని అంతేకానీ ఎవ్వరికీ బానిసలు కాదని చంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని కన్వెన్షన్ సెంటర్‌లో 'పంచాయతీతోనే ప్రగతి' పేరుతో రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీలకు అతీంగా రాష్ట్రవ్యాప్తంగా పలువరు స్థానిక సంస్థల ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రాబాబు మాట్లాడారు. వ్యవస్థలను కాపాడుకోవటానికి త్యాగాలు చేయాలన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు జరిగాయి కాబట్టి మీరందరూ ఈ పదవుల్లో ఉన్నారని అన్నారు. భవిష్యత్‌లో సర్పంచ్‌ల ప్రొటోకాల్ పద్ధతి పాటించే బాధ్యత తెదేపా తీసుకుంటుందని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లకు గ్రామంలో నాయకత్వం ఇవ్వాలనే మా లక్ష్యమన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని అన్నారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. ఎప్పటికప్పుడు స్థానిక సంస్థలను, గ్రామాలను బలోపేతం చేయాలని మహాత్మాగాంధీ చెప్పారన్నారు. ఎపుడూ మీ పోరాటం విధులు, నిధులు, మీ గౌరవం కోసం పోరాడుతున్నారని ఈ మూడింటినీ ఇచ్చిన పార్టీ తెదేపా అని అన్నారు. సర్పంచ్‌లో తొలిసారిగా రూ,వెయ్యి గౌరవ వేతనం ఇచ్చింది తెదేపానే అన్నారు. నవ్యాంధ్రలో సర్పంచ్‌లకు రూ.3వేలు ఇచ్చింది తెదేపానే అన్నారు. మూడో సారి కూడా మీ గౌరవ వేతనం పెంచే బాధ్యత తెదేపాదే అని అన్నారు. టిడిపి హయాంలో రూ. 97కోట్ల నిధులు గ్రామాలకు ఖర్చుపెట్టామన్నారు. ప్రధాని, సిఎం తర్వాత సర్పంచ్‌లకు చెక్కుపవర్ ఉందనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికలు జరిగి మూడేళ్లు కావస్తోందని, కానీ పంచాయతీ అధ్యక్షులకు విలువలు లేవని అన్నారు. వారిని ఉత్సవ విగ్రహాలుగా జగన్‌రెడ్డి మార్చారన్నారు. పంచాయతీ రాజ్ ఛాంబర్ గౌరవాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన అన్ని రకాల నిధులను గత మూడేళ్లుగా ఇవ్వటం లేదన్నారు. రూ,8,600 కోట్లు జగన్‌రెడ్డి దొంగిలించారన్నారు.. ఉపాధిహామీ నిధులను ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం ఏ సంక్షేమానికైనా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరగాలని, కానీ జగన్‌రెడ్డి జడ్పీటిసిలకు,ఎంపిటిసిలకు సర్పంచ్‌లకు సంబంధం లేకుండా వలంటీర్లను పెట్టుకుని చేయించుకుంటున్నారని అన్నారు.. పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు.. సర్పంచ్‌లను డమ్మీలు చేశారన్నారు.. అధికారమున్నా లేకున్నా మేము చంద్రబాబుతోనే ఉన్నామన్నారు. ఏ పార్టీ చేయనన్ని పనులు చంద్రబాబు సర్పంచ్‌లకు చేశారన్నారు. పంచాయతీతోనే ప్రగతి వర్క్‌షాప్‌లో పాల్గొన్నారని సర్పంచ్ ముత్యాలును, అతని భార్యను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వైఎస్సార్సీ. సస్పెండైన వైఎస్సార్సీ సర్పంచ్ చింతకాయల ముత్యాలు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి చేయకపోగా, ప్రశ్నిస్తే ఇదోరకమైన సైకో పనులు చేస్తున్నారన్నారు.. తనను జగన్‌రెడ్డి సస్పెండ చేసేదేంటి నేనే నాకు ఓటు వేసిన నా గ్రామ ప్రజల కోసం ఈ క్షణమే వైకాపాకు రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.. ఎంతమందిని సస్పెండ చేస్తారో చేసుకోండని, శాశ్వతంగా మిమ్మల్ని సస్పెండ్ చేసేందుకు సర్పంచ్‌లందరూ సిద్ధంగా ఉన్నామన్నారు.



పంచాతీరాజ్ సదస్సులో మాట్లాడుతున్న చంద్రబాబు



# క్రాఫ్ట్‌మేళాతో ఉపాధి అవకాశాలు విస్తృతం

## చేనేత,జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత

**విజయవాడ(గన్నవరం), జనవరి 3, ప్రభాతవార్త :** చేనేత,హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శనలు నిర్వహించటం ద్వారా చేనేత,హస్తకళాకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చేనేతజౌళిశాఖ ముఖ్యకార్యదర్శి జే.సునీత అభిప్రాయపడ్డారు. నాబార్డు ఏపి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో విజయవాడ పడమటలోని మెరీస్‌స్టెల్లా కళాశాల ఇండోర్‌స్టేడియంలో చేనేత, హస్తకళలు, మహిళాసంఘాల ఉత్పత్తుల ప్రదర్శనను బుధవారం ఉదయం ఆమె ప్రారంభించారు. మన రాష్ట్రంతోపాటు, తెలంగాణా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిస్సా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర 13రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు, చేనేత ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను స్టాళ్లలో ఉంచారు. వీటిన పరిశీలించిన ఆమె ఉత్పత్తుల తయారీ, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా సునీత మాట్లాడుతూ వారసత్వసంపదను ముందు తరాలకు అందించేందుకు, స్వయంసహాయక సంఘాల మహిళలు ఆర్థికసాధికారత దిశగా అడుగులు వేసేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. చేనేత హస్తకళలకు నాబార్డు చేయూతనిస్తుండటం అభినందనీయమన్నారు. బుధవారం ప్రారంభమైన ఈఎగ్జిబిషన్ ఈనెల 12వతేదీవరకు కొనసాగుతుందని వివరించారు. నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్.గోపాల్ మాట్లాడుతూ చేనేత హస్తకళాకారులు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. సమాజంలో రోజురోజుకీ మారుతున్న ట్రెండ్‌ను అనుసరిస్తూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. చేనేత, హస్తకళలకు నాబార్డు అన్నివిధాల సహాయసహకారాలు అందిస్తుందని, దీనిని భవిష్యత్‌లోనూ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్‌ఇండియా రీజనల్ డైరెక్టర్ ఏఓ.బషీర్, నాబార్డు జనరల్ మేనేజర్ డాక్టర్ కెవిఎస్.ప్రసాద్, డిజియం ఎమ్మెస్సార్.చంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురం మాజీ ఎమ్మెల్యే పరకాల కాళికాంబ మృతి



**నరసాపురం - ప్రభాతవార్త :** (93) అనారోగ్యంతో బుధవారం హైదరాబాద్‌లో కన్నుమూసారు. నరసాపురం శాసన సభ్యురాలుగా ఆమె పనిచేసారు. ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలందించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం నుండి కాళికాంబ వచ్చారు. వారి భర్త పరకాల శేషావతారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుసార్లు మంత్రిగా పనిచేసారు. ఆ తరువాత పార్టీని అంటిపెట్టుకుని కాళికాంబ తీరప్రాంత అభివృద్ధికి తోడ్పడ్డారు. వారి తనయుడు పరకాల ప్రభాకర్ చంద్రబాబు కేబినెట్‌లో ముఖ్య సలహాదారుగావుండేవారు. కేంద్ర ఆర్థికశాఖామంత్రి పరకాల నిర్మలా సీతారామన్ వీరి కోడలైవున్నారు. అత్యంత ఉన్నతస్థాయిలోవున్న కాళికాంబ ఎంతో నిరాడంబరంగావుండేవారు. పేదల పట్ల మహిళల పట్ల ఆమె ఎంతో శ్రద్ధ తీసుకునేవారు. ఎమ్మెల్యే పదవి అయిన తరువాత కూడా ఈ ప్రాంతంలోనే వారి ఇంట్లోవుంటూ సమాజసేవను అందించారు. ఆమె మృతిపట్ల స్థానిక నాయకులు బుధవారం సాయంత్రం సంతాపసభ నిర్వహించారు. వైసిపి కార్యాలయంలో జరిగిన సంతాపసభలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ఆమె నిజాయితీ అంకితభావం ఎనలేనివన్నారు. రాజకీయంగా ఆమె ఈ ప్రాంతంలో దశాబ్దాలపాటు కృషిచేసారని ఆమె తండ్రి కామన సత్యం నుండి నేటి వరకు వారి కుటుంబం ఈ ప్రాంత అభివృద్ధికి పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తున్నారని ఇందుకు పరకాల శేషావతారం, ప్రభాకర్, కామన బాల సత్యనారాయణ, కామన నాగిని, స్వర్గీయ బొంతు పద్మజ రాజకీయ ప్రస్థానమే నిదర్శనమన్నారు. ఇటీవలే కాళికాంబను సత్కరించుకునే భాగ్యం దక్కిందని 2004,2006 ఎన్నికల్లో ఆమెతో కలసి పనిచేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. ఈ ప్రాంతమన్నా ఈ ప్రాంత ప్రజలన్నా ఆమె ఎంతో ప్రేమగావుండేవారన్నారు. పి.డి.రాజు, అందే భుజంగరావు, కామన బాల సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె వెంకటరమణ, వైకెఎస్, కామన నాగిని, కావలి నాని, షేక్ బుల్లిమస్తాన్, భూసారపు జయప్రకాష్, బొక్కా రాధాకృష్ణ, గుబ్బల రాధాకృష్ణ తదితర నాయకులు మాట్లాడారు. కాగా ఆమె మృతిపట్ల మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, పితాని సత్యనారాయణ, కొత్తపల్లి జానకిరామ్, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు తదితరులు సంతాపం తెలిపారు.

# రసవత్తరంగా రాయదుర్గం రాజకీయం

## - 12న మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు విందుకు దీపక్‌రెడ్డి హాజరు

## - దీపక్‌రెడ్డి వాట్సాప్ మెసేజ్‌లతో టిడిపిలో చర్చ

**అనంతపురం, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకి అత్యంత సన్నిహితులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై పలు సందర్భాల్లో ఒంటి కాలిపై లేస్తూ ఒకవైపు విమర్శలు గుప్పిస్తూ మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు ఉన్న కొందరి ముఖ్య నాయకుల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో అనంతపురం జిల్లా రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి టిడిపి తరపున బరిలో దిగనున్నారు. ఆయన పేరు దాదాపు ఖరారు అయినట్లే చెప్పొచు . మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి తరపున బరిలోకి దింపి రాయదుర్గం స్థానంలో తమలో ఒకరికి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు, టిడిపి అధిష్టాన వర్గాన్ని కోరుతూ వచ్చినట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డికి స్వయానా అల్లుడు. దీపక్‌రెడ్డి టిడిపి యువనతే లోకేష్‌బాబుకు అత్యంత సన్నిధిగా ఉంటారు. ఈ నేపథ్యంలో రాయదుర్గం నియోజకవర్గంలో త్వరలో జరగబోయే టిడిపి నేతలు పూల నాగరాజు విందు రాజకీయం చర్చనీయాంశంగా మారింది. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం మాజీ ఎమ్మెల్సీ గుణపాటి దీపక్‌రెడ్డి పేరిట వాట్సాప్‌లో వస్తున్న మెసేజ్‌లు స్థానిక టిడిపిలో కాక రేపుతున్నాయి. ఈ నెల 12వ తేదిన గుమ్మఘట్ట మండలంలో మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు ఆధ్వర్యంలో గెట్ టు గెదర్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సమావేశానికి దీపక్‌రెడ్డి హాజరవుతున్నట్లు వాట్సాప్‌లో మెసేజ్‌లు వస్తున్నాయి. దీపక్‌రెడ్డి పేరిట టిడిపి నాయకులకు కార్యకర్తలకు విలేకరులకు మెసేజ్‌లు పంపుతూ ఈ సమావేశానికి అందరూ తప్పక హాజరు కావాలని ఒక ముఖ్య మైన విషయం చర్చించి నిర్ణయం తీసుకునేందుకు దీప్‌రెడ్డి వస్తున్నట్లు అందులోని సారాంశం. ఈ నేపథ్యంలో రాయదుర్గంలో విందు రాజకీయాలకు టిడిపి తెరలేపడంలో రాజకీయం రసవత్తరంగా మారుతుంది.

పార్టీ రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్న కాపు మద్దతుదారులు..?

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మళ్లీ రాయదుర్గం నుంచి వైసీపీ తరపున పోటీ చేసేందుకు టికెట్ రాని పక్షంలో తామంతా ఆయన వెంటనే నిలుస్తూ పార్టీకి పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కాపు మద్దతు దారులు అల్టీమేట్ జారీ చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా కాపు రామచంద్రారెడ్డి టికెట్ కోసం చివరి ప్రయత్నం చేస్తూ ప్రయత్నాలు కొనసాగిస్తుండగా మరోవైపు ఆయన భార్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి స్థానిక నాయకులు కార్యకర్తలతో సంప్రదింపులు కొనసాగిస్తూ కాపుకు టికెట్లు రాని పక్షంలో పార్టీకి, పదవులకు రాజీనామా చేసేందుదకు సిద్ధంగా ఉండాలని, ఒకవేళ కాపుకు టికెట్ ఇవ్వక ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డికి టికెట్ కేటాయిస్తే తాము ఆయనకు సహకరించే ప్రసక్తి లేదని స్పష్టంగా చెప్పాలని కార్యకర్తలు, నాయకులకు కోరుతున్నట్లు తెలుస్తోంది. అధిష్టానం ప్రకటించిన రెండో విడత అభ్యర్థుల జాబితాలో రాయదుర్గం అసెంబ్లీ స్థానంపై నిర్ణయం తీసుకోనందుకు వేచి చూడాలని అధిష్టానం తమకు అనుకూలంగా కాపుకు సీటు కేటాయిస్తే కాపు విపని చేయాలని లేని పక్షంలో పార్టీని వదులుకునేందుకు సిద్ధంగా కాపు ముఖ్య మద్దతుదారులు చెబుతుండడం చర్చనీయాంశంగా మారింది.



అవార్డు స్వీకరించిన జిసిసి వైస్ చైర్మన్ అండ్ ఎండి జి.సురేష్‌కుమార్

# అరకు కాఫీకి జాతీయస్థాయి అవార్డు

**విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి**గిరిజన సహకార సంస్థ (జిసిసి) సారధ్యంలో ఒక జిల్లా, ఒక ఉత్పత్తి ప్రధమ స్థానం-2023 అవార్డును గెలచుకుంది. మేరకు జిసిసి వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్ అవార్డును న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన వేడుకల్లో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భగా జాతీయస్థాయిలో అరకుకాఫీకి విశిష్ట గుర్తింపు ఇచ్చిన అధికారులకు, అలూరి జిల్లాలోని అరకు, చింతపల్లి ప్రాంతాల గిరిజన కాఫీ రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అరకుకాఫీకి అంతర్జాతీయ గుర్తింపు, ఆదరణ తీసుకురావడంలో సహకరిస్తున్న గిరిజన రైతులు, జిసిసి సిబ్బంది సహకారం, కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిసిసి ఎండి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత రిజన కాఫీ రైతుల అభ్యున్నతికోసం తాము చేసు_న్న కృషికి తాము ఎంతో గర్విస్తున్నామన్నారు.2022-23 కాఫీ సీజన్‌లో సూరు1000 టన్నుల అరబిక పాచ్‌మెంట్, అరబిక చెరీ కాఫీ గింజలను కొనుగోలుచేసి గిరిజన కాఫీ రైతులకు రూ.20.07 కోట్లను చెల్లించామని అన్నారు. ప్రస్తుతం జిసిసి సేకరించి కాఫీ గింజలతో బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్న అరకువ్యాలీ కాఫీ ఉత ్పత్తులకు దేశ, విదేశాల్లో మంచి ఆదరణ లభిస్తుందని, శాఖ, హైదరాబాద్ వంటినగరాలతో పాటు పలు విమానాశ్రయాలు,రైల్వే స్టేషన్లలో జిసిసి అరబికా హాట్‌పేరుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కాఫీ ఔట్‌లెట్లకు పర్యాటకులు, వినియోగదార్లనుంచి విశేషమైన ఆదరణ లభిస్తుందన్నారు. ఈ ఏడాదిసీజన్లో పాడేరు, చింతపల్లి, పచోడవరం డివిజన్లలోని 9 సొసైటీల పరిధిలో 1500 మెట్రిక్ టన్నుల కాఫీ గింజల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు.ఇప్పటివరకు3,900 రైతులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. కాఫీ రైతులకు రుణసహాయం అందించడంతోపాటు ధరలు ఆశాజనకంగా ఇసు_ండడం, రైతుల ఖాతాకు 24 గంటల్లోసొమ్ము జమచేస్తుండడంతో గిరిజన రైతులు జిసిసికేవిక్రయించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు.

గిరిజనుల నుంచి సేకరిస్తున్న కాఫీ గింజల నుంచి కాఫీ పౌడర్‌ను తయారుచేసేందుకు కొయ్యూరు మండలం డౌనూరులో 4 కోట్ల రూపాయలవ్యయంతో ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రోసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టుచెప్పారు.జాతీయ అవార్డు స్ఫూర్తితో అరకుకాఫీకి మరింత ఆదరణ లభిస్తుందని జిసిసి ఎండి జి.సురేష్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త
గురువారం, 4 జనవరి, 2024




# టీడీపీ జయహో బీసీ అంతా బూటకం : ఎంపీ విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి**

టీడీపీ తలపెట్టిన జయహో బీసీ కార్యక్రమం అంతా బూటకమని, బీసీలకు వంచించేందుకు చంద్రబాబు అండ్ కో జయహో నిర్వహించడానికి నిర్ణయం తీసు కుందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. సీఎం జగన్ హయాంలో అన్ని రకాలుగా బీసీలకు అత్యంత ప్రాధాన్యత కల్పించారని, రాజకీపరంగా, సంక్షేమ పరంగా ప్రాధాన్యత ఇచ్చారన్నారు. బీసీలకు అగ్రతాంబులాం ఇవ్వడంతో వారిలో ఆత్మసైర్యం మునుపెన్నడూ లేని విధంగా పెరిగిందని, ఎంతో చైతన్యం పొందామని వారు భావిస్తున్నారన్నారు. అయితే బీసీల పట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు, ఆయా వర్గాల పట్ల చూసిన చిన్నచూపు ఎవ్వరూ ఇప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. జయహో బీసీ పేరుతో తేదేపా ఆడనున్న డ్రామాను ఎవ్వరూ నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం, ప్రతీ ఒక్కరీ ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా సీఎం జగన్ అడుగులు వేస్తున్నారన్నారు. ఈ మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ ప్రారంభమైందని, గురువారం నుంచి నగరాలు, పట్టణాల్లో కార్యక్రమం ప్రారంభం కానున్నదన్నారు. ప్రతి శిబిరంలో ముగ్గురు వైద్యులతో సేవలందించనున్నారని చెప్పారు. ఈ మేరకు ఆరు నెలల్లో 13954 శిబిరాలు నిర్వహణకు వైద్యశాఖ ప్రణాళికలు రూపొందించిందన్నారు. జగన్ ప్రభుత్వంలో అత్యధిక ఫించన్లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబు హయాంలో పెన్షన్ కోసం 27,687 కోట్లు ఖర్చు చేస్తే, జగన్ పాలనలో ఏకంగా 83526 కోట్లు ఖర్చు చేశారన్నారు. చిత్తూరు జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి పరుగులు మిగతా 8లో

# నారా భువనేశ్వరికి సాదరంగా స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు





**విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త**

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఉత్తరాంధ్ర జిల్లాలలో నిజం గెలవాలి యాత్రలో భాగంగా విశాఖపట్నం ఎయిర్పోర్ట్ విచ్చే సందర్భంగా ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు. మాజీ మంత్రి ఉత్తర మిగతా 8లో

# దద్దరిల్లిన కలక్టరేట్లు

ముట్టడికి యత్నించిన అంగన్వాడీలు -అడ్డుకున్న పోలీసులు ఇరువర్గాల మధ్య తోపులాటలు -పలు చోట్ల గాయపడిన ఆందోళన కారులు



8లో

## జిసిసి అరకు కాఫీకి ఒక జిల్లా,

# ఉత్పత్తి జాతీయస్థాయి అవార్డు

### అవార్డు స్వీకరించిన జిసిసి వైస్‌చైర్మన్ అండ్ ఎండి జి.సురేష్‌కుమార్



**విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి**

గిరిజన సహకార సంస్థ (జిసిసి) సారధ్యంలో ఒక జిల్లా, ఒక ఉత్పత్తి ప్రధమ స్థానం-2023 అవార్డును గెలచుకుంది. మేరకు జిసిసి వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్ అవార్డును న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన వేడుకల్లో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భగా జాతీయస్థాయిలో అరకు కాఫీకి విశిష్ట గుర్తింపు ఇచ్చిన అధికారులకు, అలూరి జిల్లాలోని అరకు, చింతపల్లి ప్రాంతాల గిరిజన కాఫీ రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. అరకుకాఫీకి మిగతా 8లో

# విశాఖపట్నం పోర్టు ఆవిర్భవించి 90 ఏళ్లు

### పోర్టు నిరంతర ప్రగతిలో దూసుకుపోతోంది

**విశాఖసిటీ జనవరి 3, ప్రభాతవార్త**

విశాఖపట్నం పోర్టు అధారిటీ ఆవిర్భవించి 90 ఏళ్లు పూర్తి చేసుకుందని విపిటీ చైర్మన్ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు తెలిపారు. బుధవారం సిరిపురంలో గల పోర్టు గెస్టుహౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1933 లో విశాఖపోర్టు 3 బెర్తులతో ఎడ్లబండ్లపై కార్గోని తీసుకువచ్చి ఏడాదికి 1.2 లక్షల టన్నుల సరుకు రవాణా చేసే స్థాయి నుంచి ప్రస్తుతం 31 బెర్తులతో 137 మిలియన్‌టన్నుల సమర్ధ్యంతో 2300 కోట్ల రూపాయల రెవన్యూ స్థాయికి చేరుకుని అభివృద్ధిలో కొత్త పుతలు తొక్కుతోందని చెప్పారు. గడచిన 90 ఏళ్లకాలంలో విశాఖపట్నం పోర్టు చిన్న పోర్టు స్థాయి నుంచి మెగాపోర్టు స్థాయికి చేరుకుందని ప్రస్తుతం విశాఖపట్నం పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా 43శాతం రైల్వే ద్వారా 26శాతం పైప్‌లైన్‌ద్వారా 21శాతం కన్వేయర్ల ద్వారా 10 శాతం సరుకు రావాణా జరుగుతోందని తెలిపారు. కార్గో పరిమాణం 9 శాతం ఫ్రీ బెర్తింగ్ డిటెన్షన్ 68 శాతం వరకూ తగ్గిందని ఫిప్‌టర్న్ అరౌండ్ సమయం 11 శాతం మేర తగ్గుదల, అవుట్ ఫుట్ పర్‌షిప్ బెర్తడే 11 శాతం పెరుగుదల ఐడియాల్ టైం ఎట్ బెర్త్ 12శాతం తగ్గుదల వంటి మిగతా 8లో




# విద్యార్థులకు సామ్‌సంగ్‌కు చెందిన టేబ్‌లను అందజేసిన ఎమ్మెల్యే కన్నబాబురాజు





**విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త**

రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామం నందు ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదుగా 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో సామ్‌సంగ్ కంపెనీకి చెందిన టేబ్‌లను విద్యార్థులకు అందజేయడమైనది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగమైన వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకంలో అవ్వతాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 3వేలు పెంచి పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన పింఛనుతో

# అవ్వా తాతల జీవితాల్లో వెలుగులు


### పండుగ వాతావరణంలో వైఎస్ఆర్ పింఛన్లు కానుక పంపిణీ -జిల్లాలో నెలకు రూ.50కోట్లకు నిధుల కేటాయింపు : పార్లమెంట్ సభ్యులు ఎంవివి



8లో

# టీడీపీ తీర్థం తీసుకున్న మాజీ మంత్రి దాడి

## చంద్రబాబు సమక్షంలో చేరిక



8లో

# పింఛన్ల పంపిణీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నిదర్శకుడు జగనన్న అంటున్న ముత్తంశెట్టి

**విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కంటుభోతు రాంబాబు విశాఖ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు వైస్ యంపిపి కోరారు లక్ష్మణరావు ఆధ్వర్యంలో నూతన పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్య క్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు మండల నాయకులు 6వేల మంది అశేష ప్రజానీకం నీరాజనాలు పలుకుతూ ఘనమైన సాదర స్వాగతం పలకడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగనో ్మహన్‌రెడ్డి నాడు మాటిచ్చిన ప్రకారం నేడు 3వేలు రూపాయలు పెన్షన్ పెంచి రాష్ట్ర మొత్తం మీద పండగలా పించన్లు పంపిణీ కార్యక్రమం వాడవాడలా జరుగుతుందని, సంవత్స రంలో ఏదో ఒక పండుగ వచ్చి ప్రజలు జరుపుకునే వారిని అదే వైసీపీ ప్రభుత్వం వచ్చాక జగనన్న పాలనలో ప్రతి పేదవాడి ప్రతీ ఇంటిలో ప్రతీరోజూ పండగే అని జగనన్న పాలన ఓ విశ్వసీయతకు నిదర్శనం ఈ రోజు అవ్వ తాతల కళ్ళల్లో వెల్లువిరిసిన ఆనందమే అని నిజానికి చెప్పాలంటే గత టిడిపి ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నా పించన్లు మంజూరుకు అప్పటి జన్మభూమి కమిటీలు పెట్టడాన్ని స్వయంగా పాదయాత్రలో తెలుసుకున్న జగనన్న తాను అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వాతాతలు పట్ల మానవత్వాన్ని కనబరుస్తూ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలోనే అత్యంత విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పెన్షన్‌లు అందుకుంటున్న అవ్వాతాతలు కళ్ళల్లో ఆనందం చూస్తుంటే వారికి జగనన్న అందించే పెన్షన్‌లు ఎంత ఉపయోగడు తున్నాయో ఎవరూ చెప్పకుండా మిగతా 8లో



# విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా వంశీకృష్ణ యాదవ్



8లో

# అనకాపల్లి ప్రజల రుణం తీర్చుకోలేను

### తల్లిదండ్రులు జన్మనిస్తే రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది మీరే : మంత్రి అమర్నాథ్



10లో

# కబ్జాదారులూ... ఖబడ్దార్...




8లో

ఆపరేషన్ ల్యాండ్ గ్రాబర్స్ షురూ... -భూ కబ్జాలకు పాల్పడితే పీడీ యాక్ట్ -ప్రత్యేక బృందాలతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

10లో **విశాఖను కుదిపేస్తున్న లైంగిక వేధింపుల ఘటనలు**

దువ్వాడలో 7ఏళ్ల బాలికపై మరో ఘటన - 16 ఏళ్ల బాలికపై అత్యాచార ఘటనలో మరో నిందితుడు అరెస్ట్

## నారా భువనేశ్వరికి సాదరంగా స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

7వ పేజీ తరువాయి..

నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాజీ స్పీకర్ ప్రతిభా భారతి జోన్ ఇన్చార్జి బుద్ధా వెంకన్న విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి కిడారి సర్వేశ్వర రావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, వంగలపూడి అనిత, గిడ్డి ఈశ్వరి, ఇతర ఉత్తరాంధ్ర నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

జనసేన పార్టీ విశాఖపట్నం అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ చెన్నుబోయిన వంశీకృష్ణ యాదవ్‌ను నియమించారు. ఈమేరకు బుధవారం సాయంత్రం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ కార్యక్రమాలను మరింత ముందుగా తీసుకువెళ్లాలని వంశీకృష్ణ యాదవ్‌ని నిర్దేశించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ జయకేతనం ఎగురవేసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు వంశీకృష్ణ యాదవ్ కృతజ్ఞతలు తెలిపి, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొంటాను అన్నారు.

## పింఛన్ల పంపిణీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నిదర్శకుడు జగనన్న అంటున్న ముత్తంశెట్టి

7వ పేజీ తరువాయి..

ఇట్టే అర్థమవుతుందని గతంలో ఇవే పెన్షన్‌లు ఇవ్వడానికి గంటలు తిప్పలు పడి పడిగాపులు కాసే పరిస్థితి ఉంటే అలాంటి పరిస్థితిని మార్చి ఉదయం తొలికోడి కూసే సమయానికి వాలంటీర్ల ద్వారా గడప వద్దకే వచ్చి అందివ్వడం జరుగుతుంది అని రాజన్న కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అనేలా పాలనలో తండ్రిని మించిన తనయుడు గా ప్రజల గుండెల్లో నిలిచారని మీకు అన్నం పెట్టే జగనన్న కాజోల్‌సున్నం పెట్టే జగనన్న కావాలో అన్నది మీచేతుల్లోనే ఉంది కనుక రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని నేను గెలిస్తే జగనన్న ముఖ్యమంత్రి అవుతారని ఆయన మరల గెలిస్తే మనుపటి కంటే మరింత సుపరిపాలన అందిస్తామని అన్నారు. విశ్వసనీయతకు అర్థ చెబుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం క్రమంగా పెన్షన్ పెంచుతాం అన్న రీతిన నూతన సంవత్సరం నూతనంగా 3వేలు రుపాయాలు పెంచడం జరిగింది. జగనన్న ఆలోచన ఎప్పుడూ ప్రజాహితమే మీరంతా ఆయనకు మద్దతుగా ఉండాలని యంపిపి కంటుభోతు రాం బాబు అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుకంరి గిరిబాబు మాట్లాడుతూ అవ్వా తాతలకి అండగా జగనన్న నిలిచారని ప్రతీ ఇంట్లో పెద్ద కొడకు యన ప్రియతమ నేత జగనన్న అని కష్టాలు తెలిసిన వాడే సాయం చేయగలడని తండ్రి బాటలో నడిచి ఆయన పాలనను ప్రజలకు చేరువ చేయడమే జగనన్న లక్ష్యం అని అన్నారు. అనంతరం వైస్ యంపిపి కోరాడ లక్ష్మణరావు మాట్లాడుతూ మాటలతో కోటలు కట్టడం జగనన్న రాదు చేతలతో చేసి చూపించడమే ఆయనకు తెలిసిన పాలన అని, ఆయన పాలన వివక్ష చూపలేదు ఓటు వేసిన వారికి వేయని వారికి ఒకే పాలన అందించారని ఆయన పాలన గడప గడపకు చేరువై దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పాలన అందిస్తున్నారని రాబోయేది వైసీపీ పాలనే అని అన్నారు. అనంతరం 6వేలు మందికి ఆత్మీయ ప్రేమ విందును అవంతి చేతుల మీదుగా వడ్డన చేయడం జరిగింది. ప్రభుత్వ అదికారులు పద్మనాభం మండల వైసీపీ పార్టీ శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాల్తేరు డివిజన్‌పై స్టేక్ హోల్డర్స్ సమావేశం ఏర్పాటు చేయండి

### రైల్వే మంత్రికి ఉత్తరాంధ్ర చైతన్య వేదిక లేఖ -దక్షిణ కోస్తా జోన్ వెంటనే ఏర్పాటు చెయ్యండి

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త



దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వాల్తేరు డివిజన్ కొనసాగింపు అంశంపై ఉత్తరాంధ్రకు చెందిన ఎంపీలు స్టేక హోల్డర్లతో వీలయ నంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయ్యాలని ఉత్తరాంధ్ర చైతన్య వేదిక కన్వీనర్ ఎస్ ఎస్ శివశంకర్ కోరారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ కుమార్ వైష్ణవ్‌కు బుధవారం ఆయన లేఖ రాశారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రకటించి దాదాపు అయిదేళ్ల వుతున్న ఇప్పటివరకు ఏర్పాటు చేయకుండా తాత్సారం చేయడం ఉత్త రాంధ్ర పట్ల కేంద్రం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. జోన్ ఏర్పాటకు ముడసర్లోవలోని భూమి కోసమే ఎదురుచూడాల్సిన అవసరం లేదని రైల్వే స్టేషన్ పక్కన సుమారు 180ఎకరాల రైల్వే భూములు ఉన్నాయని అక్కడ ఏర్పాటు చేయవచ్చునని సూచించారు. వైర్లెస్ కాలనీలో జోనల్ హెడ్ క్వార్టర్స్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించి డిజైన్‌కూడా రూపొందించారని అయితే ఇప్పుడు ఆ ప్రతిపాదన పక్కన పెట్టి ముడసర్లోవ భూములు కోసం జోన్ ఆలస్యం చేయడం దారుణమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన వాల్తేరు డివిజన్ రద్దు చేయవద్దని ఈ లేఖలో శివశంకర్ కోరారు. వాల్తేరు డివిజన్ రైల్వే మంత్రిత్వ శాఖ ఉత్తరాంధ్ర ఎంపీలు, స్టేక్ హోల్డర్లతో వీలయినంత త్వరగా విశాఖలో ఒక సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## టీడీపీ జయహో బీసీ అంతా బూటకం ...

మిగతా 8లో

తీస్తోందన్నారు. గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, పెప్పర్ మోషన్, ఫాక్స్ లింక్ ఇండియా ఎలక్ట్రిక్, ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్, పీటిటీసీఎల్, హిల్ టాప్ సెజ్ ఫుట్ వేర్ ఇండియా, జిక్సిన్ ఎనర్జీ ఇండియా, సన్నీ ఓపోటెక్ ఇండియా, గ్రీన్ లామ్ సౌత్ లిమిటెడ్ వంటి అనేకపరిశ్రమలు సీఎ జగన్ సంకల్పంతో ఆవిర్భావించాయన్నారు.

## జిసిసి అరకు కాఫీకి ఒక జిల్లా...

మిగతా 8లో

అంతర్జాతీయ గుర్తింపు, ఆదరణ తీసుకురావడంలో సహకరిస్తున్న గిరిజన రైతులు, జిసిసి సిబ్బంది సహకారం, కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిసిసి ఎండి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత రిజన కాఫీ రైతుల అభ్యున్నతికోసం తాము చేస్తున్న కృషికి తాము ఎంతో గర్విస్తున్నామన్నారు. 2022-23 కాఫీ సీజన్‌లో సూరు1000 టన్నుల అరబిక పాచ్ మెంట్, అరబిక చెరీ కాఫీ గింజలను కొనుగోలుచేసి గిరిజన కాఫీ రైతులకు రూ.20.07 కోట్లను చెల్లించామని అన్నారు. ప్రస్తుతం జిసిసి సేకరించి కాఫీ గింజలతో బహిరంగ మార్కెట్‌లో విక్రయి స్తున్న అరకువ్యాలీ కాఫీ ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో మంచి ఆదరణ లభిస్తుందని, శాఖ, హైదరా బాద్ వంటినగరాలతో పాటు పలు విమానాశ్రయాలు,రైల్వ స్టేషన్లలో జిసిసి అరబికా హాట్‌పేరుతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కాఫీ ఔట్‌లెట్లకు పర్యాటకులు, వినియోగదార్లనుంచి విశేషమైన ఆదరణ లభిస్తుందన్నారు. ఈ ఏడాదిసీజన్లో పాడేరు, చింతపల్లి, పచోడవరం డివిజన్ల లోని 9 సొసైటీల ఎరిధిలో 1500 మెట్రిక్ టన్నుల కాఫీ గింజల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకు న్నట్టు చెప్పారు. ఇప్పటివరకు3,900 రైతులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. కాఫీ రైతులకు రుణసహాయం అందించడంతోపాటు ధరలు ఆశాజనకంగా ఇస్తుం డడం, రైతుల ఖాతాకు 24 గంటల్లోసొమ్ము జమచేస్తుండడంతో గిరిజన రైతులు జిసిసికే విక్రయించేందుకు ఆసక్తి కనబరు స్తున్నారన్నారు.గిరిజనుల నుంచి సేకరిస్తున్న కాఫీ గింజల నుంచి కాఫీ పౌడర్‌ను తయారు చేసేందుకు కొయ్యూరు మండలం డౌనూరులో 4 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ కాఫీ ప్రోసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టుచెప్పారు.జాతీయ అవార్డు స్ఫూర్తితో అరకుకాఫీకి మరింత ఆదరణ లభిస్తుందని జిసిసి ఎండి జి.సురేష్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు.

## దద్దరిల్లిన కలక్టరేట్లు

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

తమ సమస్యలను పరిష్కరం కోరుతూ ఏపీ వా ్యప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ఉద్యమం రోజురోజుకూ ఉధృతమవుతుంది తమ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ వీరు చేసు ్తన్న సమ్మె 23వ రోజుకు చేరింది ఈనేపథ్యంలో బుధవారం కలెక్ ్టరేట్ల్ ఎందుట బైఠాయించారు. ఈనిరసన కార ్యక్రమం పలుచోట్ల ఉద్రిక్తతకు దారి తీసింది. విశాఖ, గుంటూరు, తిరుపతి, నెల్లూరు ఒంగోలు శ్రీకాకుళం కర్నూలు గుంటూరులో పోలీసులు అడ్డంకులను దాటుకొని అంగన్వాడీలు కలెక్టరేట్ లు వద్ద బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు విధుల్లో చేరకపోతే శృాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్ ్టర్లు ఉత్తర్వులివ్వడం దుర్మార్గమని ఆ ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు పెంచి గ్రాట్యుటీ అమలు చేయాలని కోరు తున్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. విశాఖలో సమ్మె చేస్తున్న అంగన్వాడీలు జిల్లా కలెక్టరేట్ కారా ్యలయానికి ముట్టడికి ప్రయత్నిం చగా పోలీసులు భగ్నం చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ వారి హామీలు డిమాండ్లు నెర వేర్చాలని కొద్దిరోజులుగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేస్తున్న సమ్మె బుధవారానికి 23వ రోజుకు చేరింది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దిగి రాకపోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున అంగన్వాడీ లు పెద్ద ఎత్తున జివిఎంసీ గాంధీ విగ్రహం నుంచి ర్యాలీగా బయలుదేరారు. దీంతో భారీ సంఖ్యలో పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అడ్డగించారు. ఈనేపథ్యంలో పోలీసులు అంగన్వాడీలకు మధ్య తోపులాట వాగ్వాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది పోలీసులు బలవంతంగా అంగన్వాడీల నాయకులు మహిళలను ఎక్కడిక్కడే పోలీసు వాహనాల్లో ఎక్కించి పోలీస్‌కమిషనరేట్ సమీపంలోని పోలీస్ కళ్యాణ మండపానికి తరలించారు. కొంతమంది అంగన్వాడీ లు పోలీసులు కళ్ళుగప్పి కలెక ్టరేట్ కార్యాలయం వద్దకు చేరగా ముందస్తుగా అక్కడ ఉన్న పోలీసులు వారినిఅదుపులోకి తీసుకున్నారు. పోలీసుల బలవంతగా అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ అంగన్వాడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో అంగన్వాడీల సంఘం గౌరవ అధ్యక్షులు మణి, నాయకులు బృందావతి, దేవి,తులసి, భవానీ, సీఐటీయు నేతలు ఆర్‌కేఎస్వీ కుమార్,. అప్పలరాజు, సుబ్బారావు , ఐఎఫ్‌టీయూ నేతలు వెంకటేశ్వర్లు మల్లయ్య లక్ష్మి, ఎస్ఎఫ్ఐ నాయుడు, సుమారు 500మంది అంగన్వాడీలు ఉన్నారు.

## విశాఖపట్నం పోర్టు ఆవిర్భవించి 90 ఏళ్లు

7వ పేజీ తరువాయి..

ఘనతలను పోర్టు నమోదు చేస్తోందని ఆయన వివరించారు. 2023 ఆర్థిక ఏడాదిలో పోల్చుకుంటే 2024 ఆర్థిక సంవత్సరంలో కంటైనర్ పురోగతి ఆశాజనకంగా ఉందని చెప్పారు. పోర్టు నిరంతర ప్రయాత్నాలతో 4.63 టిఈయూల కంటైనర్లను హ్యాండిల్‌చేసి 42 శాతం వృద్ధిని నమోదు చేసిందని అన్నారు. ప్రయారిటీ బెర్త్ చార్జీలను విత్‌డ్రాచేయడం, వెసెల్ రిలేటెడ్ చార్జీలపై 70 శాతం వరకూ రాయితీ ఇవ్వడం ట్రాన్షిప్‌మెంట్ ను ప్రోత్సహించేందుకు విఆర్‌సీపై 10 శాతం రాయితీ ఇవ్వడం వంటి చర్యలను పోర్టు చేపట్టిందని తెలిపారు. కంటైనర్ రంగంలో వినియోగదారులను పెంపొందించుకునేం దుకు కంటైనర్ టెర్మినల్ నిర్వాహకులు జీఎమ్‌బక్స్‌గ్రూప్‌తో కలిసి విశాఖపోర్టు సంయుక్తంగా విని యోగదారుల సమావేశాలను నిర్వహించిందని తెలిపారు. విశాఖలో అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌ను నిర్మించడం ద్వారా నగరం ఖ్యాతి ప్రపంచ స్థాయికి చేరుకుందని కేంద్ర పోర్టులు నౌకా జలరవాణాశాఖ మంత్రి శరబానంద సోనోవాల్ సమక్షంలో చెన్నై సింగపూర్ క్రూయిజ్ షిప్ ను విశాఖనగరం మీదుగా నడిపేందుకు లిట్టోరల్ క్రూయిజ్ లిమిటెడ్ ఎంఓయూ కుదుర్చుకుందని తెలిపారు. అసెట్ లైట్ మోడల్ విధానంలో పిపిపి పద్ధతిలో మూడు ప్రాజెక్టులకు పోర్టు శ్రీకారం చుట్టిందని డబ్యూక్యూ 7, 8 బెర్తల యంత్రీకరణ, ఈ క్యూ 7 బెర్త్ యంత్రీకరణ, డబ్యు క్యూ 6బెర్ ్త యంత్రీకరణ ఈ విధానంలో చేపట్టారని అన్నారు. మరో బెర్త్ ఈక్యూ 6లో పనులను పిపిపి విధానంలో నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసారని చెప్పారు. రానున్న 5 ఏళ్ళలలో పిపిపి టెర్మినల్స్ ద్వారానే మొత్తం సరుకులో 75 శాతాన్ని నిర్వహిస్తామని తెలిపారు. 2022-23 ఆర్థిక ఏడాదిలో మెరైన్ ఉత్పత్తుల ఎగుమతులలో 26.36 శాతం వాటాను కలిగి ఉన్నదని 16877 కోట్ల రూపాయలు విలువైన 2.64 లక్షల మెట్రిక్ టన్నుల మెరైన్ ఉత్పత్తులను ఎగుమతి చేసిందని అన్నారు. పోర్టు నుంచి 16వ నంబర్ జాతీయ రహదారి వరకూ ఆటంకం లేని రవాణా కోసం 501.65 కోట్లు రూపాయల ఖర్చుతో విశాఖపోర్టు ,ఎన్‌హెచ్ఏఐ లు సంయుక్తంగా కాన్వేంట్ కూడలి నుంచి షీలానగర్ వరకూ ప్రస్తుతం ఉన్న 4 లైన్ల రోడ్డును 10 లైన్లుకు పెంచేందుకు నిర్ణయంచిదని ఈ పనులను ఎన్‌హెచ్ఏ పోర్టు కార్బన్ రహితంగా మార్చేందుకు ప్రణాలికను రూపొందిస్తోదని దేశంలోనే కేవలం సోలార్ పవర్ తో నిర్వహిస్తున్న ఏకైక పోర్టు 10 మెగావాట్ల సోలార్‌ప్లాంట్‌ను నిర్మించడం ద్వారా తనకుకావాల్సిన విద్యుత్ అవసరాలలో స్వయం సమృద్ధిని సాధించిన పోర్టు మరో 15 మెగా వాట్ల సోలార్‌పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రంగం సిద్ధం అన్నారు. పోర్టు చుట్టు ప్రక్కల పచ్చదన్నాన్ని పెంపొందించేందుకు 650 ఎకరాల్లో 565500 మొక్కలను నాటామని సబ్బవరంలో ఇండియన్ మారీటైం యూనివర్సిటీలో పచ్చదనాన్ని పెంపొందిం చేందుకు రాష్ట్ర అటవీశాఖతో కలిసి పోర్టు సుమారు 4 ఎకరాల్లో 2వేల మొక్కలను పెంచనున్నారని తెలిపారు. గత ఏడాది నవంబర్ 19న ఫిషింగ్ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగిందని సుమారు 30 బోట్లు అగ్నికి ఆహుతై సముద్రంలో మునిగిపోయాయని విశాఖలోని అన్ని ఫైర్ సర్వీసులతో పాటు పోర్టు సర్వీసు కూడా రంగంలోకి దిగి ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా చూడగలిగామని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా విపిటీ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలతో కలిసి పనిచేస్తూ అవసరమైన మొత్తాన్ని విద్యవైద్యం స్కిల్ డెవలప్‌మెంట్ తోపాటు నగర సుందరీకరణ వంటి పనులకు వెచ్చిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పోర్టు అధికారులు పాల్గొన్నారు.

## పెంచిన పింఛనుతో ...

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త



పేదల కష్టాలను చూసి చలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రూ.3వేల ఫించనను నేడు అవ్వా తాతలకు అందిస్తున్నారని పార్ల మెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమ న్వయకర్త ఎంవివి సత్యనారాయణ పేర్కొ న్నారు. పెంచిన ఫించనుతో అవ్వాతాతలు అక్క చెల్లిమ్మలు, అన్నదమ్ముల జీవితాల్లో వెలుగులు వస్తాయన్నారు. కొత్త ఏడాది కానుకగా రాష్ట్ర పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం ఉదయం కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ గ్రౌండ్స్ లో లాంఛనంగా ప్రారంభించారు.ఉడా చిల్డ్రన్స్ ఏరీనాలో జిల్లా స్థాయి కార్యక్రమం అట్టహసంగా పండుగ వాతావరణంలో జరిగింది. పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ ముఖ్య అతిదిగా పాల్గొనగా జెడ్ పి చైర్‌పర్సన్ జె సుభద్ర జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంటకుమారి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డాఏ మల్లికార్జున జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ డీసీఎంఎస్ చైర్‌పర్సన్ కె కె రాజు ఇతర ప్రజాప్రతినిధులు హాజర య్యారు. ఎంపీ ఎంవివి సత్యనారాయణ జిల్లా కలెక్టర్ ఇతర ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అవ్వాతాతలు వికలాంగులు వితంతువులకు దశల వారీగా నెలకు రూ. 3వేలకు పింఛన్లు ను పెంచి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. జిల్లాలో 1,66,829 మంది ఫించనన్లు దారులకు నెలకు రూ. 50కోట్ల కు పైగా పంపిణీ చేస్తున్న సంగతిని ఆయన గుర్తు చేశారు. అలాగే పేదలందరికీ అన్ని సదుపాయాలను కల్పిస్తూ సమాజంలో గౌరవంగా జీవించేలా చేశారన్నారు. కులమత వర్గ, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా పించన్లు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం ఇదన్నారు.విద్య వైద్య రంగాల్లో విప్లవాత్మకమైనమార్పులు తెచ్చారని ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేశారని ఇంటివద్దకే పరిపాలనను తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న మంచి కార్యక్రమాలను గుర్తించి అండగా నిలవాలని కోరారు. నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ పేదల కోసం తపనపడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. స్వాతం త్ర్యం వచ్చిన 75ఏళ్లలో పేదల కోసం ఇంతలా ఆలోచించిన ముఖ్యమంత్రిని ఎవరూ లేరని కొని యాడారు. నాడు దివంగత ముఖ్యమంత్రి డా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల కోసం అనేక కార్యక్రమా లను అమలు చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టారాన్నరు.ప్రతి సంక్షేమ పథకం పేదలను దృష్టిలో ఉంచుకోని ప్రారంభించారని విద్య వైద్య రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు పేదలకు రూ.3వేల కు పించన్లు పెంపు కార్యక్రమాన్ని అమలుచేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. జిల్లా కలెక్ ్టర్ డా ఎ మల్లికార్జున మాట్లాడుతూ గతంలో రూ.2వేలు ఉండే పింఛనన్లు ను దశల వారిగా రూ. 3వేల కు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రం అర్థికంగా వెనుకబడి ఉన్నప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు వెళ్తున్నారని అన్నారు ఈకార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లు, పింఛన్లు దారులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 193వ జయంతి

విశాఖసిటీ, జనవరి 3, ప్రభాతవార్త



చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి తోపోరాడి సాధించుకున్న మహిళా హక్కులను రక్షించుకుందామని వడ్లపూడి దళితకాలనీ మహిళా సంఘం నాయకురాలు గాలి రమణమ్మ అన్నారు. ఆమె అధ్యక్షతన సావిత్రబాయి పూలే 193వ జయంతిని 87వ వార్డు పాత వడ్లపూడి దళిత కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ముఖ్యనాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేని కొనిఆడారు.

## జీవీయంసీ 58వ వార్డులో లబ్దిదారులకు వైఎస్ఆర్ ఫించన్లు పంపిణీ

గాజువాక జనవరి3, ప్రభాతవార్త



జీవీయంసీ 58వ వార్డు ములగాడ-2 సచివాలయం పరిధిలో వైయస్ఆర్ పెన్షన్ కానుకను లబ్దిదారులకు అందజేసారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ చుక్క వరలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అవ్వ తాతలకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 3000 ఫించన్లు అందజేసారని అన్నారు. మాట తప్పని...మడం తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. పశ్చిమ వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, సచివాలయం సిబ్బంది, పింఛన్లు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీయంసీ 40 వవార్డులో రెండోవిడత 'జగనన్న ఆరోగ్య సురక్ష'

గాజువాక జనవరి3, ప్రభాతవార్త



జీవీయంసీ 40వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోగులు అనేక మంది వైద్య సేవలను పొందారు. కళ్ళు ఆపరేషన్, మేజర్ ట్రీట్‌మెంట్లు ఉపయోగించు కున్నారు. వార్డులోని సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి రోగులను గుర్తించి వారికి వైద్య సేవలను అందజేసారు. ఈ సందర్భంగా వార్డు కార్పొ రేటర్ గుండపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం వైయస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా లబ్దిదారులకు సుమారు 25లక్షల విలువైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యపిహెచ్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాయుడు, ఏపీడీ చిరంజీవి, హనోక్, రాజబాబు, సిఓ శివ, వాలంటీర్లు, సిబ్బంది సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు, వైకాపా కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## పిఎం జన్‌మాన్‌పై పివిటిజిలకు అవగాహన

కొయ్యూరు, జనవరి3, ప్రభాతవార్త



ప్రధానమంత్రి జనజాతి న్యాయ మహా అభియాన్ పథకంపై బుధవారం మండలంలోని అంతాడ పంచాయితీ పరిధిలోని గంపరాయి పివిటిజి గ్రామంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బిజెపినాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ పథకంపై పివిటి జిలకు ఈ పథకం ఉద్దేశ్యం, లక్ష్యంపై క్షుణ్ణంగా వివరించారు. పివిటిజిలకు పక్కాగృహాలు, జల్ జీవన్ మిషన్‌లో ఇంటింటికీ కుళాయి, ప్రధానమంత్రి గ్రామసడక్ యోజనా ద్వారా రహదారి సౌకర్యం, విద్యుత్, పౌష్టికాహారం, ప్రధానమంత్రి ఉజ్వలయోజనా ఉచితగ్యాస్, నైపుణ్యం, వికాసం, అలాగే ప్రధా నమంత్రి జన్‌ధన్ యోజనా జీరో బ్యాంకుఖాతాలకోసం వివరించడం జరిగింది. ఈ పథకాలు అందా లంటే ప్రతీఒక్కరూ తప్పనిసరిగా ఆధార్, బ్యాంకుఖాతా, జాబ్‌కార్డు, రేషన్‌కార్డు, ఫోన్‌నెంబరు విధిగా కలిగియుండాలని వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుర్లచంద్రరావు, బిజెపీ జిల్లా ఉపా ధ్యక్షులు రీమెలచంద్రరావు, సామాజిక సేవకుడు అర్జున్‌రెడ్డి, పంచాయితీకార్యదర్శి లీలాప్రసాద్, సచివా లయ కార్యదర్శి నాగమణి, డిఎ ప్రసాద్, విఆర్వో, అలాగే వాలంటీర్లు కన్నబాబు, అప్పారావు పాల్గొన్నారు.

## మంత్రిగా చూడాలనుకున్నాం..ఎంపిగా చూడబోతున్నాం..!

### ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మని కలిసిన మండల వైసిపి నేతలు

కొయ్యూరు, జనవరి3, ప్రభాతవార్త



నియోజవర్గానికి ఎమ్మెల్యేగా విశిష్టసేవలందించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి మరోసారి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం దక్కితే మంత్రి అవుతారని ఆశపడ్డామని, అయితే అధిష్టాన నిర్ణయంతో ఎంపిగా చూడబోతున్నామని మండల వైసిపి నేతలు అభిప్రాయపడ్డారు. అరకు పార్లమెంటు సమన్వయకర్తగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని పార్టీఅధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో బుధవారం ఎంపిపి బడుగురమేష్, వైసిపి మండలాధ్యక్షులు జల్లిబాబులు, వైసిపినేతలు గాడిసత్యనారాయణ, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ములిసినాయుడు, ప్రచారకార్యదర్శి ధోనిబాబ్జీ, సర్పంచులు సోమన్నదొర, రాజ్యలక్ష్మి, జిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబరు రీమెలగంగాధర్, ప్రసాద్, రామరాజు తదితరులు కలిసి అభినందించారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేసిన కృషికి ఫలితంగా పార్టీఅధిష్టానం ప్రమోషన్ కల్పించి ఎంపిగా అవకాశ మిచ్చినట్టు భావిస్తున్నట్టు ఈ సంధర్భంగా మండలవైసిపినేతలు అభిప్రాయపడ్డారు. అయితే పార్టీ అధిష్టాన ఆదేశాలకు కట్టుబడి రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేస్తామని, అది తమనాయకుడు జగన్, భాగ్యలక్ష్మి తమకు నేర్పిన విలువలని నేతలు అన్నారు. తనను మంత్రిగా చూడాలన్నది నియోజకవర్గప్రజల కోరిక అయినప్పటికీ పార్టీ ఆదేశాలకు కట్టుబడి ప్రతీఒక్కరూ పనిచేయాలని ఈ సంధర్భంగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అభిప్రాయం వ్యక్తంచేయడం గమనార్హం.

## స్నేహశీలి, మృధుస్వభావి.. సిఐ స్వామినాయుడు



కొయ్యూరు, జనవరి3, ప్రభాతవార్త

ఇంతవరకు కొయ్యూరు సిఐగా పనిచేసి, ఇటీవల రాజవొమ్మంగికి బదిలీకాబడిన సిఐ స్వామినాయుడు ఎంతో 'స్నేహశీలి,మృధుస్వభావి' అని చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబరు రీమెలగంగాధర్, వైసిపినేత రామరాజు అభిప్రాయడ్డారు. బుధవారం వారు రాజవొమ్మంగి వెళ్లి సిఐ స్వామినాయుడ్ని కలిసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. కొయ్యూరు సిఐగా స్వామినాయుడు చేసిన సేవలను, ఫ్రెండ్లీపోలీసింగ్ విధానాన్ని ఈ సంధర్భంగా గుర్తుచేసుకున్నారు.

## అలరించిన 'ఆశ్రమ' విద్యార్థినుల పిక్‌నిక్

కొయ్యూరు, జనవరి3, ప్రభాతవార్త



బుధవారం మండలకేంద్రంలోని రాజేంద్ర పాలెం బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో జరిగిన వనభోజనాలు అతిధులను అలరిం చాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, డిప్యూటివార్డెన్ సుజ్ఞానరత్నం, ఉపాధ్యాయులు జ్యోతి, పద్మ తదితర ఉపాధ్యాయులు, సిబ్బం ది, విద్యార్థినుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వనభోజనాలు సందడి, సందడిగా సాగాయి. ఈ సంధ ర్భంగా విద్యార్థునులు చేసిన నృత్యాలు అతిధులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వనభోజనాలలో మండల కేంద్రంలోని పలుపాఠశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## టీడీపీ తీర్థం తీసుకున్న మాజీ మంత్రి దాడి

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రంలో జోరుగా సార్వత్రిక ఎన్నికల రాజకీయాలు మారుతున్నాయి. అధికార పార్టీ నుంచి ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీలోకి చేరుతుండగా, మరి కొంతమంది అధికార పార్టీలోకి చేరుతున్నారు. వైసీపీ ప్రధానకార్యదర్శి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు బుధవారం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరారు. ఆయనతోపాటు ఆయన కుమారుడు రత్నాకర్, అనకాపల్లికి చెందిన ముఖ్య నాయ కులు టీడీపీ కండువా కప్పుకున్నారు. రానున్న ఎన్నికల్లో దాడి వీరభద్రరావు గానీ, కుమారుడు రత్నాకర్‌లుగానీ పోటీచేయ డానికి ఆసక్తిని కనబరుస్తున్నారు. అయితే వైసీపీలో అవకాశం రాని పరిస్థితి ఉండడంతో మంగళవారం వైసీపీకి రాజీనామా చేశారు. మాజీ మంత్రి వీరభద్రరావు టీ డీపీలో చేర డం రాజకీయంగా విశాఖ ఉమ్మడి జిల్లాలో రాజకీయ ంగా పెనుమార్పులు జరగనున్నాయి.

## కబ్జాదారులూ ఖబడ్దార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో భూముల ధరలకు ఆకాశాన్నంటడంతో భూకబ్జాదారులు పెరిగిపోయారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల పేర్లు వాడుకుంటూ భూ కబ్జాలకు పాల్పడుతున్నవాళ్ళు, వివాదాలలో ఉన్న భూములను, అద్దె ఇళ్లను ఆక్రమిస్తున్న వాళ్ళు పెరిగిపోతున్నారు. ఒకే స్థలానికి నకిలీ పత్రాలు సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేయిస్తూ అమాయకుల జేబులకు చిల్లులు పెడుతున్న వారి కోసం చెప్పనవసరమే లేదు. ఇలాంటి వారి చేతిలో మోసపోయిన బాధితులు అనేక మంది విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ రవిశంకర్ నిర్వహిస్తున్న డైల్ యువర్ సీపీ, స్పందన కార్యక్రమాలలో ఫిర్యాదులు చేసారు. ఈ నేపథ్యంలో సీపీ రవిశంకర్ ఈ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించారు. ఆపరేషన్ ల్యాండ్ గ్రాబర్స్'ను ప్రారంభించారు. విశాఖ మహా నగరంలో ఏ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల పేరు వాడుకున్నా, ఇతరులు ఎవరైనా ఎటువంటి భూ కబ్జాలకు పాల్పడినా వారిపై ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్ ) యాక్ట్ 1982 ప్రకారం పి.డి యాక్ట్ క్రింద అరెస్ట్ చేయబడునని పోలీస్ కమిషనర్ రవిశంకర్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. అవసరమైతే తగు చర్యలు చేపట్టి భూకబ్జా దారులను నగర బహిష్కరణ విధించబడునన్నారు. అదేవిధంగా ఒంటరి మహిళల, వితంతువుల, వృద్ధుల, పిల్లలు దూరంగా ఉన్న తల్లిదండ్రుల, ఎటువంటి ఆసరా లేని ఒంటరి కుటుంబాల వారి భూములు, ఆస్తులను కబ్జాకు ప్రయత్నిస్తే సదరు మోసం చేయుటకు ప్రయత్నించిన లేదా సహకరించిన వ్యక్తులపై మరింత కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదే విధంగా ఫిర్యాదులలో భూ కబ్జాలకు ఎక్కువగా సహకరిస్తున్నట్లు చెబుతున్న పోలీసులు, అడ్వకేట్స్, రిటైర్డ్ ఎంఆర్‌ఓలు, విఆర్‌ఓలు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడినా లేదా సహకరించినా తగు విచారణ జరిపి వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిని, అద్దె ఇళ్లు దురాక్రమణదారులను, ఫేక్ డాక్యుమెంట్లు సృష్టిస్తున్న ముఠాలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రత్యేక టీమ్ లతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగినదనీ, భూకబ్జాలకు పాల్పడినా లేదా సహకరించిన వ్యక్తులు ఖచ్చితముగా జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని ఈ సందర్భంగా సీపీ రవిశంకర్ తెలియజేసారు.

### ఇలా చేస్తే భూకబ్జా దారులుగా పరిగణిస్తారు...

ప్రభుత్వ భూమిని, స్థానిక అధికారాన్ని, మతపరమైన లేదా స్వచ్ఛంద సంస్థను లాక్కోవడం భూకబ్జాదారులుగా పరిగణిస్తారని పోలీస్ కమిషనర్ రవిశంకర్ స్పష్టం చేసారు. అలాగే వక్ఫ్ లేదా ఏదైనా ఇతర ప్రైవేట్ ఆస్తితో సహా సంస్థ లేదా ఎండోమెంట్, వ్యక్తిగతంగా లేదా సమూహాలలో బలవంతంగా లాక్కోవడం భూ కబ్జాల క్రింద పరిగణించబడును, భూ కబ్జాదారుడు అంటే ఒక వ్యక్తి లేదా పాల్పడే వ్యక్తుల సమూహం భూమి ఆక్రమణకు పాల్పడడం, ఆర్థిక సహాయం అందించే ఏ వ్యక్తి అయినా భూ కబ్జాదారుడు క్రింద పరిగణింపబడతారన్నారు. ఏదైనా వ్యక్తి భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్నా లేదా నిర్మాణం కోసం దానిపై అనధికారిక నిర్మాణాలు చేపట్టినా లేదా సేకరించిన లేదా ప్రయత్నించిన, అటువంటి భూముల అద్దె, పరిహారం, ఆక్రమణదారుల నుండి సేకరించబడుతుందన్నారు. నేరపూరిత బెదిరింపులు ఇతర అభియోగాలు లేదా ఎవరు చేయటానికి సహకరించినా వారు భూ కబ్జాదారుడు క్రింద పరిగణింపబడతారని పేర్కొన్నారు.

## నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన డా.ఈతలపాక సుజాత బృందం



జగదాంబ, జనవరి 3, ప్రభాతవార్త

నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు భార్య నారా భువనేశ్వరిని విశాఖపట్నం విమానాశ్రయంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రతినిధి డా.ఈతలపాక సుజాత పూలబొకే అందచేసి స్వాగతం పలికారు.

## వివేకానంద సంస్థ మహిళా సభ్యులకు చీరలు అందచేత



జగదాంబ, జనవరి 2, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల శ్రీవివేకానంద స్వచ్ఛంద సంస్థలోని మహిళా సభ్యులకు శ్రీనవమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వరాహసత్యనారాయణ రాజు చేతుల మీదుగా చీరలను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ నిత్య అన్నదానాలు చేస్తూ, పలురకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివేకానంద సంస్థసభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, యువనాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ,సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## వరల్డ్ సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ ర్యాంకింగ్స్‌లో వంశీకృష్ణరాజుకు ఎల్3 సర్టిఫికేషన్

జగదాంబ, జనవరి 3, ప్రభాతవార్త



వరల్డ్ సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ ర్యాంకింగ్స్‌లో తమ కళాశాలలో మూడో సంవత్సరం బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థి వంశీకృష్ణ రాజు ఎల్3 సర్టిఫికేషన్‌ను పూర్తిచేయడం ద్వారా అసాధారణమైన ప్రతిభను ప్రదర్శించినట్లుగా కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్ వెల్లడించింది.ఇసి కౌన్సిల్ యొక్క క్వార్టర్ 3 లీడర్‌బోర్డ్ ర్యాంకింగ్స్-2023లో నాల్గో స్థానాన్ని వంశీ సాధించారు. ఎథికల్ హ్యాకింగ్ రంగంలో అగ్రశ్రేణి ప్రతిభను పెంపొందించడంలోకెఎల్‌హెచ్ యొక్క అంకితభావాన్ని ఇది వెల్లడి చేస్తుంది.విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారాసైబర్ సెక్యూరిటీలో నైపుణ్యాన్ని పెంపొందించడంలో కెఎల్ డీమ్డ్ టుబి యూనివర్సిటీ కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని కెఎల్ డీమ్డ్ టుబి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జిపి సారథివర్మ మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికపై మా విద్యార్థులు రాణిస్తున్నారనడానికి ఇది నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కీలకమైన దశగా, కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్‌లో ఇసి కౌన్సిల్ టెస్ట్ సెంటర్ స్థాపించబడిందన్నారు.

## నేడు తెలుగు, హిందీ చిత్రగీతికల సినీ సంగీత విభావరి

జగదాంబ, జనవరి 3, ప్రభాతవార్త

స్వరగీతిక, శారదా స్వర సంగమం సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రం మిని హాల్లో తెలుగు, హిందీ చిత్రగీతాతో సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్టు సంస్థల అధినేతలు లోకేష్, రాజారావ్, స్వరగీతిక సంస్థ కన్వీనర్ శ్యాంసుందర్‌పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాకారులు, పోషకులు, కళాసంస్థల అధ్యక్షులు, సంగీతాభిమానులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి

జగదాంబ, జనవరి 2, ప్రభాతవార్త



బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో 9వ వార్డులో సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత మాట్లాడుతూ సావిత్రబాయిపూల 1831 జనవరి 3న జన్మించారని ఆమె జీవితం సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రిగా వెలుగొందారన్నారు.ఆమె నిమ్నవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసారని కొనియాడారు. కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని, భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళల అభు ్యన్నతికి విశేష కృషి చేసారని కొనియాడారు. ఆమె అందించిన విద్య ద్వారానే మహిళలకు విముక్తి కలిగిందన్నారు. నూతన వ్యవస్థ కోసం, మహీళల సకల హక్కులకోసం పోరాటం చేయటం తమ సామాజిక భాధ్యగా సావిత్రిబాయిపూలే దంపతులు కృషిచేసారన్నారు.ముందుగా ఉమ్మిడిసుజాత సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోబిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.సుబ్బలక్ష్మి, బిజెపి 9వ వారు అధ్యక్షలు ఉమ్మిడి పోలారాజు, సావిత్రిబాయిపూలే మహిళా పొదుపు సంఘం సభ్యులు, సంఘం ప్రెసిడెంట్ లక్ష్మీదేవి, సెక్రటరీ సుమిత్రపాత్రో తదితరులు పాల్గొన్నారు.

## సంకల్పంతోనే కలలు సాకారం

### -జేసీ జోన్ మెంటార్ కే వి రావు జేకాం విశాఖ 2.0చైర్మన్‌గా పి అశోక్‌కుమార్



విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

సంకల్ప బలంతోనే కలలు సాకారం అవుతాయని స్టీల్‌ప్లాంట్ జనరల్ మేనేజర్ జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ జోన్ మెంటార్ కే వి రావు పేర్కొన్నారు. బుధవారం ద్వారకానగర్ వి హోటల్ లో జరిగింది. జేకాం విశాఖ 2.0టేడబుల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. వ్యక్తిగతంగ వ్యవస్తాగతంగా అభివృద్ధి సాధించడానికి జే కాం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన అన్నాడు. యంగ్ బిజినెస్ లీడర్స్ కి వ్యాపారం లో నైపుణ్యాలను వివరిస్తూ బిజినెస్ పాఠాలు చెప్పారు. ఈసందర్భ ంగా నూతనంగా ఎన్నికైన జే కాం 2.0 టేబుల్ కార్యవర్గ సభ్యులుచే ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ గా పి అశోక్‌కుమార్ వైస్ చైర్మన్ గా దాసరి గుప్తా, సెక్రటరీ గా కేఎమ్ కే రమేష్,ట్రెజరర్ గా వంకాయల రంగా డైరెక్టర్స్ గా నవ్య సిరికి, కే బుషి నూతనంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమాన్ని కోచ్ ఎస్ రాజశేఖర్ పర్యవేక్షించారు పూర్వపు చైర మ్‌న్ బి చైతన్య రాజీవ్ కుమార్ నూతన చైర మ్‌న్ పి అశోక్‌కుమార్ కి బాధ్యతలు అప్పగించారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్, ఎంపీ సత్యవతి

అనకాపల్లి, జనవరి 3, ప్రభాతవార్త



అనకాపల్లి నియోజకవర్గాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. కొత్తూరు గ్రామంలో దేవినగర్ పై 17.50లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన స్లాబ్ కల్వర్టును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అలాగే మళ్ళ భాస్కర్‌రావు వీధిలో 18.50లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అలాగే కొత్తూరు గ్రామంలో సుమారు 20లక్షల రూపాయలు వేయంతో నిర్మించిన సీసీ కాలువలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈకార ్యక్రమానికి ముఖ్య అతిధిగా అనకాపల్లి ఎంపీ భీసెట్టి సత్యవతి పాల్గొన్నారు. స్థానిక నాయకులు బీసెట్టి జగన్ ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేసే ఆధారిటీ చైర్మన్ దిలీప్‌కుమార్, డాక్టర్ విష్ణుమూర్తి కొత్తూరు సర్పంచ్ నప్పరపు లక్ష్మి ప్రసన్న, జెడ్పీ కొప్షన్ మెంబర్ జోసెఫ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసిలను నిర్వీర్యం చేసిన ప్రభుత్వం



జగదాంబ, జనవరి 3, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం బిసి కార్పొరేషన్‌ను నిర్వర్యం చేసి, బిసి సబ్‌ప్లాన్‌కింద బిసిలకు రావాల్సిన నిధులను మళి ్ళంచడం వలన రాష్ట్రంలో గల బిసిందరిని బ్యాక్‌బోన్‌లేని వారిగా చేసారని ఉత్తరాంధ్ర రా ష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ అన్నారు.బిసి రుణాలు ఐదు సంవత్సరాలు ఇవ్వనిప్రభుత్వం ఒక్క జగన్‌ప్రభుత్వమేనని, పేరుకు 56 బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఒక్క రూపాయినిధులు కూడా కేటాయించకపోవడం దుర్మార్గమైన ్య అన్నారు. గత ఐదు సంవతసరాలుగా బిసిలంతా తీవ్ర నిరాధరణకు గురాయ్యరన్నారు.ముందుగా సావిత్రిభాయి పూలే జయంతినిపురస్కరించుకుని ఆమెకు ఘన నివాలులర్పించారు.సమాజంలో మహిళా విద్యపట్ల వ్యఇరేకత ఉన్న లంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిభాయి పూలేనని కొనియాడారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను చేపట్టారు.

## జిల్లాలో 2,67,651మందికి రూ. 77కోట్ల 90లక్షల 94వేల ఫింఛను కానుక

### -జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

అనకాపల్లి, జనవరి 3, ప్రభాతవార్త



జిల్లాలో 2,67,651 మందికి రూ. 77కోట్ల 90లక్షల 95=4వేలు పింఛను కానుక అందిస్తున్నట్లు జిల్లా కలెక ్టర్ రవిపట్టన్ శెట్టి తెలిపారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లాలో పెంచిన రూ. 250కలిపి రూ. 3వేలుగా జిల్లాలో వైయస్సార్‌పెన్షన్ కింద 2లక్షల 67వేల 651మది లబ్ధిదారుకు రూ. 77కోట్ల 90లక్షల 94వేలు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. వదదీటిలో వృద్ధాప్య పెన్షన్లు 1లక్ష 40వేలు 633 , పింఛన్లు 31వేల 461 చేనేత పింఛనన్లు 2557, అభయ హస్తం 12099, మత్యకారులు 3411, ఒంటరి స్త్రీ 5830, కల్లుగీత పనివాళ్లు 2469, ట్రాన్స్ జెండర్స్ 23 డప్పు కళాకారులు 1320ఉన్నట్లు తెలిపారు. చోడవరం ఎమె ్మల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రదెడ్డి ఇచ్చిన మాట ప్రకారం క్రమంగా రూ. 3వేలు వరకు 4పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అవ్వాతాతలు, అక్కచెల్లిమ్మలు అన్నదమ్ములకు బాసటగా సీయం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నలిచింది. అనంతరం అంతకుముందు కాకినాడ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రనకారం క్రమం గా రూ. 3వేలు వరకు 4పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పోతామని అవ్వాతాతలు అక్కచెల్లిమ్మలు అన్నదమ్ములకు బాసటగా సీయం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిలిచింది. అనంతరం అంతకుముందుకాకినాడ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స ద్వారా అందరూ వీక్షించారు. తరువాత లబ్దిదారులుకు చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో డిఏపిడి శచీదేవి, గ్రామవార్డు సచివాలయం ప్రత్యేక అధజకారి మంజుల వాణి సిపిఓజి రామారావు శంకరం సర్పంచ్ మొల్లి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే ఈ ప్రభుత్వ లక్ష్యం



### -ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కెరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2వ విడత చేయడడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం , 51వ వార్డు మాధవధార అంబేద్కర్ కాలనీ, వైమస్‌ఆర్ పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్ర , 42వ వార్డు రైల్వే న్యూ కాలనీ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ ్య కేంద్రం , 26వ వార్డు రైల్వే న్యూ కాలనీ వైయస్‌ఆర్ పట్టణ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం , 26వ వార్డు జగ్గరరావు బ్రిడ్జి, దగ్గర వైయస్సా ఆర్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు లో ముఖ్య అతిదిగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ప్రతి సంక్షేమ పధకం ప్రజల ముంగిటకే అందే విధంగా చేయాలనే ఉద్ధేశంతో గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి సత్ఫలితాలు సాధించిన ఈ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో దా ్వరా ఒక ్కపైసా ఖర్చు లేకుండా వైద్య పరీక్షలు మందఉలు ఉచిత కళ్ళ జోల్లు ఇచ్చి వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశం ప్రతీ ఒక్కరు ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ కార ్యక్రమం లో ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, ఎపిడి పద్మావతి పార్టీ నాయకులు అంబటి శైలేష్, రత్నం వరలక్ష్మీ, గాలి ప్రసాద్ సకల బత్తుల ప్రసాద్, నాగమణి పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపి ఎంవీవీ

ఆరిలోవ, జనవరి 3, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు పరిధిలోగల ఎస్ ఐ జి నగర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో వైసీపీ రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యాక్షులు కంట్రెడ్డి రామన్నపాత్రుడు ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా, రచయిత్రిగా సమాజంలోని అనేక సమస్యల పట్ల స్వార్ధరహితంగా పనిచేసిన గొప్ప మానవతి వారి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.హెచ్. రామకృష్ణ, పార్టీ శ్రేణులు పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు, బోండా శ్రీను, కోటాని రాము తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ వ్యాలీలో మెరుగైన వసతుల కల్పనకు పటిష్ట చర్యలు

### ప్రిన్సిపాల్, కమిటీ సభ్యులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున

ఆరిలోవ, జనవరి 3, ప్రభాతవార్త



విశాఖ వ్యాలీ స్కూల్ పరిధిలో మెరుగైన వసతును కల్పించాలని, మరింత ఆహ్లాదకర వాతారణంలో పిల్లలు చదువుకునేలా పట్టిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున నిర్వాహకులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపధ్యంలో మౌలిక వసతుల కల్పన, అదనపు భవనాల నిర్మాణం, అడ్మిషన్ల ప్రక్రియ తదితర అంశాలపై కమిటీ సభ్యులు, వివిధ విభాగాల అధికారులతో బుధవారం విశాఖ వ్యాలీ పాఠశాల సమావేశ మందిరంలో సమీక్షించారు. నిబంధనల మేరకు అడ్మిషన్ల ప్రక్రియలను నిర్వహించాలని, ఈ లోగా అదనపు భవనాలకు సంబంధించిన పనులు పూర్తి చేయాలన్నారు. నూతనంగా నిర్మిస్తున ఐకానిక్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని, వీలైనంత త్వరగా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ ను పరీక్షించాలని, ఇతన అంశాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. పిల్లల సంఖ్య, ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త బస్సులను సమకూర్చాలని సూచించారు. క్రీడా మైదానాన్ని మరింత అభివృద్ధి చేయాలని, పచ్చదనం పెంపొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి అన్ని రకాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ వ్యాలీ ప్రిన్సిపాల్ డా॥ ఈశ్వరీ ప్రభాకర్, డీఈవో చంద్రకళ, డీటీసీ రాజరత్నం, కమిటీ సభ్యులు డి.ఎస్. వర్మ, కమల్ జీత్, టి.ఎస్.ఆర్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళ సావిత్రిబాయి పూలే

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

ఆరిలోవ, జనవరి 3, ప్రభాతవార్త



ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి స్త్రీ విద్యకు ఎంతో కృషి చేసిన తొలి తరం మహిళ సావిత్రిబాయి పూలే అని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె 2వ జోన్ హనుమంతవాక మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జ్యోతిరావ్‌పూలే సతీమణి సావిత్రిబాయి పూలే స్త్రీ విద్యకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకి కృషి చేసిన తొలి తరం మహిళ అని కొనియాడారు. 1831 జనవరి 3వ తేదీన ఆమె జన్మించారని స్త్రీ విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి తన భర్తతో కలిసి స్త్రీ ఉద్ధరణకు కృషి చేసిన గొప్ప భారతీయ సంఘ సంస్కర్త అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి స్త్రీ విద్యకు కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని మేయర్ తెలిపారు.

## విద్యానగరం ఐఇసి క్యాంప్‌ను సందర్శించిన కేంద్ర డిప్యూటి కార్యదర్శి

చింతూరు, జనవరి 3 ప్రభాతవార్త



ప్రధాన మంత్రి జన్మన్ కార్యక్రమములో భాగంగా బుధవారం విద్యానగరం కొండారెడ్ల గ్రామాన్ని కేంద్ర డిప్యూటి కార్యదర్శి మనోజ్‌కుమార్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా పిటిజి గ్రామాల్లో ఐఇసి క్యాంపులు నిర్వహించాలని, పియం జన్మన్ ఫలాలు కొండారెడ్లందరికి అందేలా చూడాలని,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి సూచించారు. వైద్యశిభిరంలో నిర్వహిస్తున్న పరీక్షల గురించి అడిగితెల్సు కున్నారు.ఈ సందర్భంగా క్యాంప్‌లో పియం ఉజ్వల పథకం క్రింద గ్యాస్ పొయ్యి, సిలిండర్లు అందజేశారు.ఆయుష్మన్ భారత్ ఆరోగ్య కార్డులు అందజేశారు.ఈ క్యాంప్ ద్వారా కొండరెడ్లకు ఆదార్ మోబైల్ క్యాంప్, సికిల్ సెల్ అనిమియా,బియ్యం కార్డులు,జనన ధృవీకరణ పత్రాలు,కుల ధృవీకరణ పత్రాలు,ఎబిహెచ్ఎ కార్డుల ధరఖాస్తులు, జన్దన్ బ్యాంకు ఖాతాలు, ఉపాధి కార్డులు అవసరమున్నవారిని గుర్తించి కార్డులు జారిచేశారు. అన్ని కొండారెడ్ల గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి వారికి పిఎం జన్మన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో సిఎ మణికుమార్ జాయింట్ డైరెక్టర్ గిరిజన సంక్షేమశాఖ ఆంధ్రప్రదేశ్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య,సుజాత ఎపివో, డిప్యూటి డియంఅండ్‌హెచ్ఒ డా.పుల్లయ్య, యంపిడివో రవిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిడి

చింతూరు డిసెంబర్ 03 ప్రభాతవార్త



బోడ్డుగూడెం ఆశ్రమ పాఠశాలను డిడి జాన్‌రాజు బుధవారం ఉదయం సందర్శంచారు. ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 36 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఆసుపత్రిలో చేరిన ఘటనపై విచారణ నిర్వహించి,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి నివేధిక అందజేయనున్నారు. ఆశ్రమ పాఠశాల వంటి గది, ఆహారపదార్ధాలు నిల్వచేసే గది,అక్కడి పరిసరాలను పరిశీలించి పరి శుభ్రత పాటించాలని, ఇటువంటి ఘటనలు పున రావృతం కాకుండా చూడాలని ఆశ్రమ పాఠశాల సిబ్బందికి సూచించారు. అనంతరం చింతూరు ఏరియా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారితో విద్యార్ధినుల ఆరోగ్యం,అస్వస్థతకు కారణాలను అడిగితెల్సు కున్నారు.

## ఘనంగా సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

గాజువాక జనవరి3, ప్రభాతవార్త



మొదటి మహిళా ఉపాధ్యాయరాలు, ప్రముఖ సంఘ సంస్కర్త, సావిత్రిబాయిపూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాజువాక ఉడా కాలనీ వినాయక నగర్‌లో యాత శెట్టిబలిజి గౌడ ఈడిగ శ్రీశైన సంక్షేమ సంఘం అధ్యక్షులు అండిబోయిన అప్పారావు, ఏపీ స్టేట్ యాత కార్పోరేషన్ డైరెక్టర్, హైకోర్టు న్యాయ వాది అండిబోయిన లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు.ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ మొదటి ఉపాధ్యా యురాలుగా, సంఘసంస్కర్తగా అణగారిని వర్గాలకు, మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసారని కొనియాడారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేసారు. నడిగట్ల గురుమూర్తి, సుక్క ఈశ్వరరావు, ఉరుకూటి అప్పలరాజు, జెర్రిపోతుల గోవింద్, శంకర్, బత్తిన రాము, సతీష్ ఈశ్వరరావు, గోవింద్, తోకాడ అప్పారావు, అలేఖ్య, హరిప్రియ, లావణ్య, నడిగట్ల పైడికొండ, విరోది సూర్య లక్ష్మి, ధన రజని, మహిళలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కోలాటం ప్రదర్శన....అభినందించిన సరగడం పత్నిరావు

గాజువాక జనవరి3, ప్రభాతవార్త



యారాడలో కొలువైన నూకాంభిక ఆలయంలో విహారయాత్రకు వెళ్ళిన సంధర్భంగా బుధవారం శ్రీ గౌరీ నూకాంబిక అమృత వర్షిని కోలాటం సభ్యులు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన కోలాటం ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ముఖ్యఅతిథిగా నగర వైకాపా ప్రధాన కార్య దర్శి సరగడం పత్నిరావు పాల్గొని ఆద్యాంతం తిలకించారు. పత్నిరావు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో కోలాటం ప్రదర్శిండం ఆనం దంగా ఉందని అ న్నారు. కోలాట స భ్యులకు కూడా ప్ర భుత్వం నుంచి స హాయ సహ కారా లు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహ న్‌రెడ్డి మహిళ సాధి కారతకు అన్ని విధా లుగా కృషిచేస్తు న్నారని అన్నారు. కోలాటం అధ్య క్షురాలు పెంటకోట మంగలక్ష్మి, కాళ్ళ హైమా,ఆళ్ళ పద్మ, సరగడం మహే శ్వరి, ఏ.లక్ష్మి భవా ని, సరగడం రోహి ణి,రత్నం, సరగ డం నాగలక్ష్మి పాల్గొన్నారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Tavva Satish Gupta S/O Tavva Demudu R/O 1-100, Araku Valley, Araku C Colony, Alluri Sitharama Raju changing my name from Tavva Satish Gupta to Tavva Satish Guptha S/O Tavva Demudu henceforth being called as Tavva Satish Guptha for all purposes. (Ro.No. 43093)

★ I, Vadde Sowjanya W/O Vaddi Meher Pradeep R/O 8-1-113/1, FF-1, Srinivasa Apts, Pedawaltair, Vizag changing my name from Vadde Sowjanya to Vaddi Sowjanya W/O Vaddi Meher Pradeep henceforth being called as Vaddi Sowjanya for all purposes. (Ro.No. 43099)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



इंडियन बैंक ఇండియన్ బ్యాంక్

సీతమ్మధార బ్రాంచ్
డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్థు, ప్లాట్ నెం.ఎమ్ఐజి-23, సీతమ్మధార, ఎన్ఇ లే అవుట్, విశాఖపట్నం - 530013. ఫోన్. 0891-2723300

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.24-01-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.29-12-2023 నాటికి రూ.1,33,52,175/- (అక్షరాల ఒక కోటి ముప్పై మూడు లక్షల యాభై రెండు వేల నూట డెబ్బై ఐదు రూపాయలు మాత్రము) మరియు తేది.30.12.2023 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఇతర ఖర్చులు అదనం. ఋణగ్రహీత ఆఫీసు చిరునామా : మెస్సర్స్ శ్రీ సాయి సూర్య ట్రాన్స్‌పోర్ట్, ప్రొప్రయిటర్: పి. హరికృష్ణ. డి.నెం.32-5-12/2, ఎన్‌హెచ్-5, నాతయ్యపాలెం బస్ స్టాప్, వెనుకవైపు, గాజువాక, విశాఖపట్నం - 530012. ఋణగ్రహీత నివాస చిరునామా : శ్రీ పూలపర్తి హరికృష్ణ, తండ్రి : పూలపర్తి నరసింహారావు, ఫ్లాట్ నెం.101, జికె సదన్, 21-207/5, కాకాని నగర్, విశాఖపట్నం - 530041. వేరొక చిరునామా: శ్రీ పూలపర్తి హరికృష్ణ, తండ్రి : పూలపర్తి నరసింహారావు, ఇంటి నెం.5-11/2, కనుకుయివాడ, బేతపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్. హామీదారు నివాస చిరునామా : శ్రీమతి పి.లావణ్య, భర్త : పూలపర్తి హరికృష్ణ.ఫ్లాట్ నెం.101, జికె సదన్, 21-207/5, కాకాని నగర్, విశాఖపట్నం - 530041.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆస్తి-1: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం టౌన్ & మండలం, గునుపూడి గ్రామం పరిధిలో, ఎస్.నెం.570/2లోని 236.5 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు కామన్ రోడ్డు, దక్షిణం: ఆకుల విజయలక్ష్మి గారు అమ్మిన స్థలం, పడమర : ఆకుల విజయలక్ష్మి గారి భూమి, ఉత్తరం : దాసరి వెంకట సత్యనారాయణ గారి నుండి అప్లికెంట్ కొనుగోలు చేసిన ప్లాట్ నెం.24లోని స్థలం. ఆస్తి ఐడి నెం.: IDIBBE - 01 | రూ. 28,38,000/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,84,000/- (అక్షరాల రెండు లక్షల ఎనభై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | 24-01-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి -2 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం టౌన్ & మండలం, గునుపూడి గ్రామం పరిధిలో, ఎస్.నెం.570/2లోని 241.77 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు కామన్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.24-ఎ లోని అప్లికెంట్ యొక్క స్థలం, పడమర : ఆకుల విజయలక్ష్మి గారి భూమి, ఉత్తరం : నాచు రత్న సందీప్ మరియు వెంకటరత్న దిలీప్ గారికి అమ్మిన స్థలం. ఆస్తి ఐడి నెం.: IDIBBE - 02 | రూ. 29,02,000/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల రెండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,90,000/- (అక్షరాల రెండు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే) | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.23.01.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 30-12-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

## అరకు పార్లమెంటు సమన్వయకర్తగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని నియమించడం అభినందనీయం



### మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జీకేవీధి వైసిపి నాయకులు

గూడెంకొత్తవీధి, జనవరి 3 ప్రభాతవార్త

అరకు పార్లమెంట్ సమన్వయకర్తగా పాడేరు నియోజకవర్గ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని నియమించడం అభినందనీయమని జీకేవీధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం పాడేరులో ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షనీయమని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపీ ఎమ్మెల్యే స్థానాల గెలుపుకు అహర్నిశలు శ్రమిస్తామని భారీ మెజారిటీతో గెలిపించి పాడేరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్భ నరసింగరావు ఎంపీపీ బోయిన కుమారి,వైసిపి మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, ఎంపీటీసీ మండల కన్వీనర్ పాతూరాజు కృష్ణమూర్తి, మండల సోషల్ మీడియా కన్వీనర్ అరికట్ల ఆంజనేయులు (అంజి), వైసిపి నాయకులు వంతల అరుణ్ పిండి రామకృష్ణ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ వెబ్‌సైట్లో కానరాని జీకేవీధి-2 లబ్ధిదారుల జాబితా

### నూతనంగా గృహాలు మంజూరైన పివిటిజిలకు తప్పని తిప్పలు -అల్లూరి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించాలని అభ్యర్థన

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 3, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ వెబ్‌సైట్లో జీకేవీధి-2 లబ్ధిదారుల జాబితా కనుమరుగు సమస్యను తక్షణమే పరిష్కరించాలని జీకేవీధి-2 ఉపాధి హామీ పథకాల లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా వెబ్సైట్లో తమ జాబితా లేకపోవడంతో ఉపాధి హామీ పనులకు అర్హత లేకుండా పోయిందని ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా పీవీటీజీలకు మంజూరైన గృహాలు ఎన్ఆర్ఈజీఎస్ పథకానికి లింకు చేయడంతో వెబ్సైట్లో పేరు కానరాకపోతే గృహాలు నిర్మించుకునేదెలా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసినప్పటికీ పరిష్కారం కాలేదని వాపోయారు. తక్షణమే అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కరించి ఉపాధి కోల్పోకుండా తమకు ఆదుకోవాలని కోరారు. సమస్య పరిష్కారం కాకుంటే 20 గ్రామాల ఉపాధి హామీ లబ్ధిదారులతో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## బాబుశాల పాఠశాలలో 90 మంది విద్యార్థులకు పలకలు టేబుల్ బుక్స్, రిబ్బన్స్ పంపిణీ

### భాగ్యవతి సేవా సంఘం అధ్వర్యంలో పంపిణీ చేసిన జర్రెల పంచాయితీ సర్పంచ్ బోర్లు భాగ్యవతి



ముంచంగిపుట్టు, జనవరి 3, ప్రభాతవార్త

మారుమూల ముంచంగిపుట్టుమండలం బాబుసాల పంచాయితీ కేంద్రంలోగల పాఠశాలలో 90 మంది విద్యార్థులకు జర్రెల సర్పంచ్ భాగ్యవతి. భాగ్యవతి సేవా సంఘం ఆధ్వర్యంలో గిరి పేద విద్యార్థులకు పలకలు టేబుల్ బుక్స్ రిబ్బన్స్ పంపిణీచేసారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన పేద విద్యార్థులకు తన వంతుగా చిన్న సహాయం చేయటం తనకు ఎంతో సంతోషాన్నిస్తుందని ఆమె అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మారుస్తూ అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ప్రతి ఒక తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడులకు పంపించాలని ఆమె అన్నారు. రాబున్న రోజుల్లో మా గిరి పేద విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలన్న ఒక ఉద్దేశంతో తమ తోచినంత సహాయంచేస్తున్నానని దీంట్లో భాగంగానే 90 మంది విద్యార్థులకు పలకలు టేబుల్ బుక్స్ బాలికలకు రిబ్బన్లు అందించడమైనది. కార్యక్రమంలో గ్రామ పెద్ద అప్పారావు మాట్లాడుతూ మండలంలో ఎన్నడు ఎవ్వరు చేయని విధంగా మన సర్పంచ్ మన అందరి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మీరు చేసే సేవా కార్యక్రమంలో చాలా మంచి కార్యక్రమం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత సురేష్, మాజీ సర్పంచ్ కేశ్వరావు, ఆనందరావు, దొంబరు, రామరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్ : గురుకులం ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి

నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త



విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమని స్థానిక ఎంజెపిఎపిబిసిడబ్ల్యుఆర్ ప్రిన్సిపాల్ ఎన్.వెంకటరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు దవులసింగి రాంబాబు, తోట రాజబాబు ఆధ్వర్యంలో నక్కపల్లి హెటెరో ఔషధ పరిశ్రమ సమకూర్చిన టెన్త్ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు.. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి మాట్లాడుతూ గురుకులంలో చదువుకుంటే ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల పరిస్థితి కుటుంబ నేపథ్యం గురించి మనసం చేసుకోవాలన్నారు. ఈ స్టడీ మెటీరియల్ను సద్వినియోగం పర్చుకోవడం వల్ల టెన్త్ లో మంచి ఫలితాలు సాధించగలరన్నారు. ఈ ఏడాది ఎంజెపి విద్యార్థులు రాష్ట్రంలోనే టాపర్ గా నిలవాలని ఆకాంక్షించారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు సీనియర్ గురు భవాని దవరశింగి రాంబాబు తమ క్రమశిక్షణ, విద్యా బోధనలో ఎంజెపీ గురుకులం ముందు వుంటుందన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో టీచర్స్ కె.రవిని, ఆర్.పద్మావతి, కె.లక్ష్మి, వై.శ్రీదేవి, పివి సుబ్బారావు, ఎన్.సత్య నారాయణ, ఎం.సతీబాబు, పీఈటీలు జి రమేష్, స్టాఫ్ నర్స్ ప్రసన్న, పేరెంట్ కమిటీ ప్రతినిధి తోట రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ



నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా బుధవారం ఉదయం రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమంలో యథావిధిగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజ వాహనం పైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపు చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో తిరుప్పావైలోని కుత్తువిళక్కెరియ కోట్టుక్కాల్ కట్టిల్ మేల్ 19వ పాశురముతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరికి ప్రసాదవినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## మోహన్ కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నాయకులు

నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త



నక్కపల్లికి చెందిన బ్యాంకు మోహన్ కుటుంబాన్ని పట్నానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు బుధవారం పరామర్శించారు. నక్కపల్లి మాజీ ఎంపిటిసి గోడి నాగలక్ష్మి కాకినాడలో అనారోగ్యంతో ఇటీవలే చనిపోయిన విషయం తెలిసిందే! నాగలక్ష్మి (బ్యాంక్ మోహన్ కుమార్తె) మోహనకు నక్కపల్లి మండల ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మీగడ సత్తిబాబు, అల్లాడ కొండబాబు, కోన రవి ఆర్టిసి శ్రీను, కొల్నాటి తాతాజీ అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు తదితరులు పరామర్శించి ధైర్యం చెప్పారు.

## కార్యకర్తలకు అనిత పరామర్శ...



నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండలంలోని బుచ్చిరాజుపేట గ్రామానికి చెందిన గ్రామ టిడిపి కార్యకర్త ధూళి అనంతరావు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వంగలపూడి అనిత ధైర్యం చెప్పారు. ఈ మేరకు స్థానిక టిడిపి శ్రేణుల ఆనారోగ్యంతో బాధపడుతున్న నక్కపల్లి మండలం, రాజయ్య పేట గ్రామ సర్పంచ్ కుమారుడు పిక్కి కామేశ్వరరావు పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమెతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, గోసల చిన్న తాతారావు, పిక్కి కోదండరావు, గంగరాజు తదితరులు ఉన్నారు.

## కష్టపడ్డారు.. కనికరించలేదు...

### పేట వైకాపా సమన్వయకర్త ఎంపికలో చోటు దక్కని బంగారయ్య, అమ్మాజీ, చెంగల

నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పాయకరావుపేట నియోజకవర్గానికి 2024 ఎన్నికల్లో అభ్యర్థులుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించే జాబితాలో మా పేరు ఉంటుంది అంటూ మా పేరు ఉంటుందని ఎదురుచూసిన కొంతమందికి నిరాశే ఎదురైంది రోజురోజుకు వేడెక్కిన పాయకరావుపేట నియోజకవర్గ రాజకీయం ఒక్కసారిగా సమన్వయకర్తను నియమించడంతో చల్లారిపోయింది ఒకరు స్థానికులకు ఇవ్వాలంటూ కొంతమంది పెద్దలు సహకారంతో ప్రయత్నాలు చేసినప్పటికీ వారి ప్రయత్నాలకు ఏ కోసాను కూడా అవకాశం లేకుండా పోయింది. మరొక వ్యక్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో గత 9 సంవత్సరాల క్రితం చేరి నియోజకవర్గానికి అందుబాటులో ఉంటూ తనకున్న పరిచయాలను బట్టి ఎప్పటికైనా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇక్కడిస్తారని ఆశతో ఎదురుచూస్తూ కాలం గడిపిన రోజులు ఉన్నాయి. రాజకీయంలో అన్ని పోగొట్టుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తనకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని ఒకవేళ తన కు కాకపోయినా తన భార్య కైనా టికెట్ వస్తాదని చివరి నిమిషంలో కూడా తనకు మాట ఇచ్చినట్లు కూడా తెలిసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రస్తుత శాసనసభ్యులు గొల్ల బాబురావుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన సేవలను పెద్దల సభలో ఉపయోగించాలనే ఉద్దేశంతో రాజ్యసభకు పంపిస్తున్నట్లు చెప్పడంతో ఎవరికి వారే టికెట్ నాకు వస్తుందంటూ నియోజకవర్గంలో పలు పేర్లు చక్కెరలు కొట్టాయి చివరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన జాబితాలో ఊహించిన వ్యక్తి తెరపైకి రావడంతో కంగుతున్నారు. ఒక దశలో అమలాపురం ఎంపీ అనురాధ 10 సంవత్సరాలుగా ఉన్న వైద్య వృత్తిని విడిచిపెట్టి పాయకరావుపేట నియోజకవర్గంలో శాసనసభ్యులుగా అవకాశం వస్తే పేదలకు సేవలు చేయొచ్చని అనే ఉద్దేశంతో తను తొక్కని గడపలేదు.. కలవని మనుషుల్లేరు. ఇదే కాకుండా ప్రతి ఆదివారం ఐదు వందల నుంచి 600 మంది ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ విలువైన మందులను పంపిణీ చేస్తూ ముందుకు నడిచే డా.బంగారయ్య టిడిపిని విడిచిపెట్టి జగన్ మోహన్ రెడ్డి ఆశయాలు నచ్చి వైకాపాలో చేరారు. అప్పటినుంచి పాయకరావుపేట నియోజవర్గంలో ప్రతి ఒక్కరితో సత్సంబంధం ఏర్పాటు చేసుకొని ఎప్పటికైనా టికెట్ వస్తది అని ఆశతో ఎదురుచూస్తూ వచ్చారు. ఇది ఒక భాగం అయితే ఎవరికి అనారోగ్యంగా ఏ పరిస్థితి వచ్చిన విశాఖపట్నంతో పాటు పలు ఆసుపత్రిలో సేవలందిస్తూ సొంతమనుసులు ఏర్పాటు చేసుకొని అందుబాటులో ఉంటూ సేవలు అందించేవారు. ఇదే కాకుండా గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రచారంలో భాగంగా ప్రత్యేక గోడపత్రికలు, కరపత్రికలు వేస్తూ ప్రచారాన్ని పెద్ద ఎత్తున తీసుకెళ్లే పరిస్థితి ఆ పరిస్థితులను పరిశీలించిన అధిష్టానం అనురాధతో పాటు బంగారయ్యను కూడా పరిశీలనలోకి తీసుకువచ్చారు. చివరి నిమిషంలో విజయసాయిరెడ్డి ఆశీస్సులతో చెంగలకు జరిగిన అన్యాయాన్ని మరొకసారి జరగకుండా ఉండేందుకు తన పుష్పకు టికెట్ ఇస్తే బాగుంటుందని ఆలోచనలో పడ్డారు. వీరి ముగ్గురు నడుమ నడిచిన టిక్కెట్ల పర్వం చివరికి తుస్సుమన్నది ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఊహించిన వ్యక్తి విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే గొల్ల బాబురావుతో పరిచయం ఉన్న పాలవలస విక్రమ్ క్రాంత్, చిన్న శ్రీను ఆశీస్సులతో సమన్వయకర్తగా కంబాల జోగులను ఎంపిక చేస్తూ ఇక్కడకు పంపించారు. ఈ పరిస్థితుల నడుమ మారిన సమీకరణాల రీత్యా ప్రయత్నించిన పలువురు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంపికపై పెదవిరుస్తున్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ గత రెండు సంవత్సరాల నుంచి తనకు టిక్కెట్ ఇస్తారనే ఆశతో ఆమె ప్రయత్నాలు అనేక విధాలుగా చేసినప్పటికీ ఆమెకి నిరాశ ఎదురైంది అటు డా.బంగారయ్య గాని ఇటు చెంగల పుష్ప గాని మరోపక్క అమ్మాజీ గాని ఎవరికైనా అవకాశం వస్తే కలిసికట్టుగా పనిచేసేందుకు సిద్ధమయ్యారు. కానీ ఎప్పుడైతే ఇక్కడ అంతా మానేసి ఎక్కడో కొత్త ముఖాన్ని ఇక్కడికి తీసుకురావడం వల్ల ఎక్కడుంది ప్రయత్నాలు చేసిన వీరు ముఖ్యమంత్రి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ టికెట్ల కోసం ఆశించిన డాక్టర్ బంగారయ్యతోపాటు మిగతా వారికి ముఖ్యమంత్రి పిలిపించి ఏమీ హామీ ఇస్తారు. ఏం మాట్లాడుతారో వేచి చూడాల్సిందే..! పాయకరావుపేట నియోజకవర్గం ప్రస్తుత పరిస్థితి చూస్తే వైకాపాలో గ్రూపులుగా విడిపోయి రాజకీయ నడిపిస్తున్నారు. మరి ఈ గ్రూపులో ఒక త్రాటి మీదకు వస్తాయో లేక ఎవరి మనసులో కలవకుండా ఎవరికి వారే వారికి నచ్చిన దారిలో నడుస్తారో దీనివల్ల నష్టం చేకూరుతుందో లేక లాభం చేకూరుతుందో చూడాల్సిందే!

## జిల్లాలో 2,67,651 మందికి రూ.77 కోట్ల 90 లక్షల 94 వేలు పింఛను కానుక



### జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

అనకాపల్లి, జనవరి 3, ప్రభాతవార్త

జిల్లాలో 2,67,651 మందికి రూ.77 కోట్ల 90 లక్షల 94 వేలు పింఛను కానుక అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి తెలిపారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లాలో పెంచిన రూ.250కలిపి, రూ.3 వేలుగా జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కింద 2లక్షల 67వేల651 మంది లబ్ధిదారుకు రూ.77కోట్ల 90లక్షల 94వేలు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి తెలిపారు. వీటిలో వృద్ధాప్య పెన్షన్లు 1 లక్ష 40 వేల 633, వితంతు పింఛన్లు 64891, దివ్యాంగ పింఛన్లు 31 వేల 461 చేనేత పింఛన్లు 2557, అభయ హస్తం 12099, మత్స్యకారులు 3411, ఒంటరి స్త్రీ 5830, కల్లుగీత పనివాళ్ళు 2469, ట్రాన్స్ జెండర్స్ 23 డప్పు కళాకారులు 1320 ఉన్నట్లు తెలిపారు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం క్రమంగా రూ.3,000ల వరకు 4 పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు బాసటగా సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలిచింది. అనంతరం అంతకుముందు కాకినాడ నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందరూ వీక్షించారు. తరువాత లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. డిఏపి డి శచీదేవి, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజుల వాణి, సిపిఓ జి.రామారావు, శంకరం సర్పంచ్ మొల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నరసింహమూర్తి కుటుంబానికి ధైర్యం చెప్పిన మంత్రి అమర్నాథ్..

నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖపట్నం ఎంబీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిని రాష్ట్ర పరిశ్రమల ఐటీ శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ ఆసుపత్రికి వెళ్లి చూశారు. ఆ సందర్భంలో నరసింహమూర్తి భార్య కాసులమ్మను ఓదార్చారు. ధైర్యంగా ఉండమని మీకు రాష్ట్ర ప్రభుత్వం పార్టీ అండగా ఉంటదని త్వరగా కోలుకుంటారని భయపడద్దని ధైర్యం చెప్పారు. అక్కడున్న వైద్యులతో నరసింహమూర్తి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్ల బాబురావు, నాగ అప్పలరాజు, ఎండి సుభాని, కాజి తదితరులు ఉన్నారు.

## మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి...



నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త

మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఒక వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని దేశంలో ఎవరెవరు విధంగా ఎంత పెద్ద మొత్తంలో పింఛన్ అందజేసే వ్యక్తిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. మండలానికి సంబంధించిన పింఛన్ దారులకు ఎండిఓ శ్రీనివాసరావు, పర్యవేక్షణలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావుల ఆధ్వర్యంలో పెంచిన 3000 పింఛను అవ్వ తాతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, సర్పంచులు సాదిరెడ్డి శ్రీను, కే.సురేష్ వర్మ, ఏడిద నూక రత్నం, నేతలు జయ రత్నకుమారి, కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ గంట తిరుపతిరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు ఉన్నారు.

## సైన్స్ టీచరు సుమబిందును సత్కరించిన ఉపాధ్యాయులు

నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త



స్థానిక హైస్కూల్‌లో సైన్స్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జి.సుమబిందుని పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సత్కరించారు. గత నవంబరు 29, 30 తేదీలలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలలో స్థానిక పాఠశాలలనుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న జయదుర్గ, జయవర్ధన్, నానాజీలు రాష్ట్రస్థాయిలో విజయవాడ ఖేల్ యూనివర్సిటీ లో నిర్వహించిన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజేతలుగా ఎంపిక కాబడిన విషయం విధితమే. వీరు జనవరి నెలలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణీలలిత తెలియజేశారు. అరటిదువ్వ పొడిద్వారా భూసారాన్ని పెంచడం, నీటివినియోగం తగ్గించడం అనే అంశంపై చేసిన ప్రోజెక్టు కు వీరిని ఎంపిక చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికక కావడంతో వీరి వెనుక విశేషంగా కృషిచేసిన సైన్స్ ఉపాధ్యాయురాలు జి.సుమబిందును, విద్యార్థుల తల్లిదండ్రులు ను పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీసభ్యులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.వి.రమణ, సత్యవతి, సుందరరావు, చౌదరి, కళ్యాణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశాఖను కుదిపేస్తున్న లైంగిక వేధింపుల ఘటనలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

బాలికలపై వరుసగా జరుగుతున్న అత్యాచార ఘటనలు విశాఖను కుదిపేస్తున్నాయి. తరచూ ఏదో సమయంలో ఏదో చోట అత్యాచార సంఘటనలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. బాలికలను మభ్యపెట్టి లేదా బెదించి కీచకులు లైంగిక దాడులకు పాల్పడుతున్న ఘటనలతో ప్రతీ రోజు విశాఖ వార్తల్లో నిలుస్తుంది. గత నాలుగు రోజుల క్రితం విశాఖలో పదహారేళ్ల మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో 11 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి 14 రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఈ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఇమ్రాన్, షోయబ్‌తో పాటుగా కర్రీ శ్రీను ను పట్టుకునేందుకు స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ఈ మేరకు బుధవారం ఈ కేసులో కర్రీ శ్రీను అలియాస్ కల్కి ని దిశా పోలీసులు అరెస్ట్ చేసారు. ఇదిలా ఉండగా ఈ ఘటన మరువక ముందే దువ్వాడలో 7 ఏళ్ళ బాలికపై మరు ఘటన జరిగింది. ఓ వ్యక్తి బాలికను లైంగికంగా ఇబ్బంది పెట్టినట్టు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. సీసీ కెమెరాల్లో ఫుటేజ్‌ల్లో కూడా బాలికతో సదరు వ్యక్తి అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ కేసునుపోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడుపై పొక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసారు.

## వేటకు వెళ్లిన వ్యక్తి హత్య..!

### స్టీల్ ప్లాంట్ చైతన్య కాలేజీ వద్ద ఘటన -నాటు తుపాకీ బ్యాక్ ఫైర్ అయ్యిండొచ్చని అభిప్రాయాలు -మృతుడు అగనంపూడి పినమడక వాసి -దర్యాప్తు చేస్తున్న స్టీల్‌ప్లాంట్ పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని స్టీల్ ప్లాంట్ ప్రాంతంలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు? వేటకు వెళ్లిన ఆవ్యక్తిని గుర్తు తెలియని దుండగులో లేదా తెలిసిన వాళ్ళో హత్య చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రంగంలోకి దిగిన అస్టిల్ ప్లాంట్ పోలీసులు మిసరీని ఛేదించే పనిలో పడ్డారు.. వివరాల్లోకి వెళ్తే అగనంపూడి పెనమడక గ్రామానికి చెందిన కడవల పైడిరాజు (38) స్టీల్ ప్లాంట్ ఎస్ఎంఎస్-2 విభాగంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈయన వైతరచు వేటకు వెళ్తుంటాడని స్థానికులు చెబుతున్నారు.. ఇదే క్రమంలో బుధవారం రాత్రి నాటు తుపాకీతో వేటకు వెళ్లినట్టు తెలుస్తుంది.. తర్వాత ఏమైందో తెలియదు గానీ పైడిరాజు స్టీల్ ప్లాంట్ చైతన్య కాలేజీ సమీపంలో విగత జీవిగాపడి కనిపించాడు. గుండెల్లో లోతైన గాయం ఉండడం వలన గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు దర్యాప్తు చేయగా వేటకు వెళ్లిన సమయంలో నాటు తుపాకీ మిస్ ఫైర్ అయ్యి పైడిరాజు గుండెల్లో బుల్లెట్ దిగడంతో ఘటన జరిగి ఉండవచ్చని అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తుంది. మరో కోణంలో పైడిరాజు తోపాటుగా వేటకు మరికొంత మంది వెళ్లి ఉండవచ్చని వారిలో ఎవరైనా ఇతనిని హత్య చేసి ఉండవచ్చని కూడా అనుమానిస్తునట్టు సమాచారం. గాయపడిన పైడిరాజు బైకు మీద ఇంటికి వస్తున్న క్రమంలో స్టీల్ ప్లాంట్ చైతన్య కాలేజీ సమీపంలో తుప్పల్లో పడి మృతి చెందినట్టు అనుమానిస్తున్నారు. ఏదిఏమైనా ఈ ఘటన వెనుక పలు అనుమానాలు దాగి ఉన్నాయి. స్టీల్ ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు పైడిరాజుకి ఒక కూతురు ఉంది.

## అనకాపల్లి ప్రజల రుణం తీర్చుకోలేను

### తల్లిదండ్రులు జన్మనిస్తే.. రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది మీరు -కొంతమందికి సాయం చేయలేకపోయినా.. ఎవరికి అపకారం చేయలేదు -నేను ఎక్కడ ఉన్నా మీ వాడినే -నన్ను కడుపున పెట్టి చూసుకున్న మీరు.. నా బిడ్డలకు అండగా ఉండాలి -జగన్మోహన్ రెడ్డి ఏ బాధ్యత ఇస్తే దానిని నిర్వర్తిస్తా -పార్టీ కార్యకర్తల సమావేశంలో ఉద్వేగ భరితమైన మంత్రి అమర్నాథ్ -కంటతడి పెట్టిన కార్యకర్తలు

అనకాపల్లి, జనవరి 3, ప్రభాతవార్త

అనకాపల్లిలో బుధవారం నిర్వహించిన వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఉద్వేగ భరితమైన సన్నివేశాలు చోటుచేసుకున్నాయి. గుడివాడ అమర్నాథ్ కార్యకర్తల్లో, నాయకుల్లో స్పష్టంగా కనిపించింది. మంత్రి అమర్నాథ్ కూడా తన ప్రసంగంలో అనేక సున్నితమైన అంశాలను స్పృశిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. అనకాపల్లి ఇన్చార్జిగా మలసాల భరత్ కుమార్‌ను పార్టీ కేడర్‌కు పరిచయం చేయటంతో పాటు, ఇప్పటి వరకు తనను ఆదరించిన అనకాపల్లి ప్రజలకు కృతజ్ఞతలు చెప్పేందుకు స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాల్లో బుధవారం భారీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ నా గుండె బరువు ఎక్కింది. నాకు నా కుటుంబ సభ్యులు ఇప్పటికే నన్ను ఓదార్చారు.. కానీ అనకాపల్లి ప్రాంత ప్రజలు నాపై చూపిన అభిమానాన్ని, ఆప్యాయతను మర్చిపోలేక బాధను దిగమింగుకుంటున్నాను. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాను పనిచేయాల్సి ఉంది. ఆయన ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలి. ఇప్పటివరకు నన్ను కడుపులో పెట్టుకుని చూసుకున్న మీ రుణం ఎప్పటికీ తీర్చుకో లేను. లక్ష్యసాధనలో నేను ఎక్కడ పని చేసిన, మీలో ఒకనిగా ఉంటానని హామీ ఇస్తున్నానంటూ మంత్రి అమర్నాథ్ భావోద్వేగానికి గురి అయ్యారు. కళ్ళ వెంట వస్తున్న నీటిని అదుపు చేసుకుంటూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. నా తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే అనకాపల్లి ప్రజలు నాకు రాజకీయంగా పునర్జన్మనీ ఇచ్చారు అని అన్నారు. గుడివాడ కుటుంబం పేరు చిరస్థాయిగా గుర్తుండిపోయే విధంగా అనకాపల్లి ప్రజలు తనను ఆదరించారని అమర్నాథ్ అన్నారు. 2014 ఎన్నికల తర్వాత తన రాజకీయ భవిష్యత్తు ఏమవుతుందో కూడా తెలియదు దిక్కుతోచని పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి నాలో విశ్వాసాన్ని నింపి, లక్షలాదిమంది కార్యకర్తలను అండగా నిలిపి, ఆత్మస్థైర్యంతో ముందుకు నడిచేలా చేశారని మంత్రి అన్నారు. ఒక దశలో పార్టీ తీవ్ర కష్టాల్లో ఉండేదని, అటువంటి సమయంలో తనను ఉమ్మడి విశాఖ జిల్లాల్లో పార్టీని ముందుకు నడిపించే బాధ్యతను తనకు అప్పగించారని ఆయన తెలియజేశారు. 2014లో తాను ఓడిపోయినప్పుడు తన కుటుంబ సభ్యులు తనకు మనోధైర్యాన్ని కల్పించి రాజకీయాల్లోని కొనసాగమని సూచించారని అమర్నాథ్ చెప్పారు. కష్టపడితే ఫలితం లభిస్తుందని అనడానికి తానే ఒక ఉదాహరణ అని, పార్టీలో అంతంత మాత్రమే ఉన్న నాయకులను కూడగట్టుకుని ముందుకు సాగానని ఆయన తెలియజేశారు. అప్పట్లో కార్యకర్తలు తన వద్దకు రావడానికి భయపడే వారిని కేవలం పదుల సంఖ్యలో ఉండే వీరి సంఖ్యని, లక్షల సంఖ్యకు చేర్చడానికి సమయం పట్టిందని దీనికి కూడా అనకాపల్లి ప్రజలు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నా కుటుంబ సభ్యుల కారణమని అమర్నాథ్ స్పష్టం చేశారు. రెండో విడత జాబితాలో తన పేరు రాలేదంటూ కొన్ని పత్రికలు, చాన్నాళ్లు సంబరపడి వార్తలు ప్రకటించాయని వాటిని తాను ఏమాత్రం పట్టించుకోవటం లేదని, తనకు పదవి ఉన్నా లేకపోయినా పార్టీ కోసం శ్రమిస్తానని, పార్టీలో శాశ్వతంగా నిలిచేది కార్యకర్తలని, ఒక కార్యకర్తలా జండా పట్టుకుని పని చేయడానికి కూడా తన సిద్ధంగా ఉన్నానని అమర్నాథ్ చేశారు. పార్టీ అధికారంలో ఉంటే వాడుకుని, ప్రతిపక్షంలో ఉంటే ఆ పార్టీని వెళ్లిపోయే వారిని నమ్మద్దని అటువంటి వారు పార్టీలో ఉన్నా లేకపోయినా ఒకటేనని అమర్నాథ్ చెప్పారు. తాను పార్టీ సమన్వయకర్తగా ఒక ఎమ్మెల్యేగా అత్యున్నత శాఖలతో కూడిన మంత్రి పదవిని చేపట్టినా, కొంతమందికి ఉపకారం చేయలేకపోయినా, ఎవరిని ఇబ్బంది పెట్టలేదని అమర్నాథ్ చెప్పారు. తాను ఎవరిని పార్టీలో చేర్చుకోవాలి అనుకున్న ముందుగా ఆయా గ్రామ పెద్దలతో సంప్రదించి నిర్ణయం తీసుకునే వాడినని అమర్నాథ్ చెప్పారు. ఎన్నికల్లో పార్టీకి మద్దతు ఇవ్వని వారిపై కూడా ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంత కార్యకర్తలు కానీ, నాయకులు కానీ తనకు ఉన్నత స్థానాన్ని ఇచ్చారే తప్ప ఏనాడూ ఇబ్బందులకు గురి చేయలేదని, తాను తన తల్లిదండ్రులకు ఏ విధంగా రుణపడి ఉంటానో ఈ ప్రాంత ప్రజలకు కూడా అదే విధంగా రుణపడి ఉంటానని అమర్నాథ్ తెలిపారు. తనను ఇంతగా ఆదరించిన ఈ ప్రాంత ప్రజలు తన కుటుంబాన్ని, ముఖ్యంగా తన కుమార్తెలను కూడా అంతే విధంగా ఆదరించాలని అమర్నాథ్ ఉద్వేగంగా అనకాపల్లి క్యాడర్‌కు విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి పార్టీ సమన్వయకర్తగా వచ్చిన మలసాల భరత్ కుమార్ ను కూడా ఈ ప్రాంత ప్రజలు ఆదరించాలని మంత్రి అమర్నాథ్ కోరారు. పార్టీ అధికారంలో ఉంటేనే కార్యకర్తలకు నాయకులకు గౌరవం ఉంటుందని, దానిని విస్మరించకుండా పార్టీ శ్రేణులు జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. తాను ఇతర జిల్లాలకు చెందిన వాడిని కాదని, చిన్నప్పటి నుంచి ఇక్కడే పుట్టి పెరిగిన వాడనని.. మీ వాడినని అమర్నాథ్ అనడంతో కార్యకర్తలంతా కంటతడి పెట్టారు. జీరోగా ఉన్న మమ్మల్ని హీరోలుగా చేశారని పలువురు నాయకులు అమర్నాథ్ ముందు భావోద్వేగానికి గురయ్యారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## సాంఘిక సంక్షేమ బాలికలకు పరుపుల పంపిణీ

విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త



రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ డైమండ్స్ పెందుర్తిలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌లోని బాలికలకు 50 పరుపులు, దుప్పట్లను పంపిణీ చేసింది. క్లబ్ ప్రెసిడెంట్ శశి జైస్వాల్, కోశాధికారి కామేశ్వరరావు, ఆర్‌టిఎన్ ఎన్‌వి నారాయణరావు, ఆర్‌టిఎన్ సీమకుర్తి రమేష్, ఆర్‌టిఎన్ జి.రాంబాబు, ఆర్‌టిఎన్ కె నగేష్ కుమార్, ఆర్‌టిఎన్ ఎఎన్ గోపాల్, ఆర్‌టిఎన్ జి వాణి, ఆర్‌టిఎన్ కిరణ్ జైస్వాల్, ఆర్టిఆర్ జి.వర్ష పాల్గొన్నారు. మరియు బాలిక విద్యార్థులను వారి విద్యావేత్తల కోసం ప్రోత్సహించి, ఆశీ ర్వదించారు. సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌కు పరుపులు, దుప్పట్లను అందజేశారు. ఈ బహుమతుల పట్ల విద్యార్థులు చాలా సంతోషించారు. చదువు బాగా చేస్తానని, పరుపులు చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ రకమైన సంజ్ఞ చేసినందుకు రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ డైమండ్స్‌కి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నారా భువనేశ్వరిని కలిసిన అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, జనవరి3, ప్రభాతవార్త

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌తో మానసిక క్షోభకు మనస్థాపనికి గురై చనిపోయిన ఉత్తరంధ్ర టిడిపి నాయకులను పరామర్శించేందుకు ఉత్తరంధ్ర పర్యటిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా విశాఖలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి అధికారంలో రావడం ఖాయమని పార్టీ కోసం గట్టిగా పని చెయ్యాలని మాజీ మంత్రి శ్రావణ్‌కుమార్‌ను భువనేశ్వరి సూచనలు చేశారు.

## 2024 సంవత్సరపు నూతన డైరీలు, క్యాలెండర్ ఆవిష్కరణ



పాడేరు, జనవరి3, ప్రభాతవార్త

విజయవాడ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏపీ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 సంవత్సరపు నూతన డైరీలు, క్యాలెండర్స్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జె.వెంకట మురళి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ ఈ.రవీంద్ర బాబు, జాయింట్ డైరెక్టర్స్ బి.మల్లికార్జున రెడ్డి, ప్రతిభ భారతి, సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రేగం సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పాయం పోసయ్య, ఉపాధ్యక్షులు కె వెంకటేశ్వరరావు, జి రామ్మోహన్ రావు, ఎఎస్సార్ జిల్లా అధ్యక్షులు కంబిడి నీలకంఠం, ఛీఫ్ అడ్వైజర్ టి.లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో జోనల్ అధికారులది కీలక పాత్ర :జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,జనవరి3,ప్రభాతవార్త

రానున్న ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో జోనల్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. ఎన్నికల నిర్వహణపై ఐటిడిఏ సమావేశ మందిరంలో పాడేరు నియోజక వర్గం జోనల్ అధికారులకు బుధవారం ఒక రోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో జోనల్ అధికారులు నిర్వహించ వలసిన బాధ్యతలు, విధి విధానాలపై అవగాహన కల్పించారు. జోనల్ అధికారులు చేయవలసిన, చేయకూడని పనులను వివరించారు. జోనల్ అధికారులు స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అధికారాలు కలిగి ఉంటారని చెప్పారు. ఎన్నికల విధులలో నిర్వహించవలసిన విధులపై అవగాహన పెంచుకోవాలని స్పష్టం చేసారు. పోలింగ్ సమర్ధవంతంగా నిర్వహించే బాధ్యత, పోలింగ్ పార్టీల లభ్యత, ఎన్నికల సామగ్రి, భద్రతా సిబ్బంది తో సమన్వయం మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు చేయాలని చెప్పారు. ఎన్నికల సిబ్బంది, ఈవి ఎంలు సకాలంలో పోలింగ్ కేంద్రాలకు తరలించడం, తిరిగి సకాలంలో వచ్చే విధంగా చూసుకోవాలని అన్నారు. ఈవి ఎంలు, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సబ్బందిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. మార్గ మధ్యలో ఎక్కడా పోలింగ్ కేంద్రాలకు వెళ్లే వాహనాలను నిలుపుదల చేయకూడదని చెప్పారు. పోలింగ్ ప్రక్రియం ఉదయం ఏడుగంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ ప్రారంభంపై అవగాహన ఉండాలని చెప్పారు. ప్రిసైడింగ్ అధికారుల డైరీ సక్రమంగా నిర్వహించి ప్రతీ రెండు గంటలకు పోలింగ్ శాతాన్ని జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించాలని అన్నారు. వచ్చే 20 రోజుల్లో జోనల్ అనుకూలంగా రహదారులు ఉన్నాయా లేదా పరిశీలించాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, సబ్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, డి.ఆర్.ఓ వి.వి.రమణ, ఎస్.డి.సి,పి. అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్. ఎం.రాజు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలాకృష్ణ, పాడేరు నియోజక వర్గాల జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో వైసిపి శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు

### ర్యాలీ మానవహారంలో నినదించిన స్థానికులు



అరకులోయ, జనవరి 3, ప్రభాతవార్త

వైయస్సార్సీపి అరకులోయ నియోజకవర్గం సమన్వయకర్తగా ప్రస్తుత అరకు ఎంపీ గొడ్డేటి మాధవి పేరును పార్టీ అధిష్టానం ప్రకటించడంతో స్థానికంగా ఉన్న ఆ పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా బుధవారం అరకులోయ నియోజకవర్గం నుండి వైసిపి పార్టీ కి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, పార్టీ తరఫున పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకున్న ఆశావాహులు అధిష్ఠానం నిర్ణయంతో స్థానిక నినాధాన్ని ముందుకు తీసుకువచ్చి నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ, మానవహారం వంటి కార్యక్రమాలను నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. ప్రధాన రహదారి మీదగా నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు చేరుకొని అనంతరం తిరిగి ఆర్టీసీ కాంప్లెక్స్ నాలుగు రోడ్లు జంక్షన్‌కు చేరుకొని అక్కడ మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. మాధవి మాకు వద్దు, స్థానికులకే టికెట్ కేటాయించాలని నినదించారు. ఈ సందర్భంగా నాయకులు సమర్ధి రఘునాథ్, కోడా సింహాద్రి, సమర్ధి భాస్కర్, నైయిని సత్తిబాబు, రేగం మత్స్యలింగం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, బి రవి ప్రసాద్, కిరణ్, శ్రీను, సత్యానందం, గెడ్డం నర్సింగరావు, గెమ్మెలి బాబురావు, సంపత్, నగేష్ తిరుపతి, సుందరరావు, ముఖి సాంబయ్య, యాసీను తదితరులు మాట్లాడుతూ అరకు అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు స్థానికుడికి అవకాశం కల్పించాలన్నారు. తమలో ఎవరికి టికెట్ ఇచ్చినా అంగీకారమేనని, అయితే మాధవి ని కొనసాగించినట్లయితే పార్టీ తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వారు ముక్త కంఠంతో చెప్పారు. స్థానికుడికి అరకు అసెంబ్లీ టికెట్ కేటాయించినట్లయితే తమ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. పార్టీ అధిష్ఠానం తన నిర్ణయంపై మరోసారి పునః ఆలోచించాలన్నారు. స్థానికుడికి టికెట్ కేటాయించే వరకు తమ పోరాటం ఆగదని తెలియజేశారు. కాగా వైసిపి పార్టీ అరకు అసెంబ్లీ టికెట్ స్థానికుడికి కేటాయించకపోతే తమ పార్టీ పదవులకు రాజీనామాలు చేస్తామని ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు తమ నిర్ణయాన్ని తెలియజేశారు. నిరసన కార్యక్రమాల్లో వైసీపీ అరకులోయ నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీని అడ్డుకున్న వడ్డిగూడెం వాసులు



వి.ఆర్.పురం, జనవరి 3, ప్రభాతవార్త

ప్రతీ నెల నెల తమకు పంపిణీచేసే బియ్యం సక్రమంగా పంపిణీ చేయటం లేదని ఆరోపిస్తూ, బుధవారం మండలంలోని వడ్డిగూడెం గ్రామస్తులు గ్రామంలోకి బియ్యం పంపిణీకి వెళ్లిన రేషన్ డీలర్‌తో గొడవకు దిగారు. బియ్యం పంపిణీ చేయనీయ కుండా కొద్ది సేపు అడ్డుకున్నారు. గత రెండు నెలలుగా పంపిణీ చేయని బియ్యాన్ని ఇప్పుడు ఎందుకు పంపిణీ చేయటానికి వచ్చారంటూ ఆందోళన చేశారు. గత నెలలు అందివ్వని బియ్యం, ఇతర రేషన్ సరుకులు సైతం ఇప్పుడు పంపిణీ చేయాలని పట్టుపట్టారు. ఈ క్రమంలో అక్కడకు చేరుకున్న జనసేన పార్టీ నాయకులు స్థానికులకు మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు బాగుల అంజనార్రావు, సాయి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనుత్సాహం : జాతీయ నేతల విగ్రహాలకు రంగులు



వి.ఆర్.పురం, జనవరి 3, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనుత్సాహం నెలకొంది. ఇటీవల వరకు ఇబ్బందుల్లో అక్కడ స్తబ్దతగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావటంతో, ఆంధ్రప్రదేశ్‌లోను రాజకీయాల ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోయింది. వచ్చే ఎన్నికల్లో ఏపి లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకున్నా ఆశించిన స్థాయిలో ఎం.ఎల్.ఏ, ఎంపి స్థానాలు కాంగ్రెస్ సాధిస్తుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపధ్యంలో గత వారం రోజులుగా, ఏజెన్సీలోని వి.ఆర్.పురం మండలంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు అండిమేని లీలా కృష్ణ సారధ్యంలో పార్టీ శ్రేణులు, రోజుకో విధంగా పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నమౌతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక సమావేశం అయ్యారు. వి.ఆర్.పురంలోని ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాల ప్రాంతంలో చెత్తా, చెదారాన్ని తొలగించారు. రెండు విగ్రహాలకు రంగులు దిద్దారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు లీలాకృష్ణ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీవే అన్నారు. గ్రామ గ్రామాన పార్టీ అభివృద్ధి కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు నాగేంద్రప్రసాద్, కుంజ రమేష్, ఎస్ డి.సత్యనారాయణ, కడుపు సత్యనారాయణ ( క్రాంతి), బి రాజేష్, ఎం రాజు, గాంధీ, దేవరాజు, దుర్గారావు, సాయి రామ్, మడకం సుబ్బలక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు బిఎస్పీ మద్దతు



నర్సీపట్నం,జనవరి 3, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు బిఎస్పీ పార్టీ నాయకులు బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పీ నర్సీపట్నం నియోజకవర్గ అధ్యక్షులు బొట్టా నాగరాజు మాట్లాడుతూ గత 15 రోజుల నుండి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. నాలుగైదు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే వీరు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులకు నెలకు లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారన్నారు. తక్షణమే వీరి డిమాండ్లు పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



నర్సీపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

ఆధునిక భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని స్థానిక బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భట్టా నాగరాజు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు రాని నిరక్షరాస్యురాలైన సావిత్రి భాయి పూలే తన భర్త మహాత్మా జ్యోతి భాపూలే వద్ద చదువు నేర్చుకొని ఉపాధ్యాయునిగా మారి బాలికలకు మొట్ట మొదటిసారిగా పాఠశాలలని ఏర్పాటు చేశారన్నారు. ఈ రోజుల్లో ఇంతమంది మహిళలు ఇన్ని విజయాలు సాధిస్తున్నారంటే దానికి మూలం నాటి సావిత్రి భాయిపూలే కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నియోజకవర్గం కన్వీనర్ కొల్లు గంగాధర, యూత్ నాయకుడు నాయుడు, సత్తిబాబు, అప్పలనాయుడు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి.



నర్సీపట్నం, జనవరి 3, ప్రభాతవార్త

నర్సీపట్నం బిసి వసతి గృహంలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ ప్రసాద్, డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్తతో కలిసి మొదటి పాఠశాల మొదలుపెట్టారన్నారు. అలాగే సావిత్రిబాయ్ పూలే అనేక ఇబ్బందులు పడుతూ తాను నమ్మిన సిద్ధాంతం పాటిస్తూ ఏదో విధంగా ప్రతి పాఠశాలకు వెళ్లి చదువు చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు జ్ఞానేష్, భూషణ్, ఉపేంద్ర, మను, వెంకటేష్, రాజేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్తలకు కంబాలను పరిచయం చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు

### గెలుపే లక్ష్యంగా పనిచేయండి : పార్టీ శ్రేణులకు పిలుపు



ఎస్.రాయవరం, జనవరి 3, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ నూతన సమన్వయకర్తగా నియమితులైన కంబాల జోగులను కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జి గా నియమితులైన కంబాల జోగులకు పార్టీ శ్రేణులు సహకరించాలని, మరల పాయకరావుపేటలో వైకాపా జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కంబాల జోగులు మాట్లాడుతూ అధిష్టానం తనపై పెట్టుకున్న నమ్మకానికి, నియోజకవర్గ ఇంచార్జిగా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పాయకరావుపేట నియోజకవర్గంలో గెలుపు బావుట ఎగురవేస్తామని, 2024 ఎన్నికల్లో మరలా ప్రజా ప్రభుత్వమైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని, మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని, కాబట్టి ప్రతీఒక్కరు పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. అంతర్గతంగా ఏమైనా ఉంటే శ్రేణులు, నాయకులతో చర్చించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, పార్టీ సీనియర్ నాయకులు చిక్కాల రామారావు, బొల్లం బాబ్జి, మాతా గురునాధరావు, శ్రీపతిరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలి: జనసేన పార్టీ



ఎస్.రాయవరం, జనవరి 2, ప్రభాతవార్త

గడచిన 21 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మండల జన సైనికులు సంపూర్ణ మద్ధత్తు ప్రకటించినట్లు జనసేన సీనియర్ పులి సత్తిబాబు తెలిపారు. మంగళవారం ఉదయం మండలకేంద్రమైన రాయవరంలో ధర్నా శిబిరం వద్దకు జనసైనికులతో ఆయన చేరుకుని సమ్మెకు మద్ధతుగా అంగన్వాడీలతో కలసి కూర్చున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానం దుర్భరమైన పరిస్థితుల్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా, తమ శ్రమకు తగిన ప్రతిఫలం అడగడం అంగన్వాడీల హక్కుగా తాము బావిస్తున్నామన్నారు. వారి సమస్య పరిష్కారదిశగా ప్రభుత్వం తక్షణచర్యలు చేపట్టాలని సూచించారు. వారికి అన్నివిధాలా తాము అండగా నిలుస్తామన్నారు. వివిధ కార్యక్రమాలకు అనవసరంగా వందలకోట్లు గుమ్మరిస్తున్న ఈ ప్రభుత్వం, ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం దారుణమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు సేనాపతి బాబురావు, ప్రసాదుల గణేష్, పాలపర్తి వెంకటరవి, ఉమ్మిడి సంజీవరావు,పప్పల శివ, అప్పికొండ బుజ్జి, నక్కాశ్రీనివాసరావు, లింగంపల్లి జ్యోతి, పెరుమాళ్ళ వెంకటేష్, కొప్పిశెట్టి శంకర్, అంగన్వాడీ టీచర్స్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి సనపల ఘన స్వాగతం



మాధవధార, జనవరి 3, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు భార్య భువనేశ్వరిని విశాఖపట్నం విమానాశ్రంలో బుధవారం 51వ వార్డు టీడీపి లీడర్ సనపల కీర్తి కలసి స్వాగతం పలికారు. టీడీపి అభిమానులు పెద్దఎత్తున భువనేశ్వరికి స్వాగతం పలికారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ



గాజువాక, జనవరి 3, ప్రభాతవార్త

జీవీఎంసీ 70వ వార్డు ఎల్.వి నగర్ డ్రైవర్స్ కోలనీల్లో బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు దేనంకొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఊరేగింపు శోభాయాత్ర వీధివీధిలో జై శ్రీరాం నినాదాలతో మేళతాళాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం రామాలయంలో వృద్ధి చేసి రామ భక్తులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసామని చెప్పారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కేవీఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు, మాజీ కౌన్సిలర్ వెంకట అప్పారావు, మండల అధ్యక్షురాలు పావని, వార్డు అధ్యక్షులు సంతోష్, నాయుడు, వాసు తదితరులు భారీగా రామ భక్తులు పాల్గొన్నారు.

## ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి : గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక, జనవరి 3, ప్రభాతవార్త

సావిత్రిబాయి ఫులే జయంతి సందర్భంగా టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో పల్లా చిన్న తల్లి ఆధ్వర్యంలోపార్టీ నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రటానికి నివాళులర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక శాసనసభ్యులు నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రాబాయు ఫులే, పుణెలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతి రాజు సుజాత. రోజా రాణి మార్టిపుడీ పరదేశి ధర్మాల శ్రీను, నక్క రమణ, మంత్రి మంజుల, విమల థామస్, అన్నపూర్ణ, లక్ష్మి, కనక, పుష్ప, దుర్గమ్మ, ప్రభాకర్ రెడ్డి, పల్లా పెంటారావు, జివి రమణారెడ్డి, వెంకటేష్, సుమన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాకినాడ పెంటారావు, సూర్య, సూర్య నారాయణ, కామి నాయుడు. పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి: ఐటీడీఏ వద్ద ధర్నా



పాడేరు, జనవరి3,ప్రభాతవార్త

యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులోని ఐ.టి.డి.ఏ కార్యాలయం ముందు 12గంటల ధర్నా యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులు కూడా పోటీ పడి ఉత్సాహంగా పాల్గొన్నారు.ధర్నాకు ముందు భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవా న్ని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి యూటియఫ్ సీనియర్ జిల్లా నాయకులు పండా కిష్టయ్య పూలమాలవేసి జన్మదిన నివాళ్ళు అర్పించారు. అనంతరం యుటియఫ్ జిల్లా అధ్యక్షులు వై.విల్సన్ బాబు అధ్యక్షతన ధర్నా శిబిరం నిర్వహించడం జరిగింది.ధర్నా శిభిరాన్ని ప్రారంభి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతీ నెల 1న జీతాలు చెల్లించాలని, పీ.ఆర్.సికి ముందు, తరువాత ప్రకటించిన డీ.ఏ అరియర్స్ ఇవ్వాలని, పిఎఫ్, ఏపీజిఎల్ఐ లోన్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాకు హాజరైన ఉపాధ్యాయులనుద్దేశించి యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల, ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కరించుటలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం తగదని హితవు పలికారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల, కార్మికుల సమస్య లు పరిష్కరించకపోతే భవిష్యత్లో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాల కార్యదర్శులు సి.హెచ్.నాగేశ్వరరావు, ధర్మారావు, ఎస్.నాగేశ్వరరావు, చిట్టిబాబు, దేముడు, తేజోరావు, పి.కిష్టయ్య, విశ్వ రాజ్, రాష్ట్ర కౌన్సిలర్స్ ఉదయ్ మనోహర్, బి.వెంకటలక్ష్మి, 22మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు పాల్గొన్నారు.

## మానసిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన



చోడవరం, జనవరి 3, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా మానసిక ఆరోగ్య సంస్థ ఎన్ఎస్ఎస్ మూడు విభాగాల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రమేష్ కుమార్ సూచనల మేరకు జిల్లా మానసిక ఆరోగ్య కార్యకర్త సిబ్బంది సైకాలజిస్ట్ జి.సాయి లక్ష్మి సైకాలజికల్ అండ్ సోషల్ వర్కర్ ఏ మధులత, ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి కిరణ్ కుమార్, సమన్వయకర్త సత్యనారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మానసిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మదులత మాట్లాడుతూ మానసిక సమస్యలు, విద్యార్థులు మానసిక ఒత్తిడి మానస్ అనే అంశాలపై అవగాహన కల్పించారు. వారు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మానసికంగా అన్ని విషయాలను ఎదురుకోవడానికి సిద్ధంగా ఉండాలని అలాంటప్పుడే విద్యార్థి పురోగతి సాధించగలరని తెలియజేశారు.సైకాలజిస్ట్ మధులత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మనసుకి, గుండెకి తేడా ఉంటుందని, మనసు చెప్పినట్టు నడుచుకున్న మనిషి మంచి మార్గంలో నడవగలడని, వాటిపైన అవగాహన కలిగి దాన్ని అదుపులో ఉంచుకున్నప్పుడు మాత్రమే దాన్ని ఏదైనా సాధించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక సమస్యలపై విద్యార్థులకి అనేక ప్రశ్నలు వేసి వారి నుండి సమాచారాన్ని, సమాధానాన్ని రాబట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జి.సత్యనారాయణ మాట్లాడుతూ ఈ కాలంలోని విద్యార్థులు ప్రతి విద్యార్థి కూడా ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని దాని నుండి విద్యార్థులు, ఇలాంటి అవగాహన సదస్సులు ద్వారా బయటపడవచ్చున్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్న



మాడుగుల, జనవరి 3, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకున్నారని ఫలితంగా జనవరి నుంచి రూ.3వేలు పెన్షన్ అమలు చేయడం జరిగిందని ఎంపీపీ వి.రామధర్మజ అన్నారు. బుధవారం వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని మాడుగుల దేవి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాడుగుల మండలానికి కొత్తగా 94 పెన్షన్ మంజూరయ్యాయి అని వాడితో పాటు 1900 మాడుగుల పట్టణంలో అందిస్తున్నామని చెప్పారు. వారందరికీ మూడు వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు చదివిపరచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ కే మహేశ్వరి, ఉన్నిష, సచివాలయ కన్వీనర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గొడ్డేటి మాధవిని నియామకంపై అధిష్టానం పునరాలోచించాలి



హుకుంపేట, జనవరి 3, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్తగా గొడ్డేటి మాధవిని నియామకంపై పార్టీ అధిష్టానం పునరాలోచించాలని హుకుంపేట వైసిపి మండల అధ్యక్షులు గేమ్మెలికొండ బాబు, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పాంగి సింహాచలం, గంప రాయి దిలీప్ కుమార్ లు కోరారు. మండల కేంద్రంలో గల పార్టీకార్యాలయంలో కార్యకర్తలు సీనియర్ నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఏ సామాజిక వర్గం వారికైనా సమన్వయకర్తగా నియమిస్తే బాగుండేదని, పాడేరు నియోజకవర్గానికి చెందిన మాధవిని సమన్వయకర్తగా నియమించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. దీనివలన పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అరకు నియోజకవర్గంలో ప్రాంతాల కోసం అంతగా అవగాహన లేని మాధవిని ఎలా సమన్వయకర్తగా నియమిస్తారని ప్రశ్నించారు. ఈ విషయంపై కార్యకర్తలతో పార్టీ నాయకులతో సమావేశపరిచామని అందరు నిర్ణయం మేరకు పార్టీ అధిష్టానానికి తెలియపరుస్తామని, ఇదే విధానం కొనసాగితే మా నిర్ణయాలు తర్వాత ప్రకటిస్తామన్నారు. నియోజకవర్గం పరిధిలో పార్టీ పుట్టిన నుండి ఇప్పటివరకు రాత్రి పగలు కష్టపడి పనిచేసి ఎన్నో సేవలు అందించారాని అటువంటివారిని అధిష్టానం మరిచి ఎవరికి తెలియని వేరే నియోజకవర్గం వారిని నియమించడం పట్ల పార్టీ అభిమానులు నాయకులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధిష్టానం పునారలోచించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

### ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు



యలమంచిలి, జనవరి 3, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు పూర్తి చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఎలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు అన్నారు. బుధవారం యలమంచిలి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన 3000 కి పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ఏవైతే హామీలు ఇచ్చారో అవి పూర్తిగా అమలుపరిచి ప్రజల ముందు ఉంచారని అన్నారు. అప్పట్లో రూ.2వేలు ఉండే పేన్షన్ హామీ ఇచ్చిన ప్రకారం నాలుగు దపాలుగా రూ.3వేలు పూర్తిచేసి అనుకున్న మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా ప్రజల్లో నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పూర్తిగా అందజేసి అభివృద్ధిలో లోను తక్కువ కాకుండా ఆంధ్ర అని ముందుకు నడిపిస్తున్న జగన్మోహన్ రెడ్డిపై ప్రతిపక్షాలు బురద జరగడం సరికాదని చేసి చూపించి మాట్లాడాలని అన్నారు. మధ్యాహ్నం మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ సుకుమార్, వర్మ ఎంపీపీ బోదెపు గోవిందు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోద్ధపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఎంపీడీవో సత్యనారాయణ, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మళ్ల కొండబాబు, మున్సిపాలిటీ సచివాలయాల కన్వీనర్ కర్రీ శివ, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, కౌన్సిలర్లు, సర్పంచులు, వైసిపి నాయకులు సేనాపతి రాము, దాసరి కుమార్, కోడుగుడ్డు రమణ, చిన్న గోవిందు అయ్యల నాయుడు, గంధం శివ వైద్య సిబ్బంది, వెలుగు, మెప్మా అధికారులు, సచివాలయం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆదర్శవనిత సావిత్రి బాయి పూలే



రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త

ఆదర్శవనిత సావిత్రిబాయి పూలే అని రాజవొమ్మంగి ఏ.పి.ఆర్ బాలికొన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు. బుధవారం రాజవొమ్మంగి ఏ.పి.ఆర్ బాలి కొన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాలలు వేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, మహిళల అభ్యున్నతికి పోరాడిన ఆదర్శవనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు. బాల్యవివాహాలు, అవిద్య, అస్పృశ్యతపై పోరాడిన దీరవనిత అని తెలిపారు. స్త్రీల ప్రగతి కోసం, మూఢనమ్మకాల నిర్మూలన కోసం జీవితమంతా ధారబోసిందని అన్నారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నైగాల్ గ్రామంలో జన్మించిన సావిత్రిబాయి కులమత బేధాలకు అతీతంగా సమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో వీరబాబు, సత్తిబాబు, విజయ్ కుమార్, రవికుమార్, సింహాచలం, రమణ, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, రాజేష్ బాబు, అరుణ, శాంతి, దత్తు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రారంభం



పీఎం పాలెం, జనవరి 3, ప్రభాతవార్త

రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను డా.ఎ.మల్లికార్జున, ఐఏఎస్, జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారు, డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి సమక్షంలో శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గం వెల్లంకి గ్రామంలో ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు మరియు డెంటల్‌తో సహా ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియచేసారు. డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ ఇక్కడ ఈ ఆరోగ్య శిబిరాలలో స్పెషలిస్ట్ డాక్టర్స్ గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, డెంటల్‌కు సంబంధించి చూస్తారని తెలిపారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్యం, కంటి శుక్లాలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, రక్త పరీక్షలు, వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేకరకాల మందులు కూడా ఉచితంగా అందచేస్తారని తెలిపారు. ఈ సమావేశంనకు డా.రమేష్ కిషోర్, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, స్థానిక జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

04-1Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:50 AM Page 1



# కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ సురేంద్రబాబు?



## - ఆసక్తి చూపుతున్న టిడిపి అధిష్టాన వర్గం
## - వైఎస్సార్సీపీ అభ్యర్థిగా తలారి రంగయ్య

**అనంతపురం, జనవరి 3 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సురేంద్రబాబు రంగంలో దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. టిడిపి అధిష్టాన వర్గం నుంచి సురేంద్రబాబుకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. అయితే నిర్ణయం తీసుకునేందుకు కొంత గడువు ఇవ్వాలని, ఆలోచన చేసుకొని చెబుతామని పార్టీ ముఖ్యులకు సురేంద్రబాబు తరఫున చెప్పినట్లు తెలియవచ్చింది. క రోనా వైరస్ సమయంలో జిల్లాలో తమవంతుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలతో అభినందనలు పొందారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఒకవైపు చేపడుతూ మరోవైపు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడంలో సురేంద్రబాబు నేతృత్వంలోని ఎస్ఆర్కన్స్ట్రక్షన్స్ కు గుర్తింపు వచ్చింది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాజకీయాలకు అతీతంగాప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో రాజకీయాల్లో కూడా వచ్చి ఎన్నికల బరిలో దిగాలని పలు సందర్భాల్లో సురేంద్రబాబు ప్రయత్నించారు. 2014లో అనంతపురం అసెంబ్లీ నుంచి 2019లో కళ్యాణదుర్గం అసెంబ్లీ నుంచి టిడిపి తరఫున పోటీ చేయాలని సురేంద్రబాబు ఆశించారు. రెండు సార్లు టికెట్ బీఫామ్ వరకు వచ్చి చేజారి పోయింది. 2019లో అయితే టిడిపి అధిష్టాన వర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వంతో కళ్యాణదుర్గంలో ఎన్నికల పార్టీ కార్యాలయం కూడా తీసి సన్నద్ధమయ్యారు. మాజీ ఎంపి జేసి దివాకర్రెడ్డి గట్టిగా పార్టీ అధిష్టాన వర్గంపై ఒత్తిడి తెచ్చి 2019 ఎ న్నికల్లో ఉమా మహేశ్వరనాయుడు టికెట్ వ ద్దంతో ఆ ఎన్నికల్లో సురేంద్రబాబుకు టికెట్ రాకుండా పోయింది. అందుకే ఈ ఎన్నికల్లో దూకుడుగా ముందుకెళ్లకూడదని, అన్ని ఆలోచించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రముఖ కాంట్రాక్టర్ సురేంద్రబాబు తన సన్నిహితులతో చెబుతున్నట్లు తెలిసింది. తమకు టిడిపితోపాటు వైసీపీ నుంచి కూడా ఆఫర్ ఉందని ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సురేంద్రబాబు సన్నిహితుల వద్ద అభిప్రాయ పడినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం స్థానంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి ఉషశ్రీ చరణ్ను వేరే నియోజకవర్గానికి పంపడంతో కళ్యాణదుర్గం రాజకీయం చర్చ అంశంగా మారింది. తెలుగుదేశానికి బలమైన నియోజకవర్గంగా గుర్తింపు ఉన్న కళ్యాణదుర్గం శాసనసభ నియోజకవర్గానికి రాబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా ఎంపి తలారి రంగయ్య బరిలో దిగుతున్నారు. వైసీపీ అధిష్టాన వర్గం మంగళవారం తలారి రంగయ్య పేరును అధికారికంగా ప్రకటించడంతో బుధవారం క ళ్యాణదుర్గం పర్యటనకు శ్రీకారం చుట్టారు. బుధవారం ఉదయం అనంతపురం నగరంలో క ళ్యాణదుర్గం వైసీపీ నేత ఎల్ఎం మోహన్రెడ్డితో కలిసి నియోజకవర్గ సమస్యలు చర్చించారు. ఆ తర్వాత కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తలారి రంగయ్య పర్యటించి వైసీపీ కార్యకర్తలు, నాయకులు కలుసుకోవడం ద్వారాప్రచారం మొదలు పెట్టినట్లు అయింది. కళ్యాణదుర్గం స్థానంలో టిడిపిలో నియోజకవర్గ ఇన్ఛార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి వర్గాల మధ్య అభిప్రాయ బేధాలు, గ్రూప్ తగాదాలు ఎక్కువగా ఉండటంతో ప్రస్తుతం టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ సురేంద్రబాబు ఎలా ఉంటుందని యోచిస్తున్నట్లు తెలిసింది. గతంలో సురేంద్రబాబు చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులుగా ప్రజా రాజ్యం పార్టీ తరఫున అనంతపురం టికెట్ ఆశించి అప్పట్లో భంగపడ్డారు. గతంలో టిడిపి ప్రభుత్వంలోనూ, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వంలోనూ తమ కాంట్రాక్టు సంస్థ ద్వారా పలు నిర్మాణ పనులు చేసే ఆర్థికంగా ఎదిగారు.



# ఎమ్మెల్యే దుద్దుకుంట సీటు కోల్పోవడం ఖాయం

## -వైఎస్ఆర్సిపి నేత లోచర్ల విజయభాస్కర్ రెడ్డి

**శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), జనవరి 03, ప్రభాతవార్త** పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తీరుతో అటు కార్యకర్తలు, ఇటు ప్రజలు విసుగెత్తిపోయారని, ఆయన తీరుతో ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్ళాలో అర్థం కావడం లేదని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు లోచర్ల విజయభాస్కర్రెడ్డి ఫైర్ అయ్యారు. బుధవారం ప్రశాంతి గ్రామ్లో తన స్వగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పుట్టపర్తి సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిపై అధికార పార్టీలోనే తీవ్ర అసమ్మతి నెలకొందని, నాయకులు, కార్యకర్తలు గుర్రుగా ఉన్నారన్నారు. ఆయనకు టికెట్ లభిస్తే 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని చెప్పుకుంటున్నారని,అయితే అటువంటి పరిస్థితి ఏమాత్రం లేదని అభిప్రాయ పడ్డారు. ఆయన తన పరిపాలనలో ఎలాంటి రాజకీయ పరిణతి చూపించలేకపోయారని, కేవలం ఒక కార్పొరేట్బిజినెస్లాగా రాజకీయాలను చూడడం వల్ల అటు ప్రజల్లో కానీ, ఇటు పార్టీ క్యాడర్లో కానీ ఎలాంటి నమ్మకం లేకుండా పోయిందన్నారు. ఒక వైపు రాజకీయా ప్రాధాన్యత కలిగిన నాలుగు పెద్దకుటుంబాల వారు ప్రయత్నిస్తుంటే మరో వైపు ఈయన 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని ఏ విధంగా చెప్పుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. పార్టీ పెద్దలు సైతం ఈ విషయంపై ఇప్పటివరకు విచారించలేదని, తనకు తెలిసి అన్ని సర్వేల్లో ఇక్కడ పార్టీ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. వార్డు మెంబర్ నుండి సర్పంచ్లు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, ఇలా ప్రజా ప్రతినిధు లెవరూ ఆయనను గెలిపించుకోవాలన్న తలంపుతో లేరని, ఇది తాను బాద్యత గల వైఎస్ఆర్సిపి నాయకుడిగా, ఒక గొప్ప చరిత్ర కలగిన కుటుంబంలోకి వ్యక్తిగా మాత్రమే చెబుతున్నానని, తనకు శ్రీధర్ రెడ్డికి ఎలాంటి వ్యక్తిగత విభేధాలు లేవన్నారు. ఇటువంటి గందరగోళ పరిస్థితుల్లో ఎమ్మెల్యే రాజకీయా పరిపక్వత లేని తనమో, లేక అహంకారమో, గర్వమో తెలియదు కానీ 25 నుండి 30 సంవత్స రాల రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబాలను ప్రక్కన పెడుతూ నేను మాత్రమే రాజకీయాల్లో ఉండాలి, వేరొకరు ఎదగకూడదన్న భావనతో ఉంటే అది ఎవరూ సహించలేరన్నారు. ఎమ్మెల్యే కావాలనుకుంటే ఆయనకు ఇష్టమున్నా లేకున్నా వారి సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, వారిని కాదని ఇక్కడ పార్టీ ఎలా విజయం సాధిస్తుందని నిలదీశారు. ఇప్పటికైనా పార్టీ పెద్దలు ఇక్కడ అభ్యర్తిని మారిస్తే పార్టీ గెలుస్తుందని, లేకుంటే తాను ఇక రాజకీయాలకు స్వస్తిపలికి రాజకీయ సన్యాసం తీసుకోవడం ఉత్తమంగా తనకు తోస్తోందన్నారు. లోచర్ల పెద్దారెడ్డి కుటుంబం అంటే సమాజానికి మంచిచేస్తారన్న పేరు తమకు ఉందని, రేపు ప్రజల్లోకి వెళ్ళి ఓట్లు అడిగితే మీకన్నా సిగ్గులేదేమయ్యా? ఏమి చేశారని ప్రజల్లోకి వచ్చారని ప్రశ్నిస్తే ఎలాంటి సమాధానం చెప్పుకోవాలని? ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తీరులో అందరికీ జరుగుతోందని, అయితే తన వ్యక్తిగతంగా ఇక్కడ ఏమి చేశారో చెప్పుకోదగ్గ ఒక్క అంశం కూడా లేదన్నారు. గత 5 యేళ్ళుగా 193 చెరువులకు నీళ్ళు అందిస్తామని చెప్పుకుంటూనే వస్తున్నారని, ఇంకా పదేళ్ళపాటు అదే చెప్పుకోవచ్చని భ్రమలో ఆయన ఉన్నట్లు అనిపిస్తోందన్నారు. పార్టీ పెద్దలు దీనిని సరిదిద్దే ప్రయత్నాలు చేయకపోవడంతోనే, పార్టీకి, ప్రజలకు మంచి జరగాలన్న తలంపుతో మీడియా ముఖంగానైనా సూచిస్తే మంచి పరిష్కాం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ హైవే చేశాననేది ఏ యల్లయ్య, మల్లయ్య ఉన్న జరుగుతాయని, హంద్రీనివా కాలువ కూడా జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని, దానిని పట్టుకొని కూర్చుంటే ప్రజల్లోకి ఎలా వెళ్ళగలుగుతామని ప్రశ్నించారు. తాను ఎలాంటి పదవులు ఆశించి పని చేయలేదన్నారు.

తాను ఏమాత్రం టికెట్ ఆశించడం లేదని, ఇప్పుడు పోటీల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పాముదుర్తి రవీంద్రారెడ్డి కుమారుడు పాముదుర్తి ఇంద్రజిత్ రెడ్డి, గతంలో ఎమ్మెల్యేగా పటీ చేసి ఓటమి చెంది, ఇప్పుడు టికెట్ ఆశిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, డా.నాగేంద్ర కుమార్ రెడ్డి, నల్లమాడకు చెందిన యువ నాయకుడు టి.డి.కృష్ణసుమంత్ రెడ్డిలలో ఎవరికైనా టికెట్ కేటాయిస్తే గెలిచే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు.

మంచి రాజకీయ నేపథ ్యం కలిగిన ఇంత మంది ఉండగా కొత్తవాడైన శ్రీధర్ రెడ్డికి అవకాశం ఇచ్చారని, అయితే ఇలాంటి వారిని గౌరవించకుండా, పార్టీ క్యాడర్ను పటిష్టపరిచే ప్రయత్నం చేయాలన్న తపన ఎమ్మెల్యేలో ఎక్కడా కనిపించలేదన్నారు. ఇప్పటికైనా అధిష్టానం మేల్కొని పుట్టపర్తి నియోజకవర్గం వైపు దృష్టి సారించి పార్టీ గెలుపుకునకు ప్రయత్నించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.

# విజయవంతంగా అమలవుతున్న ఉచిత బస్సు సౌకర్యం

## టీఎస్ఆర్టీసీకి అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తాం: సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటాం : మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలవుతోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. టీఎస్ఆర్టీసీ నిర్వహణకు సంబంధించి అవసరమైన పూర్తి ఆర్థిక సహకారాన్ని అందించాలని అధికారలను ఆదేశించారు. బుధవారం తెలంగాణ సచివాలయం లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్తో కలసి మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ ఆర్థిక సహాయం తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లా డుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలు చేస్తున్న సిబ్బంది, అధికారులను అభినందించారు. ఈ స్కీం కింద ఇప్పటి వరకు 6.5 కోట్ల మంది మహిళలు ప్రయాణించడం గొప్ప విషయమన్నారు. టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరపున పూర్తి సహాయ సహకా రాలు అందిస్తామన్నారు. అలాగే, నిర్వహణ వ్యయం మేరకు కావాల్సి న నిధులను సంస్థకు సమకూర్చాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సిబ్బందికి రావాల్సి న బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, సిసిఎస్, ఇతర సెటిల్మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించి నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవాలని అధికారులకు సూచించారు. మహాలక్ష్మి పథకం కింద సగటున రోజుకు 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారనీ, దాదాపు రూ.10 కోట్ల విలువైన జీరో టికెట్లు మంజూరు చేస్తున్నామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించగా రోజువారీ నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని హామీ ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజల సంస్థ అనీ, దీనిని కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందన్నారు.

సంస్థను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సి న అన్ని చర్యలను తీసుకుంటామనీ, టికెట్ ఆదాయంపైనే కాకుండా లాజిస్టిక్స్, కమర్షియల్ వంటి టికెటేతర ఆదాయంపైన సైతం సంస్థ దృష్టి సారించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకష్ణారావు, ఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, టీఎస్ఆర్టీసీ ఎండి సజ్జన్నార్, ఉప ముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, ఫైనాన్స్ అడ్వయిజర్ పుష్ప, సీఎంఈ రఘునాథరావు, సీటీఎం జీవన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# నకిలీ ఔషధాల రాకెట్ను ఛేదించిన డిసిఎ: రూ.22.95 లక్షల నకిలీ మందుల పట్టివేత

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ ఔషధాలను సరఫరా చేస్తున్న ముఠాల భరతం పడుతున్న డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ) తాజాగా మ రో ముఠా బాగోతాన్ని రట్టు చేసింది. ఈ సందర్భంగా 22.95 లక్షల రూపా యల విలువచేసే నకిలీ మందులను పట్టుకుంది. డిసిప డైరక్టర్ కమలాసన్ రెడ్డి దీనికి సం బంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. యుపిలోని ఘజియాబాద్ నుంచి శివార్లలోని ఉప్పల్లోని ఓ గోదాముకు భారీగా నకిలీ ఔషధాలు వస్తు న్నాయన్న సమాచారంతో డిసిఎ అధికారులు బుధవారం దాడిచేయగా నకిలీ మందులు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా పువ్వాడ లక్ష్మణ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు.



# 17 నాటికి అభయహస్తం దరఖాస్తుల డేటాఎంట్రీ పూర్తి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** ప్రజాపాలన లో భాగంగా స్వీకరించిన అభయహస్తం దర ఖాస్తుల డాటా ఎంట్రీలను ఈనెల 17వ తేది నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన నిర్వహణ, దరఖాస్తుల డాటా ఎంట్రీలపై జిల్లా కలెక్టర్లో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సి పల్ వార్డుల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలను ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్లను సిఎస్ అభినందించారు. ఈనెల 6వ తేదిన ప్రజాపాలన ముగిసిన వెంటనే అందిన వెంటనే దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియను మండల కేంద్రాల్లో చేపట్టి పూర్తిచేయాలని ఆదేశించారు. మండల రెవెన్యూ అధికారుల, మండల డెవలప్మెంట్ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ డాటా ఎంట్రీ చేపట్టాలని, ప్రజాపాలన కార్యక్రమం సూపర్వైజరీ అధికారిగా ఉన్న జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షించాలని తెలిపారు.

ఈ డాటా ఎంట్రీ చేపట్టేందుకుగానూ జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో ట్రైనీ ఆఫ్ ట్రైనర్లకు 4వ తేదిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, వీరు జిల్లా స్థాయిలో డాటా ఎంట్రీ ఏవిధంగా చేయాలన్న దానిపై 5వ తేదిన శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈనెల 5వ తేది నుంచి 17వ తేది వరకు అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తిచేయాలని, ఈ డాటా ఎంట్రీ సందర్భంగా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో ఆధార్నెంబర్, వైట్ రేషన్కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకుగానూ, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న డిటిపి ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రైవేటు డిటిపి ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. మంగళవారం వరకు 57 లక్షల దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున, దరఖాస్తు ఇవ్వని వారు మరోసారి దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఈ టెలికాన్ఫరెన్సులో రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్మిట్టల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్కుమార్సుల్తానియా, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్రోస్, పంచాయ తీరాజ్ కమిషనర్ హనుమంతరావులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ వద్దు

## పరిశ్రమల మంత్రి శ్రీధర్బాబును కలిసిన జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్,జనవరి3,ప్రభాతవార్త:** హైదరాబాద్ సమీపంలో ఫార్మసిటి ఏర్పాటుచేసి పర్యావరణం పై, వ్యవసాయంపై ప్రతికూల పరిస్థితులు కల్పిం చవద్దని జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కోదండరెడ్డి కోరారు. పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్బాబును బుధవారం ఆయనతో పాటు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్సెల్ చైర్మన్ అన్వేష్రెడ్డి, పర్యావరణవేత్త నర్సి ంహారెడ్డి, పర్యా వరణశాస్త్రవేత్త బాబురావ్లలో కలిసి ఆయన కలిసినారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం ప్రతిపాదించిన నిర్ధేశిత స్థలం నుంచి ఫార్మ సిటిని మార్పుచేయాలని వారుకోరారు.

# అమరావతి కేసుల విచారణ ఏప్రిల్కు వాయిదా

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతికి సంబంధించిన కేసుల విచారణను సుప్రీం కోర్టు బుధవారం విచారించింది. తదుపరి విచారణను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఏప్రిల్కు వాయిదా వేసింది. ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలంటూ రాష్ట్ర హైకోర్టు 2022 మార్చిలో తీర్పులో వెలువరించింది. రాజధాని నిర్మాణానికి సంబంధించి మాస్టర్ ప్లాన్ ప్రకారం చేయాల్సి న పనులపై కాలపరిమితిని విధించింది. నిజానికి అప్పటికే ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో మూడు రాజధానుల ప్రతిపాదన బిల్లును ఉపసంహరించుకుంది, బిల్లులను ఉపసంహరించుకున్న తరువాత ఏపీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టు మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధాని నిర్మాణానికి కాలపరిమితి విధింపుపై అప్పట్లో కీలక వ్యాఖ ్యలు చేసింది. ఏపీ హైకోర్టు విధించిన నిర్దిష ్ట గడువుల ప్రకారం రాజధాని నిర్మాణం ఎలా సాధ్యమన్నది. ఈ అంశంపై సుప్రీంమకోర్టు జస్టిస్ కెఎల్ జోసెఫ్ నేతృత్వంలోని ధర్మాసనం స్టే విధించింది. అమరావతి రాజధాని అంశంపై విచారణ అనంతరం నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ అంశంపై నేడు విచారణ జరిగింది. మూడు రాజధానుల చట్టా ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుందని,

దానిపై తీర్పు నిరర్ధకమని రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రఖ్యాత న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదించారు. ఈ కేసులో పిటిషనర్ తరపున దేవదాత్ కామత్ వాదించారు.

ఈ కేసుకు సంబంధించిన వాదనలను ఏప్రిల్ నెలలోని నాన్ మిస్లేనియస్డేలో వింటామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం స్పష్టం చేసింది.

# భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్గా పదోన్నతులు కల్పించాలి

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థవిజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్(భాషలు)గా పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రెం గౌరీశంకర్రావు బుధవారం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్ స్థాయి వారే పనిచేయాలన్న ప్రభుత్వ నియమాన్ని, సమాన పనికి సమాన వేతనమన్న రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ దశాబ్ధాలుగా లాంగ్వేజ్ పండిట్(తెలుగు, హిందీ, ఉర్దూ)లను సెకండరీ గ్రేడ్ స్థాయిలో ఉంచి వెట్టిచాకిరీ చేయించుకుం టున్న విధానాన్ని రద్దు పరచి, ఉన్నత తరగ తులు బోధించే భాషోపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. 2021 ఫిబ్రవరి 5న వచ్చిన జీవో నంబర్ 2, 3 ద్వారా ప్రభుత్వం ఎల్పీ భాషాలకు మాత్రమే ఎస్ఏ భాషలుగా పదోన్నతులు కల్పించే విధంగా ఉత్తర్వులు ఇచ్చిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. దానికి వ్యతిరేకంగా కొందరు కోర్టును ఆశ్రయించగా కోర్టు వారిని సమర్థిస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఆ తీర్పును అంగీకరించక పునః సమీక్షకు కోర్టును కోరిందని చెప్పారు. భాషా పండితులు తమ పూర్తి సర్వీసు కాలంలో ఎటువంటి పదోన్నతికి నోచుకోకుండా పదవీ విరమణ పొందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతులు కల్పించి న్యాయంచేయాలని వారు ముఖ్యకార్య దర్శిని కోరారు.

# మూసారాంబాగ్ హైలెవెల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి

## జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్రోస్

**హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త:** మూసినదిపై రూ.52కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్రోస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిహెచ్ఎంసి పరిధిలో జరుగుతున్న పులు అభివృద్ధి పనులను బుధవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను సమీక్షించారు. ముందుంగా చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఎఫ్సిఐ గోడౌన్ వరకు చేపట్టనున్న ఫార్మేషన్ రోడ్డు పనులను రైల్వే, ఫారెస్టు ఎన్ఆర్డిపి ఉన్నతాధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. అనంతరం ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో ప్రజాపాలన సందర్భంగా భోలక్పూర్ అంజుమాన్ స్కూల్లో ఏర్పాటు చేసి కౌంటన్ను మంత్రి పొన్నం ప్రభాకర్తో కలిసి పరిశీలించారు. ఆ తరువాత అంబర్పేట సర్కిల్ గోల్నాక వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణను పరిశీలించారు. ఆ తరువాత మూసారాంబాగ్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ నబ్రిడ్జి 29.5 మీటర్ల పొడవు గల బ్రిడ్జి ఆరు లైన్లతో 20 మీటర్ల క్యారేజ్ వే 3.5 మీటర్ల పుట్పాత్తో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం తొందరగా అందుబాటులోకి తేవడానికి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని, దీనికి అవసరమైన భూసేకరణ పూర్తిచేయాలని ఆదేశిం చారు. కమిషనరన వెంట ఈఎన్సి జియాఉద్దిన్, ఎస్ఆర్డిపి సిఈ దేవానంద్, ఎస్ఈ రవీందర్రాజలు పాల్గొన్నారు.

**కమిషనర్ను కలిసి డిప్యూటీ మేయర్:** నూతన సంవత్స రం సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్రెడ్డి కమిషనర్ రోనాల్డ్రోస్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జిహెచ్ఎం సి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**జిహెచ్ఎంసి పరిధిలో ప్రజాపాలనకు 16,48,369 దరఖాస్తులు:** జిహెచ్ఎంసి పరిధిలోని ఏడు జోనల్ పరిధిలో మొత్తం 16,48,369 దరఖా స్తులు వచ్చాయని అధికారులు ప్రకటించారు. అభ యహస్తం పథకానికి 13,49,202 దరఖాస్తులు అందగా, ఇతర వాటికి 2,99,167 దరఖాస్తులు అందాయి. బుధవారం ఒక్కరోజే అభయహస్తం పథకానికి 2,17,812 దరఖాస్తులు అందగా, ఇతరవాటికి 75,756 మొత్తం కలిపి 2,96,568 దరఖాస్తులువచ్చాయని అధికారులు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి దావోస్ పర్యటన ఖరారు: మల్లు రవి, చామల కిరణ్కుమార్రెడ్డి

**హైదరాబాద్, జనవరి3,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వేగిరతరం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్బాబు ఇద్దరు దావోస్కు జనవరి 14న వెళ్ళుతున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి, చామల కిరణ్కుమార్రెడ్డిలు తెలిపారు. గాంధీభవన్లో టిపిసిసి కార్యవర్గ సమావేశం అనంతరం అందులో జరిగిన చర్చల సారంశంను విలేఖరులకు వివరిస్తూ దావోస్లో నాలుగురోజుల పాటుముఖ్యమంత్రి,పరిశ్రమల మంత్రి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో పనిచేసిన నేతలను గుర్తించి వారి స్థాయిని బట్టి ప్రభుత్వ పాలనలో భాగస్వాములు చేసేందుకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని అన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసి ప్రజల నుంచి వచ్చే సూచనలు సలహాలు తెలుసుకుంటామని పిసిసి కార్యవర్గం నిర్ణయించిందని అన్నారు. 11,12,13 తేదిల్లో పార్లమెంట్ ఇంచార్జీలు మంత్రులు నేతలతో లోక్సభ ఎన్నికల పై చర్చలు వుంటాయని వివరించారు. నెలరోజుల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చ జరిగింది,.

# ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలి

## ఇసి వికాస్రాజ్కు ట్రెసా విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు ప్రోత్సా హక గౌరవ వేతనం చెల్లించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ట్రెసా ప్రతినిధి బృందం అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసి ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసిన రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ప్రోత్సా హక గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. అలాగే, జిల్లా కలెక్టర్ల ప్రతిపాదనల ప్రకారం అదనపు బడ్జెట్ కేటాయించాలనీ, కోరారు. దీనిపై వికాస్ రాజ్ సానుకూలంగా స్పందించారనీ, త్వరలో రిటర్నింగ్ అధికారులు, సహాయక రిటర్నింగ్ అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహక వేతనం అందిస్తామని అదనపు బడ్జెట్ కేటాయిస్తామని చెప్పారు. కాగా, ఎన్నికల ప్రధానాధికారిని కలిసిన వారిలో ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్, సంయుక్త కార్యదర్శి నజీమ్ ఖాన్, మునీర్, నిజామాబాదు జగిత్యాల జిల్లా అధ్యక్షులు రమన్ రెడ్డి, షకీల్,డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్, సభ్యులు రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కు.ని వికటించటంతో మహిళ మృతి

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 3 ప్రభాతవార్త :** పాతబస్తీకి చెందిన ఓ మహిళ ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫరేషన్ వికటించటంతో మృతి చెందిన సంఘటన కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వైద్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు కాలాఫత్తర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్స్పెక్టర్ దాలి నాయుడు కథనం ప్రకారం పాతబస్తీకి చెందిన మహ్మద్ అలీ భార్య రేష్మా బేగంకు డిసెంబరు నెల 17వ తేదీన నవాబ్ సాహెబ్కుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన వైద్యులు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేశారు. ఆఫరేషన్ వికవించటంతో రేష్మా బేగం అనారోగ్యం పాలైంది. తీవ్ర అనారోగ్యానికి గురైన రేష్మా బేగం డిసెంబరు నెల 26వ తేదీన మెరుగైన వైద్యం కోసం ఓవైసీ ఆసుపత్రిలో చేరింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రేష్మా బేగం జనవరి నెల 1వ తేదీన మృతి చెందింది. ఆసుపత్రికి చెందిన డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే నా భార్య మృతి చెందిందంటూ ఆరోపి స్తూ భర్త మహ్మద్ అలీ కాలాఫత్తర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు ఆసుపత్రికి చెందిన వైద్యులపై 304ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును ఇన్స్పెక్టర్ దాలినాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ మౌనిక కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జీవో 2ను రద్దు చేసి కొత్త జీవో జారీ చేయాలి

## జనరల్ కేటగిరీ వారిని ఎస్సీ, ఎస్టీ కేటగిరీల్లో నింపొద్దు

### డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్కకు బీటీఏ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయు లకు ప్రమోషన్లలో రిజర్వేషన్కు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 2 అడిక్విసీ అనే పదంతో ప్రమోషన్లలో ఇబ్బంది కలుగుతుందని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చైతన్య కల్పదర్శి, ప్రధాన కార్యదర్శి ఎం గంగరాజు బుధవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. జీవో నంబర్ 2ను రద్దు చేసి కొత్త జీవోను జారీ చేసేలా చూడాలని కోరారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేసేటప్పుడు ఎస్సీ, ఎస్టీలలో ఉన్న అభ్యర్థులను జనరల్ కేటగిరీలో అర్హత కలిగి ఉండిన వారిని జనరల్ కేగటిరీలో ప్రమోషన్ల ఇవ్వడం లేదని వాటిని కూడా రిజర్వేషన్ కోటా లో భర్తీ చేయడం జరుగుతుందని.. అలా చేయ డంవలన ప్రమోషన్ల రిజర్వేషన్లకు సంబంధించి నటువంటి అంశం పూర్తిగా నిర్వీరమవుతుందని ఇటీవల హైకోర్టులో కేసు వేయడం జరిగిం దన్నారు. గత ప్రభుత్వం కోర్టులో స్టే వెకేట్ తీసుకోవడం వలన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్రనష్టం జరిగే ప్రమాదం ఉందని కావున దీనిని తొలగించి ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఎస్సీ పరీక్ష ఫీజు గడువు 8 వరకు పెంపు

## అపరాధ రుసుం రూ. 500తో అవకాశం, ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వ పరీక్షల డైరక్టర్

**హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 10వతరగతి వార్షిక పరీక్షలకు సంబం ధించిన ఫీజు చెల్లింపునకు గడువును పెంచారు. అపరాధ రుసుం రూ. 500తో ఈ నెల 8 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. అపరాధ రుసుంతో ఈ నెల 3వరకు ఉన్న గడువును కాస్త 8 వరకు పొడిగించారు. నవంబర్ 1నుంచి ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. 2023-24 విద్యా సంవత్స రానికి సంబంధించిన 10వ తరగతి వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి నిర్వహించనున్న సంగతి తెలిసిందే. రూ. 500 అపరాధ రుసుంతో ఈ నెల 8 వరకు పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన పార్టీలోకి చేరిక



**భోగాపురం, జనవరి 3 ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన పార్టీలోకి చినకవులవాడ మాజీ సర్పంచ్, అనుచరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు పాలన నచ్చక అలాగే వారి దౌర్జన్యాలు, అఘాయిత్యాలు సహించలేక జనసేనలో చేరామని వైఎస్సార్ పార్టీ నాయకులు కొండపు రమణ తన అనుచరులతో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం భోగాపురం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి లోకం మాధవి ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల సీనియర్ నాయకులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటుసారా తరలిస్తున్న స్కార్పియా స్వాధీనం

**కురుపాం, జనవరి 3 ప్రభాతవార్త**



స్కార్పియా వాహనంపై నాటుసారాను తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు పటుకున్నారు. మంగళవారం రాత్రి ముందుస్తు సమాచారంతో ములుగూడ జంక్షన్ వద్ద మాటు వేశారు. మూలిగూడ చెక్‌పోస్టులో వెహికల్ చెకింగ్ నిర్వహిస్తుండగా, 340 లీటర్ల నాటుసారాతో వస్తున్న స్కార్పియా వాహనం పట్టుకున్నారు. అందులో ఉన్న ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కురుపాం ఎస్.ఐ షణ్ముఖరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షించుకుందాం



**రామభద్రపురం, జనవరి 3 ప్రభాతవార్త**

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడ పిల్లలను రక్షించుకుందాం అనే అంశంపైన మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించడానికి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వర రావు, మండల అధికారి -1 ఎ.తిరుమల ప్రసాద్, ఉపాధ్యాయ కార్యదర్శి ఎం.మురళీధరరావు, మానవహక్కు కార్యదర్శి వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ పోటీల నిర్వహణ న్యాయ నిర్ణేతగా స్థానిక పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కిలపర్తి దారినాయుడు వ్యవహరించారు. వ్యాసరచనలో ప్రథమ బహుమతి ఎ.శరత్‌నాయుడు, వకృత్వం ప్రథమ ఈ నాగేశ్వరిదేవి, ద్వితీయ వి.నిహారిక, చిత్రలేఖనంలో ప్రథమ ఎస్.మేఘనాద్, ద్వితీయ ఎ.లిఖిత గెలుపొందారు. ఇందులో ప్రథమ బహుమతి వచ్చిన విద్యార్థులు ఈ నెల 6వ తేదీన విజయనగరం మహరాజా సంస్కృత ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు హాజరు కావాల్సిందిగా మండల విద్యాశాఖాధికారి తిరుమల ప్రసాద్ తెలియజేశారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

**శృంగవరపుకోట, జనవరి 3 ప్రభాతవార్త**



భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు ఎస్.కోటలోని మహంతిస్ కౌముది గ్లోబల్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు శాంతి మహంతి సావిత్రి పూయిపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శాంతి మహంతి మాట్లాడుతూ సావిత్రిబాయ్‌పూలేకు బాల్యంలోనే వివాహం జరిగిందని ఆమె ఉత్సాహం చూసి భర్త సావిత్రి బాయిపూలేకు బాగా చదివించి ఉపాధ్యాయునిగా శిక్షణ ఇచ్చారని తెలిపారు. సావిత్రిబాయిపూలే విద్యాభివృద్ధికి అలాగే సమాజంలో మహిళా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వరం 'ఆడుదాం-ఆంధ్ర'

### నగర పంచాయితీ కమీషనర్ బాలాజీ ప్రసాద్



**నెల్లిమర్ల, జనవరి 3 ప్రభాతవార్త**

క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని పతకాలు సాధించేందుకు ప్రయత్నించాలని నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ అన్నారు. నెల్లిమర్ల తామస్‌పేట ఫుట్‌బాల్ మైదానంలో జరుగుతున్న క్రీడా పోటీలను ఆయన బుధవారం పరిశీలించారు. క్రికెట్ పోటీలో పాల్గొన్న క్రీడాకారులతో పరిచయ కార్యక్రమంలో పాల్గొని వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ ఆడుదాం -ఆంధ్ర పేరుతో ప్రభుత్వం ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర వ్హిస్తున్నదని అన్నారు. ప్రతి గ్రామంలోని, పట్టణంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వారిలో నైపుణ్యం ప్రదర్శించిన వారికి ప్రత్యేక తర్ఫీదునిచ్చి జాతీయ,అంతర్జాతీయ పోటీలకు వెళ్లేలా తయారుచేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందని అన్నారు. క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఈ పోటీలు మహదవకాశమని కమీషనర్ బాలాజీ ప్రసాద్ సూచించారు. నగరపంచాయతీ పరిధిలోని 8 వార్డుల మధ్య జరుగుతున్న పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని నియోజక వర్గస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని ఆయన వివరించారు. నియోజక వర్గ స్థాయి విజేతలను జిల్లా స్థాయికి, అక్కడి నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు ఆయన వివరించారు. ప్రతిభ కనబరిచిన వారికి ఈ పోటీలు సువర్ణావకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్‌లు, నగర పంచాయితీ కార్యాలయ సిబ్బంది, వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### నగర పంచాయితీ వైస్‌చైర్మన్ రామారావు

**నెల్లిమర్ల, జనవరి 3 ప్రభాతవార్త**



జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట సచివాలయం 1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ 2లో భాగంగా బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని చైర్‌పర్సన్ బంగారు సరోజిని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు మాట్లాడారు. ప్రజల ఆరోగ్యంపై సిఎం జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళిక బద్ధంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ శిబిరానికి హాజరైన వారికి వైద్యులు ఉచితంగా వైద్య సేవలు అందించిన అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలుచేయడం జరుగుతుందని అన్నారు. ఫేజ్ 1లో మండల స్థాయి, నగర పంచాయతీ స్థాయిలో ఒక్కో శిబిరం మాత్రమే నిర్వహించారని ఈ రెండో దశలో ప్రతి సచివాలయ పరిధిలో ఒక్కో శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామారావు సూచించారు. ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆలోచన అని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ రామారావులతో పాటు రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి, నల్లి శివకుమార్, అవనాపు విజయభాస్కర్, తుమ్ము వెంకటరమణ, వైసిపి నాయకురాలు సముద్రపు రమణమ్మ, మాత సంధ్య, వైద్యులు డాక్టర్ వినోద్ లాల్వాణి, డాక్టర్ వి.దాక్షనాయుడు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన టిడిపి నేత బంగార్రాజు

### పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో సత్కారం

**భోగాపురం, జనవరి 3 ప్రభాతవార్త**



నిజం గెలవాలి కార క్రమం కోసం జిల్లాలో అడుగు పెట్టిన టిడిపి అధినేత నారా చంద్ర బాబునాయుడు సతీమణి భువనేశ్వరికి నియోజక వర్గ ముఖద్వారం జొన్నాడ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీనాయకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ పార్టీ నాయకులతో ఆమె కొద్ది సేపు మాట్లాడారు. పార్టీకి సంబంధించి తాజా పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయం సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్రోతు బంగార్రాజుతో పాటు, డెంకాడ మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, నెల్లిమర్ల నగరపంచాయితీ క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు బొంతు ఉమ, కోట్ల సునీత, చీకటి సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వరిని కలిసిన జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి, రవిశేఖర్



**నెల్లిమర్ల, జనవరి 3 ప్రభాతవార్త**

'నిజం గెలవాలి' కార్యక్రమం కోసం జిల్లా పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని డెంకాడ మండలం జొన్నాడ వద్ద పార్టీ సీనియర్ నాయకుడు, ఇచ్ఛాపురం నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి బుధవారం ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలను అందజేశారు. కొద్ది సేపు పార్టీ పరిస్థితులను ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని ఆమె రవిశేఖర్, వనజాక్షిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నెల్లిమర్ల క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పార్టీ నాయకులు అవనాపు సత్యనారాయణ, కురిమినేని దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఎంసి చైర్‌పర్సన్‌గా చిక్కాల అరుణకుమారి

### ప్రమాణస్వీకారోత్సవం 6న -కార్యక్రమానికి తరలిరావాలని సాంబశివరావు పిలుపు

**నెల్లిమర్ల, జనవరి 3 ప్రభాతవార్త**



పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్‌గా నియమితులైన వైసిపి నెల్లిమర్ల నగర పంచాయతీ నాయకురాలు, మాజీ సర్పంచ్ చిక్కాల అరుణకుమారి ఈ నెల 6వ తేదీన పూసపాటిరేగలోని ఎఎంసి కార్యాలయం వద్ద ప్రమాణస్వీకారోత్సవం చేస్తారని ఆమె భర్త, వైసిపి నగర పంచాయతీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు వెల్లడించారు. నెల్లిమర్లలోని తన స్వగృహం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. వైసిపి లో కష్టపడిని వారికి గుర్తింపు ఉంటుందనడానికి ఇదో నిదర్శనమని అన్నారు. తన సతీమణి అరుణకుమారికి నియోజక వర్గ స్థాయి నామినేటెడ్ పదవి లభించడం ఆనందంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలోని రైతుల అభ్యున్నతికి తాను, తన సతీమణి కృషి చేస్తామని అన్నారు. తన సతీమణికి పదవి రావడానికి సిఫార్సుచేసిన ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుకు, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబుకు, జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు. ఈ నెల 6న నెల్లిమర్ల నుంచి పూసపాటిరేగకు భారీ కాన్వాయ్‌తో వెళ్లనున్నట్లు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సాంబశివరావు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కౌన్సిలర్ చిక్కాల సంతోష్‌కుమార్, పార్టీ నాయకులు మహంతి అప్పలనాయుడు, ఇడదీసి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

### జనసేన నాయకురాలు లోకం మాధవి

**నెల్లిమర్ల, జనవరి 3 ప్రభాతవార్త**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరు జనసేన పార్టీని ఆదరించాలని ఆ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ లోకం మాధవి అన్నారు. మండలంలోని సీతారామునిపేట గ్రామంలో ఆమె మంగళవారం రాత్రి పర్యటించారు. ఈ సందర్భంగా అన్ని వీధుల్లో తిరిగి గ్రామస్తులతోనూ, ప్రధానంగా వృద్ధులతోనూ మాట్లాడారు. గ్రామసమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని అన్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపర్చాలని మాధవి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు

## జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పల్లవికి పతకాలు

**నెల్లిమర్ల, జనవరి 3 ప్రభాతవార్త**



అరుణాచల్‌ప్రదేశ్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన శనపతి పల్లవి 64 కిలోల కేటగిరిలో సీనియర్స్ విభాగంలో పాల్గొని కాంస్య పతకం సాధించిందని కోచ్ చల్లా రాము చెప్పారు. అలాగే అంతర రాష్ట్ర పోటీల్లో పాల్గొని రజత పతకం సాధించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చల్లా రాముతో పాటు పల్లవిని జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లాన లక్ష్మీనారాయణ, అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షురాలు ఎం.లక్ష్మి, కార్యదర్శి థింసాబాబు, బడేటి వెంకటరామయ్య తదితరులు అభినందించారు.

## సమాజానికి దిశా నిర్దేశం చేయాల్సింది ఉపాధ్యాయులే



### కొండవెలగాడ పిఎసిఎస్ అధ్యక్షుడు పైడినాయుడు

**నెల్లిమర్ల, జనవరి 3 ప్రభాతవార్త**

సమాజానికి దిశా నిర్దేశం చేయాల్సింది ఉపాధ్యాయులేనని కొండవెలగాడ పిఎసిఎస్ అధ్యక్షుడు, భార్గవిలత డెవెలపర్స్ అధినేత కోట్ల పైడినాయుడు అన్నారు. మండలంలోని కొండవెలగాడలో బుధవారం పిఆర్‌టియు 2024 క్యాలెండర్‌ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు. భావి తరాలను తయారుచేసే గురుతర బాధ్యత, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. విధుల్లో అంకిత భావం ప్రదర్శించి విద్యా ప్రమాణ స్థాయి పెంపుదలకు కృషి చేయాలని పైడినాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు సంఘం నాయకులు పాల్గొన్నారు

## అభివృద్ధి కార్యక్రమాలు శతశాతం అమలు చేసిన ఘనత వై.ఎస్‌జగన్మోహన్‌రెడ్డిదే

**విజయనగరం అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త**



ప్రభుత్వం అందిస్తున్న మూడు వేల రూపాయల పింఛన్లను బుధవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వృద్ధులకు అందజేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన నూతన పింఛన్‌దారుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. జగనన్నకు అండగా పింఛన్‌దారులకు పండుగ అనే కార్యక్రమాన్ని నిర్వహించి పెంచిన వైఎస్సార్ కానుకను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఏరా ్పటు చేసిన సమావేశంలో మామిడి మండల పరిషత్ అధ్యక్షుడు అప్పలనాయుడు మాట్లాడుతూ ఎన్నికల మ్యాన్‌ఫెస్ట్‌లో పొందుపరిచిన పింఛన్ పెంపు విధానాన్ని శతశాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. మూడు వేల పింఛన్ అందించడం దేశంలోనే తొలి రాష్ట్రంగా పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వెయ్యి రూపాయల మాత్రమే అందించే వారని జగన్మోహన్‌రెడ్డి ముఖ్య అయిన తరువాత చెప్పిన మాట ప్రకారం మూడు వేల పెంచారని గుర్తు చేశారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దీవెనలు అందించే విధంగా రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ శశిబార్గవి, మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు (జమ్ముశ్రీను), పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథరావు, మండల ప్రత్యేక అధికారి అరుణకుమారి, ఎంపిడిఓ గంటా వెంకటరావు, తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి క ర్రోతు నారాయణ, కోసర నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## చదువుతల్లి సావిత్రిబాయ్ పూలే జయంతి

**విజయనగరం అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త**



భారతదేశ తొలిమహిళ ఉపాధ్యాయిని, సంఘసంస్కర్త మహిళలకు విద్యనిందించే చదువుతల్లి సావిత్రిబాయ్ పూలేనని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బుధవారం ఆయన కలెక్టర్ ఆఫీస్ వద్ద గల సావిత్రిబాయ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయ్ పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయ్‌పూలే మహిళలకి ఎప్పటికీ స్ఫూర్తిప్రధాత అని పేర్కొన్నారు. సావిత్రిబాయ్‌పూలే భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్యకోసం పాటుపడిన మహనీయురాలుగా చరిత్రకెక్కారన్నారు. 1854లో జ్యోతిరావుపూలే ఇంట ప్రారంభమైన నిశ్శబ్ద విప్లవం సావిత్రిబాయ్‌పూలేనని ఆయన అన్నారు. అంతేకాక సావిత్రిబాయ్‌పూలే బడుగు బలహీనవర్గాల బాలబాలికల విద్యకు ఎంతో ఆమె పాటుపడిందన్నారు. స్త్రీల సమస్యలపై కూడా అదేవిధంగా పోరాటాన్ని చేసిందన్నారు. అనాడు సమాజంలో ఉన్న స్త్రీల దుర్భర జీవితంపై ఆమె పోరాడిందన్నారు. 1852 మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని ఆమె స్థాపించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నారా భువనేశ్వరి పరామర్శ

### మూడు లక్షల చెక్కు అందజేత

**విజయనగరం, జనవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని 29వ డివిజన్‌కు చెందిన టీడీపీ కార్యకర్త కోరాడ అప్పారావు కుటుంబాన్ని నారా భువనేశ్వరి బుధవారం పరామర్శించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక అప్పారావు గుండెపోటుతో మరణించడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దీంతో బాధిత కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. అప్పారావు భార్య పద్మావతి, కుమారుడు జయంత్ సాయిలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి మూడు లక్షల రూపాయల చెక్కును భువనేశ్వరి అందచేశారు. అప్పారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పూసపాటి అదితి గజపతి రాజుతో పాటు పార్టీకి చెందిన పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.



## సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలి

### జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

**విజయనగరం అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త**

కార్డుదారులందరికీ సక్రమంగా రేషన్ సరుకులను ఇంటింటికి పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. విజయనగరం పట్టణం లోని కనపాక ప్రాంతంలో ఎండియు -6 వాహనం ద్వారా జరుగుతున్న రేషన్ పంపిణీ ప్రక్రియను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం, గోధుమ పిండి, కందిపప్పు పంపిణీ పరిశీలించారు. సరుకుల నాణ్యత, నెల నెల పంపణీపై కార్డుదా రులను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం ఇస్తున్న సరుకులు సరిపోతున్నాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎండియు వాహన ఆపరేటర్‌తో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిటీలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మకాలనీ అక్రమాలు జరిగితే ఉపేక్షించం

**బొబ్బిలి, జనవరి 3 ప్రభాతవార్త**



ప్రభుత్వ స్థలాలు అక్రమాలు జరిగితే ఉపేక్షించేదిలేదని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు అన్నారు. బుదవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మకాలనీలో 2459 మందికి పట్టాలు అందజేశారని, 1424 ఇళ్లు నిర్మాణం జరిగాయన్నారు. 479 మంది పునాదులతో ఉన్నాయ న్నారు. 556 ఖాళీ స్థలాలు ఉన్నాయన్నారు. వీటిని రామందొరవలసలో ఉన్న స్థలం కోర్టు వివాదం లో ఉందన్నారు. దానిని ఇక్కడ ఖాళీలు ఉన్న స్థలం వారికి అందజేస్తామన్నారు. ఇంకా ఇల్లు లేక సచివా లయంలో నమోదు చేసుకుంటే వారికి పరిశీలించి అందజేస్తామన్నారు. ఇక్కడ గతకొనేళ్ళగా అక్రమాలు జరుగుతున్నాయని అక్రమాలపై తేటతెల్లం చేసే భాధ్యత నాపై ఉందని అందుకే తహశీల్దార్ ఆద్వ ర్యంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసారన్నారు. మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, వైఎస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, పట్టణ పార్టీఅద్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు, మున్సిపల్ కమిష నర్ ఎస్ శ్రీనివాసరావు, తహశీల్దార్ దోల రాజారావు, ఆర్ కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల

**శృంగవరపుకోట, జనవరి 3 ప్రభాతవార్త**



టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిర్వహిస్తున్న నిజం గెలవాలి సంఘీభావ యాత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆమెను ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ బ్యూరో సభ్యుడు బుద్దా వెంకన్న, గుమ్మడి సంద్యారాణి, ఎస్.కోట నియోజకవర్గ నాయకులు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి బాబ్జీ, ఎంపిటిసి జి.బంగారమ్మ, బి.జ్యోతి, పి.లక్ష్మి పాల్గొన్నారు.

## పింఛన్ రూ.3 వేలకు పెంపు

**పార్వతీపురం, జనవరి 3 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల పక్షపాతిని ఆయన ఇచ్చిన మాట ప్రకారంపై వైఎస్సార్ పింఛన్ కానుకగా రూ.మూడు వేలుకు పెంపు జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. బుధవారం లయన్స్‌క్లబ్‌లో పెంచిన వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తి అన్నారు. పింఛన్ రూ.2750 నుంచి రూ.మూడు వేలుకు పెంపు జరిగిందని ఆయన అన్నారు. అవ్వాతాతలకు అండగా ఉన్నారని ఆయన చెప్పారు. పేదల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మనవతా దృక్పథంలో పింఛన్ పెంచారన్నారు. కుటుంబాలకు పింఛన్ మాత్రమే కాదు ఆంగ్ల విద్య, జగనన్న కానుక, అమ్మఒడి పథకాలు అందించడం జరుగుతోందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర పి.కిరణ్‌కుమార్, వార్డు కౌన్సిలర్లు, పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి భువనేశ్వరి భరోసా

**బొబ్బిలి, జనవరి 3 ప్రభాతవార్త**

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. బొబ్బిలి నియోజకవర్గం, తెర్లాం మండలం పెరుమాళి, చీకటిపేట గ్రామంలో టీడీపీ సీనియర్ కార్యకర్త మైలపల్లి పైడియ్య (50), 2023 అక్టోబర్ 2న మృతి చెందాడు. బాదిత కుటుంబాన్ని భువనేశ్వరి బుధవారం పరామర్శించారు. పైడియ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. పైడియ్య కుమారుడు రాంబాబు, కోడలు భారతితో భువనేశ్వరి మాట్లాడి వారి సమస్యలు తెలుసు కున్నారు. కుటుంబ పెద్దను కోల్పో యామని వారు వాపోయారు. టీడీపీ పార్టీ స్థాపించిన నాటి నుంచి పైడియ్య టీడీపీ జెండాను తప్ప మరే ఇతర జెండా పట్టలేదని వివరిం చారు. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబానికి పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రూ.మూడు లక్షల చెక్కును ఇచ్చి ఆర్థిక సాయం అందించారు. పైడియ్య కుమారుడు తమ ఇల్లు పాడైపోయిందని, కొత్త ఇల్లు కట్టేంచేందుకు హామీ ఇచ్చారు. తెర్లాం మండలం కార్యకర్తలు, పెద్దఎత్తున పైడియ్య ఇంటి వద్దకు చేరుకుని భువనేశ్వరి చేస్తున్న నిజం గెలవాలని కార్యక్రమా నికి సంఘీ భావం తెలిపారు. కళావెంకట్రావు, బేబినాయన, ఆర్.వి.ఎస్.కె. రంగారావు, మాజీ శాసన ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు, కిమిడి నాగార్జున, కోళ్ళ లలితకుమారి, గుమ్మడి సంద్యారాణి తదితరుల, రామ్మోహన్ నాయుడు, అదితి గజపతిరాజు పాల్గొన్నారు.




# ప్రశాంత్ వర్మ 'హను-మాన్' నుంచి అదిరేటి సాంగ్...

డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ టీం హనుమాన్ దూకుడుగా ప్రమోషన్స్ చేస్తూ సినిమాపై ఆసక్తిపెంచుతోంది.. తేజ సజ్జ నటించిన ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌కు మంచి స్పందన రావటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.. మేకర్స్ ఇపుడు మూడు పాటలను విడుదల చేశారు.. అవన్నీ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి... జానర్, కంపోజిషన్ పరంగా దేనికవే ప్రత్యేకమైన పాటలుగా అలరించాయి.. తాజాగా బుధవారం మేకర్స్ నాలుగోపాటను విడుదల చేశారు. శ్రీఆంజనేయ సో్త్రం థండర్స్‌తో కూడిన బీట్స్‌కి అనుగుణంగా గౌరి హరి అద్భుతంగా కంపోజ్ చేశారు. సాయి



చరణ్ భాస్కరుని, లోకేశ్వర్ , హర్షవర్ధన్ చావలి ఎనర్జిటిక్ వాయిస్‌పాట థీమ్‌తో ఇంటెన్స్‌ను జోడిస్తుంది.. ఈ లిరికల్ వీడియో 3డి ప్రజంటేషన్ చాలా అమేజింగ్‌గా ఉంది.. విజువల్స్‌తో చూసినపుడు ఇది గూస్‌బంప్స్‌ను కల్గించింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్‌ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూర్‌గా కుశాల్ రెడ్డి వ్యవ హరిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న మొదటి సినిమా హనుమాన్ సినిమా ముఖ్యంగా అంజనాద్రి అనే ఇమాజనరీ ప్లేస్‌లో సెట్ చేయబడింది.. సినిమా కాన్సెప్ట్ యూనివర్ స్‌లగా ఉండటంతో ప్రపంచ వ్యాప్తంగా మంచి విజయం సాధించే అవకాశం ఇది... హనుమాన్ జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్ సహాపలు భారతీయ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..



లేటెస్ట్ ఫొటో షూట్ కపూర్ సిస్టర్స్

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 'టైసన్ నాయుడు'


ప్రామిసింగ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం సాగర్ కె.చంద్ర దర్శకత్వంలో ఓ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తునానరు.. బిఎస్‌ఎస్10 తాత్కాలిక టైటిల్‌తో రూపొందు తున్న ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తోంది..రామ్ ఆచంట, గోపీఆచంట నిర్మాతలు హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. హైబడ్జెట్‌తో రూపొందుతున్న ఈచిత్రం టైటిల్‌ను బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్‌చేశారు. ఈచిత్రానికి టైసన్ నాయుడు అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ పెట్టారు.



ఈసినిమా ఫస్ట్‌లుక్ అద్భుతంగా ఉంది.. బెల్లంకొండ శ్రీనివాస్‌ను బాక్సిగ్ ఎక్స్‌పర్ట్, లెజెండ్ మైక్ టైసన్ అభిమానిగా పరిచయం చేసే గ్లింప్స్ ప్రేక్షకులను కట్టిపడసింది.. బాక్సింగ్ రింగ్‌లో నిలబమడి తనను తాను శక్తివంతుడిగా నిరూపించుకోవటానికి తాను ఎగురుతూ ఎద్దును కొట్టగలనని గొప్పలు చెప్పుకునే సర్దార్ వాయిస్ ఓవర్‌తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది.. సర్దార్ మాటతో కథానాయకుడు పగలబడి నవ్వి యాక్షన్‌లోకి దిగుగాడు. హీరో డిఎస్పీగా పరిచయం అవు తాడు.. బ్యాగ్రౌండ్‌లో మైక్‌టైసన్ మెరుస్తున్న పోస్టర్‌తో అతను బాక్సింగ్ రింగ్‌లోకి ప్రవేశించిన చివరి ఎపిసోడ్ ఆడియెన్స్‌కు మాస్‌స్టఫ్ అందించింది... బెల్లంకొండ సాయిశ్రీనివాస్ మజల్డ్ బాడీ, గడ్డంతో మాస్‌గా కన్పించి ఎనర్జిటిక్ పెర్ఫామె న్స్‌తో ఆకట్టుకున్నారు. యాక్షన్ బ్లాక్ ఇంటెన్స్ ఫెరోషియస్‌గా ఉన్నాయి. సాగర్ కె.చంద్ర తన హీరోను అద్భుతంగా చూపించారు.. బెల్లంకొండ సాయిశ్రీనివాస్‌ను మును పెన్నడూ లేని మాస్, యాక్షన్ అవతార్‌లో చూపించారు..

# ప్రణం దేవరాజ్ కొత్త చిత్రం ప్రారంభం

ప్రణం దేవరాజ్ ప్రధాన పాత్రలో శంకర్ దర్శకత్వంలో పి.హరికృష్ణ గౌడ నిర్మాణంలో ఓ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది.. హరి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం1గా తెలుగు, కన్నడ, భాషల్లో ఏకకాలంలో తెరకెక్కనున్న ఈచిత్రం పూజా కార్యక్రమాలతో తాజాగా ప్రారంభమైంది.. తొలిసన్నివేశానికి ఆకాష్ పూరి క్లాప్ కొట్టగా, దేవరాజ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. తనికెళ్ల భరణి మేకర్స్‌కు స్క్రిప్ట్ అందించారు. తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.. బాల సరస్వతి డిఓపిగా పనిచేస్తున్నారు. సినిమా లాంచింగ్ ఈవెంట్‌లో దర్శకుడు శంకర్





మాట్లాడారు.. ఇది నా మొదటి సినిమా అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత హరిగౌడ్‌గారికి ధన్యవాదాలు అన్నారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండే కంప్లీట్ ఫ్యామిలీ మూవీ అన్నారు. తెలుగు, కన్నడ, ఏకకాలంలో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నామన్నారు. మొదటి షెడ్యూల్ జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుందన్నారు.. తనికెళ్ల భరణి మాట్లాడుతూ, సినిమా నిర్మాణం అంటే చాలా ప్యాషన్ ఉండాలన్నారు. అలాంటి ప్యాషన్‌తో నిర్మాత హరిగౌడ్, హరి క్రియేషన్స్ బ్యానర్‌ను స్థాపించి నిర్మాణ రంగంలోకి రావటం ఆనందంగా ఉందన్నారు. హీరో ప్రణం దేవరాజ్ మాట్లాడుతూ, ఇది తెలుగులో నాకు మూడో చిత్రం అన్నారు. చాలా బాగా వచ్చిందన్నారు. మంచి లవ్‌స్టోరీ, యాక్షన్ ఉందన్నారు. అందరి ప్రోత్సాహం కావాలన్నారు. కార్యక్రమంలో దేవరాజ్ మాట్లాడుతూ, శంకర్ చాలా అద్భుతమైన కథను రాసుకున్నారన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, ఇది మా మొదటి ప్రొడక్షన్ అన్నారు.

# నా కెరీర్‌లో ఇదొక బెస్ట్ ఫిల్మ్: విక్టరీ వెంకటేష్

విక్టరీ వెంకటేష్ మైల్‌స్టోన్ 75వ చిత్రం సైంధవ్... శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన ఈ యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ససంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది.. తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. పాప డ్యాన్స్ చేస్తూ తన తండ్రిని అనుకరిస్తూ చాలా ప్లజెంట్‌గా ట్రైలర్ ప్రారంభమైంది.. ఓపెనింగ్ సీక్వెన్స్ తండ్రీ కూతుళ్ల బంధాన్ని అద్భుతంగా ఎస్టాబ్లిష్ చేసింది. తండ్రికి తన కూతురే సర్వస్వం.. కూతురుకి తండ్రి సూపర్‌హీరో, దురదృష్టవ శాత్తూ ఆమెకు స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే వ్యాధి ఉన్నట్టు నిర్ధారణ అవుతుంది.. వ్యాధిని నయం చేస్తే ఇంజక్షన్ ధర రూ.17కోట్లు.. దీంతో కథానాయకుడు తన పాత్ర స్నేహితులను ప్రత్యర్థులను తిరిగి కలవాలని నిర్ణయించుకుంటాడు.. అతని గతం ఏంటి? అనే అంశాలను ఆసక్తికంగా మలిచారు.. సైకోగా వెంకటేష్ ఈచిత్రాన్ని తన భుజాలపై మోశారు.. అతని స్క్రీన్ ప్రజెన్స్ క్లాస్,మాస్ అభిమానులకు ఆనందాన్ని కల్గిస్తుంది...అతను సాధారణ మధ్య తరగతి తండ్రిగా కన్పించినప్పటికీ తన శత్రువలతో పోరాడినపుడు వైల్డ్‌గా కన్పించారు., వెంకటేష్‌మాట్లాడుతూ, ట్రైలర్ అద్భుతంగా వచ్చిందన్నారు.. సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందన్నారు. సంక్రాంతి రోజు సినిమా రిలీజ్ చేస్తున్నామన్నారు. ఎప్పటిలాగే మీ అభిమానం ప్రోత్సాహం కావాలన్నారు. 75వ చిత్రంగా సైంధవ్ లాంటి సినిమా చేయటం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.. దర్శకుడు, డిఒపి , మ్యూజిక్ డైరెక్టర్ మా టీం అతా అద్భుతంగా వర్క్‌చేశారన్నారు. మా నిర్మాతలు సినిమాకు కావాల్సిన ప్రతిది సమకూర్చారన్నారు.. న్యూఏజ్ యాక్షన్‌థ్రిల్లర్ చేయాలని ఎప్పటి నుంచో ఉండేదని, సైంధవ్‌మంచి ఎమోషన్‌తో న్యూఏజ్ యాక్షన్ చిత్రమన్నారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందన్నారు. దర్శ కుడు శైలేష్ కొలను మాట్లాడుతూ, వెంకటేష్‌గారి 75వ చిత్రం చేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వెంకటేష్‌గారికి ఎన్ని సార్లు



థాంక్స్ చెప్పినా సరిపోదన్నారు.. ట్రైలర్‌లో కథ చెప్పేశానని, ఇంత ధైర్యంగా కథ చెప్పానంటే సినిమా లోపల ఎంత ఉందో మీ ఇమాజినేషన్‌కే వదిలేస్తున్నానని అన్నారు. వెంకీగారు నాలుగు అడుగులు వేస్తేనే ఆడియెన్స్ అరుస్తున్నారని అన్నారు. థియేటర్‌లో ఇంకేం చేస్తారేమో అన భయం వేస్తోంది అని (నవ్వుతూ) అన్నారు. ఇది నా బెస్ట్ ఫిల్మ్ అని అన్నారు. నాకు వచ్చిన ఫిల్మ్ మేకింగ్ అంతా వాడేశానని, హాలీవుడ్‌లో ఈక్వైలైజర్, టేకెన్ లాంటి సినిమా లుచూస్తున్నపుడు మన తెలుగులో కూడ ఆ ఏజ్ గ్రూప్ హీరోలు, ఆ తరహా సినిమాలుచేస్తే యంగర్ ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారు కదా అన్పించేదని, అలాంటి సమయంలో వెంకీగారు పిలిచి ఈ అవకాశం ఇచ్చారన్నారు. వెంకటేష్‌గారు ప్రాణం పెట్టి సినిమా చేశారన్నారు.. నిర్మాత వెంకట్ బోయనపల్లి మాట్లాడుతూ, వెంకటేష్‌గారంటే చాలా ఇష్టం, గౌరవం అన్నారు.. అంత పెద్దస్టార్‌తోసినిమా చేసే అవకాశం రావటం నా అదృష్టం అన్నారు.. ఆయన ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేదని అన్నారు.. వెంకటేష్‌గారుమాకు స్ఫూర్తి అన్నారు.. ఆయనతోసినిమా చేయటం కల నెరవేరినట్టు అయ్యిందన్నారు.

# ఊహించని ట్విస్టులతో 'శశివదనే'

పలాస ఫేం 1978 ఫేం రక్షిత్ అట్లూరి, కోమలీ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం శశివదనే.. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్‌కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోడల నిర్మిస్తున్నారు.. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. ఈసినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహిస్తున్నారు.. చిత్రీకరణను ముగించుకునన ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమలను పూర్తిచేసుకుంది.. శశివదనే సినిమా



టీజర్‌ను మేకర్స్ బుధవారం విడుదల చేశారు.. టీజర్‌ను గమనిస్తే విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథలా ఉంది.. హీరో హీరోయిన్ కోసం ఆమె ఇంటి దగ్గర వెయిట్ చేయటం, ఆమె కనపడకపోయేసరికి ఆమెకు డిఫరెంట్‌గా సిగ్నల్ పంపటం వంటి సన్నివేశాలు వైవిధ్యంగా ఉన్నాయి.. అలాగే హీరో, హీరోయిన్ మధ్య ఉన్న ప్రేమ సన్నివేశాలు హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి.. ఇక టీజర్ ఎండింగ్‌లో హీరో రక్షిత్ లుక్ చూస్తుంటే కథలో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఉండబోతోందని తెలుస్తోంది.. ఈచిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదలైన మూవీ టైటిల్ సాంగ్ శశివదనే..డీజో పిల్లా అనే సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. ఇపుడు విడుదలైన టీజర్ ఈ అంచనాలను పెంచేసింది.. నిర్మాణానంతర కార్యక్రమాలతో బిజీగా ఉన్న శశివదనే చిత్రంట్రైలర్, రిలీజ్ డేట్‌పై మేకర్స్ త్వరలో క్లారిటీ ఇవ్వబోతున్నారు.

# 'రాఘవరెడ్డి' మూవీ అందరినీ మెప్పిస్తుంది..

శివ కంఠమనేని హీరోగా రాశీ, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం రాఘవరెడ్డి. స్పేస్ విజన్ నరసింహారెడ్డి సమర్పణలో లైట్ హైస సినీ మ్యూజిక్ బ్యానర్‌పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో కెఎస్ శంకర్ రావ్, జి.రాంబాబుయాదవ్, ఆర్ వెంకటేశ్వరరావు ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈమూవీ జనవరి 5న విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. సీనియర్ నిర్మాత కళ్యాణ్ మాట్లాడుతూ శివ కంఠమనేని సినిమా సినిమాకు పరిధిని పెంచుకుంటూ వస్తున్నాడని అన్నారు. చక్కటి కమర్షియల్ మూవీని ఇపుడు చేశారన్నారు. రాఘవరెడి సినిమా సాంగ్స్ బాగున్నాయని తెలిపారు. డైరెక్టర్ సినిమాను



చక్కగా తెరకెక్కించారని, శ్రీహరి ఎలా మంచి స్టార్‌గా ఎదిగారో శివ కంఠమనేని అలాగే ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. జనవరి 5న రిలీజ్ అవుతున్న ఈ మూవీకి థియేటర్స్ దొరికాయన్నారు.. ఈసినిమాను హిట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. తుమ్మల ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, శివ కంఠమనేని చక్కటి ప్లానింగ్‌తో మంచి సినిమాలు చేస్తున్నారన్నారు. దర్శకుడు మంచి కథతో రాఘవరెడ్డిని రూపొందించారని అన్నారు. యాక్షన్, ఫ్యాక్షన్, లవ్‌స్టోరీ , ఎమో షన్స్, ఫ్యామిలీ స్టోరీ ఇలా అన్ని ఎలిమెంట్స్‌ను చక్కగా ప్రజెంట్ చేసి ప్రేక్షకులకు ఏది కావాలో ఆ ఎలిమెంట్స్ అన్నీ ఉండేలా చేశారన్నారు.. నిర్మాత ఆర్ వెంకటేశ్వరరావు విషయానికొస్తే 33 ఏళ్లుగా అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారన్నారు. ఘంటా శ్రీనివాస్‌గారు కూడ ప్రొడక్షనలో భాగం కావలం ఎంతో ప్లస్ అయ్యిందన్నారు.. నిర్మాత ఆర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,మా బ్యానర్‌లో వస్తున్న మూడవ సినిమా అన్నారు. కల్యాణ్‌గారు, ప్రసన్నగారు సపోర్ట్‌గా నిలుస్తూ వచ్చారన్నారు. రాఘవరెడి జనవరి 5న రిలీజ్ అవుతుందన్నారు. దీన్ని పెద్ద సక్సెస్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోప్రొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి, దర్శకుడు సంజీవ్ మేగోటి తదితరులు మాట్లాడారు.. శివ కంఠమనేని మాట్లాడుతూ, జనవరి 5న రిలీజ్ అవుతున్న మా సినిమా అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పిస్తుందని అన్నారు.

# లావణ్య త్రిపాఠి, అభిజీత్ లీడ్‌రోల్స్‌లో 'మిస్ పర్ఫెక్ట్'

గత ఏడాది అతిథి, దయా, వధువు వంటి సూపర్‌హిట్ వెబ్‌సిరీస్‌లు అందించిన డిస్నీప్లస్ హాట్‌స్టార్ కొత్త ఏడాదిలో మిస్ పర్ఫెక్ట్.. అనే మరో సరికొత్త సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. ప్రతి పని పర్ఫెక్ట్ గా చేసే మిస్టర్ పర్ఫెక్ట్‌ల గురించి .. ఆలోచిస్తే ఇక్కడ మిస్ పర్ఫెక్ట్ ఎంత పర్ఫెక్ట్‌గా వర్క్‌చేసింది... చేయించింది.. అనేది ఈ వెబ్‌సిరీస్‌లో హిలేరియస్‌గా చూపించబోతున్నారు దర్శకుడు విశ్వక్ ఖండేరావ్..లావణ్య త్రిపాఠి, అభిజీత్ దుద్దాల , అభిజ్ఞ ఉతలూరు కీలకపాత్రల్లో నటించారు.. ఈ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు.. మిస్ ఫర్ఫెక్ట్



ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈసందర ంగా లావణ్య త్రిపాఠి స్పందిస్తూ న్యూఇయర్ పర్ఫెక్ట్‌గా మొదలుపెట్టబోతున్నామని ట్వీట్ చేశారు.. ఈ వెబ్‌సిరీస్ హాట్‌స్టార్ స్పెషల్స్‌గా త్వరలో స్ట్రీమింగ్ కాబోతోంది, ఈసందర ్భంగా ప్రొడ్యూసర్ సుప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ, మిస్ ఫర్ఫెక్ట్ లాంటి ఒక యూనిక్ స్టోరీని మీ ముందుకు తీసుకొస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మన జీవితాల్లో అనుకోకుండా ఏర్పర్చుకునే కొన్ని కనెక్షన్లు ఎలాంటి మలుపులు తీసుకుంటాయి... అనే కథతో ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీగా రూపొందించామన్నారు.. అన్నివర్గాల ప్రేక్షకులు ఈ వెబ్‌సిరీస్‌తో కనెక్ట్ అవుతారని అన్నారు.. ప్రేక్షకులందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాని అన్నారు.

## ఘనంగా జ్ఞానభారతి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 3 ప్రభాతవార్త



స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ 37వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్ఞానభారతి సీనియర్ సెకండరీస్కూల్ ఆవరణలో సెక్రటరీ, సీఈఓ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో పాఠశాల జెండాను ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఏఓ ప్రేమ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ సదస్సుకు తరలిన తెలుగుదేశం నేతలు

ఇచ్ఛాపురం, జనవరి 3 ప్రభాతవార్త



గుంటూరు మంగళగిరి సికె కన్వెన్షన్‌లో జరగనున్న పంచాయతీరాజ్ సదస్సుకు తెలుగుదేశం నేతలు తరలి వెళ్లారు. నియోజకవర్గం నుంచి 21 మంది ప్రతినిధుల బృందం వెళ్లారు. రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ప్రెసిడెంట్ యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్నారు. మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సదానంద రౌళో, మాజీ జెడ్పీటీసీ పొందర కృష్ణారావు, కౌన్సిలర్లు కాళ్ల దిలీప్‌యాదవ్, పత్రి తవిటయ్య, ఆశి లీలారాణి, మాదిన రామారావు, మద్దిల ఆనంద్, మణిచంద్ర ప్రకాష్, బార్ల చిన్నబాబు, మాదిన సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపురంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష

ఇచ్ఛాపురం, జనవరి 3 ప్రభాతవార్త



పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు ప్రారంభించారు. 1, 2 మరియు 3 వార్డుల పరిధిలో వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాశరావుపట్నాయక్, కౌన్సిలర్లు బచ్చు జగన్, పల్లంటి మధుమూర్తి, చాట్ల తిరుపతి, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్‌సుల్తానా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 5వ వార్డులో జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, మెప్మా మేనేజర్ జానకిరామారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాశరావు పట్నాయక్, పిఓ సంతోష్, ఆర్.పి రవికుమారిలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 3 ప్రభాతవార్త



స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. క్విజ్‌పోటీలు నిర్వహించారు. విజేతలుగా డి.లక్ష్మీనర్సింహరెడ్డి, రాజు, హర్షవర్ధన్, మాధవి, సాయిపింకి, మోహన్‌ప్రియ, దామిని, దీక్షిత, చేతల్ పాణిగ్రాహిలు నిలిచారు. కార్యక్రమంలో కెసిపూరి, సురేఖ, శాంతిపాత్ర, రాజ్యలక్ష్మి, శంకర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలు జ్యోతి, రేణుక, అమిత, పద్మావతి, దేవకి, వాణి, చంద్రవదన, స్వప్నరాణి, బర్షాలను సన్మానించారు. ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ పూండి ఆధ్వర్యంలో హిందీ అక్షరమాల ఆకృతిలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్, శ్రీనివాసరావు, ఉప్పాడ పాపారావు, మినూచంద్ర మండలో, దిలీప్‌పాడి, జగ్గారావు, కేశవరావు, జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి

ఇచ్ఛాపురం, జనవరి 3 ప్రభాతవార్త

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ వికసిత భారత్ సంకల్పయాత్ర చేపట్టారని నవంబర్ 26న ఈ కార్యక్రమం రాష్ట్రంలో ప్రారంభించారని కేంద్రం 17 పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. 13 కులవృత్తులకు విశ్వకర్మ రుణాలు అందిస్తున్నారని చెప్పారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. లబ్ధిదారులెవరూ ఎవరికి లంచాలు ఇవ్వకూడదని చెప్పారు. ఎవరైనా లంచం డిమాండ్‌చేస్తే తమ దృష్టికి తీసుకు రావాలని తెలియజేశారు.

## దివాకర్ కుటుంబానికి అండగా శ్రీఅసిరిపోలమ్మ యువజనసంఘం

కవిటి,జనవరి3ప్రభాతవార్త



దివాకర్ కుటుంబానికి అండగా సీమూరు గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ అసిరి పోలమ్మ యువజనసంఘం అండగా నిలిచిన సంఘటన బుధవారంనాడు చోటు చేసుకుంది.మండలం నెలవంక పంచాయితీ సీమూరు గ్రామానికి చెందిన శివంగి దివాకర్ కేరళరాష్ట్రంలో వలసకూలీగా పనులు చేస్తున్నాడు.విధి వక్రీకరించి ఇటీవల ప్రమాదంలో మృతిచెందాడు.దీంతో ఆ కుటుంబం రోడ్డున పడింది.వారి దీనావస్థను తెలుసుకున్న సీమూరు గ్రామానికి చెందిన శ్రీఅసిరిపోలమ్మ యువజన సంఘం వారు మరియు గ్రామపెద్దలు సంయుక్తంగా ఆ కుటుంబానికి 50700రూపాయిల ఆర్థిక సహకారం అందించి ఆదుకున్నారు.దివాకర్‌కు భార్యతోపాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారులు ఈ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గ్రామస్థులు కోరారు.ఈ కార్యక్రమములో గ్రామపెద్ధలుతోపాటు శ్రీశ్రీశ్రీ అసిరిపోలమ్మ యువజనసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాట మీద నిలబడిన వ్యక్తి ముఖ్యమంత్రి జగనన్న

### జెడ్‌పి చైర్మన్ విజయ సాయిరాజు

కవిటి,జనవరి3ప్రభాతవార్త



మాట మీద నిలబడిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి అంటూ జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజుతోపాటు ఎంఎల్‌సి నర్తు రామారావులు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారంనాడు కవిటి మండలకేంద్రంలో జగనన్న పెన్షన్ కానుక కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు,అలానే ఎంఎల్‌సి నర్తు రామారావులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తూచా తప్పక రాజకీయాలకు అతీతంగా అర్హతే కొలమానం అర్హులందరికీ పథకాలు ఇచ్చిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటూ కొని యాడారు. ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్,సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కోప్సన్ పాండవ చంద్రశేఖర్,మండలపరిషత్ ఉపాధ్యక్షులు కర్రి గోపయ్య,సర్పంచ్‌లు ఎస్‌పి నారాయణస్వామి, ఎంపిటిసి పూడి నీలాచలం, రమణమూమూర్తి,ఎంపిడిఓ సూర్యనారాయణ,ఇఓ వీరబద్రస్వామిలతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు,అదికారులు పాల్గొన్నారు.

## శ్రీరామ స్పర్శ అక్షింతలు వితరణ



కోటబొమ్మాళి, జనవరి 3 ప్రభాతవార్త

రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్టువారి నేతృత్వంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మెట్ట తిరుమలరావు ఆధ్వర్యంలో మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో బుధవారం ఇంటింటా అక్షింతలు, రామాలయం ఫోటో, కరపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాలయ ముఖ్యుడు ఉప్పాడ పూర్ణారావు, కోట రమణ, ఉప్పాడ లక్ష్మణరావు, శ్యామలరావు, భక్తులు ఉన్నారు.

## కూతురిని కత్తితో పొడిచి చంపి... భార్యను చంపాలని ప్రయత్నించిన రామారావుకు యావజ్జీవ శిక్ష

ఆముదాలవలస, జనవరి 3 ప్రభాతవార్త

కన్న కూతురిని కిరాతంగా కత్తితో పొడిచి చంపి, భార్యను కూడా చంపాలని ప్రయత్నించి కత్తితో తీవ్రంగా గాయపర్చిన కేసులో ముద్దాయికి యావజ్జీవ శిక్ష విధిస్తూ శ్రీకాకుళం జిల్లా మూడో అదనపు సెషన్స్ కోర్టు మరియు ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే ఆముదావలస మున్సిపాలిటీ సొట్టవానిపేట టిజిఆర్‌నగర్‌కు చెందిన కొలుసు రామారావు తన భార్య కొలుసు సూర్యంకు ఇతరులతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో రామారావు తరచూ గొడవలు పడుతుండేవాడు. గొడవ పడే సందర్భాల్లో చిన్న కుమార్తె విజయ అనుమానించి నిత్యం వేధించడం తగదని తండ్రిని హెచ్చరించేది. మీ ఇద్దరినీ ఎప్పుడో ఒకప్పుడు చంపేస్తానని రామారావు తరచూ బెదిరించేవాడు. 2023 ఫిబ్రవరి 17న ఉదయం 11.30 గంటలకు తాను అనుకున్నట్లుగానే ఇంట్లో వున్న పెద్ద కత్తితో ముందుగా వరండాలో వున్న భార్యను చంపడానికి ప్రయత్నిస్తుండగా అడ్డు వచ్చిన కుమార్తె విజయపై కత్తితో దాడి చేసి చంపేశాడు. అనంతరం తన భార్య సూర్యంను కూడా చంపాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేసి ఆమెను కూడా గాయపర్చాడు. ఇంటిలో ఉన్న కోడలు కొలుసు భారతి సంఘటన చూసి గట్టిగా కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు వచ్చేస్తారనే భయంతో, కుటుంబ సభ్యులు ఈ విషయం పోలీసులకు చెబుతారనే భావనతో కత్తితో పరారైపోయాడు. అనంతరం వీఆర్వో కరకవలస శ్రీనివాసరావుకు తాను చేసిన నేరం అంగీకరించడంతో వీఆర్వో ఆమదాలవలస సిఐ ఎదుట రామారావును కత్తితో పాటు హాజరుపరిచారు. పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా రామారావుకు యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

## వైఎస్సార్ పింఛన్లు కానుక

### రాష్ట్రంలో 66.34 లక్షల మందికి రూ.1,967.34 కోట్లు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి -జిల్లాలో 3,23,434 మందికి రూ.94.52 కోట్లు -జనవరి నుంచి రూ.2,750ల నుంచి 3000కు పెంపు : రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. పేదలకు తోడుగా ఉండాలనే తపన, పేదరికంతో ఉన్న వారికి అండగా ఉంటామన్నారు. బుధవారం కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాల మైదానం నుంచి ఆయన వర్చువల్ విధానంలో వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 66.34లక్షల పెన్షన్ అందిస్తున్నామన్నారు. పెన్షన్లకు నెలకు రూ.1967.34 కోట్ల రూపాయలు అందిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో బాపూజీ కళామందిర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంను రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పారదర్శకమైన పాలన ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 66.34 లక్షల మందికి లబ్ధి కలుగుతుందని, జిల్లాలో 3,23,434 మందికి రూ.94,52 కోట్ల రూపాయలు అందుతున్నట్లు వివరించారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కొనియాడారు. వాలంటీర్లు తెల్లవారే తలుపులు తట్టి పెన్షన్ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందించడం జరుగుతుందన్నారు. కష్టపడలేని సమయంలో వైఎస్సార్ పెన్షన్ కానుక ఆదుకుంటుందని చెప్పారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 45075 మందికి రూ.13.35 కోట్లు, పలాస నియోజకవర్గంలో 36592 మందికి రూ.10.82 కోట్లు, టెక్కలి నియోజకవర్గంలో 43505 మందికి రూ.12,69 కోట్లు, పాతపట్నం నియోజకవర్గంలో 41,784 మందికి రూ.12.31 కోట్లు, నరసన్నపేట నియోజకవర్గంలో 39,522 మందికి రూ.11.49 కోట్లు, శ్రీకాకుళం నియోజకవర్గంలో 35,371 మందికి రూ.10.39 కోట్లు, ఆమదాలవలస నియోజకవర్గంలో 37012 మందికి రూ.10.72 కోట్లు, ఎచ్చెర్ల నియోజకవర్గంలో 44575 మందికి రూ.12.75 కోట్ల రూపాయలతో లబ్ధి చేకూరుతుందన్నారు. వైఎస్సార్ పింఛన్లు కానుక పథకం ద్వారా వివిధ కేటగిరిలకు చెందిన 16 రకాల పింఛన్లు అందిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 3,23,434 మందికి రూ.94.52 కోట్లు పంపిణీ చేయడం జరుగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం రూ.250లు పెంచుతూ రూ.27,50లు నుంచి జనవరి 2024 నుంచి రూ.3000లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా జరగని కార్యక్రమమని, రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారానే సాధ్యమైందన్నారు.పెంచిన పెన్షన్లు ఈ నెల నుంచే అందుతాయన్నారు. ముఖ్యమంత్రి సంక్షేమ పాలన వలన లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతుందని, పేదరికమే అర్హతగా తీసుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 3,23,436 మందికి రూ94.52 కోట్లు అందుతుందని చెప్పారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ పెన్షన్లు 2750 రూపాయల నుంచి 3వేలు రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో 3,23,434 మందికి రూ.94.52 కోట్లు జిల్లాలో కొత్తగా 9619 పెన్షన్లు మంజూరు చేసి వారికి ఈ నెల నుంచే పంపిణీ జరుగుతుందన్నారు. ఈ వైఎస్సార్ పెన్షన్ కానుకతో అవ్వతాతలు సంతోషంగా ఉంటారన్నారు. ఆ సందర్భంగా ముఖ్యమంత్రికి లబ్ధిదారులు తరపున ధన్యవాదాలు తెలిపారు. కళింగ కార్పోరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో 3వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరగలేదన్నారు. డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ మాట్లాడుతూ జిల్లాలో 3,23,434 మందికి రూ.94.52 కోట్లు 16 రకాల వైఎస్సార్ పెన్షన్ కానుక జనవరి నెల నుంచి 3వేలు రూపాయలు పంపిణీ జరుగుతుందన్నారు. జిల్లాలో కొత్తగా 9619 పెన్షన్లు మంజూరు చేసి వారికి ఈ నెల నుంచే పంపిణీ జరుగుతుందన్నారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేశారు. వైఎస్సార్ పెన్షన్ కానుక పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం లబ్ధిదారులకు నమైనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పొందర కార్పోరేషన్ అధ్యక్షులు హైమావతి, సుడా డైరెక్టర్ కోరాడ ఆశాలత, రౌతు శంకరరావు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## మిగులు భూముల రీసర్వేలో పాల్గొన్న సర్పంచ్ సాధుబాబు

కొత్తూరు, జనవరి 3 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పంచాయతీ పరిధిలోని పాడలి గ్రామంలో పాడలి రెవెన్యూ పరిధిలోని మిగులు భూముల రీసర్వే బుధవారం జరిగినట్లు గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ ఆపోజిట్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు, స్థానిక విలేకర్లకు తెలిపారు. మిగులు భూముల రీసర్వే కార్యక్రమానికి సర్పంచ్ సాధుబాబు ముఖ్య అతిథిగా పాల్గొని రీసర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రీసర్వేలో గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ అపోజిట్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు గ్రామ సచివాలయ సర్వేయర్ శివ మరియు బృంద సభ్యులతో పాటు పలువురు రైతులు, పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

### జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అద్భుత ప్రయోజనాలు -పింఛన్లు పెంపుతో నిరుపేదల ముఖాల్లో వెలుగులు : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, జనవరి 3 ప్రభాతవార్త



అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. బుధవారం ఆముదాలవలస జూనియర్ కళాశాల ప్రాంగణంలో కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 2750 నుంచి 3వేల రూపాయలు పెంచిన పెన్షన్‌లను లబ్ధిదారులకు సభాపతి పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అర్హతే ప్రామాణికంగా ప్రతిఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అవినీతి రహిత పరిపాలన జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన సుధీర్ఘ పాదయాత్రలో అవ్వతాతలకి ఇచ్చే పెన్షన్ 3వేల రూపాయల వరకు పెంచుకుంటూ పోతానని ఇచ్చిన మాట అమలు పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి రమణమూర్తి, పొన్నాడ చిన్నారావు, కూన రామకృష్ణ, ఎండ విశ్వనాధం, మామిడి రమేష్‌కుమార్, సంపతిరావు రామారావు, చిన్నారావు, అత్తులూరి రవికాంత్ తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో గ్రామాలకు మౌళిక సదుపాయాలు

సంతబొమ్మాళి, జనవరి 3 ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి హయాంలో మారుమూల గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పన జరుగుతుందని టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. సంతబొమ్మాళి మండలం జగన్నాధపురం గ్రామంలో 30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జికి కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణితో కలిసి వాణి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయాంలోనే మారుమూల గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పన జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జోగి రాములమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, అధ్యక్షులు కిల్లి గోవింద్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు

కొత్తూరు, జనవరి 3 ప్రభాతవార్త



జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. బుధవారం డ్వాక్రా బజార్ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి ఆధ్వర్యంలో కొత్తూరు డివిజన్ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు ఏపీసిఎన్ఎఫ్ కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. డ్వాక్రా బజార్‌లో కొత్తూరు డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్‌లో ప్రధానంగా కందికాయలు 5 కేజీలు, ఆనపకాయలు 5, బొప్పాయి 10కేజీలు, అరటిపండు గెలలు 2, అరటికాయలు 10 డజన్లు, వంకాయలు 3 కేజీలు, టమాటో 23 కేజీలు, మినపప్పు 4 కేజీలు, చిక్కుడు కాయలు 2 కేజీలు, ముల్లంగి 10కట్టలు, చుక్కకూర 20 కట్టలు, బ్లాక్ రైస్ అటుకులు 5 కేజీలు, రెడ్‌రైస్ 5 కేజీలు, రాగి 10కేజీలు, బెల్లం 50 కేజీలు తదితర ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుఉ అమ్మకాలు జోరుగా జరిగాయని ఎంటి సూర్యనారాయణ తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కావడంతో పెద్దఎత్తున వినియోగదారులు చేరుకుని పోటీ పడి మరీ కొనుగోళ్లు చేయడం సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రేవి, అడిషనల్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ధనుంజయరావు, డిడిఎ భవాని, శంకర్, డి.డి.ఎ ఇన్‌చార్జ్ త్రినాధరావు స్వామి, ఎన్ఎఫ్ఎ గోవింద్‌రెడ్డి, కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, మార్కెటింగ్ ఎంటిఎస్ శోభన్‌బాబు, చిన్నమ్ముడు, యూనిట్ ఇన్‌చార్జలు చిన్నమ్మి, రవి, శ్రావణి, తిరుపతిరావు, ఐసిఆర్‌పి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో మహిళా దినోత్సవ వేడుకలు

సంతబొమ్మాళి, జనవరి 3 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. అలాగే బోరుభద్రలో కూడా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార క్రమంలో హెచ్ఎం డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, సనపల నరసింహమూర్తి, హరిప్రసాద్, సిమ్మన్న సన్మాన గ్రహీతలు, భవాని, రోజారమణ, మయూరి, రాజు పావనిపాల్గొన్నారు.

## పాలవలస సమీక్ష సమావేశానికి మండల నాయకులంతా హాజరవ్వాలి

కొత్తూరు, జనవరి 3 ప్రభాతవార్త



నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నంలోని ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయంలో గురువారం ఉత్తరాంధ్ర టైగర్ రాజకీయ దురంధరుడు రాజకీయ వ్యూహకర్త, రాజకీయ విశ్లేషకులు ద మోస్ట్ సీనియర్ లీడర్ మాజీ రాజ్యసభ సభ్యులు పాలవలస రాజశేఖర్ నేతృత్వంలో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అధ్యక్షతన జరుగు సమీక్ష సమావేశానికి కొత్తూరు మండల జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పిఏసిఎస్ చైర్మన్ మరియు డైరెక్టర్స్, హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్స్, వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ నాయకులు, సచివాలయ కన్వీనర్లు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ అధ్యక్షులు, కార్యవర్గ కమిటీ సభ్యులు, వివిధ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలతో పాటు కొత్తూరు మండల సచివాలయ కన్వీనర్ గండివలస ఆనందరావు ఒక ప్రకటనలో కోరారు.

## వైఎస్సార్ ఆసరా నిధులతో అభివృద్ధి చెందాలి

### మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి

ఆమదాలవలస, జనవరి 3 ప్రభాతవార్త




ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అందిస్తున్న వైఎస్సార్ ఆసరా నిధులతో అభివృద్ధి చెందాలని, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి తోటి మహిళలకు సూచించారు. ఎన్నికల తేదీ నాటికి ఈ రాష్ట్రంలో మహిళా సంఘాలకు ఉన్న బ్యాంకు అప్పు మొత్తాన్ని రుణమాఫీ చేస్తూ మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా పేరుతో ఇప్పటికే మూడు వాయిదాల సొమ్మును బ్యాంకు ఖాతాలకు జమ చేయడమైంది. ఈ జనవరి నెలలో 4వ విడత మొత్తాన్ని కూడా నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినందున మండలంలో గల అన్ని గ్రామాల్లో స్వయంశక్తి సంఘాలన్నింటికీ సమావేశం ఏర్పాటు చేయించి ప్రతి మహిళకు ప్రభుత్వం అందించిన ఆసరా మొత్తాలపై అవగాహన కల్పిస్తూ వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకుంటూ అభివృద్ధి చెందాలని, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రతి కుటుంబం తీసుకున్న రుణాలను సద్వినియోగ పర్చుకుంటూ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకుంటూ వచ్చిన ఆదాయంతో పిల్లల చదువు, ఆరోగ్యం, పౌష్టికాహారం వంటి కార్యక్రమాలకు ఖర్చు చేస్తూ కుటుంబాభివృద్ధితో పాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, ఉపాధ్యక్షురాలు ఉషారాణి, కోశాధికారి రేణుక, క్లస్టర్ కోఆర్డినేటర్లు విఓఏలు, గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

సంతకవిటి, జనవరి 3 ప్రభాతవార్త



మండలంలో మామిడిపల్లి ఎంపీపీ పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం పైడిరాజు పూలమాలలు వేసి దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు బొంగు దుర్గామణిని పాఠశాల విద్యార్థులు అందరూ శాలువ కప్పి సన్మానించడం జరిగింది. సావిత్రిబాయి పాఠశాలకు అందించిన సేవలు గురించి విద్యార్థులకు చెప్పడం జరిగింది. మీరు కూడా ఆవిడ అంత గొప్పవారు కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పైడిరాజు, ఉపాధ్యాయులు మోహనరావు, దిలీప్, నరేష్, జిఎంఆర్ వాలంటీర్ ముల్లు కాశిబాబు, వాలంటీర్ సంతోషి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం

కోటబొమ్మాళి, జనవరి 3 ప్రభాతవార్త



గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకు రావడం జరిగిందని మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలోని మైదానంలో బ్యాడ్మింటన్ క్రీడను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు వలన మానసికోల్లసం కలుగుతుందని అన్నారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువకులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని ఆయన కోరారు. స్థానిక సచివాలయం పరిధిలోని యువకులు ఈ క్రీడలో పాల్గొన్నారు.

emptpy file:Layout 1 1/1/02 7:00 AM Page 1



# 153 పరుగులకే భారత్ ఆలౌట్

## రెండో టెస్ట్‌లో చెలరేగిన భారత్ పేసర్లు

ఆట



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 34.5 ఓవర్లలో 153 పరుగులకే ఆలౌట్ అయింది. ఈక్రమంలో భారత్ 98 పరుగుల ఆధిక్యం లో నిలిచింది. మొదటి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు 55 పరుగులకేచేతులెత్తేసిన సంగతి తెలిసిందే. టీ విరామసమయానికి 111/4 స్కోరుతో నిలిచిన టీమిండియా చివరి సెషన్‌లో అనూహ్యంగా కుప్పకూలింది. భారత్ తన చివరి ఆరువికెట్లను 11 బంతుల వ్యవధిలో 153 పరుగులవద్దనే కోల్పోవడం విశేషం.లుంగి ఎంగిడి, రబాడ వరుసగా వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పారు. ఎంగిడి ఒకే ఓవర్‌లో కెఎల్‌రాహుల్‌ను 8 పరుగులవద్ద, రవీంద్రజడేజా, జస్‌ప్రీత్ బుమ్రాలను పరుగులు లేకుండానే పెవిలియన్‌కు పంపించాడు. రాహుల్ వికెట్‌కీపర్ వెరినేకు క్యాచ్ ఇవ్వగా జడేజా, బుమ్రా స్లిప్‌లో మార్కో జాన్‌సెన్‌కు చిక్కారు. రబాడా వేసిన తర్వాతి ఓ వర్‌లో కోహ్లీ 46 పరుగులుచేసాడు. 59 బంతుల్లో ఆరుఫోర్లు ఒకిసిక్స్‌చేసి మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు. అదే ఓవర్‌లో సిరాజ్ పరుగులు లేకుండా రనౌట్ అయ్యాడు. ప్రసిద్‌కృష్ణ చివరి వికెట్‌గా క్రీజును వీడాడు.భారత బ్యాటర్లలో కోహ్లీతోపాటురోహిత్‌శర్మ 39 పరుగులుచేసాడు. శుభ్‌మన్‌గిల్ 36 పరుగులుచేసాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబాడా, ఎంగిడి, నండ్రీ బర్గర్ మూడేసి వికెట్లుతీసారు. కాగా ఆతిథ్య జట్టు 55 పరుగులకే చేతులెత్తేసింది. 135ఏళ్ల కిందటి చెత్తరికార్డును తిరగరాసుకుంది. 1889లో ఇంగ్లండ్‌పై 84 పరుగుల తర్వాత స్వదేశంలో టాస్‌గెలిచి తొలుత బ్యాటింగ్‌చేస్తూ స్వల్ప స్కోర్‌చేసిన ఘనత దక్షిణాఫ్రికాదే. భారత్‌పేసర్లు మహమమద్‌సిరాజ్ వికెట్ల వరంపరను కొనసాగించారు. ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్ బుమ్రా నిప్పులు చెరుగుతూ టెస్ట్‌క్రికెట్‌ను అవమానించినందుకు సఫారీలపై ప్రతీకారం తీర్చుకున్నారు. భారతపేస్‌త్రయం ధాటికి సఫారీలు లంచ్‌విరామంలోపే కుప్పకూలారు. ఇప్పటివరకూ పటిష్టంగా కనిపించిన సౌతాఫ్రికా టెస్ట్‌లను అవమానించిన తర్వాత ఇలా కుప్పకూలడంతో టెస్ట్‌క్రికెట్ ఫ్యాన్స్ ఆనందంతో ఉన్నారు. టెస్ట్‌లంటే గౌరవం లేనివారికి లాంటి శాస్తి జరగాల్సిందేనని చురకలువేసారు. తొలి ఇన్నింగ్స్‌లో 55 పరుగులకే ఆలౌట్ చేసిన తర్వాత భారత్ 153 పరుగులకు ఆలౌట్ అయింది.



# టీమిండియా చెత్తరికార్డు

## ఆరుగురు బ్యాటర్లు డకౌట్

**కేప్‌టౌన్:** ప్రొటీస్‌జట్టుతోజరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియా చెత్తరికార్డు నమోదుచేసింది. ఆరుగురు బ్యాటర్లు ఒకే టెస్ట్‌లో డకౌట్ కావడంతో 153 పరుగులకే టీమిండియా ఆలౌట్ అయింది. పేస్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై బౌలర్లు చెలరేగడంతో బ్యాటర్లు బెంబేలెత్తిపోయారు. కగిసో రబాడా 3/38, లుంగి ఎంగిడి 3/30, సండ్రే బర్గర్ 3/42 మూడేసి వికెట్లతో భారత్ పతనాన్ని శాసించారు. టీమిండియాలో కోహ్లీ 59 బంతుల్లో ఆరుఫోర్లు సిక్స్‌తో 46 చేస్తే శుభ్‌మన్‌గిల్ 55 బంతుల్లో ఐదుఫోర్లతో 36 చేసాడు. రోహిత్‌శర్మ 50 బంతుల్లో ఏడుఫోర్లతో 39 రెండంకెల స్కోరుచేసాడు. మిగిలినవారంతాకూడా దారుణంగా విఫలం అయానయరు. కెఎల్‌రాహుల్ ఒక్కడే ఎనిమిది పరుగులుచేసాడు. మిగిలిన వారంతా కూడా ఖాతా తెరవలేదు. మొత్తం ఆరుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. 153పరుగులతో పటిష్టంగానేకనిపించిన భారత్ తర్వా 11 బంతుల వనయవధిలో ఒక్కపరుగు కూడా జోడించకుండా చివరి ఆరువికెట్లునష్టపోయింది. ఇలా ఒకేస్కోర్‌వద్ద ఆరువికెట్లు కోల్పోవడం ఇదే మొదటిసారి. వీరిలో రవీంద్రజడేజా, జస్‌ప్రీత్‌బుమ్రా, మహనమద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణలు అసలు ఖాతా తెరవలేకపోయారు.

# బిగ్‌బాష్ లీగ్‌లో లారీ ఇవాన్స్ తూఫాన్!



**లండన్:** బిగ్‌బాష్ లీగ్ 2023-24లో మరో మెరుపు ఇన్నింగ్స్ నమోదయింది. అడిలైడ్ స్ట్రైకర్స్‌తో ఈరోజు జరిగిన మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్ ఆటగాడు లారీ ఇవాన్స్ సుడిగాలిఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో 289 బంతులు ఎదుర్కొన్న ఈవాన్స్ ఏడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో అజేయమైన 85 పరుగులుచేసాడు. ఇవాన్స్ తన అర్ధసెంచరీని కేవలం 18 బంతుల్లోనే పూర్తిచేసాడు. బిబిఎల్‌లో పెర్త్ స్కార్చర్స్ తరపున ఇదే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ కావడం విశేషం.ఇవాన్స్ విధ్వంసానికి తొలుత బ్యాటింగ్‌చేసిన స్కార్చర్స్ నిర్ణీత 20ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 211 పరుగులు భారీ స్కోర్‌చేసింది. ఈవాన్స్‌తోపాటు వైట్‌మాన్ 31, ఆరోన్ హార్డీ34, జోస్‌ఇంగ్లిస్ 26లు ఒకమోస్తరు స్కోర్లుచేసారు. స్ట్రైకర్స్ బౌలర్లలో థార్టన్ ఓవర్టన్ తలో 2వికెట్లుతీసారు. తర్వాత భారీ లక్ష్యఛేదనలో స్ట్రైకర్స్ కెప్టెన్ మాథ్యూ 74పరుగులు చేసాడు. షార్ట్ ఔట్ అయిన తర్వాత వరుసక్రమంలో జట్టు వికెట్లునష్టపోయింది. 19.2 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌట్ అయి 42 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. లాన్స్ మోరిస్ ఐదు వికెట్లతో స్ట్రైకర్స్ పతనం శాసించాడు. జైరిచర్డ్సన్ రెండువికెట్లు, ఆండ్రూ టై రెండు వికెట్లు, బెహ్రెన్‌డార్ఫ్ ఒక వికెట్ తీసి స్ట్రైకర్స్‌ను దెబ్బతీసారు. స్ట్రైకర్స్ ఇన్నింగ్స్‌లో క్రిస్ లిన్27, థామస్ కెల్లీ29,చ ఆడమ్ హోస్ 13 పరుగులు మాత్రమే చేయలిగారు.

# కేప్‌టౌన్‌లో చెలరేగిన సిరాజ్



## 15 పరుగులిచ్చి 6 వికెట్లు డౌన్


**కేప్‌టౌన్:** కొత్తఏడాదిలో టీమిండియాకి అదిరే బోణీ దక్కింది. 2023లో ఆడిన చివరిటెస్టు మ్యాచ్‌లో చిత్తుగా ఓడించిన దక్షిణాఫ్రికాకు రెండో టెస్టు ఆటలో తొలిరోజే చుక్కలుచూపించింది. మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగే బంతులు వేయడంతో దక్షిణాఫ్రికాను 55 పరుగులకే ఆలౌట్‌చేసింది.కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా డీన్ ఎల్గార్ ఏమాత్రం సంకోచించకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. గత మ్యాచ్‌లో ఆడినట్లే భారీ స్కోరు టార్గెట్ అయినా టీమిండియా పేసర్ మహ్మద్‌సిరాజ్ కకావికలంచేసాడు. ప్రొటీస్ బ్యాటర్లను పెవిలియన్‌కు క్యూకట్టించాడు. రెండో ఓవర్‌లోనే ఎయిడెన్‌మార్‌క్రమ్‌ను ఔట్‌చేసాడు. తర్వాత మరో ఓవర్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ డీన్ ఎల్గార్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. సిరాజ్‌తో జతకలిసిన బుమ్రాకూడా డెబ్యూ ప్లేయర్‌ట్రిస్టన్ స్టబ్స్‌ను మూడు పరుగులకే ఔట్‌చేసాడు. తర్వాత వెంటనే సిరాజ్ టోనీ డీజోర్జిని రెండుపరుగులవద్ద ఔట్‌చేయడంతో దక్షిణాఫ్రికా పీకల్లోతు కష్టాల్లో పడిపోయింది. తర్వాత బెండింగ్ హామ్‌ను 12 పరుగులవదనద పెవిలియన్‌కు చేర్చాడు. మార్కోజాన్సెన్‌సైతం అదే ఓవర్‌లో ఔట్ అయ్యాడు. దీనితో 16 ఓవర్లుముగిసేసరికి దక్షిణాఫ్రికా ఆరువికెట్లనష్టానికి 34 పరుగులువేసింది. ఏకధాటిగా 9 ఓవర్లు వేసిన సిరాజ్ మొత్తంగా 15 పరుగులు ఇచ్చి ఆరువికెట్లుతీసాడు.

# జంతర్‌మంతర్‌లో ముగ్గురు రెజ్లర్లపై నిరసన




**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద అనూహ్యనిరసన మొదలైంది. తమ కెరీర్‌లోకీలకమైన ఒకేడాదినికోల్పోయామంటూ వందల సంఖ్యలో జూనియర్ రెజ్లర్లు ఆందోళనచేసారు. దిగ్గజ కుస్తీయోధులయిన భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్, వినేశ్‌పొగాట్లే కారణమని వారు ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, హరియాణా, ఢిల్లీకి చెందిన జూనియర్ రెజ్లర్లు బస్సుల్లో జంతర్‌మంతర్‌కు చేరుకున్నారు. వారంతా పూనియా, సాక్షి, వినేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. ఈ ముగ్గురు రెజ్లర్ల నుంచి మారెజ్లింగ్‌ను కాపాడండి అని యునైటడ్ వరల్డ్ రెజ్లింగ్‌ను అభ్యర్థిస్తూ బ్యానర్లు ప్రదర్శించారు. ఏడాదిక్రితం స్టార్ రెజ్లర్లు ఇదే వేదిక వదనద నిరసనకు దిగారు. భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక ఆరోపణలువేస్తూ ఆందోళన చేపట్టారు. ఫలితంగా సమాఖ్య కార్యకలాపాలు తాత్కాలిక కమిటీచేతిలోకి వెళ్లిపోయాయి. బ్రిజ్‌భూషణ్ రెజ్లింగ్ రాజకీయాలకు దూరం అయ్యాడు. ఏడాది తర్వాత ఆముగ్గురిపై జూనియర్ రెజ్లర్లు ఇపుడు నిరసనకు దిగారు.

# టాప్ టెన్‌లోకి విరాట్ కోహ్లీ!



**దుబాయి:** ఐసిసి టెస్ట్‌ర్యాంకులు విడుదలచేసింది. భారత స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ టాప్10లోకి అడుగుపెట్టాడు. దాదాపు రెండేళ్ల తర్వాత తొలి పదిస్థానాల్లోకి రావడం విశేషం. చివరిసారిగా 2022మార్చిలో టాప్10లో ఉన్నాడు. ప్రస్తుతం విడుదలచేసిన ర్యాంకుల్లో విరాట్‌కోహ్లీ తొమ్మిదోస్థానానికి చేరుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలిటెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 38 పరుగులు రెండో ఇన్నింగ్స్‌లో 76 పరుగులు చేయ దంతో నాలుగు స్థానాలను మెరుగుపరిచాడు. టాప్ పదిలో ఉన్న ఏకైకభారత బ్యాటర్ విరాట్‌కోహ్లీకావడం గమనార్హం. కెప్టెన్ రోహిత్‌శర్మ పదినుంచి 14వ ర్యాంకుకు పడిపోయాడు. గత సంవత్సరంనుంచి క్రికెట్‌కు దూరంగా ఉంటున్న రిషబ్‌పంత్ 15వ స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాపై సెంచరీసాధించిన కెఎల్‌రాహుల్ 11 స్థానాలు మెరుగుపరుచుకుని 51వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక టెస్టు బౌలింగ్ విభాగంలో రవిచంద్రన్ అశ్విన్ 872 పాయింట్లుతో అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్‌పై తొలతి టెస్టులో ఐదు వికెట్లప్రదర్శనచేసిన దక్షిణాఫ్రికా పేసర్‌కగిసో రబాడా 854 రెండోస్థానానికి చేరాడు. పాక్‌పై అద్భుతప్రదర్శనచేసిన పాట్‌కమ్మిన్స్ 841 మూడోస్థానంలో ఉన్నాడు. టెస్టు క్రికెట్ ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా 774పాయింట్లుతో అగ్రస్థానంలో ఉండగా అశ్విన్ 348 పాయింట్లతో రెండోస్థానంలోకొనసాగుతున్నాడు. యువ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ 291 పాయింట్లతోఐదోస్థానంలోకి వచ్చాడు.

# చమురు ధరల తగ్గింపు పుకార్లే: కేంద్ర మంత్రి క్లారిటీ

**న్యూఢిల్లీ, జనవరి 3:** సార్వత్రిక ఎన్నికల ముందు చమురు ధరలను కేంద్రం తగ్గిస్తుందంటూ వస్తున్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. చమురు ధరల తగ్గింపుపై జరుగుతున్న ప్రచారం అనేది పూర్తిగా ఊహాజనితమని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురీ పేర్కొన్నారు. చమురు ధరల తగ్గింపుపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో ఎలాంటి చర్చలూ జరగలేదని బుధవారం విలేకరుల సమావేశంలో స్పష్టతనిచ్చారు. ఓ వైపు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడం, మరోవైపు సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తుందంటూ వార్తలు వచ్చాయి. లీటరుకు రూ.6 మేర తగ్గే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. ఒకప్పటితో పోలిస్తే చమురు ధరలు గరిష్టాల నుంచి భారీగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆ మేర వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోందంటూ వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ ప్రచారానికి పురీ చెక్ పెట్టారు. అంతర్జాతీయంగా చమురు ధరలు



ఒడుదుడుకుల కారణంగా అటు అభివృద్ధి చెందిన పొరుగు దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతం పెరిగాయని అన్నారు. భారత్‌లో మాత్రం ధరలు స్థిరంగా ఉన్నాయని గుర్తుచేశారు. దక్షిణాసియా దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-80 శాతం మేర పెరిగాయని, పశ్చిమ దేశాల్లోనూ ధరలు పెరిగాయని చెప్పారు. అదే సమయంలో భారత్‌లో 2021 నవంబర్, 2022 మే నెలలో రెండుసార్లు చమురు ధరలు తగ్గాయని మంత్రి గుర్తు చేశారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు, ఎల్‌పిజి దిగుమతిదారుగా ఉందని పురీ చెప్పారు. ఎల్ఎన్‌జి దిగుమతి, రిఫైనరీ, ఆటోమొబైల్ మార్కెట్‌పరంగా నాలుగో స్థానంలో ఉందన్నారు. ప్రపంచ మార్కెట్‌లో ఎప్పటికప్పుడు చమురు ధరలు తీవ్రమైన ఒడుదుడుకులు ఎదుర్కొంటూ ఉంటాయని చెప్పారు. అలాంటి స్థితిలో ఏ ప్రభుత్వానికి అయినా చమురు ధరలు తగ్గించడం కష్టంతో కూడుకున్న వ్యవహార మన్నారు.

# వాణిజ్యం

# శ్రీ బాలాజీ వాల్వ్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, జనవరి 3:** శ్రీ బాలాజీ వాల్వ్ కాంపోనెంట్స్ సంస్థ కొత్త సంవత్సరంలో వచ్చిన ఎస్ఎంఇ ఐపిఒ బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. దీంతో ఇన్వెస్టర్లకు విపరీతమైన రాబడులను అందించింది. షేర్లు బిఎస్‌ఇలో 90శాతం ప్రీమియం ధరతో రూ.190 వద్ద జాబితాఅయింది. అయితే లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్ ధర రూ.199.50కి చేరుకుంది. దీంతో పెట్టుబడిదారులు డబ్బు కొన్ని క్షణాల్లోనే 100శాతం లాభాన్ని అందించింది. బిఎస్ఇఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఐపిఒను కంపెనీ గరిష్ట ప్రైస్ బ్యాండ్ ధర రూ.100 వద్ద అలాట్ చేసింది. వాస్తవానికి ఐపిఒ ఇష్యూ డిసెంబరు 27న తెరవబడి డిసెంబరు 29న ముగిసింది. ఈక్రమంలో బుధవారం బిఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో షేర్లు జాబితా అయ్యాయి. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పరిశీలిస్తే, రిటైల్ కేటగిరీలో 169.95 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 70.04 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగంలో 799.70రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ నుంచి రూ.21.60 కోట్లను సమీకరించింది. ఇందుకోసం పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లను ఇష్యూ చేసింది. ఐపిఒ నుంచి సేకరించిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, అదనపు ప్లాంట్ యంత్రాల ఏర్పాటు కోసం ఉపయోగించాలని కంపెనీ యోచిస్తోంది.

# సెబి దర్యాప్తులో జోక్యం చేసుకోలేం: అదానీ-హిండెన్ బర్గ్ కేసులో సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 3:** అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం విషయంలో అదానీ గ్రూపునకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరోస్ నేతృత్వంలోని ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ నివేదిక ఆధారంగా మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి దర్యాప్తును అనుమానించలేమని బుధవారం కోర్టు వెల్లడించింది. ఈ మేరకు సెబి చేస్తోన్న దర్యాప్తులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఈ కేసు విచారణను సెబి నుంచి సిట్‌కు బదిలీ చేయడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. మిగిలిన దర్యాప్తును మూడు నెలల్లోగా పూర్తి చేయాలని నియంత్రణ సంస్థను ఆదేశించింది. హిండెన్‌బర్గ్ వివాదానికి సంబంధించి 24 కేసుల్లో 22 కేసుల విచారణను సెబి పూర్తి చేసింది. మిగతా రెండు కేసుల్లో మూడు నెలల్లోగా దర్యాప్తు పూర్తి చేయాలని సుప్రీం ఆదేశాలు జారీచేసింది. అలాగే షార్టింగ్ విషయంలో హిండెన్‌బర్గ్ మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందా? లేదా? అని తనిఖీ చేయాలని ప్రభుత్వాన్ని, సెబిని ఆదేశించింది. 'వార్తా పత్రికలు, థర్డ్ పార్టీ నివేదిక ఆధారంగా సెబీని ప్రశ్నించలేం. వాటిని ఇన్‌పుట్స్‌గా పరిగణించవచ్చు. సెబి దర్యాప్తును అనుమానించడానికి అవి ఆధారాలు కావు అని కోర్టు వ్యాఖ్యానించింది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్ బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారి తీసిన విషయం విదితమే. దీనికి సంబంధించి దాఖలన పలు పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు, నాలుగు పిటిషన్లపై తీర్పును వెలువరించింది. తీర్పుపై అదానీ గ్రూప్ స్పందించింది. చివరకు సత్యమే గెలిచిందంటూ చైర్మన్ గౌతమ్ అదానీ సంతోషం వ్యక్తం చేశారు. అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో గ్రూప్‌లోని నమోదిత కంపెనీల షేర్ల విలువ బుధవారం గణనీయంగా పెరిగింది. అత్యధికంగా అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేరు ధర ఓ దశలో 18శాతం వరకు లాభపడింది. గ్రూప్‌లోని ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు 9శాతానికిపైగా పుంజుకుంది. ఈ ఒక్కరోజు 10 నమోదిత సంస్థల మార్కెట్ విలువ ఓ దశలో రూ.1.18లక్షల కోట్ల వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

# భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్యం భేష్: గోల్డ్‌మన్ శాక్స్

**ముంబై, జనవరి 3:** భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్య పరిస్థితులు పటిష్టంగా ఉన్నాయని వాల్‌స్ట్రీట్ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది. మార్చితో ముగిసిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ కరెంట్ అకౌంట్ లోటు (క్యాడ్) ఒక శాతానికి పరిమితం అయ్యే అవకాశాలు, దేశంలోకి భారీగా విదేశీ పెట్టుబడుల ప్రవాహం, తగిన విదేశీ మారకద్రవ్య నిల్వలు, తక్కువ స్థాయి రుణభారం తమ అంచనాలకు కారణంగా పేర్కొంది. ఆయా అంశాల నేపథ్యంలో చెల్లింపుల సమతౌల్య మిగులు 39బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపింది. ఈ సంవత్సరం ఐదుసార్లు అమెరికా ఫెడ్ ఫండ్ రేటును తగ్గించే అవకాశం ఉందని అంచనా. ఇది డాలర్ బలహీనతకు దారితీస్తుంది. దేశీయ విదేశీ సమతౌల్య పరిస్థితులకు ఇది మంచి పరిణామం. పలు సానుకూల అంశాల నేపథ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరం భారత్ క్యాడ్ అంచనాను ఒక దేశంలోకి నిర్దిష్ట కాలంలో వచ్చే విదేశీ మారకద్రవ్యం-దేశం నుంచి వెళ్లే విదేశీ మారకద్రవ్యం విలువల మధ్య నికర వ్యత్యాసం క్రితం 1.3శాతం నుంచి 1 శాతానికి తగ్గిస్తున్నాం. 2024-25 అంచనాలను 1.9శాతం నుంచి 1.3శాతానికి తగ్గిస్తున్నాం. 2024లో క్రూడ్ బ్యారల్ ఆయిల్ 90డాలర్ల పైన ఉంటుందన్న తొలి అంచనాలను 81 డాలర్లకు తగ్గిస్తున్నాం. 2023 జనవరి-నవంబరు కాలంలో చమురు దిగుమతుల విలువ 164 బిలియన్ డాలర్లు. 2022 ఇదే కాలంలో ఈ విలువ 189 బిలియన్ డాలర్లు. తాజా సమీక్షాకాలంలో క్రూడాయిల్ ధరలు 18శాతం తక్కువగా ఉండడం విశేషం. సేవల ఎగుమతులు కూడా క్రితం అంచనాల కన్నా ఎంతో బాగున్నాయి. ఆయా అంశాలు ఎకానమీ విదేశీ చెల్లింపుల పటిష్టతకు దోహదపడే అంశాలు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ సరళతర ద్రవ్య విధానానికి శ్రీకారం చుట్టినప్పుడు, భారత్‌లోని బలమైన ఈక్విటీ పోర్ట్‌ఫోలియో ప్రవాహాలు జరుగుతాయి. జూన్ 2024 నుంచి జెపి మోర్గాన్ గ్లోబల్ గవర్నమెంట్ బాండ్ ఇండెక్స్‌లో బాండ్‌లు చేర్చినందున, బలమైన రుణ ప్రవాహాలకూ అవకాశం ఉంది. ప్రాంతీయ సప్లై చైన్ వైవిధ్యం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగుతుంది. దీని వల్ల దేశంలోకి అధిక విదేశీ ప్రత్యక్ష ప్రవాహాలు కొనసాగుతాయి. బంగారం దిగుమతులు 2022-23లో 37 బిలియన్ డాలర్లు కాగా, 2023-24లో 44 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. నవంబరు వరకూ ఈ విలువ 39.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అయితే క్రూడాయిల్ ధరలు తగ్గుదల, సేవల ఎగుమతుల కారణంగా బంగారం దిగుమతుల భారం సర్దుబాటు కానుంది. మొత్తంగా ఎగుమతుల పరిస్థితులు స్థిరంగా ఉండే వీలుంది. చమురు, బంగారం యేతర దిగుమతులు మునుపటి అంచనాల కంటే స్వల్పంగా ఎక్కువగానే ఉన్నాయి. ఎలక్ట్రానిక్ వస్తువులు, యంత్రాల దిగుమతుల ఇందులో ప్రధానమైనవి. భారత్ విదేశీ మారకద్రవ్యనిల్వలు 11 నెలల దిగుమతులకు సరిపోతాయి. కొవిడ్‌కు ముందు కన్నా పరిస్థితి మెరుగుపడింది. 550 బిలియన్ డాలర్ల పైగా 10 సంవత్సరాల కనిష్టస్థాయిలో దేశీయ విదేశీ నిల్వలు కొనసాగడం హర్షణీయ పరిణామం. రూపాయితక్కువ అస్థిరతఉన్న కరెన్సీగా భావించవచ్చు. అయితే 'గోల్డిలాక్స్' పరిస్థితులు ఉన్నప్పటికీ, రూపాయి పలు ఆసియా కరెన్సీలతో పోలిస్తే దిగువ స్థాయి పనితీరును ప్రదర్శించే అవకాశం ఉంది. రాబోయే మూడు నుంచి ఆరు నెలల్లో డాలర్‌లో రూపాయి మారకపు విలువ 83-82 శ్రేణిలో ఉండే అవకాశం ఉంది.



# మస్క్ టేకోవర్‌పై వొడాఫోన్ క్లారిటీ

**వాషింగ్టన్, జనవరి 3:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఎలాన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ అప్పుల్లో ఉన్న వొడాఫోన్ ఐడియా సంస్థలో వాటాను కొనుగోలు చేస్తుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలు, క్లిప్‌లు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దాంతో టెలికం ఆపరేటర్ వొడాఫోన్ ఐడియా స్పందించింది. స్టార్‌లింగ్ తమ కంపెనీలో వాటా కొనుగోలు చేయడానికి సంబంధించి ఎలాంటి చర్చలు జరగడం లేదని టెలికం ఆపరేటర్ వొడాఫోన్ ఐడియా ప్రకటించింది. వాటా కొనుగోలుకు అవకాశం ఉందంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదని స్పష్టం చేసింది. తాము కంపెనీకి సంబంధించిన అన్ని వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియచేస్తామని పేర్కొంది. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు నమ్మకూడదని చెప్పింది. ఏ సమాచారమైన అధికారిక వెబ్‌సైట్‌లో సరిచేసుకోవాలని తెలిపింది. దేశంలో తొలి సారి టెలికం రంగంలో ప్రవేశించేందుకు స్టార్‌లింక్ వొడాఫోన్ ఐడియాతో జతకట్టవచ్చనే ప్రచారం వల్ల విఐ షేర్లు ఇటీవల భారీగా ర్యాలీ అయ్యాయి. స్టార్‌లింక్ భారత మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వీలుగా ప్రభుత్వం విఐలో తన 33.1 శాతం వాటాను మస్క్‌కు విక్రయించవచ్చని ఊహాగానాలు వచ్చాయి. మస్క్ వచ్చే వారం వైబ్రెంట్ గుజరాత్ బిజినెస్ సమ్మిట్‌కు హాజరయ్యేందుకు భారత్ రానున్న నేపథ్యంలో ఈ వార్తలకు ప్రాధాన్యం సంతరించుకుంది.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు వరుసగా రెండోరోజూ నష్టపోయాయి. మరోవైపు సుప్రీం తీర్పు నేపథ్యంలో అదానీ గ్రూప్ షేర్లు పుంజుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 535.88 పాయింట్లు నష్టపోయి 71,356.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 148.45 పాయింట్లు నష్టపోయి 21,517.35 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టపోయాయి. ఇండస్‌ఇండ్ బ్యాంకు, ఐటిసి, భారతీఎయిర్ టెల్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు స్వల్పంగా పుంజుకున్నాయి. డాలరుతోమారకంలో రూపాయి విలువ రూ.83.28గా ఉంది. బ్యారెల్ బ్రెంట్‌చమురు ధర 75.42 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేరు 11శాతం, అదానీ టోటల్ గ్యాస్ 10శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2.45శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 6.08శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 1.53శాతం, అదానీ పవర్ 4.99శాతం, అదానీ విల్మర్ 4.02శాతం, అంబుజా సిమెంట్ 0.76శాతం లాభపడ్డాయి. ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో షేర్ల బైబ్యాక్ చేపట్టే యోచనలో ఉంది. జనవరి 8న జరిగే బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు బజాజ్ ఆటో తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బైబ్యాక్ ప్రతిపాదన నేపథ్యంలో కంపెనీ షేర్లు ఒకే రోజు రూ.302 చొప్పున లాభంతో రూ.6,968 వద్ద స్థిరపడ్డాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.